ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, జూలై 17, 2002

11శా. స. VIII స. వాల్యూం -- VI నంబరు -- 3

శకసంవత్సరము - 1924, ఆషాఢం - 26

**WENESDAY, THE 17th JULY, 2002**

**11 L.A. VIII S. VOL-- VI No. - 3**

*26- ASHADH , 1924 - S.E.*

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఎనిమిదవ సమావేశము : మూడవరోజు )**

**బుధవారము, జూలై 17, 2002**

**సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సంతాప ప్రతిపాదన
   మాజీ శాసన సభ్యులు శ్రీ ఎమ్.రామగోపాల రెడ్డి మృతి పట్ల
7. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
8. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
   రాష్ట్రంలో, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి అస్థిర విధ్యుచ్ఛక్తి సరఫరా గురించి

-----

## సభా కార్యక్రమము

శ్రీ నోముల నరసింహయ్య (నక్రెకల్):- అధ్యక్షా, తెలంగాణా అశాంతితో ఉందమ్మా. నక్సలైట్లతో చర్చలు కొనసాగించడానికి ప్రభుత్వం చొరవ చూపాలి. బూటకపు ఎన్‌కౌంటర్లు ఆపాలి.

( నినాదాలతో కూడిన ప్లకార్డులను శ్రీ నోముల నరసింహయ్య, శ్రీ ఎస్. రాజయ్య ప్రదర్శించారు.)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):- రాష్ట్రంలో ప్రత్తి రైతుల పరిస్థితి చాలా గంభీరంగా ఉందమ్మా.

(గౌ. సభ్యులు శ్రీ ఎం. తిప్పేస్వామి, జె. రామమోహనరావు, డా. జి. కుతూహలమ్మ, శ్రీ వనమా వెంకటేశ్వరరావు తమ తమ స్థానాలలో నిలబడ్డారు.)

MADAM SPEAKER: I have received two Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding not providing the remunerative price to the silk ryots to their produce, import of china silk and also regarding various problems pertaining to silk farmers in the State and

2. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah and Sri Sunnam Rajaiah regarding various problems faced by the people of Telangana region due to naxalites and police encounters and for resuming talks with naxalites to bring peaceful atmosphere in the State have been disallowed.

శ్రీ నోముల నరసింహయ్య :– ఇది చాలా ముఖ్యమైన సమస్య.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :– అధ్యక్షా ..

MADAM SPEAKER: Come in another form. I will definitely allow. ఇంకో ఫాంలో రండి. మీ పేరు వచ్చినపుడు ఇంకో ఫాంలో వస్తే I will definitely allow. ఆల్‌రెడీ దివాకరరెడ్డి గారడిగిన క్వశ్చనుంది ఈరోజు. ఎజెండా చూడండి. If you want to discuss separately, come in another form. I will definitely allow.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :– షార్ట్‌నోటీస్ కు ఎలవ్ చేయండి.

మేడమ్ స్పీకర్ :– షార్ట్ నోటీస్‌కు కూడా 8 రోజులుంటుంది కదా. Come in another form. 304 గాని, 74 గాని నోటీస్ ఇవ్వండి. I will definitely allow. ఇంకో ఫాంలో వస్తే మీకు అవకాశం వచ్చినపుడు ఎలవ్ చేస్తాను.

శ్రీ నోముల నరసింహయ్య :– టైము కుదరడం లేదు మేడమ్.

మేడమ్ స్పీకర్ :– మీరు నోటీసు ఇవ్వండి.

శ్రీ నోముల నరసింహయ్య :– హోం మినిస్టరు గారిని ఒక ప్రకటన చేయమనండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :– షార్టునోటీస్‌కు ఎలవ్ చేయండి.

మేడమ్ స్పీకర్ :– రూల్ 74 ఎలవ్ చేస్తాను. నోటీసు ఇవ్వండి. I will look into it.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రహదారి దోపిడీలు

ప్రశ్న నెం.11(4849)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)-గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. రాష్ట్రంలోని ప్రధాన రహదార్లలో దోపిడీలు రోజు రోజుకీ పెరుగుతున్న విషయం వాస్తవమేనా?
ఆ. గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో నమోదైన అట్టి కేసుల సంఖ్య ఎంత?
ఇ. ఆ దోపిడీలలో మరణించిన వ్యక్తుల సంఖ్య ఎంత?
ఈ . రహదారి దోపిడీలను భవిష్యత్తులో సమర్థవంతంగా నివారించడానికి తీసుకునే చర్యలు ఏమిటి?

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్‌గౌడ్) ః**

అ. లేదండీ. రాష్ట్రంలోని రహదారి దోపిడీల సంఖ్య వాస్తవానికి గణనీయంగా తగ్గుతున్నది.
ఆ. ఏడాదికి సగటున 200 కేసులు రిజిస్టరు అవుతున్నాయి. గత ఐదు సంవత్సరాలలో మొత్తం 1152 దోపిడీలు జరిగాయి.
ఇ. ఈ కేసులలో జరిగిన హింస కారణంగా ముగ్గురు బాధితులు మాత్రమే మరణించారు.
ఈ . క్రిమినల్ ఇంటిలిజెన్స్ నెట్‌వర్కును పటిష్టపరచడం, రహదారి గస్తీని తీవ్రతరం చేయడం, బస్ స్టేషన్సు మున్నగువాటిలో తనిఖీ, నిఘాను పెంచడం ద్వారా పోలీసు శాఖ అనేక చర్యలను చేపట్టింది. బందిపోటు / దోపిడీ కేసులను విచారించడానికి రాష్ట్రంలో 8 ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయడమయింది. అవి మంచి ఫలితాలను సాధించాయి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి ః- అధ్యక్షా, రహదారి దోపిడీల సంఖ్య తగ్గుతున్నాయంటున్నారు మంత్రి గారు, ఇంకా తగ్గించమని వారిని రిక్వెస్టు చేస్తున్నాను.

ఈ రహదారి దోపిడీలు ప్రధానంగా నేషనల్ హైవేస్ పైననే కాకుండా ఎక్కువగా స్టేట్ హైవేస్ పైన కూడా జరుగుతున్నాయి. ఇటీవల నేషనల్ హైవేస్‌లో వెహికిల్సు రద్దీ ఎక్కువ కావడంతో డెకాయిట్సు స్టేట్ హైవేస్ పైన ఎక్కువగా దోపిడీలు కొనసాగిస్తున్నారు. ఇంకా కొన్ని రహదారుల్లో దట్టమైన అటవీ ప్రదేశాలున్న చోట, ఘాట్ సెక్షన్సున్న ప్రాంతాలలో మరీ ఎక్కువగా ఈ దారి దోపిడీలు జరుగుతున్నాయి. ఇలాంటి అటవీ ప్రాంతాలున్న చోట్ల జరిగే దోపిడీలను కొన్నింటిని పోలీసులు ఐడెంటిఫై కూడా చేయలేకపోతున్నారు. ఇలా జరిగిన కొన్ని సంఘటనలలో దోపిడీదారులు మానవ మృగాలుగా ప్రవర్తిస్తున్నారు. ఇటువంటివి చాలా బాధాకరం. మీరు అనుమతిస్తే రెండు మూడు సంఘటనలు చెబుతాను.

మేడమ్ స్పీకర్ ః- ఒక్క సంఘటన చెప్పండి ఎగ్జాంపుల్‌గా. చాలా క్వశ్చన్సున్నాయి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి ః- రాత్రివేళ జరిగిన ఒక సంఘటనలో దోపిడీదారులు ఒక బస్సులో ప్రవేశించినపుడు అందులో ఉన్న ఒక గర్భిణీ స్త్రీ భయపడి కిందకు దూకినపుడు ఆమె ప్రెగ్నెన్సీ పోయింది. ఆ సంఘటనలో బిడ్డను కోల్పోయిన ఆ తల్లి ఎంత తల్లడిల్లిందో ఆలోచించండి. అలాగే చంటి బిడ్డలున్న స్త్రీలపై అఘాయిత్యం చేయడం జరిగింది. ఇంత హేయమైన చర్యలో అది జరిగిన తర్వాత ఆ స్త్రీల జీవితాలు ఏ దారిలోకి మళ్లుతాయో ఆలోచించండి. మరో సంఘటనలో కొత్త పెళ్లి కూతురు యొక్క

నగలను దోచుకోవడమే కాకుండా ఆమె మంగళ సూత్రాలను కూడా దొంగిలించుకుపోయారు. ఇది ఎంత అశుభ పరిణామమో ఆలోచించండి.

రహదారుల్లో జరిగే దోపిడీలలో ప్రధానంగా 3 వర్గాలు పాల్గొంటున్నాయి. అవి 1. ప్రొఫెషనల్ గ్యాంగ్స్. 2. అవుటాఫ్ స్టేట్ గ్యాంగ్స్. 3. లోకల్ అనెంప్లాయ్డ్.

మేడమ్, మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. హోం మినిస్టరు గారు రహదారి దోపిడీ ముఠాలను కఠినంగా అణచివేయడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? రాష్ట్రంలో ఎక్కువగా ఈ రహదారి దోపిడీలు జరిగే ప్రాంతాలను గుర్తించారా? అట్టి ప్రాంతాలలో దోపిడీల నివారణకు ప్రత్యేకంగా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? తరచు దోపిడీలు జరిగే ప్రాంతాలలో పోలీసు పెట్రోలింగ్ చేస్తున్నారా? మా కర్నూలు జిల్లాలో ముఖ్యంగా కర్నూలు– నంద్యాల 18వ నేషనల్ హైవేలో తమ్మరాజుపల్లి వద్ద , సోమయాజులపల్లి, బేతంచర్ల, నంద్యాల, గిద్దలూరు, డోర్నాల అటవీ ప్రాంతాలలో ఆత్మకూరు సబ్‌డివిజనులో దారిదోపిడీలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటిని అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? వీటిని సమర్థవంతంగా అరికట్టడానికి హైవే సెక్యూరిటీ ఏర్పాటు చేసి, హైస్పీడ్ వెహికిల్సును ప్రొవైడ్ చేస్తున్నారా? దారిదోపిడీలు ఎక్కువగా జరుగుతున్న స్టేట్ బోర్డరు డిస్ట్రిక్ట్సులో రెండు రాష్ట్రాల పోలీసు చీఫ్‌లతో సంప్రదించి, ఎడ్జాయినింగ్ ఎస్.పి.ల మధ్య రెండు మూడు నెలల కొకసారి బోర్డర్ క్రైమ్ మీటింగ్సు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నారా?

ఉ 8 . 40

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః మేడమ్ స్పీకర్ గారూ, గవర్నమెంట్ తీసుకుంటున్న పకడ్‌బందీ చర్యల మూలంగా దోపిడీలు, దొంగతనాలు చాలావరకు తగ్గుముఖం పట్టాయి . ఒకసారి స్టాటిస్టిక్స్ చూస్తే 1991 లో 956 ఉన్న హైవే దోపిడీలు ఈ రోజు 82 వరకు తగ్గించగలిగాము . ఈ సంవత్సరం ఇప్పటివరకు 82, గత సంవత్సరం 216 జరిగాయి . అదేవిధంగా దొంగతనాలు 1202 1991లో ఉంటే వాటిని ఈనాడు 1976 వరకు తగ్గించగలిగాము . దీనికి పకడ్‌బందీచర్యలు తీసుకోవడం వలన మంచి ఫలితాలు వచ్చాయి . రేంజ్ క్రైం కంట్రోల్ స్క్వాడ్‌లను ప్రతి రేంజ్ డి ఐ జి దగ్గర పెట్టాము . ఒక ఎడిషనల్ ఎస్‌పి ని, ముఖ్యమైన ప్రాంతాలలో అనుభవం ఉన్న సి ఐ ఆఫీసర్స్‌ను స్క్వాడ్‌గా వేసి, తద్వారా దోపిడి గ్యాంగ్‌లను, ముఠాలను ఛేజ్ చేయించడం వలన మంచి ఫలితాలు వచ్చాయి . చాలామందిని అరెస్ట్‌చేసి కేసులు పెట్టాము . దీనికోసం 8 స్పెషల్ కోర్టులను హైదరాబాదు, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాదు, కర్నూలు, అనంతపూరు, విశాఖపట్టణం, గుంటూరు, తిరుపతి లలో ఏర్పాటుచేశాము . దీనిమూలంగా చాలామందికి చాలా కేసులలో కన్విక్షన్స్ రావడం జరిగింది . 1694 కేసులలో డెకాయిటిస్‌పై విపరీతమైన ప్రెషర్ పెట్టడం వలన చాలావరకు జైళ్లలో పెట్టగలిగాము . దాని ఫలితంగా మంచి ఫలితాలు వస్తున్నాయని తెలియజేస్తున్నాను .

ఈరోజు వీటితోపాటు హైవే పెట్రోలింగ్, నైట్ పెట్రోలింగ్ పెంచడం మొబైల్ ఇంటెలిజెన్స్‌ను సెటప్ చేశాము . దానిమూలంగా మంచి ఫలితాలు వస్తున్నాయి . ఇంటర్‌స్టేట్ గ్యాంగ్‌స్టర్స్ ఇతర రాష్ట్రాల నుండి వస్తుంటారు కనుక బార్డరు స్టేట్ ఎస్ పి లతో పక్క రాష్ట్రాల పోలీసు అధికారులతో కో ఆర్డినేషన్ ఉండడం వలన క్రైం రేటు తగ్గించగలిగామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి ః చాలావాటికి హోం మంత్రిగారు సమాధానం చెప్పారు . స్పెసిఫిక్‌గా రెండు పాయింట్లు చెప్పారు . నేను హైవేలలో వీటిని సమర్థవంతంగా అరికట్టడానికి హై వే సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు చేసి, హై స్పీడ్ వాహనాలు

ఏర్పాటు చేస్తున్నారా అని అడిగాను . అలాగే బార్డర్ క్రైం అరికట్టడానికి ఎస్ పిల మధ్య రెండు రాష్ట్రాల పోలీసు చీఫ్‌లతో సంప్రదించి ఆ ఎస్ పిలతో మీటింగ్ ఏర్పాటుచేస్తారా ? నేను ఇద్దరు ముగ్గురు ఎస్ .పిలను సంప్రదించే మీ ముందుకు వస్తున్నాను . అటువంటిది ఏమీ జరగడంలేదతని వారు అన్నారు . దీనికి స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అడుగుతున్నాను . మా జిల్లాలో స్పెసిఫిక్‌గా నేను పాయింట్స్ చెప్పాను . కర్నూలు నంద్యాల 18వ జాతీయ రహదారి తమ్మరాజు పల్లె కనుమ దగ్గర తరచుగా నెలకు ఇరవైరోజులకు ఒకసారి ఇటువంటి సంఘటన జరుగుతోంది . కావాలంటే రికార్డు చూడండి . సోమయాజుల పల్లె – బేతంచెర్ల, నంద్యాల – గిద్దలూరు నల్లమల అటవీ ప్రాంతం, ఇవన్నీ స్పెసిఫిక్‌గా దారిదోపిడి జరిగే పాయింట్లు . ఆత్మకూరు సబ్ డివిజన్ దోర్నాల వద్ద రిపీటెడ్‌గా జరుగుతోంది . మంత్రిగారి మీద మంచి అభిప్రాయం ఉంది . ఆయన స్పీడ్ యాక్షన్ తీసుకుంటారు . కావాలంటే ఈ పేపర్ చూడండి .

( పేపరు చదవడం ప్రారంభించారు )

మేడమ్ స్పీకర్ : పంపించండి .

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : దారిదోపిడీలతో హడలిపోతున్న ప్రజలు, పోలీసులకు ఛాలెంజిగా మారుతున్న దారి దోపిడీలు .

డా జి . ఉమ (తెనాలి): మేడమ్ స్పీకర్, ప్రధాన రహదారులలో జరుగుతున్న దారిదోపిడిలను అరికట్టడానికి స్పెషల్ స్క్వాడ్‌లను నియమించామని గౌరవ మంత్రిగారు చెప్పారు . దోపిడీకి గురైనవారు పోలీసు శాఖకు ఇన్‌ఫాం చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది . వాహనదారులు, ఆర్‌టిసి డ్రైవర్ల దగ్గర ఎలక్ట్రానిక్ డివైజర్ల ద్వారా వెంటనే పోలీసుస్టేషన్‌కు తెలియజేయడానికి అనువైన పరికరాలు ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందా అని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు): మేడమ్, నెల్లూరు జిల్లా తడ నుండి కావలి వరకు 120 కిలోమీటర్లు ఉంది . ఈ మధ్యకాలంలో 2 మొబైల్ వ్యాన్‌లను నైట్ పెట్రోలింగ్‌కు ఎలా చేశారు . కానీ ఆ వ్యాన్లు పనిచేసే స్థితిలో లేవు . ఎక్కడబడితే అక్కడ ఆగిపోతున్నాయి . అటువంటి వ్యాన్లు కాకుండా స్యుమో లాంటి స్పీడ్ వెహికిల్స్ అరేంజ్ చేసి, 50 కిలోమీటర్లకు ఒక మొబైల్ స్క్వాడ్ పెట్టాలని కోరుతున్నాను . ఇంకొక విషయం . ఉన్న స్టాఫ్‌ను దీనికి ఎంగేజ్ చేస్తున్నారు . దానివలన ముందు రోజు, తరువాత రోజు మొత్తం మూడు రోజులు ఆ సిబ్బంది స్టేషన్‌కు హాజరు కాకపోవడం వలన చాలా ఇబ్బంది కలుగుతున్నది . స్టేట్ హైవేలో ఉన్న సైదాపురం, రాపూరు, చిట్వేలు వద్ద దాదాపు 28 కిలోమీటర్ల రేంజిలో ఎక్కువగా డెకాయిటీస్ జరుగుతుంటాయి . ముంబాయి రూట్ నెల్లూరు నుండి కడప రోడ్‌లో ఘాట్ రోడ్స్ వద్ద పోలీసు 5, 6 వాహనాలను ఆపి ఒకేసారి వదలుతున్నారు . దీనికంటే మొబైల్ పెట్రోలింగ్ వ్యాన్ పెట్టి, సెల్‌ఫోన్ ఇస్తే అది పనిచేస్తుంది . యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయి . దీనిని కంట్రోల్ చేయడానికి ఏదన్నా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది . దీని కొరకు అంబులెన్స్ పూర్తి ఎక్విప్‌మెంట్‌తో అరేంజ్ చేసే అవకాశం ఉందా అని అడుగుతున్నాను .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, హైవే రాబరీస్‌కు సంబంధించి కొన్ని ఏరియాలలో ఇవి ఎక్కువగా జరుగుతున్నాయి . బాగా ఎత్తుగా ఉన్న స్థలాల్లో వాహనాలు స్లో అయినప్పుడు రన్నింగ్‌లో ఎక్కి ఆపివేసిన పరిస్థితి ఉంది . కొన్ని రోడ్లు చీకటిగా ఉన్నచోట, టర్నింగ్ ఉన్నప్పుడు కాపుకాచి కూడా ఈ రకంగా చేస్తున్నారు . నల్గొండ రోడ్ 30 నుండి 40 కిలోమీటర్ల మధ్య, శ్రీశైలం రోడ్‌లోనూ, మిగతా రోడ్స్‌లో స్పెసిఫిక్‌గా వున్నాయి . ఈ మధ్య నా నియోజకవర్గంలో

నేను రాత్రిపూట ట్రావెల్ చేసేప్పుడు నామీద డెకాయిట్స్ రాళ్లతో ఎటాక్ చేశారు . పట్టుకుని వెంటనే పోలీసులకు అప్పగించాము . ప్రొఫెషనల్స్ ఇంతకుముందు అనేక కేసులలో ఉన్నవాళ్లు, ఆ కేసులు ప్రాపర్‌గా చేయకపోవడం వలన తప్పించుకుని వచ్చి చేస్తున్నారు . రెగ్యులర్‌గా ఎక్కడయితే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయో అక్కడ ప్రత్యేకమైన నిఘా ఏర్పాటుచేయడం, రోడ్ కండిషన్ ప్రాపర్‌గా ఉండేలా చూడడం, అవసరం అయితే స్ట్రీట్‌లైట్లు వేయడం వంటివి చేయాలి . కొన్ని చోట్ల రెండు ఫర్లాంగుల దూరంలో ఈ సంఘటన జరుగుతోంది . ఈ విధంగా చేయడం వలన కొందదూరం నుండి వాచ్ చేయడానికి అవకాశం ఉంటుంది . ఆ రకంగా అరేంజ్ చేస్తారా ? సోలార్ సిస్టంలో స్ట్రీట్‌లైట్లను వేయడం వలన ఆటోమ్యాటిక్‌గా వస్తుంది కాబట్టి ఆ రకంగా చేస్తారా ?

శ్రీ నోముల నర్సింహయ్య : మంత్రిగారు దోపిడీ దొంగతనాలు అంటున్నారు ఒకటి సూటిగా అడుగుతున్నాను . ఒక అడ్వకేటు ఇల్లు దోపిడీ చేసి ఆయన భార్యను హత్యచేసిన పరిస్థితి మనం చూశాము . దీనికి సంబంధించి ఒక అంశం తమరికి మనవిచేసేది హైటెక్ విధానంలో ఈ దొంగతనాలు జరుగుతున్నాయి . నోటోరియస్ క్రిమినల్స్ జైలులో చేరిన తరువాత వివిధ రకాల కేసులకు సంబంధించిన వారితో లింకప్ అయి మొబైల్ ఫోన్‌ల ద్వారా తగు సమాచారం తీసుకుని ప్లాన్డ్‌గా ఈ రకమైన దోపిడీలు, దొంగతనాలు చేస్తున్నారు . ఇన్వెస్టిగేషన్ చేసిన అధికారులు అనేకసార్లు ఈ విషయాలు చెప్పడం జరుగుతున్నది . ఈ విషయం మీ దృష్టికి వచ్చిందా ? ఈ రకమైన ప్లాన్డ్‌గా జరిగినప్పుడు ఇన్వెస్టిగేషన్ చేసే వాళ్లు ఫెయిల్ కావడం వలన ఈ రకమైన దోపిడి దొంగతనాలు జరుగుతున్నాయి . తగ్గుతున్నాయి అన్నారు . దయచేసి, నిన్ననే న్యాయవాది భార్యను సొమ్ముకోసం హత్యచేశారు . సొమ్ము పోతే పోయింది కానీ ప్రాణం పోయింది . ఈ రకమైన హైటెక్ దోపిడీలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

ఉ.8.50

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్ గారు, చల్లా రామకృష్ణా రెడ్డిగారు ఇంటర్ స్టేట్ డిస్ట్రిక్ట్స్‌లో వున్న ఎస్.పి.ల మధ్య కోఆర్డినేషన్ లేదని అన్నారు. ఆయనకు ఎవరు ఆ సమాచారం ఇచ్చారో నాకు తెలియదు కాని, We are regularly conducting meetings. ఇంటరాక్షన్ జరుగుతోంది. ఆ విధంగా ఎఫెక్టివ్‌గా ఇంటర్ స్టేట్ గ్యాంగ్స్‌ను పట్టుకోవడానికి కావలసిన అన్ని ప్రివెంటివ్ మెజర్స్ తీసుకోవడం జరుగుతోంది. అదే విధంగా స్టేట్ హైవేస్ పైన – కర్నూలు, నంద్యాల, ఇంకా కొన్ని సెంటర్ల పేర్లు వారు చెప్పారు, ఎక్కడెక్కడైతే రాష్ట్రంలో స్పెసిఫిక్‌గా ఇంపార్టెంట్ సెంటర్స్ వున్నాయో, ఇటువంటి సంఘటనలు ఎక్కడెక్కడైతే ఎక్కువగా జరుగుతున్నాయో, వాటిని అన్నిటినీ ఐడెంటిఫై చేయడం జరిగింది, అక్కడ స్పెషల్‌గా కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. కనుకనే ఈ రోజు క్రైమ్ రేటు బాగా తగ్గింది. అలాగే వారు చెప్పిన రోడ్స్ కూడా ఇందులో వున్నాయి.

డా. ఉమ గారు పోలీస్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్స్ గురించి చెప్పారు. It is a good suggestion. దాని గురించి తప్పకుండా ఆలోచన చేస్తాము. ఇటువంటి సంఘటనలు జరిగినపుడు పబ్లిక్ ఏ విధంగా రెస్పాండ్ కావాలి, ఒక సంఘటన జరగగానే దానిపైన ఏ విధంగా సిస్టమ్స్ పెడితే బాగుంటుంది అనే వాటిని తప్పనిసరిగా పరిశీలిస్తాము. అలాగే ఆనం వివేకానంద రెడ్డిగారు కొన్ని సజెషన్స్ ఇచ్చారు.

ఈ మధ్య కాలంలో అందరు ఎస్.పి.లకూ చెప్పాను. పెట్రోలింగ్ బాగా పెంచమని చెప్పాను. యాక్సిడెంట్స్ ఎక్కువగా పెరిగాయి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కొంచం తగ్గాయి కాని, ఇంకా తగ్గించవలసిన అవసరం వుంది. అందుకోసం హైవే పెట్రోలింగ్‌ను బాగా పెంచమని కూడా చెప్పాము. చెకింగ్స్ ఎక్కువ చేయడంవల్ల వాటి ఎఫెక్ట్ బాగా వస్తోంది. వారు చెప్పినట్లుగా వెహికిల్స్ చాలా తక్కువగా వున్నాయి, చాలా వెహికిల్స్ పాతవి అయిపోయాయి. వాటిని రిప్లేస్ చేయాలని అనుకుంటున్నాము. హైవేస్ పైన పెట్రోలింగ్ కోసం కొన్ని వెహికిల్స్‌ను స్పెషల్‌గా డిజైన్ చేయమని చెప్పాము. ఫస్ట్ ఎయిడ్‌లో

కొంత ట్రైనింగ్ కూడా ఇస్తున్నాము. దోపిడీ దొంగలు వచ్చినపుడు ఏ విధంగా రెస్పాండ్ కావాలి అనే దాంట్లో ట్రైనింగ్ ఇచ్చి, స్టేట్ హైవే పెట్రోలింగ్‌ను బాగా స్ట్రెంగ్దెన్ చేస్తున్నాము.

సిబ్బంది గురించి కూడా చెప్పారు. పోలీసు స్టేషన్లలో వున్న సిబ్బందినే ఇందుకు ఉపయోగించడంవల్ల పోలీస్ స్టేషన్లలో సిబ్బంది తగ్గుతున్నారని చెప్పారు. అందువల్ల కొంత ఇబ్బంది వుంది. ఇంటర్నల్‌గా వున్న మ్యాన్ పవర్‌ను యుటిలైజ్ చేసుకోమని చెప్పాను. అక్కడ వున్న పోలీసు స్టేషన్లలో ఇబ్బంది కలుగకుండా ఆలోచన చేస్తున్నాము. అలాగే బాంబే రోడ్ గురించి చెప్పారు. దాని గురించి కూడా పరిశీలిస్తున్నాము.

అలాగే అంబులెన్స్ గురించి చెప్పారు. హైవే పెట్రోలింగ్ వెహికిల్స్ వారికి చిన్న మెడికల్ కిట్స్ కూడా ఇద్దామని అనుకుంటున్నాము. దానికి తోడుగా కొంత ట్రైనింగ్ ఇచ్చినట్లయితే వారు బాగా పెట్రోలింగ్ చేస్తారు, ఇటువంటి ఇన్‌సిడెంట్స్ ఏమైనా జరిగితే, ఇమ్మీడియెట్‌గా అటెండ్ అయ్యేలా ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే, ఇంద్రసేనా రెడ్డి గారు రోడ్స్ కండిషన్స్ గురించి చెప్పి, స్ట్రీట్ లైట్స్ పెట్టాలని అన్నారు. ప్రాక్టికల్‌గా ఎంతవరకూ సాధ్యమో చూడాలి. I think that it may not be possible.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : సోలార్ సిస్టమ్‌లో 2, 3 పాయింట్స్ దగ్గర పెట్టవచ్చు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : దొంగతనం చేసేవారు దానిని పగులగొట్టి చేస్తారు. చేయదలచుకున్నవాడు తాను ఏమి చేయాలనుకున్నాడో అది చేసి తీరతాడు. పైగా హైవేస్ పైన వాటిని కాపాడడం కష్టమవుతుంది. నాలుగు రాళ్లు తీసుకుని పగలగొట్టి వారు చేసే పని వారు చేస్తారు. అది ప్రాక్టికల్‌గా సాధ్యం కాకపోవచ్చని నా అభిప్రాయం.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : పెట్రోలింగ్‌లో వున్న వారికి డే టైమ్‌లోనే తెలిసిపోతుంది, అక్కడ లైట్లు పగలగొట్టారని. నెక్స్ట్ 2, 3 రోజులలో వారు దొంగతనం చేయబోతున్నారని ముందరే తెలిసిపోతుంది. దానిని బట్టి మీరు వర్కవుట్ చేయవచ్చు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అందుకనే సాధ్యాసాధ్యాలు చూస్తామని నేను చెప్పాను. నర్సింహయ్య గారు మాట్లాడుతూ ఇన్‌వెస్టిగేషన్ స్కిల్స్ పెంచాలని చెప్పారు. ఇన్‌వెస్టిగేషన్ స్కిల్స్‌కు సంబంధించి చాలా ఎఫెక్టివ్‌గా చేస్తున్నాము కాబట్టే నేరాలు బాగా తగ్గాయి. అయితే టైమ్ పర్మిట్ చేయడం లేదు, Otherwise, I can give the statistics with regard to the number of cases, ఎన్ని కేసులు ఎక్కడెక్కడ ఎఫెక్టివ్‌గా ట్రయల్ చేసాము, ఎంతమందిని జైళ్లలో పెట్టామో, ఆ వివరాలన్నీ కూడా వున్నాయి. ఆ విధంగా వుంది కాబట్టే చాలా వరకు క్రైమ్ తగ్గినట్లుగా ఫిగర్స్ చెబుతున్నాయి. ఇవి మనం చెప్పేది కాదు, ఎన్.సి.ఆర్.బి. ఇచ్చిన ఫిగర్స్. కేంద్రంలో చాలా తక్కువ క్రైమ్ రేట్ వున్న రాష్ట్రంగా మన రాష్ట్రం వుంది. ఎవ్విరి మంత్ రెగ్యులర్‌గా దీనిని మానిటర్ చేస్తున్నాము. ఏ జిల్లాలో ఏ టైపాఫ్, ఏ నేచరాఫ్ క్రైమ్ జరుగుతోంది, దానిని ఏ విధంగా తగ్గించాలి, ఏ విధంగా ప్రివెంట్ చేయాలి అనేది సైంటిఫిక్‌గా ఒక మెథడాలజీతో చూస్తున్నాము. ఆ విధంగా చేయడంవల్ల మంచి రిజల్ట్స్ వస్తున్నాయి.

## అనంతపురం జిల్లా, నార్పల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతి సమస్య

ప్రశ్న నెం.12( 4542-పై)

శ్రీ కె.జయరాం (సింగనమల)- గౌరవనీయులైన ముఖ్య మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) అనంతపురం జిల్లా, నరపాల మండల ప్రధాన కార్యస్థానంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తగిన వసతి లేని కారణంగా తరగతులను షిఫ్ట్ పద్ధతిలో నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా ?

ఆ) ఆ కళాశాలకు అదనంగా కనీసం 6 గదులను నిర్మించాలనే విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే ప్రభుత్వం ఆ గదులను నిర్మించడానికి సంబంధించిన చర్యలు తీసుకోవడానికి ఎంత కాలం పడుతుంది?

**ముఖ్యమంత్రి తరపున సాంకేతిక విద్య మరియు శిక్షణ శాఖా మంత్రి (శ్రీ ఎం.దామోదర్ రెడ్డి)**

అ) అవునండి

ఆ మరియు ఇ)లేదండి. జూనియర్ కళాశాలను షిఫ్ట్ పద్ధతిలో నిర్వహించడమవుతున్నది. అందుచేత , ఉన్నత పాఠశాలకు చెందిన మొత్తం వసతిని వినియోగించుకోవడం అవుతున్నది. ఇది జూనియర్ కళాశాలను నడపడానికి సరిపోతున్నది.

## గోదావరి నదిపై బాదనకుర్తి వంతెన నిర్మాణం

ప్రశ్న నెం.13(4780)

సర్వశ్రీ టి.వెంకటరమణా రెడ్డి(మెట్‌పల్లి), అయ్యాజీ వేమ,మానేపల్లి(నగరం), ఎం.ఎస్.పార్థసారథి(కదిరి) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కరీంనగర్, అదిలాబాదు మధ్య వున్న గోదావరి నదిపై బాదనకుర్తి వంతెన అవసరమన్న విషయం ప్రభుత్వానికి తెలుసా ?

ఆ) సదరు వంతెన నిర్మిస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసిన మాట కూడా వాస్తవమేనా ?

ఇ) సదరు వంతెన నిర్మాణం పనిని ఎప్పటిలోగా చేపడతారు ?

**రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు)**

అ) అవునండి

ఆ) అవునండి. ఖానాపూర్ వైపు గల వంతెనలను నాబార్డ్ సహాయం క్రింద ప్రతిపాదించడమైంది. మెట్‌పల్లి వైపు గల వంతెనను బి.ఒ.టి. ప్రాతిపదికపై నిర్మించాలని ప్రతిపాదించడమవుతున్నది.

ఇ) పనిని ప్రారంభించిన తరువాత 18 నెలలలో పూర్తి చేయడమవుతుంది.

శ్రీ టి.వెంకట రమణా రెడ్డి : అధ్యక్షా, బాదన కుర్తి వంతెన నిర్మాణానికి గతంలో ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. ఇది ఎంతో ప్రాముఖ్యత గల వంతెన. ఈ వంతెన వల్ల అదిలాబాదు, కరీంనగర్ జిల్లాల ప్రజలకు ఉపయోగం కలుగుతుంది. ఈ వంతెన లేకపోవడం వల్ల గోదావరి దాటడానికి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు, ఎన్నో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. అంతే కాక అక్కడ ఒక షుగర్ ఫ్యాక్టరీ వుంది. అది నడవాలంటే ఖానాపూరు, అదిలాబాదు ప్రాంతాల నుండి షుగర్ కేన్ రావాలి, అందువల్ల అక్కడ వంతెన చాలా ప్రాముఖ్యత సంతరించుకుంది. దీనిని ఎన్నో రోజులుగా పెండింగ్‌లో వుంచారు. మంత్రిగారు నాబార్డ్‌లో కొంచం, బి.ఒ.టి.లో కొంచం తీసుకోవడానికి గ ల కారణాలను గురించి తెలపాలి. బి.ఒ.టి. లో

తీసుకోవడానికి ఎవరూ ముందుకు రాకపోతే కొంచం ఇబ్బంది అవుతుంది. బి.ఒ.టి.లో ఎవరూ రాకపోయినా, వంతెన నిర్మాణానికి ప్రభుత్వం హామీ ఇస్తుందా ? ఎన్ని కోట్ల రూపాయలతో చేపడుతున్నారు, ఎన్ని రోజులలో పూర్తి చేస్తారు?

ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగిందని చెప్పడం చాలా సంతోషకరం. అది వెనుకబడ్డ ప్రాంతం కనుక అక్కడ వంతెన నిర్మాణానికి మంత్రిగారు చొరవ తీసుకుని, అతి త్వరలో పూర్తి చేయాలని కోరుతున్నాను. అక్కడ షుగర్ ఫాక్టరీ పరిస్థితి బాగోలేదు. గతంలో 3 లక్షల టన్నుల చెరకు క్రషింగ్ అయ్యేది ఈ రోజున లక్ష టన్నులకు వచ్చింది. ఈ వంతెన నిర్మాణం చేపడితేనే అక్కడ ఉన్న ప్రజలకు ఏకైక ఆధారిత పరిశ్రమ అయిన నిజాం షుగర్ ఫాక్టరీ నడవడానికి అవకాశం వుంటుంది కాబట్టి మంత్రిగారు ఖచ్చితమైన హామీ ఇవ్వాలి. అది చాలా ప్రాముఖ్యత కలిగిన వంతెన.

శ్రీ జె.రత్నాకర రావు(బుగ్గారం) : బాదన కుర్తి వంతెన గురించి విద్యాసాగర రావు గారు చాలాసార్లు ఈ సభలో ప్రస్తావించారు. వారి నియోజకవర్గమైన మెట్‌పల్లినుంచి బాదన కుర్తి వరకు పాదయాత్ర చేసారు. దాని తరువాత, 10 సంవత్సరాలు అయినా, ఇప్పటికీ అది పూర్తి కాలేదు. అది నా నియోజక వర్గం ద్వారా, జగిత్యాల ద్వారా, హైదరాబాదు రావడానికి చాలా దగ్గరగా వుంటుంది. కనుక దయచేసి ఇప్పటికైనా దానిని పూర్తి చేయడానికి కేంద్ర మంత్రి గారు కాని, ఇక్కడ వున్న మంత్రి గారు కాని ఆలోచన చేస్తే బాగుంటుంది. అక్కడ జగిత్యాల ద గ్గర రు.1.00 కోటితో ఆ ప్రాజక్ట్ పనులను ప్రారంభించడం జరిగింది, కాబట్టి దానిని వెంటనే పూర్తి చేయవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : గౌరవ సభ్యులు చెప్పినట్లుగా అది 2 జిల్లాలకు సంబంధించిన ప్రధానమైన వంతెన కాబట్టి, దానిని నిర్మాణం చేయడానికి ఈనాడు బడ్జెట్‌లో రు.4.62 కోట్లను మొదటి గోదావరి పాయ మీద నాబార్డ్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. రెండవ పాయ మీద రు.8.50 కోట్లతో బి.ఒ.టి. క్రింద టెండర్లను పిలుస్తున్నాము. బి.ఒ.టి.లో రెస్పాన్స్ రాకపోతే, ప్రభుత్వం బాధ్యత వహించి నెక్స్ట్ సీజన్‌లో బ్రిడ్జి యొక్క నిర్మాణం కోసం ఈ ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుంది.

శ్రీ టి.వెంకట రమణా రెడ్డి : నాబార్డ్‌లో రు.4.00 కోట్లతో ప్రతిపాదన తీసుకుని, మిగతాది బి.ఒ.టి.లో తీసుకోవడానికి గల కారణం ఏమిటి? అక్కడ తెలుగుదేశం శాసన సభ్యులు వున్నారు కాబట్టి అక్కడ తీసుకుంటున్నారు. కాని ఇటు వైపున బి.జె.పి. శాసన సభ్యులము వున్నాము. రత్నాకర రావు గారు చెప్పిన ట్లుగా విద్యాసాగర రావుగారు పాదయాత్ర చేయడం జరిగింద.. దీనిని కూడా నాబార్డ్‌లో తీసుకుంటే బాగుంటుంది. ఈ విధమైన పక్షపాత ధోరణి లేకుండా దీని మీద ఖచ్చితమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : ఇటువైపున వెంకట రమణా రెడ్డి గారు వున్నా కూడా తీసుకుంటాము. పార్టీ పరమైన తేడాలు లేవు. పెద్ద నదులైన కృష్ణ, గోదావరి వంటి వాటిపై చేసే బ్రిడ్జిలను బి.ఒ.టి.లో తీసుకుంటాము. ఎక్కువ మొత్తం అవుతుంది కాబట్టి, నాబార్డ్ వాటిపై పెట్టుబడి పెట్టే అకాశాలు లేవు కాబట్టి బి.ఒ.టి.లో తీసుకుంటున్నాము. ఇవతలి వైపు వెంకటరమణా రెడ్డి గారు వున్నా కూడా తేడా రాదని తెలియజేసుకుంటున్నాను.
ఉ.9.00

## కడప జిల్లా ఒంటిమెట్ట చెరువుపై ఎత్తిపోతల పథకం

ప్రశ్న నెం.14(4544-డి.)

సర్వశ్రీ పి. బ్రహ్మయ్య(రాజంపేట), ఎస్.ఎ.ఖలీల్ బాషా(కడప), శ్రీ మతి కె. విజయమ్మ – గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కడప జిల్లాలోని ఒంటిమెట్టు చెరువు పై ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని ఏడవ విడత జన్మభూమి కార్యక్రమంలో మంజూరు చేసిన మాట నిజమేనా?

ఆ) సదరు పథకాన్ని 6 నెలల కాలంలో పూర్తి చేయడం జరుగుతుందని, గతంలో వరదలు సంభవించినప్పుడు ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చిన మాట నిజమేనా?

ఇ) ప్రస్తుత బడ్జెటులో సదరు ప్రాజెక్టును పూర్తి చేయడానికి కావలసిన నిధులను కేటాయించడం జరిగిందా?

ఈ) అయినచో, ఎప్పటిలోగా అది పూర్తి కాగలదు?

**చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ కె.ఇ. ప్రభాకర్ )**

అ) అవునండి.

ఆ) లేదండి.

ఇ) 2002–2003 సంవత్సరంలో ఈ పథకానికై బడ్జెటును కేటాయించడం జరిగింది.

ఈ ) ఈ పథకాన్ని సాధ్యమైనంత త్వరగా 2003–2004 నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడ మయింది.

డా. పి.జగన్మోహనరావు(బొబ్బిలి) :- అధ్యక్షా, సదరు పథకాన్ని 6 నెలల కాలంలో పూర్తి చేయడం జరుగుతుందని, గతంలో వరదలు సంభవించినప్పుడు ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చిన మాట నిజమేనా? అంటే దానిని సమాధానంగా లేదండి అని మంత్రి గారు అన్నారు. ఆరు నెలల కాలంలో పూర్తిచేస్తారని ముఖ్యమంత్రి గారు అన్నారని ముగ్గురు తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రశ్నలో అడిగారు. అంటే వారు అబద్ధం ఆడారా? లేక మంత్రిగారు అబద్ధం ఆడారా? చిత్తశుద్ధి గురించి ప్రశ్నిస్తున్నాను. తెలుగుదేశం పార్టీ వారు ఆడిగితేనే ఈ విధంగా సమాధానం చెపితే, మరి మా పార్టీ (కాంగ్రెస్) వారు అడిగితే ఏమి సమాధానం చెపుతారు.

(అంతరాయం )

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- ప్రశ్న అడిగిన సభ్యులందరూ, సభలో లేకుండా వెళ్లిపోయారంటే దాంట్లో ఏదో కిటుకు ఉంది.

మేడమ్ స్పీకర్ :– ప్రశ్న వేసిన సభ్యులు ప్రస్తుతం సభలో లేరు.

శ్రీ డి.నాగేందర్ :–వారు లేకపోతే మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వరా? బ్రహ్మయ్యగారు, విజయమ్మ గారు బయట ఉన్నారు. ఇంటెన్షనల్‌గానే వారు సభలో లేరు. వారు ప్రశ్న వేశారు, కాబట్టి ఎవరైనా దీనిపైన ప్రశ్నించవచ్చు.

## తమిళనాడు సరిహద్దు వద్ద గల రోడ్లను నిర్లక్ష్యం చేయుట

ప్రశ్న నెం.15(4631.)

శ్రీ అర్. చెంగారెడ్డి (నగరి)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) తమిళనాడు రాష్ట్రాన్ని ఆనుకొనివున్న సరిహద్దు రోడ్లను చిరకాలంగా విస్మరించి, బాగా నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవమేనా ?
ఆ) అయితే, అందుకుగల కారణాలు ఏమిటి?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ః–**

అ మరియు ఆ) తమిళనాడు రాష్ట్రాన్ని అనుకొనివున్న 13 సరిహద్దు రోడ్లను రోడ్లు, భవనాల శాఖ వివిధ పథకాల క్రింద నిర్వహిస్తున్నది.

శ్రీ ఆర్.చెంగారెడ్డి :– అధ్యక్షా, మంత్రి గార్ని, తమిళనాడు రాష్ట్రాన్ని అనుకొనివున్న సరిహద్దు రోడ్లను చిరకాలంగా విస్మరించి, బాగా నిర్లక్ష్యం చేసిన మాట వాస్తమేనా, అయితే, అందుకుగల కారణాలు ఏమిటి? అని అడిగితే తమిళనాడు రాష్ట్రాన్ని అనుకొనివున్న 13 సరిహద్దు రోడ్లను, రోడ్లు, భవనాల శాఖ వివిధ పథకాల క్రింద నిర్వహిస్తున్నదని, సమాధానం చాలా వేగ్‌గా ఇచ్చారు. సుమారు 46 బార్డర్ రోడ్లు ఉన్నాయి. వీటిని వేటిక్రింద తీసుకొంటారు. 13 సరిహద్దు రోడ్లని మంత్రిగారు అన్నారు. వాటిని ఏ పథకం క్రింద తీసుకొన్నారు. ఏ ఏ రోడ్లకు ప్రాధాన్యతనిచ్చి చేస్తున్నారు. దీనికి కావాల్సిన ఫండ్స్‌ని సమకూరుస్తున్నారా? రోడ్ల అభివద్ధి అ సివిలైజేషన్‌కి అద్దం పడుతుంది. బార్డర్ రోడ్లకు ప్రాధాన్యత నివ్వాల్సిన అవసరం ఉంది. సరైన సమాధానం చెప్పాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– గౌరవ సభ్యులు చెప్పిన 13 రోడ్లులో 46 రోడ్లు ఆర్ అండ్ బి వారికి సంబంధించినవి. ఈ పదమూడు రోడ్లు తమిళనాడుని కలుపుతున్నాయి. వీటి పూర్తి మరమ్మత్తుల నిమిత్తం చర్యలు తీసుకొంటున్నాము. వేపగుంట నుండి నిడియం రోడ్డుకి రూ.15 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. తిరుత్తణి నుండి నగరి, నాగులాపురం రోడ్డుకి రూ.25 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. పెన్నలూరిపేట నుండి వెంగళత్తూరు రోడ్డుకి రూ.28 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. పుత్తూరు నుండి సత్యవీడు రోడ్డుని స్టేట్ హైవే ప్రాజక్టు క్రింద , కావేరీపేట నుండి సత్యవీడు రోడ్డుకి రూ.6లక్షలు ఖర్చు చేయడం జరిగింది. సెట్టేరు నుండి కనకమ్మ సత్రం కి రూ.18 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. కావేటిపురం, ఓజీపురం కి రూ.26 లక్షలు ఫుడ్ ఫర్ వర్క్ క్రింద మెటలింగ్ నిమిత్తం చేయడం జరిగింది. బుగ్గా – ఇళత్తూరు రహదారికి రూ.71 లక్షలు నాబార్డు నిధులతో పనులు జరుగుతున్నాయి. మిగతావి టేకోవర్ రోడ్లు ఉన్నాయి. అవి నాబార్డుకి ప్రపోజ్ చేశాము. జిల్లా పరిషత్ నుండి వచ్చిన రోడ్లు కూడా ప్రయాణానికి అనుకూలంగా ఉండేట్లు మరమ్మత్తులు చేయిస్తున్నాము. కొత్త రోడ్ల నిర్మాణంకి రూ.4 వేల 750 కోట్లు ఇచ్చినట్లు చంగారెడ్డి గార్కి తెలుసు. మిగతా రోడ్లుకు కూడా రీపేర్స్ చేయాల్సి ఉంటే వాటిని చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :– అధ్యక్ష, మంత్రి గారు సమాధానం వేగ్‌గా ఇచ్చారు. పర్టిక్యులర్స్ ఇచ్చిన దాంట్లో వాస్తవాలు లేనేలేవు. మంత్రి గారు వాస్తవాలు చెప్పకపోతే ఎట్లా? వేపగుంట నుండి నిడియం రోడ్డు గురించి చెప్పారు. ఇంతవరకు రీపేర్స్ చేయలేదు. మరి రూ.18 లక్షలు ఎక్కడ ఖర్చు చేశారు? సంబంధిత శాఖ వారు రూ.18 లక్షలు కావాలని ప్రభుత్వాన్ని అడిగారు. అడిగితే ఖర్చు చేసినట్లు లెఖ్ఖా ? ప్రభుత్వం ఇంతవరకు సాంక్షన్ ఇవ్వలేదు. ఇవ్వకుండానే ఖర్చు చేశామని చెప్పి వాస్తవాలు చెప్పకుండా పోతే ఎట్లా? తిరుత్తణి – రేణిగుంట రోడ్డు అక్రాస్ పుసెస్థిని రివర్‌పై రోడ్డు కమ్ ఓవర్ బ్రిడ్జ్ కట్టారు. అది ఇన్‌కంప్లీట్‌గా ఉంది. దీనికి అప్రోచ్ రోడ్డు లేదు. ఇది అయిదారు సంవత్సరాలుగా అట్లాగే ఉంది. ఇది గాజుల మాణ్యం దగ్గర

ఉంది. ముఖ్యమంత్రి గారు కూడా దీన్ని చూశారని అనుకొంటాను. అది నిరుపయోగంగా ఉంది. దీనిని ఎప్పుడు పూర్తి చేస్తారు. ఈ బార్డర్ రోడ్లను అభివృద్ధి చేయడానికి నాబార్డుకి ప్రపోజల్స్ పంపిన మాటా వాస్తవమేనా? దీన్ని ఒక ప్రత్యేక ప్యాకేజీ క్రింద తీసుకొని ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :– బ్రిడ్జ్ అప్రోచ్ విషయమై చెప్పారు. వెంటనే అటెండ్ చేసి కంప్లీట్ చేస్తాము. నాబార్డు నుండి వచ్చే అమౌంటు రాష్ట్రం మొత్తం లోని జిల్లాపరిషత్ టేకెనోవర్ రోడ్సు, ఆర్ అండ్ బి రోడ్లలో ఏ రోడ్లు బాగాలేవో వాటిని తప్పకుండా టేకప్ చేస్తాము. జిల్లా పరిషత్ టేకెన్ఓవర్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లని నాబార్డు నిధులతోనే కాకుండా ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తున్నాము. ఆ చెప్పిన స్పెషల్ రీపేర్స్ అన్ని సాంక్షన్ చేశాము. పనులు జరుగుతున్నాయి. జరగని వాటిలో ఏవైనా రోడ్లు అధ్వాన్నంగా ఉంటే వాటిని అటెండ్ చేస్తామని తెలియ జేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :– అధ్యక్షా, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర బార్డర్ ఏరియాల్లో ఉన్నటువంటి బార్డర్ నియోజకవర్గాలు ఏవైతే ఉన్నాయో అక్కడ ఉన్న రోడ్లను డెవలప్ చేయడానికి ప్రత్యేకమైన ఒక ప్యాకేజీగానీ, పథకంగానీ రూపొందించే ఆలోచన ఉందా? బార్డర్ ఏరియాల్లో ఉన్న ఎమ్.ఎల్.ఏ. లతో, మంత్రి గారు సంబంధిత అధికార్లను పిలిపించి రోడ్ల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకోడానికి సమావేశాన్ని ఏర్పాటు చేస్తారా ?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :–ఇంటర్ స్టేట్ రోడ్లకి అత్యధిక ప్రాధాన్యతని ఇస్తున్నాము. ప్రక్క రాష్ట్రాల రోడ్లతో కలిపితే మన రాష్ట్ర ప్రజలకు, వ్యవసాయోత్పత్తులు తదితర వస్తువుల రవాణాకి గాను సౌకర్యాలు మెరుగుపడతాయి. మాకు వచ్చిన నిధుల నుండి ఇంటర్ స్టేట్ రోడ్లకే అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నాము.

ఉ.9.10

MADAM SPEAKER: Question No. 16(4548) is postponed at the request of the member.

## విశాఖపట్టణం, ఎక్స్‌పోర్టు ప్రాసెసింగ్ జోన్‌లో కార్మిక చట్టాలను అమలు చేయక పోవుట

ప్రశ్న నెం.17(4537 – పై.)

సర్వశ్రీ ఎస్. రాజయ్య(భద్రాచలం), శ్రీ నోముల నర్సింహయ్య – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ ) విశాఖపట్టణంలోని ఎక్స్‌పోర్టు ప్రాసెసింగ్ జోనులో కార్మిక చట్టాలు అమలు పరచకుండా వుండేందుకు ప్రభుత్వం అంగీకరించిన విషయం వాస్తవమేనా, అయితే, ఆ వివరాలేమిటి ?

ఆ) అయితే, కార్మిక హక్కులను ఏ విధంగా పరిరక్షించాలని ప్రతిపాదించారు.

ఇ) వరల్డ్‌వైడ్ డైమండ్ మ్యాన్యుఫాక్చరింగ్ ప్రయివేట్ లిమిటెడ్ ఉద్యోగులపై జరుగుతున్న అణిచివేత చర్యల గురించి ప్రభుత్వానికి తెలుసా, అయితే, ఆ ప్రాంతంలోని చట్టాల పరిరక్షణ కోసం ఏదైనా చర్య తీసుకున్నారా ?

**ముఖ్యమంత్రి గారి తరపున పర్యాటక శాఖ మంత్రి ( శ్రీ టి. శ్రీనివాసయాదవ్ )**

అ) లేదండి.

ఆ) విశాఖపట్టణం ఎక్స్‌పోర్టు ప్రాసెసింగ్ జోనులో కార్మిక చట్టాలు అమలుచేయడం జరుగుతున్నది. ఈ జోనుకు సంబంధించి విశాఖపట్నం ఎక్స్‌పోర్టు ప్రాసెసింగ్ జోను డెవలప్‌మెంట్ కమీషనర్‌కు లేబర్ కమీషనర్ అధికారాలను ఇవ్వడమయింది.
ఇ) మెసర్స్ వరల్డ్‌వైడ్ డైమండ్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఉద్యోగులపై ఎటువంటి అణచివేత చర్యలు తీసుకోలేదు. వర్తించే అన్ని కార్మిక చట్టాలను మెసర్స్ వరల్డ్‌వైడ్ డైమండ్ మ్యాన్యుఫాక్చరర్స్ ప్రయివేటు లిమిటెడ్ అమలుపరచేటట్లు ప్రభుత్వం చూస్తున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నిండు సభలో మంత్రిగారు తప్పుడు సమాచారం చెపుతారని ఊహించలేదు. వజ్రాలు తయారుచేసే కార్మికులు అధ్వాన్నమైన స్థితిలో ఉన్నారు. ''ఇంటిపేరు కస్తూరి వారు, ఇల్లు చూస్తే గబ్బిలాల కంపు'' అన్న చందంగా ఆ కార్మికులు కొట్టుమిట్టాడుతున్నారు. వారికి కనీస వేతనాలు అమలు చేయడం లేదు. భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ విద్యాధరరావు గారు ఏప్రియల్ మాసములో వజ్రాల తయారీ ఫ్యాక్టరీని సందర్శించారు. అక్కడ పనిచేసే కార్మికుల సమస్యలను చూసి, వాటిని పరిష్కరిస్తానుని హామి ఇచ్చారు. ఎక్స్‌పోర్టు ప్రాసెసింగ్ జోన్‌లో రూ. 500 నుండి 1800 వరకు వేతనాలు కార్మికులకు ఇస్తున్నారు. కనీస వేతనాలు అసలు అమలుచేయడం లేదు. బెల్జియం తదితర దేశాల నుండి వచ్చిన పెద్దపెద్ద వారితో వ్యాపారం చేస్తామంటే మేము వద్దనిఅనడం లేదు. మనకు విదేశీ మారక ద్రవ్యం వస్తుంది. మీరు అక్కడ కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని కోరుతున్నాను. భారతదేశంలో ఉన్న కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరుతున్నాను. మంత్రి అయ్యనపాత్రుడు గారు, జిల్లా కలక్టర్ గారు నెగోషియేట్ చేసి కార్మికులను పిలిచి మాట్లాడతామని చెప్పారు. మంత్రి గారు ఈ విధంగా సభని తప్పుదారి పట్టిస్తున్నారు.

శ్రీ టి. శ్రీనివాస్‌యాదవ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు గతంలో శ్రీ అయ్యన్నపాత్రుడు, స్థానిక పార్లమెంట్ సభ్యులు అక్కడ ఉన్న అధికారులను కూర్చోబెట్టి మాట్లాడడం జరిగింది. ఏప్రియల్ మాసంలో మేజర్ ఇండస్ట్రీస్ మంత్రి గారు అక్కడ ఉన్న కార్మికుల యాజమాన్యాన్ని పిలిచి మాట్లాడిన తరువాత, అక్కడ ఇప్పుడు శాంతియుత వాతావరణంలో పరిశ్రమ పనిచేస్తోందని తెలియజేస్తున్నాను. భారతదేశంలో అనేక ఎక్స్‌పోర్టు ప్రాసెసింగ్ జోన్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. దీంట్లో భాగంగానే ఈ విశాఖ జోన్‌ని ఏర్పాటు చేశారు. పవర్స్‌ని కూడా అక్కడ ఒక అధికారికి ఇవ్వడం జరిగింది. ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించడానికి అధికారులు ఉన్నారు. శాంతియుత వాతావరణంలో అక్కడ పరిశ్రమ పనిచేస్తోందని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- మంత్రి గారు అబద్ధం చెపుతున్నారు. కార్మికులపై అణచివేత జరుగుతోంది. యునియన్‌ని ఏర్పాటు చేసుకొంటే ఖచ్చితంగా వారిని సస్పెండ్ చేస్తామని బెదిరిస్తున్నారు. కనీసవేతనాలు అమలు చేయడం లేదు. రాష్ట్రంలో ఉన్న ఇతర ఫ్యాక్టరీల వారు, కనీసవేతనాలను అమలు పరచకపోతే శిక్షిస్తున్నారు. మరి ఇక్కడ ప్రభుత్వమే కనీస వేతనాలను అమలు పరచకపోతే, ప్రభుత్వాన్ని ఎవరు శిక్షించాలి. ఇవి వాస్తవాలైనప్పటికి మీరు కాదంటున్నారు. అందుకని మంత్రి గారు ఇచ్చిన తప్పుడు సమాధానం విషయమై మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

## ధర్మవరం పట్టునేత పనివారిని వ్యాపారస్తులు మోసగించుట

ప్రశ్న నెం .18(4536 ఎ.)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి)- గౌరవనీయులైన చిన్నతరహా నీటిపారుదల, పట్టు పరిశ్రమ భూగర్భ జల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అనంతపురం జిల్లా ధర్మవరం పట్టునేత పనివారిని వివిధ వ్యాపారస్థులు, వివిధ స్థలాలలో రూ. 32 కోట్ల మేరకు మోసగించిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా:
ఆ) అయినచో ఆ మొత్తాన్ని తిరిగి రాబట్టుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**శ్రీ కె.ఇ.ప్రభాకర్ :-**

అ) లేదండి.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, ఈ ప్రశ్నని మేము హోం శాఖ మంత్రి గార్కి వేశాను. అది చిన్నతరహా నీటిపారుదల, పట్టు పరిశ్రమ భూగర్భ జల శాఖ మంత్రి గార్కి ఎట్లా వెళ్లిందో తెలియదు. ఆయన నాకు తెలియదు, నాకు తెలియదు అని సమాధానము కాక ఇంకేమి చెపుతారు.

MADAM SPEAKER: Can I postpone the question?

SRI J.C. DIWAKAR REDDY: Yes please. It has to go to the Hon'ble Home Minister.

MADAM SPEAKER: Question No.18(4536.A) is postponed at the request of the member.

## చిత్తూరు జిల్లాలో బి. కొత్తకోట నుండి దేవుల చెరువు వరకూ రోడ్డు వేయుట

ప్రశ్న నెం.19(4548 పై.)

శ్రీమతి ఆర్. శోభ(మదనపల్లి) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) చిత్తూరు జిల్లా, మదనపల్లి నియోజకవర్గంలో బి. కొత్తకోట నుండి దేవుల చెరువు వరకు ఒక రోడ్డును వేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా ?
ఆ) అయితే, ఆ రోడ్డును ఎప్పుడు ప్రారంభించి, పూర్తి చేస్తారు ?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :-**

అ, ఆ) రోడ్డులోని 4 కి.మీ. పొడవు గల ఒక భాగాన్ని నాబార్డు సహాయంతో ప్రతిపాదించడమయింది. నాబార్డు నుండి మంజూరు అందిన తరువాత ఆ పనిని చేపట్టడమవుతుంది.

*****

శ్రీమతి ఆర్. శోభ :- అధ్యక్షా, బి. కొత్తకోట నుండి దేవుల చెరువు రోడ్డు ఇటు మదనపల్లి నియోజకవర్గంలో, అలాగే తంబాళపల్లి నియోజకవర్గంలో ఉంది. తంబాళపల్లి నియోజకవర్గం ఉన్న రోడ్డు నాలుగు సంవత్సరాల క్రితమే బి.టి. తో వేయడం జరిగింది. కానీ, మదనపల్లి నియోజకవర్గంలో ఉన్న నాలుగు కి.మీ. రోడ్డు ఇంతవరకు మెటలింగ్ చేయలేదు. ఈ రోడ్డున

వెళ్లడానికి టెంపో, ఆటో వారు నిరాకరిస్తున్నారు. ప్రజలు ఇబ్బందికి గురౌతున్నారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు తొందరగా రోడ్డు పనులు పూర్తి చేయించడానికి గాను చర్యలుగైకొనాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, బి. కోత్తకోట, పచ్చలాపురం రోడ్డు 12.2కి.మీ.ఉంది. ఇది జిల్లా పరిషత్ నుండి టేకోవర్ చేశాము. రేపూరి కోట దేవులచెరువు, గుండ్లపల్లి రహదారి కూడా జడ్.పి. నుండి తీసుకోవడం జరిగింది. వీటికి 0 నుండి 3/6 వరకు, మెటల్ రోడ్డు వేశాము. 3/6 నుండి 7/2 వరకు పంచాయితీరాజ్ నుండి మెటల్ రోడ్డు వేశాము. 7/2 నుండి 8/4 వరకు బి.టి. రోడ్డు వేశాము. 8/4 నుండి 8/6 వరకు మెటల్ రోడ్డు వేస్తున్నము. 8/6 నుండి12/2 వరకు పంచాయితీ రాజ్ లో తారు రోడ్డు వేయడం జరిగింది. మిగతా భాగాన్ని నాబార్డు నిధులతో వెయనున్నాము. దీనికి గాను రూ.85లక్షలు కావాలి. ఈ సంవత్సరం రూ. 44 లక్షలు సాంక్షన్ చేశారు. వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

## సహాయ ప్రభుత్వ న్యాయవాదుల ఖాళీ పదవుల భర్తీ

ప్రశ్న నెం.20(4808 )

సర్వశ్రీ సి. కృష్ణయాదవ్(హిమాయత్‌నగర్), జి.సాయన్న(కంటోన్మెంట్), శ్రీరామ్ భద్రయ్య – గౌరవనీయులైన న్యాయ, కోర్టుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైకోర్టులో ప్రస్తుతం అసిస్టెంటు గవర్నమెంటు ప్లీడర్ల పోస్టులు ఎన్ని ఖాళీగా వున్నాయి ?
ఆ) సదరు పోస్టులను ఎప్పటికి భర్తీ చేస్తారు? ఈ విషయమై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన గడువు తేదీ ఏది ?
ఇ) సదరు పోస్టులను భర్తీ చేసేటప్పుడు రిజర్వేషను నియమాన్ని పాటిస్తారా?
ఈ) అసిస్టెంటు గవర్నమెంట్ ప్లీడర్ నియామకాలలో రిజర్వేషనును నియమాన్ని కొన్ని కోర్టులు అతిక్రమిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసా? అయితే, దానిపై ప్రభుత్వం తీసుకున్న నివారక చర్యలు ఏమిటి?

**న్యాయ, కోర్టుల శాఖ మంత్రి ( శ్రీ పి.చంద్రశేఖర్ )**

అ) ఆరు పదవులు.
ఆ) సాధారణంగా పోస్టులలో పనిచేస్తున్న వారి పదవీకాలం ముగిసిన తరువాత, వాటిని భర్తీ చేయడమవుతుంది. పోస్టులను రెగ్యులరు ప్రాతిపదికపై భర్తీ చేసేంతవరకు, అడ్వకేటు జనరలు సలహాలపై ఇన్‌ఛార్జీల నియామకపు ఏర్పాట్లు చేయడమవుతుంది. ఈ విషయమై ప్రభుత్వం ఎటువంటి గడువు తేదీని నిర్ణయించలేదు.
ఇ) 2000, ఆంధ్రప్రదేశ్ న్యాయాధికారుల (నియామకం, సర్వీసు షరుతులు) ఆదేశాలలోని 7వ ఆదేశం ప్రస్తుత విషయానికి వర్తిస్తుంది. సదరు ఆదేశాల ప్రకారం, ఎంపిక ప్రాధమికంగా ప్రతిభ, పాటవాల ఆధారంగా వుండాలి.

ఎస్.సి. ఎస్.టి. బి.సి. ల సభ్యులకు వరుసగా 15 శాతం 6శాతం, 25 శాతం దామాషా ప్రకారం సమాన ప్రాతినిధ్యం కల్పించేందుకు అన్ని విధాల కృషి చేయాలి. అన్ని క్యాటగిరిలలోను మహిళలకు సబబైన ప్రాతినిధ్యం కల్పించాలి.

ప్రతిభ, పాటవాలు సమానమైనప్పుడు, ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. సభ్యులకు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వ డమవుతున్నది.

ఈ) కోర్టులకు న్యాయాధికారుల నియామకంతో ఎటువంటి సంబంధం లేదు. ప్రభుత్వం 2000, ఆంధ్రప్రదేశ్ న్యాయాధికారుల (నియామకం, సర్వీసుల షరతుల) ఆదేలలోని 7వ ఆదేశాన్ని పాటిస్తూ హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ అడ్వకేటు జనరలుతో సంప్రదించి, హైకోర్టులో అసిస్టెంటు గవర్నమెంట ప్లీడర్ల నియామకాన్ని చేస్తున్నది.

ప్రభుత్వం సంబంధిత జిల్లా కలెక్టర్లతో సంప్రదించి, సబార్డినేటు కోర్టులలో అసిస్టెంటు గవర్నమెంటు ప్లీడర్లు/ గవర్నమెంటు ప్లీడర్లను భర్తీ చేసింది. వీరిలో 93 మంది ఓసిలు 49 మంది బిసిలు, 15 మంది ఎస్.సి.లు ఒక ఎస్.టి. అభ్యర్థులు ఉన్నారు. వీరిలో 11 మంది మహిళా అభ్యర్థులు కూడా చేరి ఉన్నారు.
ఉ.9.20

శ్రీ సి. కృష్ణ యాదవ్ :- అధ్యక్షా, తమ ద్వారా మంత్రి గారిని కోరేది, ప్రభుత్వం తరఫున కేసులు వాదించడానికి టర్మ్ ఐపోయిన తర్వాత కూడా ఎజిపిలుగా కంటిన్యూ అవుతున్న విషయం వాస్తవమా? కేసులను సత్వరం పరిష్కారం చేయడంలో ప్రభుత్వానికి ఇక్కడ నష్టం జరుగుతోంది. ప్రజలకు న్యాయం జరగడం లేదన్న విషయం వాస్తవమా? అదే విధంగా స్టాండింగ్ కౌన్సిల్స్ పవర్స్ విషయంలో తీవ్రమైన జాప్యం జరుగుతున్నదని న్యాయమూర్తులు, న్యాయవాదులు చెబుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? టెంపరరీగా వున్న వారు కంటిన్యూ అవుతున్న విషయం వాస్తవమా? ఎప్పటిలోగా ఆ పోస్టులను భర్తీ చేస్తారు? ఇందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి మళ్లీ మహిళలకు కూడా కేటాయించే ప్రతిపాదన ఏదైనా పరిశీలనలో ఉందా లేదా అన్నది తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, జిల్లా కోర్టులలో వున్న జిల్లా జడ్జీల పదోన్నతి కొరకు వారికి ప్రపోర్షనేట్ కోటా హై కోర్ట్‌లో లేదు అన్న విషయం తమ దృష్టికి వచ్చినదీ లేనిదీ తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఎజిపిల పోస్ట్‌లను ఈ రోజు రెలెవెంట్‌గా కాకుండా సిక్స్ పాయింట్ ఫార్ములాకు వ్యతిరేకంగా కోర్టులలో అపాయింట్ చేస్తున్నారు. ఆ విషయం తమ దృష్టికి వచ్చిందా? దానిపై మీరు ఏ విధమైన చర్య తీసుకున్నారు? అలాగే ఎంప్లాయ్‌మెంట్ భర్తీ విషయంలో జిల్లా కోర్ట్‌లలో హైకోర్ట్‌లలో డైరెక్ట్‌గా రిక్రూట్‌మెంట్ జరుగుతున్నది. ఆ విషయంలో ఏ విధమైన చర్యలు తీసుకున్నారో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. చంద్ర శేఖర్ :- అధ్యక్షా, ఇది కోర్టులలో ఎజిపి, జిపి లకు సంబంధించిన ప్రశ్న. కృష్ణ యాదవ్ గారు అడిగినట్లు టర్మ్ ఐపోయిన తర్వాత కూడా చాలా మంది కంటిన్యూ అవుతున్నారు. ఐతే మేము ప్రత్యేకంగా ఈ విషయమై కలెక్టర్స్ అందరికీ టర్మ్ అయిపోగానే ఆరు నెలల ముందుగానే వారిని పంపించవలసిందిగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. టర్మ్ అయిన తర్వాత ఎవరినీ కంటిన్యూ చేయవద్దని చెప్పాము. టర్మ్ అయిపోయిన వారిని తీసి వేసి అతని బాధ్యతలను ఇన్‌చార్జ్ ఆఫీసరుకు ఇవ్వవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అడ్వకేట్ జనరల్స్ ఎక్కడైతే సరిగా పని చేయరో, ఎక్కడైతే గవర్నమెంట్ కేసులు ఓడి పోతున్నారో అక్కడ వారిపై చర్యలను కూడా తీసుకుంటున్నాము. వారి పర్ఫామెన్స్‌ను రెవ్యూ చేయడానికిగాను జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్స్, ఇక్కడ హైదరాబాద్‌లో సెక్రటరీ ఉంటారు.

ఇంద్రసేనా రెడ్డి గారు అడిగిన ప్రశ్న జిల్లాకు సంబంధించింది కాదు. హై కోర్ట్‌కు సంబంధించింది. హై కోర్ట్ ప్రభుత్వానికి సంబంధించి ప్లాన్ తయారు చేసుకుంటారు. వారు ఏ జడ్జ్‌లకు ప్రమోషన్స్ ఇవ్వాలన్న విషయంలో ప్లాన్ చేసుకుంటారు. జిల్లా కోర్ట్ అప్పాయింట్‌మెంట్స్ మాత్రం హైకోర్ట్ పరిధిలో ఉంటాయి. హైకోర్ట్‌కు సంబంధం లేదు. వాళ్లు కూడా ఈ మధ్య రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటిస్తున్నారు. కృష్ణ యాదవ్ మహిళా రిజర్వేషన్స్ గురించి అడిగారు. మహిళా

రిజర్వేషను కూడా మొత్తం చేయబడిన అప్పాయింట్‌మెంట్స్ లో లార్జ్ స్థాయిలో కల్పించబడింది. అంటే మొత్తం 11 మంది మహిళలకు అవకాశం ఇవ్వడం జరిగింది. ఎంప్లాయిమెంట్ విషయంలో పోస్టులను భర్తీ చేసేందుకుగాను ముందుగా పేపర్స్‌లో నోటిఫై చేసి కాల్‌ఫర్ చేస్తున్నాము. దాని ప్రకారం ఎపాయింట్ చేయడం జరుగుతోంది.

శ్రీ సి. కృష్ణ యాదవ్ :-అధ్యక్షా, మంత్రి గారు టర్మ్ ఐపోయిన ఎజిపిలు కంటిన్యూ అవుతున్న విషయం వాస్తవం అన్నారు. ఆ పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? స్టాండింగ్ కౌన్సిల్ విషయం డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించింది. ఎండోమెంట్స్, వివిధ డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన స్టాడింగ్ కౌన్సిల్స్ లేకపోవడం వల్ల ప్రభుత్వానికి నష్టం కలుగుతున్నది . కేసులు సత్వర పరిష్కారం కావడం లేదు. ప్రజలకు న్యాయం జరగడం లేదు. కనుక వీటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఎప్పటిలోగా భర్తీ చేస్తారో గౌరవ మంత్రి గారు తెలియచేయాలి.

శ్రీ పి. చంద్ర శేఖర్ :- అధ్యక్షా, ఈ విషయమై మాట్లాడటం జరిగింది. వారు జరుపుతున్న నియామకాలలో సిక్స్ పాయింట్ ఫార్ములాను పాటిస్తున్నారు. ఏ జిల్లాకు సంబంధించిన వారిని ఆ జిల్లాలో అప్పాయింట్ చేయడం జరుగుతోంది. బయటి వారిని తీసుకోవడం లేదు. క్యాటగారికల్‌గా రూల్ ఆఫ్ రిజర్వేషన్ వారు పాటిస్తున్నారు. విమెన్ చేయలేని వెకెన్సీస్‌ను క్యాటగారికల్‌గా మార్చమని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. స్టాండింగ్ కౌన్సిల్ విషయంలో అన్ని డిపార్ట్‌మెంట్స్ కు ఏ డిపార్ట్‌మెంటుకు ఆ డిపార్టుమెంటు వారే ఒక స్టాండింగ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసుకోవాలసిందిగా చెప్పాము. వారు ఆ విధంగా ఏర్పాటు చేసుకుంటున్నారు.

హైకోర్టులలో ఐతే అడ్వకేట్ జనరల్స్‌ను పంపించమని చెప్పాము. ఎ.జి. గారు గవర్నమెంట్‌కు లిస్ట్ పంపిస్తున్నారు. దాని ద్వారా అప్పాయింట్ చేస్తున్నాము. టర్మ్ ఐపోయిన తర్వాంత కంటిన్యూ అవుతున్న వారిని తీసి వేయవలసిందిగా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. ఖాళీ అయిన స్థానాలలో టర్మ్‌లో ఉన్న వారిని ఇన్‌చార్జ్‌గా పెట్టవలసిందిగా చెప్పడం జరిగింది.

శ్రీ జి. సాయన్న :- అధ్యక్షా, హైకోర్ట్, సివిల్ కోర్టుల విషయమై తమ ద్వారా మంత్రి గారిని అడిగేది, ఒక టర్మ్ అయిపోయన తర్వాత మళ్లీ రెండవ టర్మ్ అయిపోయిన వారు కూడా ఉన్నారు. కలెక్టర్స్ ద్వారా ఈ విషయం గత సెప్టెంబరులో రిపోర్ట్ పంపించడం జరిగింది . ఆ విధమైన జాప్యం వల్ల చాలా మంది ఉత్సాహంగా పని చేయలేకపోతున్నారు. కనుక వెంటనే తగు చర్యలకు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకు జాప్యం జరుగుతోందో తెలుపమని కోరుతున్నాను. గెజిట్ నోటిఫికేషన్ మార్చ్, 2001లో వచ్చినప్పటికీ, కలెక్టర్స్ ప్యానల్ లిస్ట్ పంపినప్పటికీ జాప్యం చేయడానికి కారణం ఏమిటో తెలుపవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. చంద్ర శేఖర్ :- స్పెసిఫిక్‌గా మేము కలెక్టర్స్‌కు ఆదేశాలు ఇచ్చాము. మొన్న ఫస్ట్ జూలైలో టర్మ్ ఐపోయిన వారిని వెంటనే రిమూవ్ చేయాలని చెప్పాము. వాళ్ల వద్ద ఉన్న ఫైల్స్‌ను ఇన్ చార్జ్‌లకు ఇవ్వమని చెప్పడం జరిగింది. కలెక్టర్స్‌ను ఈ విషయాలపై దృష్టి పెట్టమని చెప్పడం జరిగింది. ఏదైనా స్పెసిఫిక్ కేసులుంటే తమరు చెప్పినట్లయితే తప్పకుండా చూస్తామని తెలియజేస్తున్నాను.

## విజయనగరం జిల్లా, సాలూరు మండలంలో స్వర్ణముఖి త్రాగునీటి ప్రాజెక్టు మంజూరు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 20-ఎ( 5205)

శ్రీ ఆర్.పి.భాంజ్‌దేవ్(సాలూరు) – గౌరవనీయులైన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ ) విజయనగరం జిల్లా సాలూరు నియోజక వర్గం , సాలూరు మండలం భూగువలస గ్రామంలోనూ, 19 ఇతర నివాస ప్రాంతాలలోనూ సి.పి.డబ్ల్యు.ఎస్.లను ఏర్పాటు చేయడానికై స్వర్ణముఖి త్రాగు నీటి ప్రాజెక్ట్‌ను మంజూరు చేసే ప్రతిపాదనలు ఏవైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా?
ఆ) అయితే, అవి ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి?

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి ( శ్రీ పి. శ్రీనివాస రెడ్డి ):–**

అ) అవునండీ.
ఆ) సవివరమైన నివాస ప్రాంత సర్వే జరుగుతున్నది.

శ్రీ ఆర్.పి. భాంజ్ దేవ్ :– అధ్యక్షా, ప్రభుత్వం అన్నిటికంటే త్రాగు నీటికి ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తున్న తరుణంలో సాలూరు మండల పరిధిలో ఉన్న భూగు వలస గ్రామంలోనూ, ఇతర 19 వెనుకబడిన గ్రామాలకు , అదీ మంచినీటికి ఇబ్బంది పడుతున్న గ్రామాలకు స్వర్ణముఖి నది ద్వారా త్రాగు నీటి ప్రాజెక్ట్ అవసరం చాలా ఉంది. నేడు త్రాగు నీటి ప్రాజెక్టులకు చాలా ఖర్చు పెడుతున్నారు. ఇది అతి తక్కువ ఎస్టిమేషన్ కలిగిన ప్రాజెక్ట్. దీనికి రూ. 1.60 కోట్లు అవుతుందని అంచనా వేయబడి ప్రతిపాదించబడింది. ఈ ప్రాజెక్ట్‌ను ఎప్పటిలోగా సర్వే పూర్తి చేసి స్కీము మంజూరు చేస్తారో తెలుప వలసిందిగా మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, ఈ రోజు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో మంచి నీటి ప్రాజెక్ట్‌లు మొదలు పెట్టి పూర్తి కాకుండా సగంలో ఆగిపోయాయి. అందుమూలంగా ప్రజలు త్రాగు నీటికై చాలా ఇబ్బందులు పడుతున్నారు. సాలూరు నియోజక వర్గంలో ఉన్నటువంటి మంచి నీటి పథకానికి చాలా తక్కువ ఖర్చవుతుంది. సుమారు రూ. 1.60 కోట్లు అని అంచనా వేయబడింది. ఈ రోజు కొన్ని వేల కోట్ల రూపాయలతో మనం ఈ కార్యక్రమాలను చేస్తున్నాము. అలాంటి వాటితో పోలిస్తే ఇది అతి తక్కువ ఖర్చుతో కూడిన ప్రాజెక్ట్. కనుక దీనిని టైమ్ బౌండు పెట్టుకుని త్వరలో ఈ కార్యక్రమాన్ని చేయాలని కోరుతున్నాను.

శ్రీకాకుళం జిల్లా వంశధార నదిపై అతి పెద్ద మంచి నీటి పథకం రూ. 32 కోట్లతో ప్రతిపాదించబడి మంజూరు చేయబడింది. ఈ విషయం మంత్రి గారికీ తెలుసు. సుమారు 160 గ్రామాలకు మంచినీటిని ఇవ్వవలసిన అవసరం వుంది. ఈ రెండు ప్రాజెక్ట్‌ల విషయాన్ని దృష్టిలో పెట్టుకుని నాబార్డ్ నిధులనుంచి ఈ పథకాలను మంజూరు చేయాలని, ప్రజల మంచి నీటి ఇబ్బందులను దూరం చేయమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి :– అధ్యక్షా, గౌరవ సభ్యులు భాంజ్‌దేవ్, అచ్చన్నాయుడు గారలు చెప్పిన దానిలో స్వర్ణముఖీ నది నుంచి 20 గ్రామాలకు నీరు ఇచ్చేందుకు ఒక స్కీమును తయారు చేశాము. ఒక కోటీ 60 లక్షల రూపాయలతో దానికి ఎస్టిమేషన్ తయారుచేయడం జరిగింది.
ఉ.9.30

ఏ గ్రామాలు అయితే క్లాసిఫికేషన్ క్రింద వస్తున్నాయో వాటిని సర్వే చేస్తున్నాము. ఈ నెలాఖరువరకు సర్వే పూర్తి అవుతుంది. సర్వే పూర్తి అయిన వెంటనే ప్రాబ్లమాటిక్ గ్రామాలుగా పి.సి. 1, పి.సి.2 నో **సోర్సు** గ్రామాలుగా గుర్తించబడితే తప్పనిసరిగాఅంచనా వేయబడిన పథకం వుందో దానికి త్వరలోనే మంజూరు ఇచ్చి పనులు ప్రారంబిస్తాము. అదే విధంగా వంశధార మొదటి ఫేజ్ పథకం పూర్తి అయిపోయింది. రెండవ పథకం కూడా పరిశీలనలో వుంది. ఉన్నటువంటి గ్రామాలను సర్వే చేయించాము. ప్రభుత్వ పరంగా సర్వే జరిపిన తరువాత నో **సోర్సు** గ్రామాలు కాని క్లాసిఫికేషన్ ప్రకారంగా పి.సి.1, పి.సి.2 గ్రామాలను కాని ఈ ప్రాబ్లమాటిక్ గ్రామాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా ఫేజ్ 2 ప్రోగ్రాము కూడా మంజూరు చేయడానికి కావలసినటువంటి ఏర్పాటు చేస్తామని మీ ద్వారా తెలియపరుస్తున్నాను.

## 400 కె.వి లైను టవర్సు కూలిపోవుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం .20-బి(5206ఎ)

సర్వశ్రీ ఎం .వి.మైసూరారెడ్డి (కమలాపురం), జె.సి.దివాకర్‌రెడ్డి, టి.జీవన్‌రెడ్డి(జగిత్యాల) – గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 400 కె.వి. లైన్ టవర్లు,ఇతర కె.వి. టవర్లు కూలిపోయిన విషయం వాస్తవమేనా;
ఆ) అయినచో, అందుకు గల కారణాలేవి;
ఇ) ఆ కె.వి.లైన్ల టవర్ల నిర్మాణానికి బాధ్యులైన కాంట్రాక్టర్లు ఎవరు;
ఈ) ఇంధన శాఖకు ఏ మేరకు నష్టం వాటిల్లింది;
ఉ) ఇందుకు సంబంధించి తీసుకున్న చర్య లేవి?

ఇంధన శాఖ మంత్రి ( శ్రీ కె.సుబ్బరాయుడు)

అ,ఆ,ఇ , ఈ మరియు ఉ ప్రశ్నలకు సమాధానం సభాసమక్షంలో వుంచడమైనది.(అనుబంధము-1)

డా.ఎం .వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చాలా పెద్ద లెంగ్తీ సమాధానం మా ముందర పెట్టారు. కాని తుదకు చూస్తే ట్రాన్సుకో వారికి మాత్రం ప్రకృతివైపరీత్యం మాత్రం బాగా దొరికింది. ప్రతి దానికి కారణం ప్రకృతి వైపరీత్యమే. మంత్రిగారు బి. ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆ టవర్సు పెనుగాలులు వీయడం మూలంగా న్యారో విడ్తులో అవి పడిపోయాయని సమాధానం ఇచ్చారు. కాని మళ్లీ ఆఖరున ఇ. ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రొఫెసర్సుతో ఎక్స్‌పర్ట్సు కమిటి వేశాము. ఆ ఎక్స్‌పర్ట్సు కమిటి రిపోర్టు ఇచ్చారు. ప్రభుత్వ కన్సల్‌టేషన్ వుందని చెప్పి చెప్పారు. ఎక్స్‌పర్టు కమిటి రిపోర్టు కన్సల్‌టేషన్‌లో ఉన్నప్పుడు ఏ విధంగా గాలికి పడిపోయాయని మంత్రిగారు సమాధానం చెబుతున్నారు, మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది. ఆ సమాధానం చెబితే మళ్లీ అడుగుతాము.

శ్రీ కె.సుబ్బరాయుడు: అధ్యక్షా, మీద్వారా గౌరవ సభ్యులు ఎక్స్‌పర్టు కమిటి గురించి వివరణ కోరడం జరిగింది. 400కె.వి.కి 220 కెవికి ఎక్స్‌పర్ట్సు కమిటిలను ప్రభుత్వం వేయడం జరిగింది. 400 కె.వి. ఎక్స్‌పర్ట్సు కమిటి వాళ్లు నివేదిక ఇస్తూ అక్కడ ఉన్నటువంటి క్వాలిటిలో లోపాలు లేవు, కనస్ట్రక్షన్‌లో లోపాలు లేవు అది విండ్ ప్రజర్‌రావడం మూలంగా అక్కడ ఉన్నటువంటి వేరియేషన్ విండ్ వచ్చినటువంటి ఏరియా న్యారోలో ఉండడం మూలంగా కనస్ట్రక్షన్ స్టింజింగ్ స్టేజిలో ఉండడం

మూలంగా అక్కడ వచ్చినటువంటి ప్రెజర్ మూలంగా అవి కూలి పోయాయి . దాని మూలంగా కాంట్రాక్టరుకు గాని డిపార్టుమెంటుకు కాని లేకపోతే వర్క్స్ క్వాలిటీలో ఎటువంటి లోపాలు లేవని చాలా క్లియర్‌గా ఎక్స్‌పర్ట్స్ కమిటి రిపోర్టు ఇవ్వడం జరిగింది. మరొక 220 కెవి లైన్‌కు కమిటి ఇంకా ఎంక్వైరీ చేస్తావున్నది. వచ్చిన తరువాత దానికి సరైనటువంటి చర్య తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారు రిటన్‌గా ఇచ్చిన సమాధానంలోనే The Expert Committee constituted in respect of 400 KV towers collapse has submitted its Report and the Report is under examination in consultation with APTRANSCO. ఇంకా ఎగ్జామిన్‌లో వుంది అంటునే గాలికి పడిపోయింది అంటున్నారు. నేను మంత్రిగారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. టవర్ నిర్మాణం చేసేటప్పుడు దానికి కావలసిన డిజైన్ చేసేటప్పుడు రెండు కొండల మధ్య ఉన్నప్పుడు గాలివేగం ఎక్కువ వచ్చి పడిపోయిందన్నారు. ఆ గాలి ఎక్కువ వేగం వచ్చినప్పుడు తట్టుకొనే విధంగా డిజైన్ చేయాలి, ఆ విధంగా ఎందుకు చేయలేదని నేను అడుగుతున్నాను. ఇంకొకచోట మహబూబ్‌నగర్‌లో 132 కెవి లైన్ నిక్షేపంగా వుంది. కాని కొత్తగా వేసిన 400 కెవి టవర్ మాత్రము కూలిపోయింది. ఇందులో చాలా అవినీతికి ఆస్కారం వుంది. వరల్డు బ్యాంక్, డి.ఎఫ్.ఐ.డి., జపాన్ నుంచి రుణం తీసుకుంటున్నాము. ఊరకనే వచ్చిన డబ్బులు కాదు. ప్రజలు చార్జీల రూపంలో చెల్లించాల్సి వస్తుంది, ట్యారిఫ్ కూడా పెంచుతున్నారు. ఇక్కడ లైన్‌లో చూద్దామా అంటే అవి సరిగా లేవు అవినీతికి, బంధుప్రీతికి మీరు ఆస్కారం ఇస్తున్నారు. ట్రాన్సుకోలో డైరక్టరుగా ఉన్న ఆయన కుమారుడుకు ఈ కాంట్రాక్టు ఇచ్చారు. ఇంతకు ముందు Elmet Engineering Company owned by the son of present APTRANSCO Director, Bose. ఇక్కడ తప్పు జరిగింది. The Company was caught for malpractices. They have given Rs.20 crores. వీళ్లు అన్నపూర్ణా కన్‌స్ట్రక్షన్ మళ్లీ పేరు మార్చుకొని పెట్టారు. విద్యుచ్ఛక్తి శాఖలో డైరక్టరుగా వుంటే వాళ్ల కుమారుడు పేరుతో కాంట్రాక్టు చేసుకుంటూవుంటే ఆ కాంట్రాక్టు ఇవ్వడంలో ట్రాన్సుపరెన్సీ ఎక్కడ వుంటుందని చెప్పి మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. ఇంకా చాలా విషయాల్లో ఫౌండేషన్ వేసేటప్పుడు కాని 11కెవి, 120 కెవి,30కెవి, 400 కెవి లైన్ల నిర్మాణంలో పునాదులు డిజైన్ చేయడంలో మెటీరియల్ నాసిరకం వాడడం, తప్పుడు డిజైన్‌లు చూపించి నిధులు అన్నీ దోచుకుపోతున్న విషయం మీ దృష్టికి వచ్చిందా? ఎందుకంటే పునాదులు డిజైన్ చేసేటప్పుడు నీళ్లకి ఒకరకమైన ఫౌండేషన్, డ్రైఫౌండేషన్, రాకీ ఫౌండేషన్ మూడు రకాలుగా షెడ్యూల్సులోనే ట్రాన్సుకో వారు అడిగారు. సర్కార్‌గారు చెప్పింది నాకు గుర్తుకు వస్తుంది నాకంటె పెద్ద మ్యుజిషియన్ ముఖ్యమంత్రిగారు అని చెప్పి పత్రికల్లో చూశాను. ఈ ప్రభుత్వం యొక్క విధానం అట్లాగనే కనబడుతుంది. షాపూర్‌నగర్ ఘనాపూర్‌కు 220కెవి లైన్ నిర్మాణానికి ఇచ్చారు. ఇది 90 శాతం డ్రై ఫౌండేషన్‌లో చేశారు, అయితే వెట్ క్రింద కంట్రాక్టు అప్పగించిన మాట వాస్తవమా? ఆ ప్రక్కనే మేడ్చెల్ నుంచి మెదక్ 220 కెవి లైన్ విజయ ట్రాన్సు మిషన్‌కు ఇచ్చారు కాని అది డ్రై ఫౌండేషన్ క్రిందనే వుంది. ఎందుకు అడుగుతున్నాను అంటే రోడ్డు ప్రక్కనే క్రొత్తగా ఇచ్చిన లైన్ ఈ ప్రక్కనే వుంది, పాత లైన్ రోడ్డుకు అవతల ప్రక్కనే వున్నది. కొత్తలైన్‌కు మాత్రము వెట్ ఫౌండేషన్ పాత లైన్‌కు మాత్రం డ్రై ఫౌండేషన్ ఉందన్నారు. అంత అన్యాయంగా ఉంటుందా? నాకు అయితే తెలియదు కాని నిన్న మంత్రిగారు నీరు, మీరు కార్యక్రమం మీద సమాదానం చెబుతూ గ్రౌండ్ వాటర్ పెరుగుతుంది అన్నారు అక్కడ పెరుగుతుందో లేదో కాని అండర్ గ్రౌండ్ వాటర్ బాగా పెరిగింది.

(అంతరాయం)

కోట్లాది రూపాయలు రుణం తీసుకుంటున్నాము. అటువంటి రుణాన్ని తీసుకొని కొంతమందికి దారాదత్తం చేస్తున్నారు. కడప అనంతపురం జిల్లాలో వెయ్యి కిలో మీటర్ల పొడవున 11, కెవి, 30 కెవి లైన్ బి.ఎస్.ఇ.ఎస్. సంస్థకు కిలోమీటరుకు 49 వేల రూపాయలు చొప్పున ఇచ్చారు. మొత్తం పని విలువ వంద కోట్ల రూపాయలు, ఒక్క రూపాయి,రెండు రూపాయలు కాదు. ఆ

సంస్థ యజమాని విజయ కన్సల్‌టెన్సీ సంస్థకు 42 వేల రూపాయలకు సబ్ కాంట్రాక్టు ఇచ్చారు. ఆ విజయ సంస్థ నిర్మాణంలో 15 వేల రూపాయలు చొప్పున స్థానిక సబ్ కాంట్రాక్టు ఇచ్చారు. అంటే 15 వేల రూపాయలకు సబ్‌కాంట్రాక్టు పనిచేస్తూవుంటే అదే పనిని ఎపిట్రాన్సుకో వారు 49 వేల రూపాయలకు ఇచ్చారు అంటే ఎంత డబ్బు దుర్వినియోగం అవుతుందో మీ దృష్టికి వచ్చిందా? ఈ 400 కెవి టవర్ గుజరాత్‌కు సంబంధించిన కల్పతరువు సంస్థకు గతంలో శ్రీశైలంలో 400 కెవి లైన్ నిర్మాణం అప్పగించారు. ఆ సంస్థ నిర్మించిన 400 కెవి టవర్ రెండు సంవత్సరాల క్రింద కూలిపోయింది ఆ సంస్థ నుంచి నష్టపరిహారం రాబట్టకుండా బ్లాక్ లిస్టులో పెట్టకుండా మళ్లీ 4, 400 కెవి టవర్ లైన్సు అప్పగించారు. ఇన్ని అవకతవకలు మీ డిపార్టుమెంటులో జరుగుతున్నాయి. స్టీలు ధరలు పెరగలేదు, సిమెంటు ధరలు పెరగలేదు. ట్రాన్సిమిషన్ లైన్సులో 40 శాతం వచ్చి అల్యూమినియం కండక్టరు వుంటుంది.

ఉ.9.40

30% స్టీల్ స్ట్రక్చర్స్ ఉంటాయి, 15% ఇన్సులేటర్ హార్డ్‌వేర్ ఉంటాయి, 1.15% మాత్రమే ఎరక్షన్ ఉంటుంది. మీరు కంపేర్‌చేయండి. గత 5 సంవత్సరాల క్రిందటి రేట్లకు, ఇప్పుడు వరల్డ్‌బ్యాంక్ క్రింద, జపాన్ ఎయిడ్ క్రింద మీరు ఇస్తున్న రేట్లకు తేడా ఎందుకు వస్తోంది? స్టీల్ రేటు ఇదివరకటి మాదిరిగానే ఉంది, పెరగలేదు. ఇన్సులేటర్ రేట్లు పెరగలేదు, సిమెంట్ రేట్లు పెరగలేదు. ఏవో కొన్నింటిలో 2.5% వరకు రేట్లు పెరిగినదానికి లైన్స్ నిర్మాణంలో ఇంత హైక్ ఎందుకు? దీనిమీద ఎంక్వయిరీ చేయాలి. ఇది చాలాపెద్ద సమస్య. వందలాది, కోట్లాది రూపాయలకు సంబంధించిన సమస్య. దీనిని క్షుణ్ణంగా పరిశీలించాలి. కనుక దీనిపై సభాసంఘాన్ని వేయండి. సభలో చర్చించాలంటే, స్పీకర్‌గారు ఇందుకొరకు ఎక్కువ సమయం ఎలాట్ చేయాలంటే సాధ్యంకాదు. సభాసంఘం వేస్తే క్షుణ్ణంగా పరిశీలిస్తారు. మీరు నిపుణుల కమిటి ఒకటి వేశారు. ఈ నిపుణుల కమిటీలో టవర్స్ నిర్మాణానికి సంబంధించిన నిపుణులు ఎవరైనా ఉన్నారా, లేరా? ఇటీవలి కాలంలో స్పెషలైజేషన్స్ వచ్చాయి. టవర్స్ నిర్మాణంలో స్పెషలైజేషన్ వచ్చింది. నిపుణుల కమిటీలో టవర్స్‌కు సంబంధించిన ఇంజనీర్స్ లేరు. కేవలం ఎలక్ట్రిసిటి ఇంజనీర్స్, సివిల్ ఇంజనీర్స్ మాత్రమే ఉన్నారు. ఈ రేట్లు చూపించి మా కళ్ల నీళ్లు తుడవాలంటే సరిపోదు. దీనిమీద సభాసంఘం వేస్తారా, లేదా? సభాసంఘం వెంటనే వేయాలి.

మేడమ్ స్పీకర్: దివాకర్‌రెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: మైసూరారెడ్డిగారు చాలా లెంగ్థీ క్వశ్చన్ అడిగారు. నేను అడగాలనుకున్నవన్నీ వారు అడిగారు. మంత్రిగారిని ముందు సమాధానం చెప్పనీయండి, తరువాత అవసరమైతే నేను అడుగుతాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, ఈనాడు గౌరవసభ్యులు ముఖ్యంగా 400 కె.వి. లైన్స్‌కు సంబంధించి కొన్ని అభియోగాలు చేశారు. ఈనాడు ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా పవర్ సెక్టార్ ముఖ్య పాత్ర వహిస్తున్నది. ఈ సెక్టార్ సరిగా లేకపోతే అభివృద్ధి జరగదనే విషయంలో ప్రభుత్వానికి పూర్తి అవగాహన ఉన్నది. ఈనాడు ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నది. అధికారులుగాని, డైరెక్టర్స్‌గాని, ఎవరైనా సరే ఎందులోనైనా ఇన్‌వాల్వ్ అయి ఉంటే, ట్రాన్స్‌కో లేదా జెన్‌కో లేదా డిస్కం ఆస్తులు అన్యాక్రాంతం అయ్యే పరిస్థితులు ఉంటే వారెంతటివారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. కమిటి గురించి, కమిటీలోని సభ్యులగురించి గౌరవసభ్యులు ఆరోపణలు చేశారు. 400 కె.వి. లైన్స్ ఛైర్మన్‌గారిగురించి రెండు విషయాలు చెబుతాను. వీరి పేరు డా. పి. శ్రీనివాస్‌గారు, ఎమ్.టెక్. ఐ.ఐ.టి. ఖరగ్‌పూర్‌లో చేశారు.1986లో వెస్ట్ జర్మనీలో విల్లిన్స్ యూనివర్సిటిలో కూడా పట్టా పొందారు. కమిటీలో వేసిన మిగిలినవారికి కూడా ఎన్నో రకాల క్వాలిఫికేషన్స్ ఉన్నాయి. మేము సరైన కమిటీనే వేశాము. దేశంలో ప్రథమ స్థానంలో ఉన్నటువంటి నిపుణులను ఈ కమిటీలో మెంబర్స్‌గా వేశామని గర్వంగా తెలియచేస్తున్నాను. నిజం ఈవిధంగా ఉంటే వేరే రకంగా ఆరోపణలు చేసి తప్పుగా చెప్పటం సరైన విధానం కాదు. అదేవిధంగా

అన్నపూర్ణ కంపెని గురించి కూడా గౌరవసభ్యులు చెప్పటం జరిగింది. వారు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఈ అన్నపూర్ణ కంపెని ఇందులో వర్క్ చేసిన విషయాన్ని గుర్తుచేసుకోవాలని గౌరవసభ్యులను కోరుతున్నాను. మా ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు ఖచ్చితంగా చెప్పారు. ట్రాన్స్‌కో డైరెక్టర్స్‌కుగాని, ఉద్యోగులకుగాని వర్క్స్‌లో ఎట్టి పరిస్థితుల్లో సంబంధం ఉండకూడదనే ఖచ్చితమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకున్నది. గౌరవసభ్యులు కొంతమందికి అనుమానాలు ఉన్నాయి, కొన్ని ఆలోచనలు ఉన్నాయి. మా యొక్క విధానాలను తెలియపరచటానికి, ఏవిధంగా న్యాయపరమైన విధానాలతో పరిపాలన చేస్తున్నది తెలియపరచే నిమిత్తం హౌస్ కమిటి వేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలియచేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్: ఇందులో ఎ.పి. ట్రాన్స్‌కో డైరెక్టర్స్ ఇన్‌వాల్వ్‌మెంట్ ఉన్నది కదా?

MADAM SPEAKER: You will get the House Committee. What more you want? Now let us go to Zero Hour, Nagender.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ప్రభుత్వం హౌస్ కమిటి వేసినట్లే కదా?

MADAM SPEAKER: Yes. అందుకే ఎటెన్షన్ పే చేసి వినమని చెబుతూంటాను.

శ్రీ డి. నాగేందర్: పవర్ సప్లై ఎంత స్పీడ్‌గా ఉంటుందో అంత స్పీడ్‌గా ఆన్సర్ చెబితే ఎట్లా?

MADAM SPEAKER: Now Zero Hour, Nagender.

## జీరో అవర్

శ్రీ డి. నాగేందర్: ఇది నిమ్స్‌కు సంబంధించిన ఇష్యూ. మెడికల్ అండ్ హెల్త్ మినిష్టర్‌గారి దృష్టికి తీసుకువస్తున్నాను. వి. కృష్ణమూర్తి అనే ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్‌నుండి డెప్యుటేషన్ మీద వచ్చారు. కరప్షన్‌ను అరికట్టటానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ట్రాన్స్‌పరెంట్‌గా ఉందని ప్రతిసారి చెప్పటం మనం వింటున్నాము, చూస్తున్నాము. వి. కృష్ణమూర్తిగారు, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్‌గారు నిమ్స్‌కు వచ్చిన తరువాత అక్కడ ఉన్న కరప్ట్ అధికారులపై చర్యలు తీసుకున్నారు, లాంగ్ ఆబ్సెంటీస్‌ను టెర్మినేట్ చేయటం, మెడికల్ షాప్స్‌లో జరిగే అవకతవకలు అరికట్టటానికి ఓపెన్ టెండర్స్ కాల్‌ఫర్ చేయటం, లేబర్ కాంట్రాక్ట్ విషయంలో జరుగుతున్న అవకతవకలు అరికట్టటం, పే ఫిక్సేషన్ విషయంలో అవకతవకలు అరికట్టటం వంటి చర్యలు తీసుకోవటంవలన నిమ్స్‌పైన ఆర్థికభారం తగ్గింది. కరప్ట్ అధికారులపై వారు చర్య తీసుకుంటున్నందువల్ల వారికి వ్యతిరేకంగా మెడికల్ అండ్ హెల్త్ మినిష్టర్‌గారు కాకర్ల సుబ్బారావుగారిపై ప్రెజర్ తీసుకురావటం జరిగింది. వారిని తీసివేయమని మినిష్టర్‌గారినుండి, సి.ఎమ్.గారి పేషీనుండి కూడా ఫోన్‌చేసి ఒత్తిడి తీసుకురావటం జరిగింది. అక్కడ జరుగుతున్న కరప్షన్‌ను ఎరాడికేట్ చేయాలని చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఈ అధికారిని తీసివేయటానికి ఎందుకు ప్రయత్నిస్తున్నారు? అటువంటి వ్యక్తిని తీయటానికి ప్రయత్నం చేస్తున్నారంటే దీంట్లో ఏదో దురుద్దేశ్యం ఉందనే అనుమానం కలుగుతోంది. మంత్రిగారి మీద లేనిపోని అనుమానాలు వస్తున్నాయి కాబట్టి అక్కడినుండి వారిని తీసివేయకుండా కంటిన్యూ చేయండి. వారిని తీసివేయమని ఎవరిపై ఎటువంటి ఒత్తిడి తీసుకురావద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిమ్స్‌లో ఇప్పటికే పేద ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. కరప్షన్‌వల్ల ప్రజలు పలు ఇబ్బందులుపడుతున్నారు. కరప్షన్‌ను అరికడుతున్న ఇటువంటి అధికారులను కంటిన్యూ చేయండి లేదంటే మీరు కూడా కుమ్మక్కైనట్లు అనుమానం వచ్చే అవకాశం ఉన్నది.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: నాగేందర్‌గారూ, మీరు వాస్తవాలు మాట్లాడితే మాట్లాడండి. గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తగిన చర్య తీసుకుంటాను.

ఉ.9.50

శ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి): ఇది భారీపరిశ్రమలశాఖామాత్యులకు సంబంధించినది. నా కాన్‌స్టిట్యుయెన్సీలో అనేక పరిశ్రమలు మూతపడుతున్నాయి. వాటిని తిరిగి తెరిపించి పనిచేయించటానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు? చాలామంది దళిత కార్మికులు ఈనాడు రోడ్లపైన ఉన్నారు. ఎ.పి.ఐ.ఐ.సి. ద్వారా ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుచేశారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుచేసినప్పటికీ అక్కడ సరైన విధానాలు పాటించకపోవటంవల్ల కాలుష్యం వ్యాపించి అక్కడ ఉన్న భూములన్నీ పనికిరాకుండా పోయాయి. ఇండస్ట్రీస్ లేకపోవటంవల్ల అక్కడ ఉన్న ప్రజలకు ఏవిధంగా పనిలేకుండాపోయింది. ఆ ఇండస్ట్రీస్ తిరిగి ప్రారంభించటానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటారు? తప్పకుండా ఇండస్ట్రీస్ తిరిగి ప్రారంభించి ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాం: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రివర్యులకు సబ్‌మిట్ చేస్తాను.

جناب سید سجاد - محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ گجرات کے فسادات کے بعد سنگھ پریوار بی جے پی اور اس کے حلیف جماعتوں نے شہر حیدرآباد میں فساد کرانے کی کوشش میں تھے - حیدرآباد کے امن کو بگاڑنے کی مختلف طریقوں سے اشتعال انگیزی کرتے رہے - ایک طرف پرامن جلوس نکالنے کی پولیس اجازت نہیں دیتی اس کے برخلاف آر ایس ایس کے لوگ ایک اہم راستہ پر پریڈ کرتے ہیں جس میں بی جے پی کے ایم ایل اے بھی شریک تھے - پولیس ان لوگوں کے خلاف کوئی کاروائی نہیں کرتی ہے - حیدرآباد میں مسلمان امن چاہتے ہیں یہاں کے مسلمان صبر و تحمل کا مظاہرہ کرتے رہے - امن وضبط کو برقرار رکھا - گجرات کے واقعات کے بعد شہر حیدرآباد کو نشانہ بنانے کی ایک منظم کوشش E - Mail کے ذریعہ کی گئی - اشتعال انگیز نعرے E. Mail کے ذریعہ بھیجے گئے - پولیس اس تعلق سے کوئی کاروائی نہیں کرسکی اور اس تعلق کسی ایک فرد کو بھی گرفتار نہیں کیا گیا - پولیس صرف تماشائی بنی رہی - I. T. کے سب سے بڑے دعویدار ہمارے چیف منسٹر مسٹر این چندرابابو نائیڈو صاحب ہیں لیکن وہ آج تک اس سلسلہ میں کوئی معلومات حاصل نہیں کرسکے - یہ اتنا بڑا Cyber crime ہے جو E.Mail کے ذریعہ بھیجا گیا ہے - ان لوگوں کو پولیس آج تک بھی گرفتار نہیں کرسکی - E. Mail کے ذریعہ شہر حیدرآباد کی پرامن فضاء کو بگاڑنے کی کوشش کی گئی - گجرات کے فسادات کے بعد شہر حیدرآباد میں 11 مسلمانوں کا قتل مختلف مقامات پر کیا گیا جیسے کاروان کے قریب مغل کا نالہ، کالی قبر، وغیرہ - پولس ان قاتلوں کے خلاف کیا کاروائی کررہی ہے اور اس سلسلہ میں کتنے لوگوں کو گرفتار کیا گیا - شہر حیدرآباد میں امن برقرار رکھنے میں ہم تعاون کرنے کیلئے تیار ہیں لیکن آپ فرقہ پرست لوگوں پر نظر رکھیں - ای میل کا جو واقع ہے اس کی وجہ سے عوام ایک بے چینی پھیلی ہوئی ہے -

جناب ٹی دیویندر گوڑ - جناب سید سجاد صاحب نے جو کہا ہے ہم ان چیزوں سے واقف ہیں ہم برابر watch کررہے ہیں - شہر حیدرآباد میں امن ہے امن رہیگا -

---

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ఈ సమస్య హోంమంత్రిగారికి సంబంధించినది. వారు దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దళితులపైన జరుగుతున్న దాడులలో భాగంగా శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలంలోని తొలాపి గ్రామానికి సంబంధించిన దళితులను జూన్ 12వ తేదీ రాత్రి విపరీతమైన దెబ్బలు కొట్టారు. దాని తరువాత వారు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు చర్య తీసుకోలేదు. దాని తరువాత ఎమ్.ఆర్.ఓ., ఎమ్.డి.ఓ.ను కలిశారు. కుల వివక్షత పోరాట కమిటీకి ఈ ఇష్యూ వెళ్లింది. ఎస్.ఐ.తో సహా వచ్చి కాంప్రమైజ్ చేసిన తరువాత 16వ తేదీ డెడ్‌లైన్‌గా పెట్టారు. మొన్న 15వ తేదీ

నాడు మరలా 200 మంది 8 గంటల ప్రాంతాన దాడిచేసి ఆ గ్రామంలో ఇళ్లన్నీ ధ్వంసం చేశారు. మహిళలను, వృద్ధులను, పిల్లలను విపరీతమైన దెబ్బలు కొట్టారు. పోలీసులు సాచివేత వైఖరి కారణంగా దళితులు దాడులకు గురవుతున్నారు. పోలీసులు కనీసమైన ఆలోచన లేకుండా పనిచేస్తున్నారు. పున్నయ్యగారి కమిషన్ వేశారు, కఠినమైన చట్టాలు చేశారు. ఆ చట్టాలన్నీ వీరికి చుట్టాల్లాగా పనిచేస్తున్నాయి. అవి దళితులను రక్షించటానికి ఉపయోగించలేకపోతున్నారు. ఈ విషయంలో హోంమంత్రిగారు ఒక ప్రకటన చేయాల్సిన అవసరం ఉన్నది, దళితులను రక్షించవలసిన అవసరం ఉన్నది.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మేడమ్ స్పీకర్‌గారు, శాసనసభలో గౌరవసభ్యులు నరసింహయ్యగారు చెప్పింది నోట్ చేసుకున్నాను, తగిన విధంగా చర్య తీసుకుంటాను.

శ్రీ నోముల నరసింహయ్య: పున్నయ్య కమిషన్ ఏర్పాటుచేశారు, దళితులకొరకు చట్టాలు చేశారు. అవి దళితులకు ఏమేరకు ఉపయోగపడుతున్నాయి? పోలీసులు వీరిపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవటంలేదు. వీరి రోదన పోలీసులకు జోలపాటలాగా ఉన్నది. హోంమంత్రిగారిని ఈ విషయంపై అసెంబ్లీలో ఒక ప్రకటన చేయమనండి. ఈ రోజు కాకపోతే రేపైనా ప్రకటన చేయమనండి.

MADAM SPEAKER: You will not get complete answer in the Zero Hour. కూర్చోండి, జీరో అవర్‌లో మీకు అంతకంటే ఆన్సర్ ఏమి వస్తుంది? మీరు కావాలంటే వేరే ఫామ్‌లో రండి, I will allow you.

శ్రీ నోముల నరసింహయ్య: ఈ రోజు కాకపోతే రేపుగాని, ఎల్లుండిగాని మంత్రిగారు ప్రకటన చేసినట్లయితే అక్కడి పరిస్థితి తీవ్రత కొంతవరకైనా తగ్గుతుంది. అసెంబ్లీలో ప్రకటన చేయమనండి, అందరూ వింటారు. మీకు దళితులంటే పట్టనే పట్టదు. దళితులపై అత్యాచారాలు జరుగుతున్నాయి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: తమరు ఇప్పుడే ఈ విషయాన్ని మా దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికిప్పుడే ఇమ్మీడియెట్‌గా సమాధానం చెప్పమంటే ఎట్లా? మీరు చెప్పింది నోట్ చేసుకున్నాను, తగినవిధంగా చర్య తీసుకుంటానని చెబుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అసెంబ్లీలో ప్రకటన చేయమనండి, అందరూ వింటారు. ప్రకటన రేపు చేయమనండి లేకపోతే ఎల్లుండి చేయమనండి.

మేడమ్ స్పీకర్: జీరో అవర్‌లో ఆన్సర్ రావాలంటే ఎట్లా? Come in another form, I will allow you. Now Shobha Nagi Reddy.

శ్రీమతి భూమా శోభ నాగిరెడ్డి(ఆళ్లగడ్డ) : ఈరోజు ఎంతోమంది ప్రజలకు వినోదాన్ని కలిగించే చలనచిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్య ప్రస్తావించబోతున్నాను. ఇది సినిమాటోగ్రఫీ మంత్రివర్యులకు సంబంధించినది. లక్షల, కోట్ల రూపాయలు వెచ్చించి ఈనాడు సినిమాలు నిర్మిస్తున్నారు. ఆ సినిమా విడుదలైన మరుసటిరోజే రైట్స్ అమ్మకముందే నకిలీ వి.సి.డి.లు, నకిలీ క్యాసెట్‌లు మార్కెట్‌లోకి రావటంవల్ల ప్రొడ్యూసర్స్, ఎగ్జిబిటర్స్‌కు ఎంతో నష్టం కలుగుతోంది. వీరిపై చర్యలు తీసుకుని ప్రొడ్యూసర్స్‌ను, ఎగ్జిబిటర్స్‌ను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: గౌరవసభ్యులు గతంలో కూడా ఒకమారు ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఇంతకుముందు కూడా దీనిపై కొన్ని చర్యలు తీసుకున్నాము. ఫర్‌దర్‌గా కూడా ఇన్ఫర్మేషన్ తెప్పించుకుని చర్యలు తీసుకుంటాము.

ఉ.10.00

శ్రీ కె.దయాకర్ రెడ్డి(అమరచింత): మేడమ్ స్పీకర్, ఇది మా మహబూబ్ నగర్ జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాకు సంబంధించిన విషయం . మా జిల్లాలోని పోలీసు, రెవిన్యూ, పంచాయతిరాజ్ మరియు గనుల శాఖల మధ్య సరియైన సమన్వయం లేని కారణంగా జిల్లా నుండి ఇసుక అక్రమంగా హైదరాబాదు, సికిందరాబాదు పరిసర ప్రాంతాలకు తరలిపోతున్నది. ఈ విషయాన్ని ఎన్నో ఏళ్ల నుండి తెలియజేస్తున్నప్పటికీ ఆ నాలుగు శాఖల మధ్యసమన్వయ లోపం వల్ల అది కొనసాగుతున్నది. నా నియోజకవర్గంలోని వర్నె, బల్లీదుపల్లి, జంగమాయపల్లి గ్రామాల ప్రక్కనున్న వాగులలోని ఇసుక అక్రమంగా తరలించబడి జాతీయ రహదారిపై ట్రాక్టర్ల ద్వారా, లారీల ద్వారా హైదరాబాదు, సికిందరాబాదు పరిసర ప్రాంతాలకు చేరుతున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినప్పుడు ఆయన ఆర్డీఓను ఎంక్వయిరీ చేయమని ఆదేశిస్తే అది తన పరిధిలోకి రాదని ఇంకొక ఆర్డీఓ పరిధిలోకి వస్తుందని, అదేవిధంగా పోలీసుపన్ల వారు అది తమ పోలీసు స్టేషన్ పరిధిలోకి రాదని ఒకరిమీద ఒకరు వేసుకొని తప్పించుకుంటున్నారు కాని దానిని అరికట్టేందుకు ఎవరూ చర్యలు తీసుకోవడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో గనుల శాఖ ఏవిధంగా పర్మిషన్ ఇస్తున్నదో నాకు అర్థం కావడం లేదు. అసలే మా జిల్లా డార్క్ ఏరియాగా వుంది. గత రెండుమూడు నెలలుగా నీరే లేదు. ఇటువంటి పరిస్థితుల్లో ఇసుకను తవ్వడం వల్ల భూగర్భ జలాలు పడిపోయి నీటి కొరత ఇంకా ఎక్కువవుతుంది. కాబట్టి జిల్లాలో ఈ ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని నాలుగు శాఖలకు సంబంధించిన మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

## అర్జీల సమర్పణ

డా. ఎమ్.తిప్పే స్వామి(పలమనేరు): మేడమ్ స్పీకర్, ఇది బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించిన విషయం .....

(గౌ.సభాపతికి అర్జీని సమర్పించారు).

డా.జి.కుతూహలమ్మ(వేపంజేరి): అధ్యక్షా, ప్రకాశం జిల్లా మోటుమాల గ్రామానికి సంబంధించిన దళితుల పట్టాలకు సంబంధించిన పటిషన్. వారి భూములు అన్యాక్రాంతం అయ్యాయి. అందువల్ల వాళ్ల పేరు మీద పట్టాలు ఇచ్చి వాళ్లకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని కోరుతూ పెట్టుకున్న పిటిషన్......

(గౌ.సభాపతికి అర్జీని సమర్పించారు).

శ్రీ ఆర్.శ్రీనివాస్: మేడమ్ స్పీకర్, ఇది ట్రైబల్స్‌కు సంబంధించిన పిటిషన్.... హైదరాబాదులోని గుడ్‌షెఫర్డ్ స్కూలులో15 మంది ట్రైబల్స్‌ను......

(గౌ.సభాపతికి అర్జీని సమర్పించారు).

SRI V. VARADA RAMA RAO (Therlam): Madam Speaker, under rule 144 .....

(The Hon'ble Member submitted the petition to the Hon'ble Speaker)

శ్రీ ఎస్.రాజయ్య:మేడమ్ స్పీకర్, భద్రాచలంలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల వారికి సంబంధించిన పిటిషన్..

(గౌ.సభాపతికి అర్జీని సమర్పించారు).

శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు): మేడమ్ స్పీకర్, ఇది పట్టాదారు పాసు పుస్తకాలకు సంబంధించిన పిటిషన్......

(గౌ.సభాపతికి అర్జీని సమర్పించారు).

డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి): మేడమ్ స్పీకర్, ఇంటర్మీడియట్ బోర్డులోని జోన్-3 గుంటూరు జిల్లా పరిధిలోని ఉద్యోగస్తులను కౌన్సెలింగ్ నిర్వహించకుండాబదిలీ చేశారని వచ్చిన పిటిషన్......

(గౌ.సభాపతికి అర్జీని సమర్పించారు).

శ్రీ ఆర్.వెంకట రెడ్డి( సుజాతానగర్): మేడమ్ స్పీకర్, ఖమ్మం జిల్లా కూసుమంచిమండలం, చేగొమ్మ గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలు హరిజనులపై దాడి చేసి........

(గౌ.సభాపతికి అర్జీని సమర్పించారు).

శ్రీ జి.శ్యామ సుందర శివాజీ(సోంపేట): అధ్యక్షా, ఇది శ్రీకాకుళం జిల్లాలోని ఒరియా టీచర్లకు సంబంధించిన పిటిషన్....

(గౌ.సభాపతికి అర్జీని సమర్పించారు).

## సంతాప ప్రతిపాదన

## మాజీ శాసన సభ్యులు శ్రీ ఎమ్.రామ గోపాలరెడ్డి మృతిపట్ల

మేడమ్ స్పీకర్:ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ శాసనసభ్యులు శ్రీ ఎమ్.రామగోపాల రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ రామ గోపాల రెడ్డి గారు 1917వ సంవత్సరం అక్టోబర్ 10వ తేదీన కరీంనగర్ జిల్లా తక్కెళ్ళపల్లి గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పట్టభద్రులయ్యారు. 1062-67 సంవత్సరాలలో కరీంనగర్ జిల్లా మేడారం నియోజకవర్గానికి శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు.1962 సాధారణ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లా బోధన్ మరియు కరీంనగర్ జిల్లా మేడారం శాసన సభా స్థానాల నుండి స్వతంత్రఅభ్యర్థిగావిజయంసాధించారు.1971,1977,1979సంవత్సరాలలోనిజామాబాద్ నియోజకవర్గం నుండి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని చెరుకు రైతుల అభ్యున్నతికి వీరు విశేష కృషి చేశారు. రాష్ట్రంలోనూ, నిజామాబాద్ జిల్లాలోనూ గల పలు చక్కెర కర్మాగారాల అభివృద్ధికి తోడ్పడుతూ వివిధ హోదాలలో సేవలందించారు. వీరు జూలై 15 తేది 2002

సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా అంతంపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వీరి వయస్సు 86 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది.)

MADAM SPEAKER: The House is adjourned for ten minutes "tea break".

(Then the House adjourned at 10.05 A.M. for "tea break")

(టీ విరామం అనంతరం సభ తిరిగి 10.23 నిముషాలకు ప్రారంభమైంది. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

MR. DEPUTY SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the 25th Annual Report of Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 1997-98, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

2. A copy of the 25th Annual Report of Andhra Pradesh Fisheries Corporation Limited for the year 1999-2000, in compliance with Section 619-A of the Companies Act, 1956.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్రంలో ముఖ్యంగా వ్యవసాయరంగానికి, అస్థిర విద్యుచ్ఛక్తి సరఫరా గురించి

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి(బాలకొండ): అధ్యక్షా, erratic power supply in the State, ప్రత్యేకంగా వ్యవసాయ రంగానికి సంబంధించి కరెంటు సరఫరాలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై శాసనసభలో ఈ రోజు మా కాంగ్రెస్ పార్టీ తరపున 304 ఇవ్వడం జరిగింది. ఇప్పుడు మనం జూలై మాసం మధ్యలో వున్నాం, కాని ఈ విషయంపై చర్చ వస్తుందని ఎవ్వరూ కూడా ఊహించలేదు. ఒకవైపు వర్షాలు లేక, వాతావరణం సరిగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభంలో కొన్ని వర్షాలు వచ్చాయి. ఆ వర్షాల కారణంగా చక్కగా పంటలు పండిస్తామనే ఒక ఆశతో, విశ్వాసంతో, నమ్మకంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరూ కూడా తమ వ్యవసాయ పనులను మొదలు పెట్టారు. అయితే ఈ మధ్య 20, 25 రోజుల నుంచి వర్షాలు లేని కారణంగా బోరు బావుల మీద ఆధారపడిన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కెనాల్స్ క్రింద ఇరిగేషన్ వున్న రైతులు కూడా ఈ బోరు బావులపైనే ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితులు ప్రభుత్వానికి ఒక పరీక్ష . ఇటువంటి సమయంలో ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందో, ఏవిధంగా ఆదుకుంటుందోనన్నది ప్రభుత్వానికి ఒక టెస్టింగ్ టైమే కాదు but it is also a helping time. కాని దురదృష్టమేమంటే, ఈ మధ్య కాలంలో మీరంతా చూస్తున్నారు. రాష్ట్రంలో రీఫార్మ్స్ జరిగిన తర్వాత రాష్ట్ర ప్రజానీకం ఏవిధంగా ఎక్కువ కరెంటు ఛార్జీలను భరిస్తున్నారు, మరొకవైపు ఇటువంటి వాతావరణం వచ్చినపుడు వారిని ఆదుకోలేని పరిస్థితుల్లో ప్రభుత్వం వుండడం మొదలైన వాటిని మనమంతా చూస్తున్నాం . ఈరోజు ప్రజల్లో ఒక విశ్వాసం వుంది. అనేక సందర్భాలలో ప్రభుత్వం తరపున, అదే విధంగా ముఖ్యమంత్రిగారి తరపున ప్రకటనలు వస్తున్నాయి. రెగ్యులర్‌గా పరిస్థితిని మానీటర్ చేస్తున్నామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. ఏ లెవెల్ దాకా చేస్తున్నారంటే, 33 కెవి సబ్‌స్టేషన్స్, వాటికి సంబంధించిన ఫీడర్స్‌ను హైదరాబాదు నుంచి మానీటర్ చేస్తున్నామని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ఖచ్చితంగా 9గంటల పాటు వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా జరుగుతుందనే మాట చెప్పడంతో నమ్మకం కుదిరి రైతులందరూ ముందుకు వచ్చి పంటలు వేసుకున్న పరిస్థితి మనకందరికీ తెలిసిందే. ఆవిధంగా హామీ ఇచ్చిన తర్వాత రైతులను ఆదుకోవలసిన కనీస ధర్మం ఈనాడు ప్రభుత్వానికి వుందని మనవి చేస్తున్నాను. హైదరాబాదు నుంచి రెగ్యులర్‌గా మానీటర్ చేస్తున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పినప్పటికీ ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో పరిస్థితులు ఏవిధంగా వున్నాయో అందరికీ తెలిసిందే. ఈరోజు 9 గంటలు కాదు కదా కనీసం నాలుగు గంటలు కూడా కరెంటు సరిగా లేని పరిస్థితులున్నాయి . ఇటువంటి సమయంలో ప్రభుత్వం నుంచి ఎక్స్‌పెక్ట్ చేసేదేమంటే, ప్రభుత్వం తాను చెప్పిన దానికి కట్టుబడి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుని 9గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తుందని. 9గంటల పాటు పవర్ సప్లైను ఎన్స్యూర్ చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారు, మంత్రుల టీములు ఏఏ ప్రాంతాలు పర్యటించాయి, జిల్లాల్లో డిడిఆర్‌సి మీటింగులు ఏర్పాటు చేస్తున్నారా, మండల స్థాయిలో సబ్‌స్టేషన్ కమిటీలను యాక్టివేట్ చేశారా, ప్రజలు పడుతున్న బాధలను పరిష్కారం ఏవిధంగా చేస్తున్నారు, నిర్దిష్టమైన ఫిర్యాదులు అందినపుడు వాటిపై స్పందించి ఏవిధంగా పరిష్కారం చేస్తున్నారనే విషయాలకు సంబంధించి మేము వేచి చూశాం . 20, 25 రోజుల నుంచి కాంగ్రెస్ పార్టీ వేచి చూసి వాటన్నింటిని ప్రభుత్వానికి రెప్రజెంట్ చేయడం జరిగింది. బయటి సభ్యులు కూడా రెప్రజెంట్ చేశారు. దురదృష్టవశాత్తు ఆశించినంత మేరకు మానీటరింగ్ కాని, ప్రకటించినంత ఎఫెక్టివ్‌గా పవర్ సప్లైను స్థిరీకరించడానికి చర్యలు తీసుకున్నట్లుగా గ్రౌండ్ లెవెల్‌లో, గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడా కూడా కనిపించని పరిస్థితిని మనం చూస్తూనే వచ్చాం .

ఉ 10.30

నిన్న నీరు–మీరు పై చర్చ వచ్చినపుడు పంచాయితీరాజ్ మినిష్టర్‌గారు మాట్లాడుతూ, ఈరోజు రాష్ట్రంలో సుమారు 23 లక్షల బోరు బావులున్నాయి, వాటికి ఎంతో వ్యవసాయం ఆధారపడి వుంది, అంతే మొత్తంలో కెనాల్స్ పై (50:50)కూడా

ఆధారపడి వుందనే మాట చెప్పారు. ఇరిగేషన్ కెనాల్స్ పరిస్థితి చెడిపోయినందున ఈనాడు చాలా మంది బోరు బావుల మీదే ఆధారపడి వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగిస్తున్న విషయం మనకందరికీ తెలుసు . ఇటువంటి సమయంలో మీరు తీసుకున్న చర్యలేమిటి? ఒకవైపు వ్యవసాయ రంగం ఆవిధంగా వుంటే, మరొక వైపు గ్రామీణ ప్రాంతాలలో ఇండ్లకు ఇస్తున్న కరెంటు, అదే విధంగా ఇండస్ట్రియల్ కనెక్షన్స్ పరిస్థితులు ఏవిధంగా వున్నాయి? విద్యార్థులకు పాఠశాలలు మొదలయ్యాయి. ఇంట్లో చదువుకునేందుకు కరెంటు లేని పరిస్థితి వుంది. అలాగే వ్యవసాయ రంగంలో వుండే రైతులు, రైతు కూలీలు పొలంలో కష్టపడి ఇంటికి వచ్చిన తర్వాత వంట చేసుకుందామంటే కరెంటు లేని పరిస్థితి నెలకొంది. ఈ ఎర్రాటిక్ పవర్ సప్లై వల్ల ఆర్‌డబ్ల్యుఎస్ స్కీము క్రింద మంచినీటి అవసరమున్న గ్రామాలకు మంచినీటిని సరఫరా చేయలేని పరిస్థితి వుంది. రాష్ట్రంలో లక్షలాది మంది బీడీ కార్మికులున్నారు. బీడీ చుట్టితేగాని పొట్ట నిండని పరిస్థితి వారిది. పవర్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియదు. సుమారు నాలుగైదు గంటలు కష్టపడితే గాని వారికి ఆదాయం రాని పరిస్థితులను మనం గ్రామీణ ప్రాంతాలలో చూస్తున్నాం . ఎవరైనా పేషంట్‌ను ఇబ్బందితో, బాధతో ఆపరేషన్‌కో, డెలివరీకో తీసుకెళితే హాస్పిటల్‌లో కరెంటు లేక, జనరేటర్స్ లేక మరొక పెద్ద హాస్పిటల్‌కు తీసుకెళ్లి పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేసుకునే పరిస్థితులున్నాయి రాష్ట్రంలో . మంచినీటి కోసం మహిళలు బిందెలతో నల్లాల దగ్గర పెద్ద పెద్ద లైన్లలో వేచి వుంటున్నారు. చివరికి మహిళలు కూడా ఎఫెక్ట్ అయ్యారు. ఈ విషయాలన్నింటినీ ఎప్పటికప్పుడు మేము ప్రభుత్వానికి చెబుతూనే వచ్చాం . ఇంట్లో ఇబ్బంది వుండి బయట పడుకుందామంటే దొంగల బాధ, ఇంట్లో పడుకుంటే దోమల బాధ . రాష్ట్రంలో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తూనే వచ్చాం . మీరు చెప్పిన పవర్ సప్లై ను ఎన్స్యూర్ చేయండి, ఎర్రాటిక్ పవర్ సప్లైను కంట్రోల్ చేయండని మేము ఎంత చెప్పినా, మినిస్టర్‌గారు మాత్రం ఖచ్చితంగా 9 గంటలు ఇస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామానికి, వ్యవసాయ రంగానికి 9 గంటల పాటు పవర్‌సప్లైను ఎన్స్యూర్ చేశామనే మాట చెబుతూ వచ్చారు. గత 20 రోజుల నుంచి మేము చెప్పడమే కాదు, పత్రికలలో వచ్చిన వార్తలను కూడా ఒకసారి చూడండి. ఏదైనా వాస్తవాలను చెబితే కాంగ్రెస్‌పార్టీ వాళ్లు ఆవిధంగానే విమర్శిస్తుంటారంటారు. మేము చెప్పేది వాస్తవాలకు దూరంగా వుంటుందని అంటారు. మేము అభివృద్ధి నిరోధకులమని అంటారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కటే చెప్పడం కాదు, అన్ని పత్రికలలో గత 20 రోజుల నుంచి వార్తలు వస్తూనే వున్నాయి. ఈరోజు కూడా దిన పత్రికలో వచ్చింది. విద్యుత్ కోతపై చేతులెత్తేసిన ముఖ్యమంత్రి, ఎండలతో సలసల, కరెంటు కోతతో విలవిల, అప్రకటిత కోతతో జనం అవస్థలు అని ఈవిధంగా వార్తలు వస్తున్నాయి. పరిస్థితులు ఈవిధంగా వుంటే ఆగస్టు 15 నుంచి 24 గంటలపాటు కరెంటు ఇస్తామని సుబ్బారాయుడుగారు ప్రకటిస్తున్నారు. Demand for power increases as the prices grow. ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక పీక్ టైమ్ విద్యుత్ కొరత వుందనేది మనం ఈరోజు చూస్తున్నాం . ఈరోజు విద్యుత్ ఉత్పాదన చేసే ప్రాజెక్టులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. Power position is difficult, Minister admits అని పేపర్లలో చివరిలో చూస్తున్నాం, పత్రికలలో ఇటువంటి వార్తలు వస్తున్నాయి. ప్రెస్ వాళ్లు ఏదైనా వాస్తవాలను వ్రాస్తే నెగటివ్‌గా వ్రాస్తున్నారని అంటారు. మీకు అనుకూలంగా వ్రాస్తే బాగుంటుంది. లేకపోతే నెగటివ్ అంటారు, వాళ్ల మైండ్‌సెట్ మారాలని అంటారు. పత్రికలను, కాంగ్రెస్ వాళ్లను వదలేయండి, వాస్తవ పరిస్థితులను చూడండి. మీ పార్టీ వాళ్లు ఏమి చెప్పారో ఒకసారి చూడండి. మొన్న మహానాడు జరిపారు. దానికంటె ముందు ప్రతి జిల్లాలో మినీ మహానాడులు జరిపి, తీర్మానాలు చేశారు. వాటిని ఒకసారి చూస్తే, కరెంటు పరిస్థితి ఏవిధంగా వుంది, ప్రజలు ఏవిధంగా బాధలు పడుతున్నారో అర్థం అవుతుంది. చివరికి మీ పార్టీ వాళ్లే చెప్పే పరిస్థితి వచ్చింది. నిజాంబాదు మినీ మహానాడు తీర్మానం చూస్తే, మాజిల్లాకు లో ఓల్టేజి సమస్య వుంది, వెంటనే 200 డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను మాకు పంపిణీ చేయండి అని వారు కోరారు. జిల్లాలో విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి మహారాష్ట్ర నుంచి అదిలాబాదు వరకు 400 కెవి విద్యుత్ లైను ఏర్పాటు చేయండి, ఈ ఆదర్శ జిల్లాను ఆదుకోండని అదిలాబాదు జిల్లా మినీ మహానాడులో తీర్మానం చేశారు. ఖమ్మం జిల్లా మినీ మహానాడులో కెటిపిఎస్‌కు సంబంధించి పాల్వంచ నాలుగవ ఫేజు విస్తరణకు దుమ్ముగూడెం వద్ద గోదావరి పై జల విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయండని కోరారు. ఇక నల్గొండ జిల్లాకు సంబంధించి చూస్తే వారు చాలా ఆవేదనను వ్యక్తం చేశారు. అక్కడ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ కోసం దరఖాస్తులు పెట్టుకున్న వారందరికీ వెంటనే కనెక్షన్లు ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేయడం జరిగింది. లో ఓల్టేజీ

సమస్య పరిష్కారం కోసం వంద కోట్లు మంజూరీ ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ, ఈ కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని, సబ్‌స్టేషన్స్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ముఖ్యమంత్రిగారి ప్రామిసెస్ ఏవిధంగా వుంటాయో చూసి వారిలో భయం కలిగి ప్రామిసెస్ ప్రామిసెస్‌లాగా వుండిపోకుండా దయచేసి వెంటనే టేకప్ చేయండని నల్గొండ జిల్లా తెలుగుదేశం పార్టీ వాళ్లు కోరారు. హోం మినిస్టర్ దేవేంద్రగౌడ్ గారి జిల్లాలో విద్యుత్ సబ్‌స్టేషన్స్ అవసరమున్న చోట ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోమని కోరుతూ మినీ మహానాడుతో తీర్మానించడం జరిగింది. ఎందుకు అడుగుతున్నారు? ఓల్టేజీ సమస్యలునాయని, ఎర్రాటిక్ పవర్ సప్లై వుందనే మాట వారంతా కూడా చెప్పారు. అయితే ఈరోజు మినిస్టర్ సుబ్బారాయుడు మాత్రం జిల్లాల్లో 9 గంటలు సరిగా ఇవ్వని మాట చెప్పకుండా ఏమి అంటున్నారో దయచేసి ఒకసారి చూడండి. నాణ్యమైన విద్యుత్‌ను రైతాంగానికి 9గంటలపాటు సరఫరా చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాం, కాని భవిష్యత్తులో 12 గంటలు విద్యుత్ సరఫరా అందజేయవలసిందిగా కోరారు. కాని 9గంటలు రావడం లేదు, 12 గంటలు కాకపోయినా కనీసం 9 గంటలైనా సక్రమంగా అందించండని ఆయన సొంత జిల్లా తెలుగుదేశం పార్టీ వాళ్లు తీర్మానం చేసి పంపించారు. ఇక ముఖ్యమంత్రి గారి సొంత జిల్లా అయిన చిత్తూరులో అసలు సమస్య అన్నదే వుండకూడదు. లో ఓల్టేజీని నివారించాలని, రైతుల అవసరాలను గుర్తించి తమకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్స్ మంజూరు కావిస్తూ, రెగ్యులరైజేషన్ విషయంలో మెట్టప్రాంతాల అభివృద్ధికి గొట్టపు బావుల రైతులకు సర్వీసులు మంజూరు చేయాలని కోరుతూ ఆ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు తీర్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి సంబంధించి ఏ వాస్తవాలనైతే బయటకు తీసుకొచ్చి చెప్పిందే, అదే విషయాలను తెలుగుదేశం పార్టీ వాళ్లు కూడా కొంత సున్నితంగా ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. మేము చెప్పిందే మీ వాళ్లు కూడా చెబుతున్నారు. కాకపోతే వాళ్లు స్క్రిప్ట్ రైటింగ్, వర్డింగ్‌లో కొంత తేడాతో సున్నితంగా తీర్మానాల రూపంలో చెప్పారు. ఇప్పటికీ ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు మాత్రం 9గంటలు ఖచ్చితంగా సప్లై చేస్తున్నామని చెబుతున్నారు.

నిన్న పంచాయితీరాజ్ మినిస్టర్‌గారు నీరు-మీరుపై మాట్లాడుతూ, ఈ కార్యక్రమం వల్ల 215 టిఎంసిల భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. మొన్న పి.సి. సర్కార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారిని మించిన మాయగాడు మరొకరు లేరని చెప్పారు. నిన్నటి ప్రకటనలు, ఈ రోజు ప్రకటనలు చూస్తే నిజంగా రాష్ట్ర ప్రజలను మెస్మరైజ్ చేస్తున్నారే తప్ప వాస్తవాలను నుంచి చాలా దూరంగా వున్నారనే మాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గత మూడు సంవత్సరాల నుంచి మీరు తీసుకుంటున్న చర్యల వల్ల, మీరు తీసుకొచ్చిన సంస్కరణల వల్ల, చేస్తున్న ప్రకటనల వల్ల ... The fall out of all this...

అధ్యక్షా, 1994 వరకు ఎపిఎస్‌ఇబి లాభాలలో నడిచింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు ప్రాఫిట్‌లో నడిచే సంస్థగా, రైతులకు పదమూడు గంటలు పవర్‌ను సప్లై చేస్తున్న సంస్థగా, సంవత్సరానికి సుమారు లక్ష కనెక్షన్స్ ఇచ్చి మంచి చేస్తున్న సంస్థగా ఎపిఎస్‌ఇబి కొనసాగింది. కరెంటు బిల్లులు పెరిగాయని ఆందోళన చేసిన వారు ఆనాడు ఎవ్వరూ కూడా లేరు. ఆనాడు రూ. 226కోట్ల లాభాలతో సంస్థను నడపించడం జరిగింది. ఆ తర్వాత మీరు అయిదు సంవత్సరాలు పరిపాలించారు. మీరు ఇచ్చిన లెక్కలే చెబుతున్నాయి, సంవత్సరాల వారీగా నేను లెక్కలు తీసుకోవడం లేదు. సభా సమయాన్ని ఎక్కువ తీసుకోవాలని నాకు లేదు. కాంగ్రెస్ పార్టీ 1989 నుంచి 1994 వరకు పవర్‌లో వుండి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు 13 గంటలపాటు కరెంటు ఇస్తుంటే, ఇదే చంద్రబాబు నాయుడు గారు, విద్యాధర్‌రావుగారు, ఎన్.టి.రామారావుగారు మాట్లాడుతూ, 13గంటలు ఎక్కడ సరిపోతుంది, ఖచ్చితంగా 18 గంటలు ఇవ్వాలని చెప్పి ఆరోజు పోరాడారు.
ఉ. 10.40

ఆనాడు 18 గంటలు అడిగిన వారు టుడే తొమ్మిది గంటలు అంటున్నారు. But, the reality is far far below. మీకు తెలియ చేస్తున్నాను. ఇది ప్రాఫిటబుల్ ఆర్గనైజేషన్, సర్వీస్ మోటివ్‌తో చేసే సంస్థను ఈ పరిస్థితికి ఎందుకు తెచ్చారు? ఈ రిఫార్మ్స్ వల్ల మీరు తీసుకున్న నిర్ణయం వల్ల ఈ విధంగా జరిగింది. లేదంటే ఈ చర్చ అవసరం ఉండేది కాదు. ఎపిఎస్‌ఇబి

కాస్తా ట్రాన్స్‌కో అయిపోయింది. 1997-2000 వరకు చూస్తే రు.9,315కోట్లు డెఫిసిట్‌లో లెక్కలు చూపిస్తున్నారు. గత రెండు సంవత్సరాలలో ఎంత పెరిగిందో మంత్రిగారే చెప్పాలి. ఈ లాసెస్‌కు కారణాలు ఏమిటి? ఈ లాసెస్ వల్ల ఏడు సంవత్సరాలలో నాలుగుసార్లు విద్యుచ్ఛక్తి ఛార్జీల రేట్లు పెంచారు. అన్ని రంగాలలో పెంచారు. వాటిని వ్యతిరేకిస్తే కాల్చి చంపారు. మీరు మొండిగా వ్యవహరిస్తూ నడుం విరిగే విధంగా బాధ పెడుతున్నారు. క్వాలిటీ సర్వీసెస్ వస్తుందని ఆశించామో unfortunately that is lacking. అనే మాట మీతో మనవి చేస్తున్నాను. మీరు రుణాలు తీసుకున్నారు. ఎవరు అప్పు ఇస్తే వారి నుండి అప్పు తెచ్చారు. ఉల్ఫెన్‌సన్ నుండి, వరల్డ్ బ్యాంక్ నుండి అప్పులు తెచ్చారు. 2000 సంవత్సరం వరకు రు.17వేల కోట్ల రుణాలు తెచ్చారు. ఈ రెండు సంవత్సరాలలో ఎంత తెచ్చారు? ఆ రుణాలను మీరు ఏమి చేశారు? ఏమి ఇంప్రూవ్ చేశారు? ఎక్కడ పెట్టుబడులు పెట్టారు? పెట్టుబడులు పెడితే ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? దీనికి సమాధానం చెప్పాలి. ఈ రోజు తెచ్చిన రుణాలు కేవలం దోపిడీకి గురి అయ్యాయి. దాని వల్ల సామాన్య ప్రజలు మ్యూజిక్ ఫేస్ చేస్తున్నారు. ప్రజాస్వామ్య దేశాలలో ఇంత ఘోరంగా, ఇంత అధ్వాన్నంగా ఉన్న పరిస్థితులు చూడడం చాల తక్కువని మనవి చేస్తున్నాను. మీరు రుణాలు తీసుకు వచ్చి ఏమి చేశారో ఎక్కడ పెట్టారో సామాన్య ప్రజలకు తెలియదు. వారికి తెలిసింది ఒక్కటే . అదేమిటంటంటే హైదరాబాదులో తీసుకున్న నిర్ణయాల వల్ల నాలుగుసార్లు కరెంటు బిల్లులు పెరిగాయి. గ్రామాలలో పొలం దగ్గర పవర్ కనెక్షన్ కావాలంటే, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే రు.30వేలు లేక రు.40వేలు కావాలి. పోల్ కావాలంటే రు.5వేలు, వైర్ కావాలంటే రు.5వేలు కావాలి. అంతా కరప్షన్. నేను మొట్టమొదట శాసనసభ్యుడిని అయినప్పుడు ఆడపడుచులను చూస్తే వారి ఒంటి మీద అంతా బంగారం ఉండేది. వారంతా సాంప్రదాయ ఆంధ్ర స్త్రీల వలె కనిపించేవారు. ఇప్పుడు వారంతా అప్పులపాలయ్యారు. చివరికి వ్యవసాయం చేసుకుందామంటే, ట్రాన్స్‌ఫార్మర్ ప్రభుత్వం నుండి తెచ్చుకుందమంటే మంగళసూత్రాలు అమ్మి ప్రభుత్వాధికారులకు లంచాలు ఇచ్చే గతి పట్టిందని మనవి చేస్తున్నాను. ఇటువంటి సమయంలో రేట్లు ఫిక్స్ అయ్యాయి. ఏమిటని ఆఫీసర్సుని అడిగితే ఈ లంచాలను లీగలైజ్ చేయడానికి, రెగ్యులరైజ్ చేయడానికి , ట్రాన్స్‌ఫార్మర్స్ కావాలంటే ఎమ్.ఎల్.ఎ.ల నుండి లెటర్సు తెమ్మని అంటున్నారు. పరిస్థితి ఆ విధంగా తయారైంది. దట్ లెటర్ హాజ్ బికమ్ యాన్ అఫిషియల్ గెజిట్. నాకు రావలసిన వాటా నాకు రావాలి అంటున్నారు. రు.20 వేలు లేక రు.50 వేలు రైతులు ఎక్కడ నుండి తెస్తారు? గిట్టుబాటు ధరలు లేవు. ఫెర్టిలైజర్ ఇన్‌పుట్సు అన్నీ పెరిగి పోయాయి. టాక్సులు పెరిగాయి. మార్కెట్ యార్డులలో డబ్బు మిగిలే పరిస్థితి లేదు. అక్కడున్న వ్యాపారస్తులు ఏ విధంగా ఉన్నారో రాష్ట్ర యంత్రాంగం గమనించాలని మనవి చేస్తున్నాను. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే 24 గంటలు లేక 48 గంటల లోపల వాటిని రీప్లేస్ చేయాలని చెబుతున్నారు. కఠినమైన, ఖచ్చితమైన ఆదేశాలు ఇస్తున్నారు. మీరు ఏమి ఆదేశాలు ఇచ్చినా అక్కడ జేబులు నిండేవరకు ఏ ట్రాన్స్‌ఫార్మర్ కావడం లేదని తెలియ చేస్తున్నాను. ఇటువంటి పరిస్థితులలో ట్రాన్స్‌ఫార్మర్స్‌లో ఆయిల్ లేని పరిస్థితి మనం చూస్తున్నాము. ఫ్యూజులు లేని పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారు పొద్దున లేవగానే టెలీ కాన్ఫరెన్సు, మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్సు, సాయంత్రం ప్రెస్ కాన్ఫరెన్సులు చేస్తున్నారు. వారు ఈ కాన్ఫరెన్సులకే పరిమితం అయిపోతున్నారు. ఈ రోజు రైతులలో కాన్ఫిడెన్సు క్రియేట్ చేయాలని మీద్వారా ప్రభుత్వానికి తెలుపుతున్నాను. ఈ రోజు యంత్రాంగంలో చక్కని ఆఫీసర్సు ఉన్నారు. ఇప్పుడు మరల సిఎమ్‌డిని తీసుకువచ్చారు. వారికి ఫ్రీ హ్యాండ్ ఇచ్చి పదిహేను రోజులు టైమ్ ఇవ్వండి. I am confident that she can definitely restore that. మరల ఇంటర్‌ఫియరెన్సు ఉంటే నేను చెప్పలేను. నార్మల్‌గా రొటీన్‌గా జరిపే కార్యక్రమాలకు మీరు పెద్ద లెవెల్ నుండి ఇంటర్‌ఫియరై చిన్న చిన్న అధికారులు కూడా పని చేయలేని పరిస్థితులున్నాయి. ఎపి ట్రాన్స్‌కో కాకుండా ప్రతి ఒక్క డిపార్ట్‌మెంట్‌లో ఇటువంటి పరిస్థితులున్నాయి. మీరు ఏమి చేసి అయినా సరే రైతులకు కరెంటు ఇవ్వాలి. అవసరం అయితే ప్రక్క రాష్ట్రాల నుండి పర్చేజ్ చేసి ఇవ్వండి. గ్రామ పంచాయితీ ఎన్నికలు కాని, మండల ఎన్నికలు కాని శాసనసభ ఎన్నికలు రాబోతుంటేనో మీరు పవర్ పర్చేజ్ చేస్తారు. కాని ఈ రోజు పర్చేజింగ్ అనేది లేదు. ఈ రోజు చేతులు ఎత్తి వేశారు. లేదంటే వర్షాలు పడితేనే లేదంటే మేము ఇచ్చేది లేదంటున్నారు. మీరు చెప్పండి. This is the way the government is acting. ఇంత భయంకరమైన పరిస్థితులలో రైతులు బాధ పడుతుంటే ప్రక్క రాష్ట్రాల నుండి ఎందుకు కరెంటు ఎందుకు తీసుకోవడం లేదని అడుగుతున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

SRI K. VIDHYADARA RAO: I want to clarify the issue. It is not my intention to come in his way, when he is speaking. But, just now he has said one thing. ప్రభుత్వం గాలికి వదలి వేయకుండా ప్రక్క రాష్ట్రాల నుండి కొనవలసిన బాధ్యత ఉందని అన్నారు. దీనిని బట్టి సురేష్ రెడ్డిగారు ఎంత అప్ టు డేట్ ఉన్నారో తెలుస్తుంది. రాత్రి స్టార్ న్యూస్‌లో there was a penal of discussion in which the leaders from Indian National Congress Party, Bharatiya Janata Party and a Minister in NDA Government participated. ఈనాడు డ్రౌట్ సిట్యుయేషన్ మన దేశంలో ఎంత తీవ్రంగా ఉంది. న్యూఢిల్లీలో, ఢిల్లీలో కరెంటు పరిస్థితి ఏవిధంగా ఉంది? ఈ రోజు పవర్ సిట్యుయేషన్ , రిజర్వాయర్ల పొజిషన్ ఎలా ఉంది? వర్షపాతం లేకపోవడం వల్ల ఎంత తీవ్రమైన కొరత ఉంది? విద్యుచ్ఛక్తి ఉత్పాదనలో తీవ్ర కొరత ఉంది. చుట్టు ప్రక్కల రాష్ట్రాలలో ఎలా ఉంది? మన రాష్ట్రంలో ఎలా ఉందనేది స్పష్టంగా డిస్కషన్‌కు వచ్చింది. అది సురేష్‌రెడ్డిగారు విని ఉంటే perhaps, he would not have said this while making his speech on the Floor of this august House. You should know as to what you are talking. మనం మాట్లాడే ముందు కన్‌సర్న్ ఉండి మాట్లాడాలి. మాట్లాడే దానిలో మసాల మిక్స్ చేయాలని, లేనిపోని ఆరోపణలు చేయడం మంచిది కాదు. దయచేసి వాస్తవ పరిస్థితి చెప్పండి. రైతులను అనవసరంగా రెచ్చగొట్టినట్లు అవుతుంది. ఈ రోజు అన్ని రాష్ట్రాల నుండి ఆంధ్ర రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదన వల్ల అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్ర రాష్ట్రంలో చక్కగా ఉంది. స్టార్ న్యూస్ చూస్తే అర్థమై ఉండేదని తెలియ చేస్తున్నాను.

ఉ. 10.50

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి : అధ్యక్షా, నేను ఇట్లా ఎందుకు అడుగుతున్నాననే మాట వారు అంటున్నారు. నాకు ఇన్‌స్పిరేషన్ మీవైపునుంచే వచ్చింది. ప్రతిసారీ మన ముఖ్యమంత్రిగారు అంటారు '' వేర్ దేర్ ఈజ్ ఎ విల్ దేర్ ఈజ్ ఎ వే'' అని. నేను స్టార్ టి.వి. లో చూసాననే మాట చెప్పారు. మీరు అదృష్టవంతులు, మీ ఇంటిలో కరెంటు వుంటే మీరు టి.వి. చూసారు. కాని పరిస్థితి ఏమిటో ఒకసారి మీరు ఆలోచించండి. ఈరోజు మన స్టేట్‌ను కరెంట్ సర్‌ప్లస్ స్టేట్‌గా మీరు ప్రకటించిన తరువాత మనకు రావలసిన అన్‌ఎలొకేటెడ్ పవర్ ఫ్రం ది ఈస్టర్న్ సెక్టార్ – దానిని కోల్పోయిన మాట వాస్తవమా, కాదా? I would like to ask the Hon'ble Minister for Energy. మా దగ్గర కరెంట్ ఎక్కువ వుంది, మాకు అవసరంలేదు అనే ప్రకటనతో మన రాష్ట్రానికి రావలసి అన్‌ఎలొకేటెడ్ పవర్ రాకుండా పోయిందని మనవిచేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యులనుంచి చప్పట్లు)

విద్యాధర్‌రావుగారూ, దయచేసి ఇవన్నీ ఆలోచించండి. దేశమంతా కరువు పరిస్థితి ఉంది, దేశమంతా ఇదే పరిస్థితి వుంది అని ఇక్కడ కూడా అట్లాగే వదలివేస్తామంటే కాదు. ప్రతి ఒక్క రాష్ట్రంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ప్రాంతంలో వున్న రైతులను ఏవిధంగా ఆదుకొంటున్నాయో మన ప్రభుత్వం కూడా ఆ రకంగా ఆదుకొంటుందని
మనందరం చూస్తున్నాం .....

(అంతరాయం)

ఇప్పుడు వున్న పరిస్థితులలో మీరు ఏవిధంగా మేనేజ్ చేస్తారు? సరే, అన్ఎలోకేటెడ్ పవర్ ను మీరు తెచ్చుకోలేకపోయారు. మీ పాపులిస్టు ప్రకటనలవల్ల అన్ఎలోకేటెడ్ పవర్‌ను మీరు తెచ్చుకోలేకపోయారు, బట్ వాటీజ్ ది గ్రౌండ్ రియాలిటీ టుడే? ఈరోజు వున్న పరిస్థితులలో మనకు థర్మల్ యూనిట్స్ అవసరం .....

శ్రీ కె. సుబ్బారాయుడు : అధ్యక్షా, వారిని ఇంటరప్ట్ చేయాలనే ఉద్దేశం కాదు,వారు స్పెసిఫిక్‌గా మెన్షన్ చేస్తూ ఇప్పుడే క్లారిఫికేషన్ కావాలనే ధోరణిలో అడిగారు, రొటీన్‌గా అడిగారు, వేరే విధంగా నేను అనడం లేదు. అయితే నేను చెప్పేది ఏమిటంటే ఇంతవరకు మనకు వచ్చే సెంట్రల్ షేర్‌లో మనం ఒక్క యూనిట్‌ను కూడా కోల్పోలేదనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులక మనవిచేస్తున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి : వారు ఈరో జు ఒక విషయం చెప్పి రేపు దానికి సవరణ ఇవ్వడం – ఇవన్నీ మాకు అలవాటు అయిపోయాయి. Definitely, they will come back. I stand by what I am saying. ఈరోజు ఇలాంటి పరిస్థితులలో, రిజర్వాయర్లలో నీరు లేని పరిస్థితులలో మనం బొగ్గుతో తయారయ్యే థర్మల్ పవర్‌పై మనం ఆధారపడి వుండాలి. బొగ్గుపై ఆధారపడి ఎంత కరెంట్ జనరేట్ అవుతోంది, థర్మల్ పవర్ ప్లాంట్స్ వాటి కెపాసిటీ మేరకు పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయా లేదా అన్న విషయాన్ని గురించి కరెంట్ అవసరం వున్న ఈ సమయంలో మనం ఒకసారి ఆలోచిస్తే , ఈరోజు పరిస్థితి చూస్తే మీ సింహాద్రి థర్మల్ ప్లాంట్...

(అంతరాయం)

ఈరోజు మీరు అధికారంలో వున్నారు కాబట్టి దానిని నడిపే బాధ్యత మీది. అందుకొరకే మీది అని చెపుతున్నాను. దానిని బాగా నడిపిస్తారని చెపుతున్నాను. కేంద్రంలో ఎవరు వున్నారు, అయ్యా, మీ బంధువులే కదా? మూడు మాసాల క్రితం బడ్జెట్ సమావేశాలు జరిగినప్పుడు థర్మల్ పవర్ ప్లాంట్స్ గురించి మంత్రిగారేమో చాలా ఉపన్యాసాలు ఇచ్చారు, దానిగురించి బాగా చెప్పారు. సుమారు వెయ్యి మెగావాట్ల పవర్‌ను జనరేట్ చేసే కెపాసిటీ వున్న ఆ థర్మల్ పవర్ ప్లాంట్‌ను – 500 మెగావాట్లు ఫిబ్రవరి 22వ తేదీన సింక్రనైజ్ చేసాము, ఇంకో 500 మెగావాట్లు మే మాసం వరకు పూర్తి చేస్తామనే మాట చెప్పారు. థర్మల్ పవర్ సెక్టార్‌నుంచి వెయ్యి మెగావాట్లు వస్తే కొంచెం రిలీఫ్ వుంటుందని ఆశించాం . కాని ఈరోజు అక్కడ పరిస్థితి ఏమైంది. మీరు ప్రామిస్ చేసిన పవర్ అక్కడ జనరేట్ అవుతోందా అంటే కావడంలేదు. మీ స్టేట్‌మెంట్‌లో మీరే చెప్పారు, అక్కడ ఫ్లై యాష్ ప్రాబ్లం వల్ల, బొగ్గు ప్రాబ్లంవల్ల దానిని పూర్తి స్థాయికి తీసుకురాలేని పరిస్థితి వుందని చెప్పారు. ఇది ఒక రొటీన్ అడ్మినిస్ట్రేటివ్ రిప్లయి. ఆంధ్ర రాష్ట్రంలో ప్రస్తుతం వార్ లైక్ సెట్యుయేషన్ వుంది. పంటలు ఎండిపోయాయి. ఇలాంటి పరిస్థితులలో అక్కడికి బొగ్గు పంపించడానికి స్థలం లేదు, ఎందుకంటే అక్కడ ఫ్లై యాష్ ప్రాబ్ల ం వుంది, వారం, పది రోజులు అయితే బాగు అయిపోతుంది అంటారు. వారం, పది రోజులు అయితే వర్షాలు వస్తాయి, అప్పుడు మిమ్మలను అడిగేవారే వుండరు. కాని ఈరోజు అడుగుతున్నారు. ఈ థర్మల్ పవర్ ప్లాంట్స్‌ను మీరు ఎందుకు పూర్తిచేయలేకపోయారు? మీరు మెయింటెనెన్స్‌లో రొటీన్‌గా జరిగే కార్యక్రమాలను ఎందుకు చేయలేకపోయారు? దానికి ఎకౌంటబిలిటీ ఎవరు? దానికి జవాబుదారీ ఎవరని అడుగుతున్నాను. ఇక కాంగ్రెస్ గవర్నమెంట్ వున్నప్పుడు రామగుండంలో బి.పి.ఎల్. పవర్ ప్లాంటును 1620 కోట్ల రూపాయలతో నెలకొల్పడం జరుగుతుందని ఆశించాం, కాని ఇప్పుడు దాని కెపాసిటీని 20 మెగావాట్లు పెంచి ఖర్చును మాత్రం 2600 కోట్లకు తీసుకువెళ్లారు. ఉత్పత్తి సామర్థ్యం కేవలం 20 మెగావాట్లు పెరిగితే ఖర్చును మాత్రం వెయ్యి కోట్ల రూపాయలకు పెంచారు. అయినప్పటికీ వాటీజ్ ఇట్స్ ఫేట్? ఆ పవర్ ప్లాంట్ ఏమైపోయింది? ఈరోజు బి.పి.ఎల్. If it had gone into production, we could have completed 400 KV line at Nizamabad and Medak. గజ్వేల్ ప్రాంత రైతులుగాని, నిజామాబాద్ ప్రాంత రైతులుగాని ఒకే ఒక లైన్‌పై ఆధారపడి వున్నారు. గాలివల్ల లైన్ పడిపోతే 4, 5 రోజులు పవర్ సప్లయి వుండని పరిస్థితిలో వారు వున్నారు. అలాంటి వారిని ఆదుకొనడానికి మీరు దీనిని ఎందుకు పూర్తి చేయరు?

అదేవిధంగా హిందూజాస్ గురించి మేము పేపర్లో చూస్తున్నాం . దాని పరిస్థితి ఏమిటో మంత్రిగారు చెప్పాలి. అట్లాగే కృష్ణపట్నం విషయం చూసాము, ఫైనాన్షియల్ క్లోజర్ కాలేదు. కృష్ణపట్నం–ఎ – జి.వి.కె. గాని, కృష్ణపట్నం–బి – బి.పి.ఎల్. గాని – వాటి పరిస్థితి ఏమిటి? మేము ఈరోజు అక్కడికి వెళ్లలేని పరిస్థితిలో వున్నాం. ఇవన్నీ మేము ఎందుకు అంటున్నామంటే 6,7 సంవత్సరాల క్రితం మీరు రిఫామ్స్ తీసుకువచ్చారు. మీరు ప్రజలపై భారం మోపి రకరకాల ఇబ్బందులు పెట్టిన తరువాత ఇప్పటికైనా ఈ యూనిట్స్ జనరేషన్‌లోకి వస్తే ధరలు పెరిగినా కన్‌జ్యూమర్స్‌కు – రైతులకుగానీ, డొమెస్టిక్ సర్వీస్‌లోగాని, బీద ప్రజలకు, మధ్య తరగతి ప్రజలకుగానీ అవసరమైనంత కరెంటు సరఫరా చేసే పరిస్థితి వుండేది. కాని మీరు అది చేయలేకపోయారని మనవిచేస్తున్నాను. ఈరోజున థర్మల్ పవర్ యూనిట్ల పరిస్థితి ఈవిధంగా వుంటే గ్యాస్ బేస్డ్ ప్రాజెక్టుల విషయానికి వస్తే సుమారు 1800 మెగావాట్ల వరకు గ్యాస్ బేస్డ్ పవర్ జనరేషన్ యూనిట్లనుంచి తీసుకువస్తామని చెప్పారు. 1800 మెగావాట్లు జనరేట్ చేస్తామని మొన్న మార్చిలో జరిగిన బెడ్జెట్ సెషన్‌లో డిమాండ్స్ సందర్భంలో చెప్పారు. కాని కేవలం LANCO, Kondapalli, 350 MW Power Plant is the only one which is operating. That is why we have been demanding. The Congress Legislature Party has been demanding and our leader has been demanding. మీరు ఈ పవర్ పర్చేస్ ఎగ్రిమెంట్ల నన్నింటినీ మరొకసారి పరిశీలించమని మేము అడగడం జరిగింది. పి.పి.ఎ. లలో ఏమి లోపాలు వున్నాయో బయటి వాళ్లకు మాకు తెలియదు కాని the net result of all this is as to what we are able to see. పి.పి.ఎ. లలో ఏమి సంతకాలు పెట్టుకొన్నారో కాని దాని పరిణామాలు మాత్రం ఈరోజు కనిపిస్తున్నాయి. మనకు అవసరమైనంత కరెంటు లేదు. ప్రజలు కరెంటు బిల్లులు కట్టలేని పరిస్థితి ఈనాడు వుందని మనవిచేస్తున్నాను. హైడల్ ప్రాజెక్టులను కూడా మీరు ఏవిధంగా నెగ్లెక్ట్ చేస్తున్నారో ఆలోచించాలి. Mini Hydel Projects go a long way in stabilising the power situation. వాటిని కూడా మీరు చేయలేని పరిస్థితిలో వున్నారు. ఎందుకంటే నిన్న మొన్న మీరు ఒక ప్రకటన చేసి శాసన సభలో కరెంటు పోకుండా చూడండి, అసెంబ్లీలో కరెంటు పోతే నా పరువు పోతుందనే మాట చెప్పారు.

ఉ . 11.00

శాసనసభ అంటె భయం వుంది – పరువు వుంది . రైతులకు కరెంటు పోతే , ప్రాణాలు పోయే పరిస్థితి వుంది . అందుకని, దయచేసి, ఈ పరువు కంటె బయట రైతుల ప్రాణాలు ముఖ్యమని మనవి చేస్తున్నా ను . దయచేసి ఆలోచించండి? హైడ్రో పవర్ ప్లాంటుకు వస్తే స్టోరి ఎక్కువగా వుంది . శ్రీశైలం లెఫ్టు బ్యాంకు కెనాల్ గురించి గత 20 రోజుల నుంచి వెతుకుతుంటె వివరాలు దొరుకుతున్నాయి . 150 మె . వా . ఇంటు 6 యూనిట్లు ప్రపోజ్ చేశారు . అందుకు రు . 2800 కోట్లు ఖర్చు చేశారు . ఒక వెయ్యి 32 కోట్ల జనరేషన్ చేసే ఇక్విప్‌మెంటును 7 సంవత్సరాలు వాడకుండా పడేశారు . దీనిపై రు . 700 కోట్లు వడీ కట్టారు . ఇంత ఘోరమైన పరిస్థితి వుంది . రు . 700 కోట్లు పేచేశారు . కాని ఇంతవకు పూర్తిస్థాయి జనరేషన్ రాలేదు . ఇవన్ని ఎప్పటివరకు చేస్తారు . ఇది ప్రత్యేకంగా పీక్ అవర్ స్టెబిలైజేషన్ యూనిట్‌గా వుంది . ఆంధ్ర రాష్ట్రంలో ఇంత గొప్పగా చెప్పుతున్నారు . పీక్ అవర్‌లో పవర్ విషయంలో భారతదేశంలో అన్నిటికంటె లాస్టు బిట్‌వన్ పొజిషన్‌లో మీరు వున్నారు . చివరి స్థాయిలో వున్నారు . ప్రజలకు సాయంకాలం 7 నుంచి 10 గంటలు పవర్ చాలా అవసరం వుంది . మంచినీరుకు, చదువుకోవడానికి, పొలాలు పారించుకోవడాకి పవర్ చాలా అవసరం. అటువంటి సమయంలో మీరు ఇచ్చేది ఏమిటి? అటువంటి సమయంలో మీ పరిస్థితి చాలా చెండాలంగా వుంది అని సెంట్రల్ ఎలక్ట్రిసిటి అథారిటీవారు చెప్పారు – నేను చెప్పడం కాదు .

శ్రీ ఇ . దయాకర రావు – అధ్యక్షా, సభను తప్పుదోవ పట్టిస్తున్నారు . శ్రీ సురేష్ రెడ్డిగారితో రెక్వెస్టు చేసేది ఏమిటంటె, బయట రాష్ట్రాల గురించి శ్రీ విద్యాధరరావుగారు చెప్పడం జరిగింది . ఇప్పుడు శ్రీ సురేష్‌రెడ్డిగారు ఒక మాట అన్నారు – దేశంలో అన్ని రాష్ట్రాల కంటె అధ్వాన్న పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో వుందని చెప్పారు . దీని మీద శ్రీ సురేష్‌రెడ్డిగారు నిలబడతారా అని అడుగుతున్నాను . ఇంకొక విషయం – ప్రక్క రాష్ట్రం కర్ణాటక వుంది . అక్కడ వచ్చిన పెపర్ కటింగులు తెప్పించుకొని చూడండి? ఎంత అధ్వాన్నంగా వుందో ఆలోచించండి? -----

(ఇంటరప్షన్ )

SRI K.R.SURESH REDDY: I stand by every word I say in this august House. నేను చాలా స్పష్టంగా చెప్పాను . శ్రీశైలం లెఫ్టు బ్యాంకు పవర్ ప్లాంటు అనేది వుంది . -----

శ్రీ వై . రామకృష్ణుడు – 304 కు కొంత టైమ్ లిమిట్ వుంది . ఇది ఇంపార్టెంటు ఇష్యూ కాబట్టి, కొంత ప్రొలాంగ్ చేయవచ్చు . కాని, ఒక సభ్యుడు ఒక గంట మాట్లాడితే 304 కాదు . There must be reasonable time allotment to the political parties.

శ్రీ కె . ఆర్ . సురేష్ రెడ్డి – బయటనేమో పవర్ కట్ – ఇక్కడ నేమో టైమ్ కట్ . ఈ హైడ్రో పవర్ – శ్రీశైలం అది పీక్ అవర్‌ను స్టెబిలైజ్ చేయడానికి వాడుతున్నారు . ఆరు యూనిట్లు జనరేషన్‌కు వస్తే, పీక్ అవర్‌లో పవర్ స్టెబిలైజ్ అవుతుంది అనే ఉద్దేశ్యంతో టేకప్ చేస్తున్నారు . రు . 700 కోట్లు కొన్న సామానుపై వడ్డీ కడుతున్నారని చెప్పడం జరిగింది . ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? ఈరోజు ఆంధ్ర రాష్ట్రం దేశంలో అన్నిటికంటె చివరగా వుంది . Second last in the country. I was very specific. ఈ పీక్ అవర్స్‌లో అనే మట నేను చెప్పింది కాదు . The Central Electricity Authority has stated that. ఆంధ్ర ప్రదే శ్‌లో అత్యధిక పీక్ అవర్‌లో విద్యుత్ కొరత వుంది . We do agree with the view expressed by the Hon'ble Minister for Legislative Affairs with regard to time management. నేను దీనిని పూర్తిగా చదవడం లేదు . దీనిని మీకు పంపిస్తున్నాను . ఇది కేవలం పేపరులో వచ్చిన వార్తలు కావు . సెంట్రల్ ఎలక్ట్రిసిటి అథారిటి వారు చెప్పారు . అలాగే, కాగ్ రిపోర్టులో కూడా చెప్పారు . పవర్ ఇస్తే – ఇంత డిస్కషన్ అవసరం కాదు . ఇటువంటి పరిస్థితిలో మనం వున్నాం . ఈరోజు పీక్‌లోడ్‌అ ఫాక్టర్‌ను అరికట్టడానికి మినిష్టరుగారు దీనిని ఎప్పటివరకు పూర్తి చేస్తారు? వారి సమాధానంలో చెప్పాలని, నేను వారితో మనవిచెస్తున్నాను . పవర్‌ప్లాంటు పరిస్థితి ఈ విధంగా వుంటె, దాని పరిణామాలు ఏవిధంగా వుంటాయో వివరిస్తాను . గ్రామీణ ప్రాంతంలో అక్క డ వున్న పరిస్థితి ఏమిటి? ఒకసారి ఆలోచించండి? మీ గ్రౌండు స్టాఫ్ ఎక్కడ వున్నారు . ఎస్‌ఇ . డిఇ . ఎఇ . ఏ విధంగా మానిటర్ చేస్తున్నారు? ప్రతి ఒక్కరు పవర్ ఇస్తారనే ఆశతో వున్నారు . కాని వారు కేవలం కలక్షన్‌లో మాత్రమే వునానరు . ప్రతి ఒక్కరికి టార్గెట్ వుంది . రు . 50 లక్షలు, 70 లక్షలు రైతుల దగ్గెర, డొమెస్టిక్ బిల్స్ ఏది ఏమైనా పక్డబ్బంధిగా వసూలు చేయాలి – చేయకపోతే, మీకు మెమోలు ఇస్తాము, ట్రాన్సుఫర్ చేస్తాము అనే విషయం కూడా చెప్పడం జరిగింది . ఇంత క్రూరంగా వసూలు చెస్తున్నారు . కరెంటు బిల్లు కట్టకుంటె, ట్రాన్సుఫార్మర్‌ను నిలిపి వేస్తున్నారు . సరఫరా చేయడం లేదు . దయచేసి గమనించాలని మనవి చెస్తున్నాను . మొన్న ఒక ప్రకటన వచ్చింది . ఈ వసూలు విషయంలో కఠిన చర్యలతో సరిపోదు ఇంకా కఠినంగా చట్టాలు చేస్తాము అంటున్నారు . రెవిన్యూ రికవరి ఏక్టు కంటె, ఇంకా కఠినమైన చట్టాలు తీసుకువస్తామనే మాట చెప్పుతున్నారు . రైతులు, ప్రజలు కరువుతో బాధపడుతున్నారు . Are we living in Democracy or under Dictatorship? ప్రజాస్వామ్యంలో ఉన్నామా? లేక **పరిపాలించెవారు** అమెరికా నుంచి, చైనా నుంచి పరిపాలిస్తున్నారా? అటువంటి పరిస్థితి కల్పిస్తున్నారనే మాట మనవి చేస్తున్నాను . ఈ విధంగా రైతులను ఆదుకునే పరిస్థితి కాకుండా చట్టాలు తెచ్చి వారి నడుము విరగొడుతున్నాము అనే మాట చెప్పుతున్నారు . ఇలా అయితే మేము ఊరకే వుండము . కాంగ్రెస్ పార్టీగా, ఒక ప్రతిపక్ష పార్టీగా మా బాధ్యతలు మేము నెరవెరుస్తామనే మాట మనవి చేస్తున్నాను . మీరు కరెంటు బిల్లు కట్టకుంటె జైల్లో వేస్తామనే మాట చెప్పుతున్నారు . రెండు సంవత్సరాలు ఆగండి – మీ అందరిని ప్రజలు గంగలో వేస్తారనే మాట మనవిచేస్తున్నాను . కొన్ని సలహాలు ఇస్తున్నాను . మేము విమర్శలకు మాత్రమే పరిమితం కాము .

ఉ. 11.10

ట్రాన్స్‌కో వారు ప్రకటిస్తున్నారు. వార్నింగ్స్ ఇస్తున్నారు. వరి వెయ్యరాదు, ఐ.డి క్రాప్స్ వేసుకుంటే బాగుంటుందనే మాట చెప్పారు. వరికి కరెంటు ఇచ్చే పరిస్థితిలో లేమనే మాట చెప్పారు. వారి హెచ్చరికలను అంగీకరించి, రైతులు ఐ.డి క్రాప్ వేసుకున్నారు. అటువంటి చోట 9 గంటలు పవర్ సప్లయ్ రాత్రి పూట ఇస్తే, ఐ.డికి ఏ విధంగా పారిస్తారు? ఏ విధంగా పారకం సౌకర్యం ఉంటుంది? ఆలోచించాలి. లోడ్ షడ్డింగ్ విషయంలో సదరన్ గ్రిడ్‌లో సమస్య ఉందని మంత్రిగారు అంటున్నారు. సమస్య ఉండవచ్చు. కానీ లోడ్ షెడ్డింగ్ చేసేటప్పుడు జిల్లా ఎస్.ఇని అడగాలి. ఏ ఫీడర్ మీద ఏ సమయంలో లోడ్ షడ్డింగ్ చెయ్యాలనేది వారికి తెలుస్తుంది. ఏ పంటలు ఉన్నాయి, ఏ ప్రాంతంలో ఏ విధంగా షెడ్యూల్ ఇచ్చాము అనేది, ఏ విధంగా ఎన్స్యూర్ చెయ్యవచ్చనేది ఆ ఎస్.ఇకి ఆలోచన ఉంటుంది. కనుక దానికి గాను లోకల్ ఎస్.ఇని అథరైజ్ చెయ్యాలి. అవసరమయితే రీజనల్ బాడీస్‌ను పెట్టండి. హైదరాబాదు నుంచి లోడ్ షడ్డింగ్ చెయ్యడం కాదు. లోకల్‌గా అధికారాలు ఇవ్వండి. తప్పకుండా వారికి తెలుస్తుంది. ఎప్పుడు, ఎక్కడ చెయ్యాలనేది అవసరం కనుక ఎస్.ఇతో సంప్రదించి లోడ్ షడ్డింగ్ చెయ్యాలి. ఎ.ఇలు, ఎ.డి.ఇలు, ఎస్.ఇలు, డి.ఇలు అంతా కూడా హెడ్‌క్వార్టర్స్‌లో ఉండాలని చెప్పండి. ఒక వైర్ పడిపోతే నాలుగు రోజుల వరకూ రెస్టోర్ కావడం లేదు. ఇటువంటి పరిస్థితులు లేకుండా చెయ్యాలి.బిల్ చేసేటప్పుడ, కన్స్యూమర్ సర్వీసెస్ అని అంటారు. కనీస సర్వీస్ ఇవ్వాలి. ఆ విధంగా ఆదేశాలు ఇవ్వాలి. ఈ మధ్యన 'తాత్కాల్' అనే స్కీము తెచ్చారు. తాత్కాల్ అంటే టెంపరరీ. ఈ స్కీములో 3 హెచ్.పి పవర్ మోటార్ కావాలంటే సుమారుగా రు. 5,670 కావాల్సి ఉంటుంది. అదే రెగ్యులర్ అగ్రికల్చర్ కనెక్షన్‌కు కేవలం రు. 825 అవుతుంది. నేను రు. 825 కడితే, మా అన్నో, తమ్ముడో రు. 5 వేలు కట్టాలంటే ఏ రకంగా ఉంటుంది? 5 హెచ్.పి మోటారుకు దీనిలో రు. 9,450 అవసరం ఉంటే, రెగ్యులర్‌గా రు. 2,125 మాత్రమే అవుతుంది. ఈ కరవు పరిస్థితులలో ఇంత పెద్ద భారం వారి మీద వెయ్యడం వల్ల ఉపయోగం ఉండదు. తగ్గించండి. కనెక్షన్ వెంటనే ఇవ్వడానికి చర్యలు తీసుకోండి. 18 మిలియన్ యూనిట్స్ షార్టేజ్ పర్ డే అనే మాట చెప్పారు. రెగ్యులేటరీ కమిషన్ చాలా వరకూ పవర్ ఫిక్స్ చేస్తుంది. దీనిలో చాలా లోపాలు ఉన్నాయి. అనాథరైజ్డ్ అగ్రికల్చర్ కనెక్షన్స్ ఉన్నాయి. రైతులు కరెంటు కనెక్షన్స్ తీసుకున్నారు. అవి రెగ్యులరైజ్ చెయ్యడానికి డ్రాఫ్ట్స్ కట్టారు. మీరు చెప్పిన డబ్బులు కడుతున్నారు. అటువంటివి దృష్టిలో ఉంచుకోకుండా, రెగ్యులేటరీ కమిషన్ ఎలొకేషన్ చేసింది. రెగ్యులేటరీ కమిషన్ వారు ఎ.పి. ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారితో సర్వే చేయిస్తున్నారు. దానిలో కూడా వాస్తవాలు బయటకు రావడం లేదు. ఆ మెషినరీ పర్ఫెక్ట్‌గా లెక్కలు ఇచ్చే పరిస్థితిలో లేదు. దానికి సమయం పడుతుంది. అది అయ్యే వరకూ ఏ రకంగా చర్యలు తీసుకోరాదు. మన బడ్జెటులో 33/ 11 కె.వి కానీ 132 కె.వి సబ్‌స్టేషన్స్ కానీ చాలా మంజూరు చేశామన్నారు. కానీ వాటిలోచాలా వరకూ కమిషన్ కాలేదు. ఈ రోజు నుంచే దానికి చర్యలు తీసుకుని వచ్చే రబీనాటికి అన్నిటినీ ఇవ్వండి. డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్స్ ఫ్లో ఇస్తున్నామన్నారు. కానీ అది చాలదు. కరెప్షన్ తగ్గాలంటే కొన్ని చర్యలు తీసుకోవాలి. మంత్రిగారు కానీ ముఖ్యమంత్రిగారు కానీ అందుకు చర్య తీసుకోవాలి. '' మీ ఇంటికి ట్రాన్స్‌ఫార్మర్ పంపుతాము'' అని చెబుతూ ఏ ట్రాన్స్‌ఫార్మర్ మీద ఎంత లోడ్ ఉంది, ఎప్పటి వరకూ డెలివరీ చెయ్యగలరు అనే విషయం ప్రకటించాలి. అప్పుడే కరప్షన్ తగ్గుతుంది. ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే వేల రూపాయలు కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః చేస్తున్నాను. 304 మేము ఇచ్చాము. మాకు కొంత ఫ్లెక్సిబిలిటీ ఇవ్వండి. వేలిడ్ సజషన్స్ ఇస్తున్నాను.

ఈ డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్స్ ఎస్.ఇల ద్వారా జిల్లాలలో సరఫరా చేస్తున్నారు. అది పత్రికా ప్రకటన ద్వారా చెయ్యండి. ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు ఏ ప్రాంతంలో, ఏ రోజుకు ఇవ్వగలుగుతారో ప్రకటన ఇస్తే, కరప్షన్ తగ్గడానికి అవకాశం ఉంటుంది.థర్మల్ పవర్

ప్లాంట్స్ ఉన్నాయి. గోదావరి నదిలో నీరు, అక్కడ బొగ్గు ఉంది. వాటిని ఏర్పాటు చెయ్యడానికి సరైన చర్యలు తీసుకోవడం లేదు. తీసుకోవాలని కోరుతున్నాను.

ఇక పసూలు విషయంలో కరవు పరిస్థితులు ఉన్నందుని, ఖచ్చితంగా వెంటనే వసూళ్లు నిలిపివేయండి. మా రోశయ్యగారు చెప్పినట్లు ఎ.పి ట్రాన్స్‌కోను మాకు ఇవ్వండి. ఖచ్చితంగా హైటెక్ సిటీకి కావలసిన క్వాలిటీ పవర్ ఇస్తాము. మీ ఇండస్ట్రీలకు కావలసిన క్వాలిటీ పవర్ ఇస్తాము. బాధలలో గల రైతులకు ఉచితంగా పవర్ ఇస్తామని మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, వన్ సబ్మిషన్. I draw your kind attention. మూడు రోజులుగా తేజా టీవీలో లైవ్ టెలికాస్ట్ రావడం లేదు. ఒక గంట లేట్‌గా కూడా రావడం లేదు. గత అసెంబ్లీలో కూడా పవర్ మీద డిబేట్ జరిగినప్పుడు కూడా రిలే కాలేదు. నాకు తెలిసి 10 లైన్స్‌కి అసెంబ్లీలో అవకాశం ఉంది. ఇన్‌కేబుల్, సిటీ కేబుల్ వారు సిటీ వరకు మాత్రమే చూపగలుగుతున్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల వారు దీనికి ఎందుకు నోచుకోవడం లేదు? పారదర్శకత, పారదర్శకత అంటూ పదే పదే అంటారే. తేజా టీవీతో పాటు మిగతా వారు చాలా మంది టెలికాస్ట్ చెయ్యడానికి రెడీగా ఉన్నారు. ఎందుకు ఇవ్వడం లేదు నేది మేము తెలుసుకోవలసిన అవసరం ఉంది. మాకు తెలియచెప్పండి. తేజాతో పాటు మిగతా టీవీలలో కూడా టెలికాస్ట్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి. నాకు అనిపిస్తోంది, ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్ గవర్నమెంట్‌కు ఒక రిపోర్ట్ ఇచ్చారు. తేజాలో లైవ్ వస్తే, గవర్నమెంట్‌కు చాలా డ్యామేజ్ అవుతుందని వచ్చింది. ప్రతిపక్షాలను ఎదుర్కోవడం చాలా కష్టంగా ఉంటుందనేది ఉంది. అందు వల్ల ఎత్తివేస్తున్నారు. అది చాలా తప్పు.

( అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

ఎందుకు ఉలిక్కిపడుతున్నారు? ఎందుకు టెలికాస్ట్ కావడం లేదు? ఎందుకు భయపడుతున్నారు? రాష్ట్రానికి సంబంధించిన విషయాలు ఇక్కడ మాట్లాడుతూ ఉంటే, ...

( అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

MR. DY. SPEAKER I will verify. ధర్మారావుగారూ మాట్లాడండి.

శ్రీ పై. రామకృష్ణుడుః అధ్యక్షా, ఒక్క విషయం. రఘువీరా రెడ్డిగారు తెలుసుకోవలసిన అవసరం ఉంది.

( ''చాలా ఉంది '' అంటూ అధికార పక్ష సభ్యుల వ్యాఖ్యలు )

ఈ కాంపౌండ్‌లో జరిగే ఏ చిన్న విషయం అయినా స్పీకర్‌గారి కంట్రోల్‌లో ఉంటుంది. స్పీకర్‌గారు లైవ్ టెలికాస్ట్ విధానం పెట్టారు. నడుస్తోంది. తేజా వారికి ఏదయినా పర్సనల్ ప్రాబ్లం ఉండి రాలేదేమో కానీ గవర్నమెంట్‌కు సంబంధించి లైవ్ టెలికాస్ట్ ఉండాలని ప్రతిపాదించినది గవర్నమెంటే. అదే విధంగా ప్రతి రోజు, ప్రతి నిమిషం, ప్రతి గంటా లైవ్ టెలికాస్ట్ ఉండాలి. గవర్నమెంట్ చెప్పే

వర్షన్ ప్రజలకు పోవాలి. వారు ఏ విధంగా రాజకీయం చేస్తున్నారో, అది కూడా ప్రజలకు తెలియాలి అనేది గవర్నమెంట్ ఆలోచన. దీనిలో గవర్నమెంట్‌కు సంబంధం లేదు. Government wants that there should be live telecast. We are sticking to our policy. ఏదయినా ఉంటే స్పీకర్ గారు వెరిఫై చెయ్యాల్సి ఉంటుంది. రఘువీరా రెడ్డిగారు తెలియకుండా గవర్నమెంట్ పెట్టడం లేదు అనడం సబబు కాదు. ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌ను ఇన్‌వాల్వ్ చెయ్యడం, గవర్నమెంట్‌ను ఇన్‌వాల్వ్ చెయ్యడం తప్పు. ఇది వారు రాజకీయం చెయ్యాలనే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. We are fair enough to live telecast. మరొక విషయం. తెలుగు దేశం ప్రభుత్వంలోనే ఈ విధానం స్పీకర్ గారు మొదటిసారిగా పెట్టారు. భారతదేశంలోనే మొదటిసారిగా లైవ్ టెలికాస్ట్ విధానం పెట్టాము. అదీ నేను స్పీకర్‌గా ఉండగా పెట్టాము. నడుస్తోంది. రోజు రోజుకూ ఇంప్రూవ్ చేస్తున్నాము. బహుశా టెక్నికల్ ఫాల్ట్ వల్ల వారు చెయ్యలేకపోయి ఉండవచ్చు. కానీ ఈ విషయంలోగవర్నమెంట్ ఫాల్ట్ ఏమీ లేదు.

( ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః చెప్పాను కదా, I will verify అని చెప్పాను. డిస్కషన్ ఎందుకు?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః గవర్నమెంట్ చాలా ఇర్రెస్పాన్సిబుల్‌గా ఉంది.

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

ఇది చాలా దురదృష్టం. అసెంబ్లీ ప్రాపర్టీ అనీ స్పీకర్‌గారు చెప్పాలనీ మాకు తెలుసు. బాధ్యతా రహితంగా, ఇష్టం వచ్చినప్పుడు టెలికాస్ట్ చెయ్యడం, ఇష్టం లేకపోతే చెయ్యకపోవడం అనేది చాలా తప్పు. ఏ విధంగా పోతోంది?

(అంతరాయం)

ఉ.11.20

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చెప్పారు. ఎందుకు రావడం లేదు అని మీరు మా దృష్టికి తీసుకు వచ్చారు. మేము వెరిఫై చేస్తాము. వారు కూడా చేసేట్లు చూస్తాము.

శ్రీ వై. రామకృష్ణుడు:- రఘువీరా రెడ్డి గారు చాలా వైల్డ్ ఎలిగేషన్స్ చేశారు. ఇది వారి యొక్క పద్ధతి తెలుస్తున్నది. ఏ చిన్న విషయం అయినా పట్టుకుని రాజకీయం చేయాలని చూస్తున్నారు. నేను పర్సనల్‌గా డెప్యూటీ స్పీకర్ గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. 5 నిముషాలపాటు అడ్జర్న్ చేయండి. స్పీకర్ గారు క్లారిఫై చేయవలసిన అవసరం ఉంటుంది. వారు ఏ విధమైన ప్రవర్తన చేస్తున్నారో, ఏ విధమైన ఎలిగేషన్ పెడుతున్నారో 5 నిముషాలలో తెలుస్తుంది. వారి అప్రోచ్ ఏ విధంగా ఉందో, దానిని బట్టి ఏ విధంగా ట్విస్ట్ చేసి, పబ్లిక్‌ను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారో తెలుస్తున్నది. దానికి స్పీకర్ గారు ఒక్క నిముషం క్లారిఫై చేస్తే that is more than enough.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అడ్జర్న్ చేయండి.

డా. ఎమ్.తిప్పేస్వామి:- నిన్న కూడా రాలేదు సర్.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- ఇప్పుడు ఒక ఇంపార్టెంట్ సబ్జెక్టు మీద చర్చ జరుగుతున్నది. మీరు చెప్పింది మా దృష్టికి వచ్చింది. తప్పకుండా మేము వెరిఫై చేస్తాము. ఇప్పుడు ఇది కానివ్వండి.

(అంతరాయం)

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

(కొనసాగింపు)

శ్రీ ఎమ్. ధర్మారావు(హన్మకొండ):- అధ్యక్షా, రాష్ట్రం అంతా మొత్తం రైతాంగం కరవు ప్రమాదం ఎదుర్కొంటున్న పరిస్థితులలో అటు ప్రకృతి సహకరించడం లేదు. ఇటు పవర్ సహకరించడం లేదు. పేద రైతు యొక్క బ్రతుకు అయోమయ పరిస్థితిలను తట్టుకోలేని రీతిలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. గత సంవత్సరం రైతాంగం అంతా కూడా కరవుతో , అతివృష్టితో అనేక ప్రాంతాలలో రైతులు అనేకమైన కష్టాలకు, నష్టాలకు గురవుతున్న పరిస్థితిలో ఇప్పుడు ఇంకో కరవుకు గురవుతున్న ప్రస్తుత పరిస్థితులు మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్లు కరవుని ఇంకా అధికం చేసే ప్రధాన పరిస్థితులలో పవర్ పరిస్థితి ఉంది. రాష్ట్రం ఎంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గత రెండు, మూడు సంవత్సరాల నుంచి కూడా అనేకసార్లు అనేక పర్యాయాలు నిరంతరం రైతును ఆదుకునే విధంగా రైతును ప్రమాదం నుంచి గట్టెక్కిస్తామని తప్పనిసరిగా 9 గంటలు పవర్‌ని ఇస్తామని పదే పదే అందరు మంత్రులు ఏకకంఠంతో, ముక్త కంఠంతో చెప్పినప్పటికి కూడా పేద రైతు యొక్క పరిస్థితి చాలా దీనాతిదీనంగా ఉంది. ఇటు రాయలసీమ కాని, అటు తెలంగాణా ప్రాంతం కాని లెక్కలు చూస్తే తెలుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల బోరు బావులు ఉన్నాయని నిన్న గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు చెప్పారు. ఈ 23 లక్షల బోరుబావుల పరిస్థితి ఏమిటి? ఇంకో వైపు నదులు పారలేదు. నదులలో నీరు లేక ప్రవాహం లేక అటు హైడల్ ప్లాంట్స్ కుంటు పడ్డాయి. హైడల్ జరేషన్ స్టాప్ అయ్యి వారు కూడా పని చేయని ప్రమాదం ఉందని ప్రభుత్వం ఇచ్చిన సమాధా నంలో తెలుపుతున్నారు.

ఉదాహరణకు మాచ్‌ఖండ్ పరిస్థితి చూసినట్లయితే 30 సంవత్సరాల క్రితం నిర్మితం అయింది. దాని నిర్మిత సామర్థ్యం సుమారు 1250 మెగావాట్లు. ఇవ్వాళ 451 మెగావాట్లు ఉన్న పరిస్థితి. నిరంతరం నీరు ఉండే పరిస్థితి ఆ మాచ్‌ఖండ్ హైడల్ ప్లాంట్‌లో ఉంది. దానిని మనం సద్వినియోగం చేసుకోలేకపోయాము. దాని వల్ల మన రాష్ట్రానికి అత్యధిక నష్టం జరుగుతున్నది. ప్రైవేట్ పవర్‌ప్లాంట్స్ వస్తున్నాయి. గ్యాస్ బేస్డ్ వస్తున్నాయి. వీటిని అనుమతిస్తే ప్రభుత్వం పైన భారం తగ్గుతుందన్న విషయం ప్రభుత్వం చెప్పినప్పటికీ, లెక్కలు చూపినప్పటికి ప్రైవేటు ప్లాంట్స్‌ను నమ్ముకుంటే నట్టేట ముంచే పరిస్థితి కనిపిస్తున్నదని లెక్కలు చెబుతున్నాయి. 30 సంవత్సరాల క్రితం నిర్మించిన మాచ్‌ఖండ్ ప్రాజెక్టులో జనరేటర్స్ పని చేయని అసమర్థత పరిస్థితిలో ఉంది. ఏపి ట్రాన్స్‌కో, జెన్‌కో నిద్రపోయిన పరిస్థితి, అధికారులకు పట్టని పరిస్థితి. 30 సంవత్సరాల నుంచి మెషినరీని అప్‌గ్రేడ్ చేయకపోవడం వల్ల, సరిగా మెయిన్‌టెనెన్స్ చేయకపోవడం వల్ల అవి పని చేయని దుర్భర పరిస్థితి ఉంది. నిరంతరం నీరు ఉండి వినియోగం జరిగి చీపెస్ట్ పవర్ పర్ యూనిట్ ఒక రూపాయి కాస్ట్ ప్రొడక్షన్ ఉన్న మాచ్‌ఖండ్ ధర్మల్ యూనిట్‌ను ఎందుకు సామర్థ్యంలోకి తీసుకు రాకుండా చేశారు? అనేక సంవత్సరాలుగా నిర్వీర్యంగా ఉన్న విషయం మీకు తెలియదా అని నేను విద్యుత్‌శాఖా మంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను. తక్షణమే ఈ జనరేటర్స్‌ను ఆధునీకరించి వాటిని సామర్థ్యంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఏమిటి? రాష్ట్రంలో నిరంతరం వ్యవసాయం మీద ఆధారపడిన రైతాంగం అటు పవర్ లేని పరిస్థితిలో ఉన్నారు. బోర్స్ వేసుకుని కరెంటు కొరకు అప్లికేషన్స్ పెడితే అవి మంజూరు లేకపోవడం వల్ల రెగ్యులరైజేషన్ కొరకు 2.50 లక్షల మంది అప్లికేషన్లు పెడితే ఇప్పటి వరకు లక్షమంది రైతులకు మాత్రమే రెగ్యులరైజ్ చేశారు. మిగతా లక్షన్నర మందిని గాలికి వదిలేయడం ఎంతవరకు సమంజసం? దీనిలో 1.25 లక్షల మంది రైతులు విద్యుత్ కనెక్షన్స్ ప్రధానంగా ఉన్న తెలంగాణా ప్రాంత

రైతాంగం నష్టపోతున్నారు.  దీనికి సమాధానం రాష్ట్ర ప్రభుత్వం ఏమి చెబుతుంది అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. గత సంవత్సరం బడ్జెటు సమయంలో వాగ్దానం చేశారు. 50 వేల కొత్త కనెక్షన్లు ఇస్తామన్నారు. ఈ 50 వేలలో ఎంతమందికి ఇచ్చారు? ఎంతమంది రైతులు పంట పండించుకున్నారు? ఎంతమంది రైతుల బ్రతుకు బాగుపడింది? నాకు తెలిసిన ప్రకారం, ప్రభుత్వం చూపించిన లెక్కల ప్రకారం 11,138 విద్యుత్ కనెక్షన్స్ ఇచ్చినట్లు చెబుతున్నారు. మిగతా వారి పరిస్థితి ఏమిటి? రైతాంగం 1.50 లక్ష మందికి దాని తరువాత 50 వేల మందికి మీరు కనెక్షన్ ఇస్తామంటే అప్లికేషన్స్ పెట్టుకుంటే ఇంతవరకు అందని పరిస్థితి ఉంది. రైతాంగం ఎంతో ఆశతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా విప్లవాత్మకమైన మార్పులు తెస్తుంది, తప్పనిసరిగా 9 గంటలు విద్యుత్ ఇస్తుంది, క్వాలిటీ పవర్ వస్తుంది, పంటలు పండించుకుంటాము, ఆ రకమైన మంచి పరిస్థితులు వస్తాయి అని ఎదురు చూస్తుంటే వారికి నిరాశే ఎదురయ్యింది. దానితో అనేకమంది రైతులు ఆత్మహత్యకు లోనయ్యే పరిస్థితి చూస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా భేషజాలకు, పట్టుదలకు పోకుండా రైతాంగాన్ని రక్షించవలసిన పరిస్థితి ఉంది అని గుర్తు చేస్తున్నాను. రైతాంగాన్ని ఆదుకోవడం కోసం వారిని ఉత్తేజపరచడం కోసం రైతాంగం కోసం కార్యక్రమాలు చేపట్టాలి. అటు రాయలసీమ, ఇటు తెలంగాణా రెండు ప్రాంతాలకు పవర్ లేని ప్రమాద పరిస్థితి ఉంది. రైతును ఆదుకోవడానికి ప్రభుత్వం తప్పని సరిగా ముందుకు పోవలసిన అవసరం ఉంది. తక్షణమే వీరి కొరకు రిలీఫ్ ప్యాకేజీ తెలంగాణా, రాయలసీమ రైతాంగానికి ఈ హౌస్‌లో ప్రకటించవలసిన అవసరం, బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఈ ప్రాంత రైతాంగం అనేక సంవత్సరాల నుంచి కరవుతో ఉండి, నీళ్లులేని పరిస్థితి ఉంది. కనుక వీరిని ఆదుకోవడానికి ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించే దానికి తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావలసిందిగా, పాజిటివ్ దృష్టితో ఆలోచించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. పెద్ద ఎత్తున రిఫారమ్స్ తీసుకు వస్తున్నారు. ఆ రిఫారమ్స్ ద్వారా ట్రాన్స్‌కో కాని, జెన్‌కో కాని, డిస్కమ్ కాని అనేక మార్పులు తీసుకువస్తున్న దానిలో అనేక లోటుపాట్లు కనిపిస్తున్నాయి.

ఉ.11.30

సబ్ స్టేషన్ కమిటీలు, నియోజక వర్గ కమిటీలు అంటున్నారు. ఈ కమిటీలు ఏ ఒక్క నియోజక వర్గంలో కానీ, ఏ ఒక్క సబ్ స్టేషన్‌లో కానీ, ఏ రోజైనా కూర్చుని ఆలోచన చేసి ఈ తప్పు జరిగిందని చెప్పి మినిట్స్ రూపంలో మంత్రిగారికి ఎప్పుడైనా చెప్పారా అని నేను సూటిగా అడుగుతున్నాను. ఈ రకంగా పొంతన లేని తప్పుడు లెక్కలతో నడుస్తున్న పరిస్థితిని మనం చూస్తున్నాము. తప్పుడు లెక్కలను గత శాసన సభ సమావేశాలలో చూసి అనేక మంది మంత్రులు, సభ్యులు స్పందించారు. అధికార పార్టీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సభ్యులు, ఇటు ప్రక్క బి.జె.పి. శాసన సభ్యులు అనేక మంది మాట్లాడుతూ లెక్కలు తప్పులు వున్నాయని, వాటిని సరిచేసుకోమని అ రకంగా అధికారులను ఆదేశించమని, ఆ లెక్కలు ప్రభుత్వ పరంగా మంత్రిగారు చదివితే తప్పనిసరిగా ప్రమాదం జరిగే పరిస్థితి వున్నది కాబట్టి అధికారుల లెక్కలకు మోసపోవద్దని కోరినప్పుడు, ముఖ్యమంత్రిగారు వాటన్నిటిని కూడా దయచేసి నియోజక వర్గ లెవల్‌లో వున్న ఎం.ఎల్.ఏ.లు మానిటర్ చేయాలని, ఆ రకంగా నియోజక వర్గం లెవల్ డిస్‌ఛార్జ్డ్ పవర్ కానీ, కన్జూమ్డ్ పవర్ కానీ , యాడెడ్ పవర్ కానీ, పేమెంట్స్ కానీ, వీటన్నిటిని పంపించమని చెప్పి ఇదే సభలో చెప్పడం జరిగింది. కానీ ఈ రోజు వరకు కూడా ఏ సభ్యుడి నుండి కూడా ఏ రకమైన పత్రం కానీ, సవివరమైన రిపోర్టు కానీ అందలేదని మనవిచేస్తున్నాను. ఈ రోజు ఇప్పుడే ఒక హౌస్ కమిటీని వేయడం జరిగింది. 11 కె.వి. కానీ, 133 కె.వి. కానీ, 400 కె.వి. టవర్స్ కానీ ప్రకృతి పరిస్థితులకు అనేకమైన సందర్భాలలో కూలిపోవడం జరుగుతున్నది. కూలిపోవడం అనేది నాణ్యతలో లోపమా? లేక కాంట్రాక్టర్స్ లోపమా? అనే విషయాలు తప్పనిసరిగా పరిశీలించవలసిన అవసరం వున్నది. దీనిని తప్పనిసరిగా లోతుగా పరిశీలించి నిర్దిష్టమైన చర్య తీసుకోకపోతే పెద్ద ఎత్తున ప్రమాదం పొంచి వుంటుంది. దీని వలన ఎక్కువ నష్టం విద్యుత్ మీద ఆధారపడి పని చేసుకుంటున్న రైతాంగానికి వుంటుంది కాబట్టి ముఖ్యంగా ఈ నష్టాన్ని పూడ్చడానికి ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు తీసుకోవలసి వుంటుంది. డిఫాల్ట్ కాంట్రాక్టర్స్ ఎవరైతే వున్నారో వాళ్లందరిని ఐడెంటిఫై చేసి ఫర్‌దర్‌గా కాంట్రాక్ట్స్‌లో పాల్గొనకుండా చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద వున్నదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే ప్రకారంగా ఈ రోజు అనేకమైన పెద్ద, పెద్ద మేజర్ గ్రామ పంచాయతీలు వున్నాయి. ఆగస్టు 15వ తారీఖు నుంచి నిరంతరంగా 24 గంటలు గ్రామీణ ప్రాంతాలకు, గ్రామాలలో వున్న హాబిటేషన్స్‌కు పవర్ ఇస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించడం సంతోషకరమైన విషయమే. గత శాసన సభ సమావేశంలో నేను కోరడం జరిగింది. ముఖ్యంగా మేజర్ గ్రామ పంచాయతీలలోని రూరల్ వాటర్ సప్లయ్ స్కీమ్స్ గ్రామీణ ప్రాంతాలలో వున్న హాబిటేష□న్స్ పరిధిలో మాత్రం లేవు. అనేక ప్రాంతాలలో బోరు బావులు పాడైనందున, సుదూర ప్రాంతాలనుండి, అంటే మూడు కిలోమీటర్లు, నాలుగు కిలోమీటర్ల దూరం నుండి నీరు తెచ్చుకోవలసి వస్తోంది. లోతైన ప్రాంతం నుంచి నీళ్లు వస్తున్నాయి. దూర ప్రాంతాలకు కూడా నీరు రావలసిన అవసరం వున్నది కాబట్టి వాటిని కూడా లింకప్ చేసి, ఆర్‌డబ్ల్యుయస్ స్కీమ్స్ ద్వారా హ్యాబిటేషన్స్‌కు 24 గంటలు నీరు సప్లయ్ అయ్యే విధంగా చూడవలసిందిగా కోరుతున్నాను. వాటర్ సప్లయ్ స్కీమ్స్ అన్నిటికి కూడా డిస్టెన్స్ వేరియేషన్ లేకుండా అది కిలోమీటరు కానీ, రెండు కిలోమీటర్లు కానీ, మూడు కిలోమీటర్లు కానీ, వాటర్ సోర్స్ వున్న ప్రాంతం నుంచి పంప్ చేసి, నిరంతరంగా 24 గంటలు వాటర్ సప్లయ్ హ్యాబిటేషన్స్‌కు కూడా ఇచ్చినట్లయితే ప్రతి రెండు రోజులకు ఒకసారైనా కనీసం మంచి నీరు దొరికే పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా ఈ రకమైన పరిస్థితి అనేకమైన మేజర్ గ్రామ పంచాయతీలలో, 10 వేల జనాభా వున్న పెద్ద గ్రామ పంచాయతీలలో ఏర్పడుతోంది. వాటర్ సప్లయ్‌కి ఇబ్బంది కలుగుతుంది. ప్రభుత్వం తప్పనిసరిగా దీనిలో చర్య తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ రకంగా 24 గంటలు సప్లయ్ ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీమ్స్ అన్నిటికి కూడా ఇన్‌వేరియబుల్‌గా పరిగణనలోకి తీసుకుని వాటన్నిటికి పవర్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేయవలసిందిగా దానితో బాటు ఆగస్టు 15వ తారీఖు నుంచి 24 గంటలు పవర్ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

అదే ప్రకారంగా ముఖ్యంగా ఆక్వా కల్చర్ వల్ల రాష్ట్రంలో పెద్ద ఎత్తున మనకు విదేశీ మారక ద్రవ్యం కానీ, విదేశీ కరెన్సీ కానీ లభిస్తోంది. ఆదాయం తీసుకొచ్చే అక్వా కల్చర్ సాగు ఈ మధ్యలో కొంత కుంటు పడడం జరిగింది. మరల కొంత మార్కెట్ ఓపన్ కావడం జరిగింది. ఈ ఆక్వా కల్చర్ మీద ఆధార పడిన రైతాంగానికి తప్పనిసరిగా పవర్ టారిఫ్ విషయంలో రిలీఫ్ ఇస్తామని ఇంతకు ముందు ప్రభుత్వం ప్రకటించిన మాట వాస్తవమా? అయితే తక్షణమే ఫారిన్ కంట్రీస్ నుంచి ఆదాయం తీసుకొచ్చే అక్వాకల్చర్ రైతాంగానికి కొంత వెసులుబాటుగా, వృత్తిని నమ్ముకునే ఆల్టర్‌నేట్ అగ్రికల్చర్‌ను తీసుకునే రైతాంగానికి కొంత రాయితీలు ప్రకటించి స్లాబ్ రేటును డిసైడ్ చేసి యూనిట్ ప్రైయిస్ 50 పైసలు, 30 పైసలు, 40 పైసలు డిసైడ్ చేస్తే ఆక్వా కల్చర్ రైతాంగం హర్షించే పరిస్థితి వున్నది. ఆక్వా కల్చర్ ద్వారా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నది. రైంతాంగం మొత్తం దీని మీదనే ఆధారపడి వున్నారు. ముఖ్యంగా ప్రెష్‌వాటర్‌లో ప్రాన్స్ కల్చర్ ప్రొడ్యూజ్ చేస్తున్న వాళ్లందరికి లాభసాటిగా వుంటుంది. ఆ రకంగా లాభసాటి చేసే వ్యాపారం విషయంలో తప్పనిసరిగా ఆ రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం ముందుకు రావలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన కరీంనగర్ జిల్లాలో బి.పి.ఎల్. పవర్ ప్లాంట్ కోసం గత రెండు సంవత్సరాల నుంచీ సుమారు 230 కోట్ల రూపాయలు వెచ్చించి ఆ ప్రాంతాన్ని మొత్తం చదును చేసి అనేకమైన కన్‌స్ట్రక్షన్స్ చేపడితే ప్రస్తుతం అది కుంటుపడింది. దానిని వెంటనే టేకప్ చేయడానికి ఎందుకు ముందుకు పోలేకపోతున్నది? దానికి వున్న అడ్డంకులు ఏమిటి? రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ దానికి అడ్డంకులు తొలగించి వెంటనే క్లియరెన్స్ ఇచ్చినట్లయితే ముఖ్యంగా బి.పి.ఎల్. ద్వారా వచ్చే పవర్ సబ్సీడీకి సరఫరా అవుతుంది. తెలంగాణాకు సంబంధించిన వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, ఈ మూడు, నాలుగు జిల్లాలకు సరిపోయే పవర్ ఏర్పాటు చేయడం కోసం అవకాశం లభిస్తుంది.

అన్నిటికంటే ముఖ్యంగా రాష్ట్రప్రభుత్వాన్ని ఒక హామీ ఇవ్వాలని కోరుతున్నాను. ముఖ్యంగా 9 గంటలు రైతాంగానికి పవర్ ఇస్తామని చెప్పి పదే, పదే చెప్పడం జరుగుతున్నది. ఈ 9 గంటలు తప్పనిసరిగా ఇచ్చే పరిస్థితి వున్నట్లయితే ఫీడర్‌వారీగా, జిల్లావారీగా కానీ ఏ ఏ సబ్ స్టేషన్స్ నుంచి ఏ ఫీడర్‌కు ఎన్ని గంటలు పవర్ ఇస్తున్నారనే విషయాన్ని జిల్లా స్థాయిలో టైమ్ టేబుల్ ప్రకటించినట్లయితే రైతులు మరల, మరల మమ్ములను ప్రశ్నించే పరిస్థితి వుండదు. మంత్రులువెళ్లినా, ప్రజా ప్రతినిధులు వెళ్లినా ఏమైనా మాకు కరెంటు రావడం లేదు, కరెంటు కట్ అవుతున్నది. మీరు వస్తున్నారు కాబట్టి ఆ రోజు కరెంటు వస్తుందని

నిందిస్తున్నారు. దీనికి బాధ్యులు ఎవరు? అఫీసర్లా? జిల్లా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి , వారానికి ఒకసారి అయినా లేకపోతే పదిహేను రోజులకు ఒకసారైనా వ్యవస్థను మానిటర్ చేసి, ఈ జిల్లాలలోని నాలుగు, ఐదు ప్రాంతాలలో ఎన్ని గంటలు పవర్ వ్యవసాయానికి సప్లయ్ చేయగలుగుతామనే విషయాన్ని ఎస్టాబ్లిష్ చేసినప్పుడు, 9 గంటలు పవర్ రావడం లేదనే విషయాన్ని తెలుసుకునే అవకాశం వుంటుంది. రైతులు కూడా హర్షిస్తారు. తప్పనిసరిగా ఈ రెండు విషయాలు పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ప్రకటించవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి నిరంతరంగా గ్రామీణ ప్రాంతాలకు పవర్ ఇస్తామని అంటున్నదానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ. 11.40

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇప్పుడు మనం చర్చిస్తున్న అంశం రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం మాత్రమే కాకుండా ప్రజలందరూ యిబ్బందిపడుతున్న విద్యుత్తుకు సంబంధించిన అంశం . హైదరాబాదు, విజయవాడ లాంటి రెండు, మూడు పెద్ద పట్టణాల్లో తప్ప మిగతా ప్రాంతాల్లో చాలా యిబ్బందికరమైన పరిస్థితులున్నాయి. దీనికి సంబంధించి తమ ద్వారా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. వ్యవసాయానికి రోజుకు తొమ్మిది గంటలు కరెంట్ యిస్తామని అన్నారు. ఫ్రీ కరెంట్ యిస్తామని, తరువాత సాధ్యపడదని అన్నారు. 13 గంటలు కరెంట్ యిస్తామని, ఆ తరువాత సాధ్యపడదని అంటున్నారు. మీరు యిస్తామంటున్న రోజుకు 9 గంటలు విద్యుత్ సరఫరా విషయంలో అల్లరి చేయవలసిన అవసరం లేదు. గౌరవసభ్యులందరూ రైతాంగం పరిస్థితులు చూస్తున్నారు. అందరూ రైతుల విషయం తెలిసిన వారే. రోజుకు నాలుగు గంటల నుండి ఎనిమిది గంటలు కరెంట్ కోత వుంటోంది. ఈ రకంగా రోజుకు తొమ్మిది గంటలు కరెంట్ రావడం లేదు. ఈ మధ్య కాలంలో గ్రిడ్ ఫెయిల్యూర్ అని, మరొకటని, మరొకటని అంటున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల నీరు లేక విద్యుదుత్పాదన చేయలేకపోతున్నామని అంటున్నారు. టెక్నికల్ అంశాలను కూడా ఈ సందర్భంగా పరిశీలించవలసి వుంటుంది. సామాన్యుడు తడస్తూ వుంటే తడవకుండా వుండడం కోసం గుడిసె వేసుకుంటున్నాడు. కానీ ప్రభుత్వానికి నిలువునా తడిసినా గుడిసె వేసుకునే ఆలోచన లేదు.

నాకు తెలిసిన లెక్క మేరకు ఆంధ్రదేశంలో 130 కెవి సబ్‌స్టేషన్స్ 408 వున్నాయి. అందులో కూడా యింటర్ లింకింగ్ లైన్స్ వుండి , ఒక దగ్గర కరెంట్ ఫెయిల్ అవుతే మరొక చోటి నుండి సబ్‌స్టిట్యూట్ చేసి యివ్వగలిగిన సామర్థ్యం ఎక్కువ సబ్‌స్టేషన్స్‌కు లేదు. ఆ రకంగా లేకపోవడం వల్ల తొమ్మిది గంటల కరెంట్ సరఫరా కోసం రైతులు ఎదురుతెన్నులు చూడవలసి వస్తోంది. కనీసం తొమ్మిదిగంటలపాటు కరెంట్ నిరవధికంగా వస్తే, అందరూ ఒకేసారి కరెంట్ వాడకుండా , వారికున్న అవసరాల మేరకు నీరు వాడుకుంటారు. అప్పుడో, యిప్పుడో అన్నట్లుగా కరెంట్ రావడం వల్ల , అందరూ ఒకేసారి వాడడంవల్ల సబ్‌స్టేషన్స్ ఓవర్ లోడ్ అవుతున్నాయి. సబ్‌స్టేషన్స్ మధ్య యింటర్‌లింకింగ్ విధానం లేదు. అందువల్ల కరెంట్‌ను సబ్‌స్టిట్యూట్ చేసి తొమ్మిదిగంటల పాటు ఫీడ్ చేయలేకపోతున్నారు. 33 కెవి సబ్‌స్టేషన్స్ ఓవర్ లోడ్ అవుతున్న పరిస్థితి, ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అవుతున్న పరిస్థితి, ఫీడర్స్ లేని పరిస్థితి, ఇవన్నీ ప్రతిసారి చెబుతున్నవే. కరువు వచ్చిందని, కరెంట్ యివ్వలేము అని ప్రభుత్వం వైపునుండి ప్రకటనలు రావడం ఎంతవరకు కరెక్ట్? వీటన్నింటిని సరిచేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేశారు. రు. 7000 కోట్లతో మెరుగైన కరెంట్ సేవలు అందించడం జరుగుతుందనేది ఆ ప్రకటన సారాంశం . ఇన్ని వేల కోట్ల రూపాయల ఖర్చుతో ఎక్కడ, ఏమి చేస్తున్నారు మీరు? సాంకేతికపరమైన యిబ్బందులు వచ్చినప్పుడు వాటిని ఫేస్ చేయడానికి, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు వాటిని ఫేస్ చేయడానికి మనం సిద్ధంగా లేకపోతే ఎలా? విజన్ 2020 అంటున్నాము. విద్యుత్తుకు సంబంధించి మన విజన్ ఏమిటి? 10 సంవత్సరాల కాలాన్ని పారామీటర్‌గా తీసుకుంటే అందులో 8 సంవత్సరాలు కరువు వస్తుంది. రెండు సంవత్సరాలు కాలం వస్తుంది. మీకు కరువు కొత్తా? కరువు వస్తూనే వుంది. కరువు వచ్చినప్పుడు దాన్ని మీట్ అయి, రైతాంగాన్ని రక్షించడానికి తగు చర్యలు తీసుకోకుండా, కేవలం మాటలు చెబితే రైతాంగానికి మేలు చేకూరదు. ఇది సబబు కాదు. మీరు యిస్తున్న సేవలు రైతాంగానికి సక్రమంగా అందడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్లకు

సంబంధించి వోవర్ లోడ్ పడకుండా సరిచేయవలసిన అవసరం వుంది. నిన్నగాక మొన్న నల్గొండ జిల్లా, భువనగిరి దగ్గరున్న తుర్కపల్లి మండలంలో, రైతులు సబ్‌స్టేషన్స్ మీద ఎగబడి, అందుబాటులో వున్న ఏయిల వెంటపడి దెబ్బలు కొట్టడం జరిగింది. అక్కడ రాజకీయాలు లేవు. రైతులకు కడుపు మండింది. దానికి కారణం సబ్‌స్టేషన్స్ అని వారు అనుకున్నారు. మీరు సబ్ స్టేషన్స్‌లో మీటర్స్ పెట్టి ''ఇంతకంటే ఎక్కువ కంజూమ్ అవుతే మీ నౌకరీ పూడుతుంది. మీ యింక్రిమెంట్స్ పోతాయి'' అని ఆపరేటర్స్‌ను బెదిరిస్తున్న పరిస్థితి వుంది. అందువల్ల వోవర్‌లోడ్‌తో రైతులు యిబ్బందిపడవలసి వస్తోంది. ఒకసారి మనం ఆలోచించినట్లయితే ఈ ప్రభుత్వం తగు విధంగా శ్రద్ధ తీసుకుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీవారు తాము యన్. టి. రామారావు గారి వారసులము అని ఖచ్చితంగా చెబుతున్నారు. యన్.టి. రామారావు గారు ఎప్పుడైనా కరువు వస్తే పరిశ్రమలకు, యితర అవసరాలకు విద్యుత్తును తక్కువ చేసి వ్యవసాయానికి యిచ్చేవారు . ఆయన కాలంలో అలాంటి ఘటనలు ఎన్నో వున్నాయి. మీకు ఆ ఆలోచనే లేదు. ''మీరు చచ్చినా సరే, కరెంట్ యిచ్చే ప్రశ్నే లేదు'' అని ముఖ్యమంత్రి చెబుతున్నారు. మెదక్ పర్యటన సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైతే వెనుకబడిన ప్రాంతాల కోసం ప్రాణమైనా యిస్తామని అంటారు. వారు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారు. టెక్నికల్‌గా తీసుకొని, ఏవిధంగా అవసరాలు తీర్చగలమనేది ఆలోచన చేయండి. ఏది ఏమైనా సరే వోవర్ లోడ్ అయిన ట్రాన్స్‌ఫార్మర్స్ వల్ల, వోవర్ లోడ్ అయిన సబ్‌స్టేషన్స్ వల్ల వచ్చే యిబ్బందులను మీట్ కాండి. రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారు అనేక యిబ్బందులకు గురి అవుతున్నారు. మీ ల్యాప్ ట్యాప్ యిక్కడ పని చేయడం లేదు. రైతాంగం అవసరాలను గురించి ఆలోచించడం లేదు. వారు ఈ రకంగా చెప్పడం అనేది కన్నతల్లి విషం పెట్టినట్లుగా వుంది. కష్టాల్లో వున్న రైతును ఆదుకోవడానికి ఒక ప్రోగ్రామ్ తీసుకోండి. రామారావు గారి వలె వెనువెంటనే రైతులను ఆదుకోవడం కోసం ముందుకు రావలసిన అవసరం వుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మరొక విషయం తమ ద్వారా చెప్పదలచుకున్నాను. అధ్యక్షా, వారు ''విద్యుత్ జన్మభూమి'' పెట్టారు. అదనపు కనెక్షన్స్ యిస్తామని అన్నారు. అదనపు కనెక్షన్స్ కాదుకదా, యిప్పటివరకు ఒక్క కనెక్షన్ కూడా కరెక్ట్ పద్ధతుల్లో రెగ్యులరైజ్ కాలేదు. రెండు పోల్స్ దూరం కూడా సర్వీస్ వైరుతో నడుస్తోంది. మరొకవైపు వోవర్ లోడ్ సమస్య వుంది. ఇవేవీ ఆలోచించకుండా '' విద్యుత్ జన్మభూమి'' ద్వారా రైతుల బాధలన్నీ తీర్చామని అనుకోవడం సరికాదు. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నందున నేను ఒక్క విషయం అడగదలచుకున్నాను. మీరు పోయిన శాసనసభ సమావేశాల్లో '' విద్యుత్ మిగులు వుంది. ఇంతకంటే ఎక్కువ విద్యుత్ మిగులు వుంచిన వాడు ఎవరు'' అని అన్నారు. అప్పుడో, ఎప్పుడో మిగులు వుంటే సరిపోదు. కరువు కాలంలో విద్యుత్ మిగులు వుండి, రైతాంగాన్ని ఆదుకునే ఆలోచన వుండాలి. తొమ్మిది గంటలు రైతుకు సక్రమంగా విద్యుత్ యిచ్చి ఆదుకోవాలి. మిగులు పిపిఎలు దగ్గర పెట్టుకున్న వారి దగ్గర వుండి వుండవచ్చు. వారిని ఎక్కడో వుంచి తగు విధంగా మూల్యం చెల్లించడం వల్ల ఇటు రైతాంగానికి, అటు ప్రజలకు లాభం చేకూరదు. వారు మనకు అక్కరకు రానప్పుడు అంత మూల్యం చెల్లించడం ఎందుకు? ముఖ్యమంత్రిగారు ఆర్ట్స్ అధ్యయనం చేసిన వారు.

అక్కరకు రాని చుట్టము
మ్రొక్కిన వరమీని వేల్పు,
మొహరమున దానెక్కిన బారని గుర్రము
గ్రక్కున విడువంగ వలయు గదరా సుమతీ.

అని సుమతీ శతక కర్త బద్దెన ఏనాడో చెప్పారు. పిపిఎలను ఎన్ని రోజులు అలా వుంచుతారు? పిపిఎలు మీ అక్కరకు రావడం లేదు. పవర్ ప్రాజెక్ట్స్ అక్కరకు రావడం లేదు. వాటివల్ల ప్రయోజనం లేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఏది ఏమైనా

రైతాంగాన్ని ఆదుకోవడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. నిన్న గాక మొన్న ఎక్కడా వరుసగా రెండు గంటలపాటు కరెంట్ వచ్చిన దాఖలాలు లేవు. ఎక్కడా పొలాలకు నీరు పారడం లేదు. మోటర్ ఆన్ చేయగానే కరెంట్ ట్రిప్ అవుతుంది. తోటలో ఒక్క చెట్టు తడవడానికి రెండు, మూడు గంటల సమయం పడుతోంది. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియదు. పొలాలకు, తోటలకు నీరు పారదు. మీరు ఏవిధంగా '' స్వర్ణాంధ్ర'' తెస్తారు? మీ విజన్ యిదా? విజన్ 2020 ఈ రకంగా పోతోందా? మీరు దీన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మేలు చేకూరే విధంగా సరిచేసుకోండి. కొంతమంది జేబులను నింపడానికి, కొంతమంది జేబులను పెద్దవి చేయడానికి మాత్రమే యిది పనికి వస్తోంది. ఆ విధానం కట్ చేయండి. అప్పుడే రైతాంగానికి, ప్రజలకు లాభం చేకూరుతుంది తప్ప మరొక రకంగా చేకూరదు.

(బెల్)

అధ్యక్షా, త్వరగానే ముగిస్తాను. ముఖ్యమంత్రిగారు విద్యుత్తుకు సంబంధించి రోజూ మానిటర్ చేస్తున్నట్లుగా చెబుతున్నారు. కానీ రైతులకు మాత్రం కరెంట్ అందడంలేదు. రైతులు యిబ్బందులకు గురి అవుతున్నారు. మన రాష్ట్ర పరిస్థితులను మరొక రాష్ట్ర పరిస్థితులతో పోల్చకండి. వివిధ రాష్ట్రాల మధ్య భౌగోళిక పరిస్థితుల్లో తేడాలు వుంటాయి. మరొక రాష్ట్రాన్ని గురించి యిక్కడ కూర్చొని మాట్లాడవలసిన అవసరం లేదు. అందువల్ల మన రైతులకు లాభం జరగదు. మన పరిస్థితులను మనం విశ్లేషించుకొని, సమస్యలను చర్చించుకొని తగు విధంగా పరిష్కార మార్గానికి రావలసిన అవసరం వుంది. కాంగ్రెస్ పార్టీ మీదనో, మరెవరి మీదనో నిందలు వేయడం వల్ల రైతులకు లాభం జరగదు. ''ఈనాడు'' వార్తా పత్రికలో చిన్న వార్త చూశాను. '' మెట్ట ప్రాంత రైతాంగం పరిస్థితి, బోరు బావులను నమ్ముకున్న రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా వుంది. కరెంట్ కోత తీవ్రంగా విధించబడుతోంది. పట్టణాల్లో రోజు 9 గంటలు, గ్రామాల్లో 15 గంటల నుండి 19 గంటలపాటు కరెంట్ కోత అమలు చేస్తున్నారు. నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా అందిస్తామని నమ్మబలికిన ప్రభుత్వం తను చేయగలిగింది ఏమీ లేదని చేతులు ఎత్తేసింది. ప్రజల ముందుకు వెళ్లలేమని తెలుగు తమ్ముళ్లు వాపోతున్నట్లు తెలుస్తున్నది''. ఇది ఒక్కరికి కాదు, అందరికీ వున్న సమస్య.

••శ్రీ యస్. చంద్రమోహనరెడ్డి: అధ్యక్షా, పత్రికల్లో ఎవరో ఏదో వ్రాశారని వారు చెబుతున్నారు. ''ప్రజాశక్తి'' పత్రిక వారు నర్సింహయ్య గారు ఏది చెబితే అదే వ్రాస్తారు. అందులో యిబ్బంది ఏమీ లేదు. గౌరవసభ్యుని ఒక్కసారి పశ్చిమ బెంగాల్ విషయం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. పశ్చిమ బెంగాల్‌లో 3 హెచ్‌పి వరకు, హార్స్ పవర్‌కు రు.660 చొప్పున వసూలు చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లో యూనిట్‌కు రు. 1.83 పైసల చొప్పున వసూలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో 250 యూనిట్స్ వరకు ఫ్రీగా యిస్తూ ప్రజలు ఆప్షన్ పెట్టుకుంటే శ్లాబ్ యిస్తూ 20 పైసల చొప్పున యూనిట్‌కు వసూలు చేస్తున్నాము. అంతకు పైన వాడుతే 50 పైసలు ఛార్జ్ చేస్తున్నాము. పశ్చిమ బెంగాల్‌లో 5 హెచ్‌పి పైన శ్లాబ్ లేకుండా యూనిట్‌కు రు. 1.83 పైసల చొప్పున వసూలు చేస్తున్నారు. అక్కడి రైతులను గురించి నర్సింహయ్యగారు చెబితే బాగుంటుంది. భారతదేశం మొత్తం మీదనే రైతుల నుండి అత్యంత తక్కువ ట్యారిఫ్ వసూలు చేసేది ఆంధ్ర రాష్ట్రం మాత్రమే. వారువ అది తెలుసుకుంటే మంచిది.
ఉ.11.50

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను చదివింది ప్రజాశక్తి పేపరే. కాని ఒక విషయం మీకు నునవి చేస్తున్నాను. ఇదే విషయాన్ని ఈనాడు పత్రిక కూడ చెప్పింది అంటే పాపం చంద్రమోహన్‌రెడ్డిగారేమంటారో? తెలుగు తమ్ముళ్ల వాపోతున్నారు అని ఈనాడు పేపర్‌లోనే వచ్చిన సంగతి కూడ చెపుతున్నాను మరిదానికేమి సమాధానం చెపుతారు? ఆడ లేక మద్దెల ఓడు

•• As asterisk before the name indicates confirmation by the Member

అన్నట్లుగా ప్రజాశక్తి పేపర్‌లో వ్రాసిందని మంత్రిగారంటున్నారు, మరి ఈనాడులో వ్రాసిన దాని గురించి రామోజీరావును అడగండి.

అధ్యక్షా, నేను ఒక విషయం క్లారిఫై చేయాలి. అధ్యక్షా, మంత్రి చంద్రమోహన్‌రెడ్డిగారు వెస్ట్ బెంగాల్ గురించి చెప్పారు. మేము శివాజీగారి అధ్యక్షతన ఇటీవల బెంగాల్ పర్యటన చేసి వచ్చాం . అక్కడ రైతులెవరూ కరెంట్ బిల్లులు పే చేయడం లేదు. మన దగ్గర మినిట్స్ ఉన్నాయి, కావాలంటే ఇప్పుడే తెప్పిస్తాను. అక్కడ ఉన్న గ్రామ పంచాయితే పే చేస్తున్నది. అక్కడ చిన్న, సన్నకారు రైతులెవరూ పే చేయడం లేదు........

(అధికారపక్షం నుండి అంతరాయం )

అక్కడ 60 శాతం ఉంటే ఇక్కడ 40 శాతమే ఆయకట్టు ఉంది. కాబట్టి మన రాష్ట్రంలోనే కృష్ణా జిల్లాలో ఉన్న పరిస్థితి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఉండకపోవచ్చు. కాబట్టి పోలిక వద్దు. వెస్ట్ బెంగాల్‌లో ఆరుసార్లు అధికారంలోకి వచ్చారు. చంద్రమోహన్‌రెడ్డిగారు పాపం ఈ రోజు వార్త పేపర్ చూశారో లేదో. మన కాన్ఫిడెన్షియల్ రిపోర్టు వచ్చింది. ఆరుసార్లు అధికారంలో ఉన్న వారి గురించి మీకు ఎందుకు పోలిక? ..........

(అంతరాయం )

నేను తమరి ద్వారా మనవి చేసేది ముఖ్యమంత్రిగారు సభలోనే ఉన్నారు, ఈనాడు విద్యుత్ విషయంలో రైతులు ఇబ్బందులెదుర్కొంటున్నారు. ఈనాడు, ఒకటి, రెండు మళ్లలోనే పంటలు పెట్టుకొన్నారు. వాటికి కూడ నీరు పెట్టుకొనే పరిస్థితి లేదు. కాబటి ఏ రకంగా మనం రైతుల్ని కాపాడుకోగల్గుతామో, వారు ఈ పరిస్థితి నుండి బయట పడే అవకాశం ఉందేమో చూడండి. మీరు కరెంట్ ఎట్లా సప్లయ్ చేస్తున్నారో కూడ చూడండి. చిన్న గుడిసెకు ఈనాడు 25 వేల రూపాయల బిల్లు వచ్చింది. అది కనీసం పట్టణం కాదు, గ్రామం కాదు. 25 వేల రూ.ల బిల్లు చూసి ఆ ఇంటి యజమాని తాను ఆత్మహత్య చేసుకొంటానని చెప్పి సబ్ స్టేషన్ ముందుకు వచ్చి కూర్చొన్నాడు. అంటే మీ ట్రాన్స్‌కో సిబ్బంది సరైన పద్ధతుల్లో పనిచేయడం లేదు. మీరు ఈ శాసనసభలో చెప్పినట్లుగా వారు పనిచేస్తే ఇటువంటి పరిస్థితి వచ్చేది కాదు. ఒకవైపు తప్పుడు బిల్లులు, మరో వైపు ఇర్రెగ్యులర్ పవర్ సప్లయ్. రెగ్యులర్‌గా మానిటర్ చేయడం లేదు. రైతాంగం ఇబ్బందిలో ఉంది. వీటన్నింటిని సమష్టిగా చర్చించుకొని, తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. భేషజాలకు పోవలసిన అవసరం లేదని చెపుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు( సిద్ధిపేట) :- అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాకు సంబంధించి శాసనసభలో జరుగుతున్న వాద ప్రతివాదాలను ఒక ప్రక్కన పెడితే, వాస్తవంగా మంచినీటికి, పశువులకు నీళ్ల పెట్టుకోవడానికి వేసిన పంట పొలాల్ని కాపాడుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగాన్ని విద్యుత్ సరఫరా వేధిస్తున్నదని ప్రతి ఒక్కరికి తెలుసు. గవర్నమెంట్ ఇచ్చిన సమాధానంలోనే మంత్రిగారు చాల స్పష్టంగా చెప్పారు. సిట్యుయేషన్ చాల క్రిటికల్‌గా ఉందని, భయంకరమైన పరిస్థితులున్నాయని వారు ఇచ్చిన వివరణ పత్రంలోనే చాల స్పష్టంగా చెప్పారు. సరైనటువంటి దూరదృష్టి, వ్యూహం ఇటువంటి విపత్కర పరిస్థితులు వస్తే ఏ విధమైన స్పెషలైజ్డ్ స్ట్రాటజీ అవలంభించాలో ఆ దిశగా, ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లుగా ఎక్కడా దాఖలాలు లేవు. అటువంటి ప్రత్యామ్నాయ చర్యల గురించి మంత్రిగారు ఆలోచించకుండా, మా సహకారం కావాలని కోరుతున్నారు. ప్రతిపక్షాలు సహకరించకపోతే ఏమి చేస్తారు, తప్పకుండా చేస్తారు. ముఖ్యమంత్రిగారు వివిధ జిల్లాల పర్యటనల సందర్భాల్లో అయితేనేమి, ఇక్కడ హైదరాబాద్‌లో అయితేనేమి అనేక సందర్భాల్లో చేసిన ప్రసంగాల్లో పరిస్థితి చూస్తుంటే నాకే భయంకరంగా కనిపిస్తున్నది అని మాట్లాడితే, ఇక రైతుని మరింత భయాందోళనలకు గురయ్యే పరిస్థితి వస్తుంది. ఏది

ఏమైనప్పటికీ ఈ రోజు మన రాష్ట్ర రైతాంగం ఇటువంటి సిట్యుయేషన్‌ను ఎదుర్కొనవలసి రావడం చాల దురదృష్టకరం, చాల విచారకరం . మిత్రులందరూ చాల విషయాలు చెప్పారు. నేను వాటిని చర్విత చరణం చేయదలచుకోలేదు. రెండు, మూడు విషయాలు చెప్పి ముగిస్తాను.

ఇక్కడ రెండు, మూడు పాయింట్స్ ఉన్నాయి. వాటికి లాజికల్ ఎండ్ లేదా కన్‌క్లూజన్ ఉండాలి. పోయిన సంవత్సరం 900 పై చిలుకు మండలాల్ని కరవు మండలాలుగా రాష్ట్ర ప్రభుత్వమే అఫీషియల్‌గా ప్రకటించింది. ఇప్పుడేమైనా పంటలు పెట్టారా, లేదే? మరి ఎందుకు రైతాంగాన్ని విపరీతమైన చిత్రహింసలకు గురి చేస్తున్నారు? ఆ మాట వాస్తవం కాదా? ఆ విషయం శాసనసభ్యులకు తెలియదా? ఎక్కడ వసూలు చేయడం లేదు? ట్రాన్స్‌కో జరుపుతున్న దాడుల్ని చూసి రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఊళ్లు విడిచిపెట్టి పోతున్నారు. ఇదేనా సమయం వసూలు చేయడానికి? Sir, there should be a specialized strategy. ఈ రోజున మీరు ఇస్తున్న 9 గంటల కరెంట్ సప్లయ్ మీద ఆధారపడి పంటలు వేసుకొంటే, ఈ రోజన అవి ఎండిపోయాయి, but for the failure of A.P. Transco., because it denied them the power supply. . మీరు సిటిజన్ ఛార్టర్ గురించి మాట్లాడుతారు. మీరు ఇస్తారా నష్టపరిహారం? రైతుల ఇళ్ల మీద దాడి చేసి, జైళ్లకు తీసుకొనిపోతున్నారు అధికారులు . కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలో భిక్షపతి అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యుత్ బిల్లుల వసూలు గురించి పోలీసులు వచ్చి నన్ను కూడ జైలుకు పంపిస్తారేమోనని భయపడి ఆత్మహత్య చేసుకున్నాడు. బిల్లులు చెల్లించిన, చెల్లించని రైతాంగానికి ఇంత తీవ్రమైన పరిస్థితి ఉంది. గ్రామాల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం ఏ విధంగా సబబు? ఏ మేరకు అది న్యాయం? ఏ రకంగా మీరు దీనిని సమర్థిస్తున్నారు? How can you define it. మనం ఇక్కడ కూర్చొని చర్చించడం వల్ల లాభం లేదు. ఫీల్డ్‌లో ఏమి చేస్తున్నారు, ఏమి జరుగుతున్నది తెలుసుకోవాలి. దిక్కు దివాణం లేని ప్రస్తుత పరిస్థితులో రైతాంగాన్ని ఈ విధంగా వేదనకు గురి చేయడం ప్రభుత్వానికి మంచిది కాదు. నేను మీ ద్వారా ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను, ఇప్పటికైనా సరే ఈ విపత్కర పరిస్థితి నుండి రైతాంగం బయట పడే పరిస్థితులు కల్పించండి. ఈ భయంకర రంపపు కోతలు ఆపండి. రైతాంగాన్ని మనోవేదనకు గురిచేయకండి.

అధ్యక్షా, ఈనాడు మిత్రులందరూ చెప్పారు. చాల ప్రాంతాల్లో మూడు, నాలుగు గంటల కరెంట్ రావడమే గగనం అయిపోతున్న పరిస్థితి ఉంది. అక్కడక్కడ కొంత మంది రైతులు అప్పులు తెచ్చి, పంటలు వేసుకొంటే, ఆ పెట్టుబడి కూడ నాశనం అయిపోయింది. పంటలు ఎండిపోవడం చూసి గుండెలు మండి, ఉద్రిక్తతలకు లోనై, అప్పుడప్పుడు చిన్న చిన్న దాడులు చేస్తే చేయవచ్చు. అట్లా దాడి చేసినపుడు, వారి మీద వందలాది కేసుల్ని పోలీసులు పెడుతున్నారు. వాటిని కూడ మీరు నిరోధించండి. అయితే ఈ విధమైన దాడులు చేయమంటూ నేను ఎంకరేజ్ చేయడం లేదని కూడ నేను ఈ సభ ద్వారా స్పష్టం చేస్తున్నాను. ప్రజలు తిరగబడి, అధికారులను కొట్టడం సబబైన పని కాదు, దానిని నేను సమర్థించడం లేదు. అయితే మనది ప్రజాస్వామిక దేశం కాబట్టి, ప్రభుత్వం కూడ సంయమనంతో వ్యవహరించి, ప్రజల యొక్క మనోవేదనను అర్థం చేసుకొని, వారి మీద విచ్చలవిడిగా కేసులు పెట్టడం మంచిది కాదు. దీని మీద ప్రభుత్వం లిబరల్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. మిత్రులందరూ ఈ రోజున అన్ని విషయాలు చెప్పారు. ఒక్కవిషయం . పత్రికల్లో వచ్చిన సంఘటనలు చూసినా, ముఖ్యమంత్రిగారు చేస్తున్న ప్రకటనలు చూసినా, లేదా మంత్రిగారి వివరణ చూసినా, ప్రభుత్వం ఒక పథకం ప్రకారం ప్రచారం చేస్తున్నది. ఇంతకు ముందు విద్యాధరరావుగారు చాల మాటాలు చెప్పారు. కర్ణాటక, తమిళనాడులో కాని దేశంలో ఎక్కడైనా సరే మనం పవర్ కొందామంటే లేదు, ఎంత ధరకైనా విద్యుత్ కొని రైతాంగానికి ఇద్దామన్నా అందుబాటులో లేదని చెప్పారు. అది నూటికి నూరు శాతం అబద్దం . ప్రభుత్వం ఆత్మ వంచన చేసుకొంటూ, మొత్తం రైతాంగాన్ని వంచించడానికి చేస్తున్న బూటకపు మాటలు నేను స్ట్రేట్‌గా ఆరోపణ చేస్తున్నాను-- ఈరోజున విశాఖపట్టణంలో ఎల్.వి.ఎస్. పవర్ ప్రాజెక్టు ఉంది. అది 37 మెగావాట్ల కరెంట్‌ను ఉత్పత్తి చేస్తున్నది. రెండు నెలలు అయింది అది పవర్ జనరేట్ చేయడం మొదలుపెట్టి. బ్రహ్మాండంగా పవర్ సప్లయ్ చేయగల సామర్థ్యం దానికి ఉంది. మరి ట్రాన్స్‌కో ఎందుకు పర్చేజ్ చేయడం లేదు. మీరు దానిని ఎందుకు

ఐడిల్‌గా పెట్టారు? అంటే వారు మీ అస్మదీయులు కారు కాబట్టి, మీకు అనుకూలురు కాబట్టి. ఒకవైపు పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటనలు చేస్తున్నారు. మరోవైపు, 130 కోట్ల రూ.ల పెట్టుబడితో ప్రారంభించిన పవర్ ప్లాంట్‌ను ఐడిల్‌గా ఎందుకు పెట్టవలసి వచ్చింది?

మ.12.00

ఫైలు మీకు పంపిస్తాను. కోనసీమ ప్రాజెక్టుకు ప్రత్యేకంగా నిధులు ఇవ్వండని మీరు రాశారు. ఎందుకంటే అది మీకు ఇష్టమైన ప్రాజెక్టు. అందుకే ఫైనాన్సు మినిస్టరు గారికి లేక రాశారు. యశ్వంత్ సిన్హా గారు ఐడిబిఐ మేనేజరుకు రాశారు. ఐడిబిఐ వాళ్లు ట్రాన్స్‌కో సిఎండి గారికి, అదే విధంగా ముఖ్యమంత్రి గారికి లేఖలు రాశారు. నేను రాసిన లేఖలు కావివి. తమరికి పంపిస్తాను. దీనిలో స్పష్టంగా చెప్పారు. రమాకాంతరెడ్డి గారికి రాసిన లేఖలో జి.ఎం. ఒ.పి. ఝా wrote " if this stalemate continues, institutions would be constrained to reconsider funding for further power projects in the State ". మీరు ఒక పక్కన సర్‌ప్లస్ ఉన్నామని చెబుతున్నారు. మరొక పక్కన కోనసీమకు కావాలని చెబుతున్నారు. ఇక్కడ జనరేట్ అయిన పవర్‌ని కొనరు. దీనిని ఏ విధంగా సమర్థిస్తారు? మీ రాష్ట్రంలో డబ్బు ఫండింగ్ కోసం ఇనిస్టిట్యూషన్సు అన్నీ ఆలోచనలో పడే అవసరం వస్తుందని ఎవరో చెప్పింది కాదు, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వాళ్లు చెప్పారు. తమరికి రికార్డ్సు పంపిస్తాను. ఎల్‌విఎస్ పవర్ ప్రాజెక్టు వాళ్లు మీకు అమ్మడం కోసం కట్టలేదు. ట్రాన్స్‌కోకు అమ్మే ఆలోచనతో కట్టలేదు. ప్రైవేటు వాళ్లకు అమ్ముకుంటామంటే గవర్నమెంటు లైసెన్సు ఇచ్చింది. తర్వాత ట్రాన్స్‌కో రెగ్యులేటరీ కమిషను వద్దకు పోతే, ' నో నో... థర్డ్ పార్టీకి అమ్ముకోడానికిలేదు, ట్రాన్స్‌కోకే అమ్మి తీరాలి' అని ఆదేశం ఇచ్చింది. ఆ ఆజ్ఞని శిరోధార్యం చేస్తామని, ట్రాన్స్‌కో వద్దకు పోతే, దానిని ట్రయల్ ప్రొడక్షన్ చేయించి, రెండు నెలలు పవర్ వాడుకుని ఈరోజుకి రెండు రూపాయలు కూడా వారికి ఇవ్వకుండా, ఈరోజు వరకూ ఆ యూనిట్‌ని ఐడిల్‌గా పెట్టారు. చివరకు దిక్కులేక, గతి లేక ట్రాన్స్‌కో విధానం మీద గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆ యాజమాన్యం హైకోర్టుకు వెడితే హైకోర్టు జడ్జిమెంటిచ్చింది. హైకోర్టు చాలా క్లియర్‌గా స్పష్టమైన తీర్పు ఇచ్చింది. జడ్జిమెంట్ కాపీ కూడా పంపిస్తాను. Sir, it says " A.P. Transco can not go back from its promise and reduce purchase of power on the pretext of surplus power position in the State. We direct the Commission to consider the matter afresh as per the norms of Central Electrical Authority." సెంట్రల్ ఎలక్ట్రికల్ అథారిటీ కూడా చీపెస్ట్ ప్రొడక్షనులో నిర్మాణం అయిన ప్రాజెక్ట్ అని, దీనిని తీసుకోవాలని సర్టిఫై చేశారు. టోటల్ ఫైల్ మీకు పంపిస్తాను. వాళ్లు సర్టిఫై చేసింది కూడా ఉంది. వాస్తవాలు ఈ విధంగా ఉంటే, ఈ ఎంటర్‌ప్రెన్యువర్‌ను ఇన్ని విధాల ఇబ్బందులు పెట్టడానికి, కాల్చుకు తినడానికి, హైకోర్టు తీర్పు ఇచ్చినా పట్టించుకోకపోవడానికి కారణం ఈ ఎంటర్‌ప్రెన్యువర్ తెలంగాణాకు చెందిన పారిశ్రామిక వేత్త. కాబట్టి నిర్లక్ష్యం. ఒకవేళ ఇదే ముఖ్యమంత్రి గారికి అనుకూలమైన వాళ్లయితే నిముషాల మీద, క్షణాల మీద అయిపోతాయి. కోనసీమ ప్రాజెక్టుకు అన్ని రికమెండేషన్సు పోతాయి. కాని ఈరోజు రూ.133 కోట్లతో ఐడిబిఐ లాంటి సంస్థలు, బ్యాంకులూ ఇచ్చినా ఆ ఇన్‌వెస్టుమెంటు రూ.133 కోట్లూ ఐడిల్‌గా మూలుగుతూ వుంది. ఇదేనా మీరు పెట్టుబడులు ఆకర్షించే విధానం, విజనూను? ఈ రాష్ట్రంలో కొనుగోలు చేయడానికి పవర్ ఎవైలబిలిటీ లేదా? ఎల్‌విఎస్ మీద మీ ఉద్దేశ్యం ఏమిటి? ఫైలు మీకు పంపిస్తున్నాను. పరిశీలన చేయండి. టేబుల్ మీద పెట్టించండి.

రాష్ట్రంలోనే ఈ రోజు పవర్ అందుబాటులో ఉండి కూడా పవర్ లేదని, దేశంలో కూడా ఎక్కడా కొనడానికి లేదని ప్రచారం చేస్తున్నారు తప్ప చిత్తశుద్ధి ఉండి చేయాలంటే అవకాశాలు చాలా ఉన్నాయి. ఈ రోజున ఫైనల్‌గా ముఖ్యమంత్రి గారిని కోరేది, ఎల్‌విఎస్ పవర్ ఇప్పటికైనా కొంటారా లేదా? దయచేసి మీరు సమాధానం చెప్పేటప్పుడు చెప్పండి. విపత్కర పరిస్థితి ఉందని అంగీకరిస్తున్నారు. ఈ పరిస్థితి దాటేంతవరకూ ఎలక్ట్రిసిటీ కలెక్షన్సు, బకాయిల వసూళ్లు ఆపుతారా లేదా? సమాధానం చెప్పాలని కోరుతున్నాను. 9 గంటలు కరెంటు ఇవ్వకపోవడం వల్ల మీరు దేనికోసం ఉద్దేశించారో, ఆ పంటలు ఎండిపోయి, రైతులకు ఆదాయం రాలేదు. ఈ కాలంలో సరఫరా చేస్తున్న విద్యుత్ బిల్లులు మాఫీ చేసే ఆలోచన చేస్తారా? ధర్మారావు గారు, సురేష్‌రెడ్డి

గారు, ప్రతిపక్షాలు అందరూ డిమాండు చేశారు.  మీరు పవర్ ఇచ్చిన ప్రయోజనాలు దెబ్బతిని, ' అన్నమో రామచంద్రా ' అంటున్నారు.  ఈ సీజనులో బిల్లులు మాఫీ చేస్తారా లేదా చెప్పాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :-  అధ్యక్షా, ప్రతి ఒక్కదానికీ రీజినల్ ఫీలింగ్సు తేవడం కరెక్టు కాదు.  ఎల్‌విఎస్ వారి ఫైలు వారి వద్ద ఉంటే, వారు ఆలోచించుకోవాలి.  ఈ ప్రాజెక్టు 30 మెగావాట్లతో వచ్చింది.  వస్తే రెసిడ్యుయల్ ఫ్యూయల్ కింద ఫిక్సిడ్ కాస్టు కింద రూ.3.90 పడుతుంది దగ్గర దగ్గరగా.  కోనసీమతో కంపేర్ చేశారు. ఐబిపి ప్రాజెక్ట్సు ఇక్కడ అవసరం అనుకున్నాం. వేరియబుల్ కాస్టు రూ.1.90 అవుతుంది.  వాస్తవాలు ఈ విధంగా ఉన్నాయి.  ఐడిబిఐ వద్ద డబ్బు తేవడం వాస్తవం. వాళ్లు లెటర్ రాయడం కూడా వాస్తవం.  డబ్బు తీసుకున్నారు కాబట్టి వాళ్లు పే చేయాలి కాబట్టి వాళ్లు అడిగింది వాస్తవం.  ఇలాంటి పరిస్థితుల్లో వారు కోర్టుకు పోయారు.  కోర్టు నుంచి ఆర్డర్సు వచ్చాయి.  ఈ రోజు ఎవరి మీద ఈ భారం పడుతుందని ఆలోచించుకుంటే కన్స్యూమర్ మీద పడే అవకాశం ఉంటుంది.  ఇలాంటి వాస్తవాలుంటే, ప్రతి ఒక్కదానికీ తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ అనే ఫీలింగు తేవడం ఎంతవరకూ సబబు? మనందరం ప్రజల కోసం మాట్లాడాలి.  ప్రాజెక్టు ఇన్‌వెస్టుమెంటు పెట్టిన మాట వాస్తవం.  కాస్టు కూడా ఎక్కువ పెట్టారు. ఆ రోజు వారికి అనుభవం లేకుండా ఉండివుండవచ్చు.  ఈరోజు రెసిడ్యుయల్ ఫ్యూయల్ కాస్టు విపరీతంగా పెరిగింది.  ఇలాంటి వాస్తవాలను వక్రీకరించి మాట్లాడటం చంద్రశేఖరరావు గారికి తగదు.  ఇది కరెక్టు కాదు.  ఫిక్సిడ్ కాస్టు రూ.1.36.  వేరియబుల్ కాస్ట్ రూ.2.67.  మొత్తం కలిపి రూ.4.03  అవుతుంది.  ఈ రోజు రెగ్యులేటరీ కమిషను వారు కూడా ఇవ్వడానికి లేదని, ఇదొక్కటే కాదు ఏపీ కూడా ఇవ్వడానికి లేదని అడ్డం పెట్టారు తప్ప, ట్రాన్స్‌కో పెట్టింది కాదు.  ఈ సమస్యను ఎట్లా సార్ట్‌అవుట్ చేయాలని గవర్నమెంటు ఆలోచిస్తోంది.  అందరూ ఆలోచించండి.  తక్కువ కాస్టు ఉందని, కావాలని దీనికి అన్యాయం చేస్తున్నారని చెప్పడం వాస్తవం కాదు.  వాస్తవాలు తెలుసుకోవాలని చంద్రశేఖరరావు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు :- అధ్యక్షా,  ఈ పిపిఎ లకు సంబంధించి, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు సంబంధించి, ఇదే శాసనసభలో అనేకసార్లు చర్చలు జరిగాయి.  ఒకవేళ నేను పొరబాటు మాట్లాడివుంటే ముఖ్యమంత్రి గారిచ్చిన సలహా ప్రకారం I stand for correction.  నాకు ఏ రకమైన ఈగోలు, భేషజాలూ  లేవు.  కాని ఒకటి మాత్రం వాస్తవం.  కొండపల్లి గాని, జీవీకే గాని, మరొకటి గాని వేరే ప్రాంతం వాళ్లు, వేరే రాష్ట్రం వాళ్లు పెట్టుబడి పెట్టినవి.  ఈ ఎలక్ట్రికల్ ఎంటర్‌ప్రెన్యువర్ తెలంగాణా నుంచి వచ్చినవారు. అన్ని క్లియరెన్సులూ ఉన్నాయి. ఫండింగు ఇచ్చింది ఐడిబిఐ.  దేనికీ ఇబ్బందులు లేవు.  ఇబ్బంది వుంటే, సి.ఎం . గారిని అడిగేది, పిపిఐ ఎంట్రీ అయిననాడు, లేదా మరొకటి ఎంట్రీ అయిననాడు, పవర్ ఇవ్వాలని అడిగిననాడు ఇదే ట్రాన్స్‌కోకు తెలియాలి కదా. ఎందుకు ఎ.పి. టారిఫ్ రెగ్యులేషన్ కమిషను వారు  ఈ యూనిట్‌కు డైరెక్షన్ ఇచ్చారు?  ట్రాన్స్‌కోకు అమ్మాలని ఖచ్చితంగా ఎందుకు చెప్పారు?  ఎందుకు రెండు నెలలు పవర్ వాడుకున్నారు?  ఎందుకు ఈరోజు డినై చేస్తున్నారు?

చివరిగా, మాకు సరిగ్గా ఆలోచన లేదనుకుందాం.  ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంగతేమిటి?  వారికి కూడా ఆలోచన లేదా? వారిచ్చిన జడ్జిమెంటు కూడా బేఖాతరు చేస్తున్నారా?  అపీల్‌కు పోవడానికి ప్రయత్నిస్తున్నారు.  ఎందుకీ భేషజాలు?  ఒకవేళ కొత్తగా ఎక్కువ కాస్టు అయినప్పటికీ రెడీగా ఎవైలబుల్‌గా ఉన్న వైజాగ్ యూనిట్ వైపు ఈ విపత్కర పరిస్థితుల్లో పోకపోవడానికి కారణం ఏమిటి?

ఒకపక్క బోర్సు సీజ్ చేస్తున్నారు.  ప్రైవేటు బావులను సీజ్ చేస్తున్నారు.  మీకు పవర్సు ఉన్నాయి.  డ్రింకింగ్ వాటర్ స్కేర్‌సిటీ ఉంది.  రాష్ట్రం అంతా ఇలా వుంటే ఈ యూనిట్‌ను ఎందుకు వాడుకోవడం లేదు?  వారిని ఎంకరేజ్ చేయడం ఇష్టం లేకా?  మా మీద అపవాదులు వేయడం తప్ప వాస్తవాలు ఈ విధంగా వున్నాయి.  ఈనాడు హైకోర్టు చెప్పినదానిని కూడా మీరు బేఖాతరు చేస్తామని అంటే అది మీ విజ్ఞతకు వదలివేస్తున్నాను.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : హైకోర్టు రీ కన్సిడర్ చేయమని ఇచ్చింది . ఇక్కడ హౌస్‌లో మీరు ఒక్క పైసా ఎక్కువయినా కూడా ఏమి మాట్లాడుతున్నారో చూస్తున్నాము . సేరియస్ రీజన్స్ వలన హైకోర్టుకు వచ్చింది . దాని రేటు యూనిట్‌కు వచ్చి రు 4 . 30 పైసలు . ఒక రూపాయి 90 పైసలు వస్తే ఈ హౌస్‌లో ఎన్నేసార్లు మాట్లాడుతున్నాము . ఐబిపి ప్రాజెక్టు లోయెస్ట్ వచ్చింది . ఆ విధంగా వచ్చినదానికి కోనసీమ ప్రాజెక్టును తెచ్చి కంపేర్ చేయడం సబబా ? . హైకోర్టు చెప్పింది కాబట్టి ఎలా కన్సిడర్ చేయాలో ఆలోచించాలి తప్ప వాళ్లు చెప్పారు కాబట్టి మీరు తీసుకోండి మొత్తం మీరే భరించండి అంటే ఏ విధంగా భరించగలమో ఆలోచించాలి . ఎ పి ఆర్ సి , గవర్నమెంట్ ట్రాన్స్‌కోకు అమ్మాలని చెప్పారు . ఆ కాస్ట్ అబ్ నార్మల్‌గా ఉంది . ప్రైవేటులో అమ్ముకుంటే బాధ లేదు . ఏ విధంగా సార్టవుట్ చేయాలో చెప్పడం బెట్టర్ గానీ కంపల్సరీ తీసుకోవాలి అంటే, తీసుకోకపోతే రీజనల్ ఫీలింగ్స్ తెచ్చారు లేకుంటే అన్యాయం చేశారు లాంటి విషయాలు మాట్లాడడం సబబు కాదు . మీరు అపోజిషన్‌లో ఉన్నారు . ఏది మాట్లాడినా జరిగిపోతుంది అనుకుంటే కరక్టు కాదు . వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే సబబుగా ఉంటుంది . ప్రజలు కూడా మనలను అప్రిషియేట్ చేస్తారు .

శ్రీ కె చంద్రశేఖర రావు : అధ్యక్షా, ముఖ్యమంత్రి స్థాయి నుండి ఇటువంటి కామెంట్లు చేయడం మంచిది కాదు . ప్రతిపక్షంలో ఉన్నవారిని ముఖ్యమంత్రిగారు ఆర్డర్ చేసి ప్రతిపక్షాలు ఏమీ మాట్లాడవద్దు, వారి సందేహాలు నివృత్తి చేయవద్దు అని వారు అభిలషిస్తే దానికి అభ్యంతరం లేదు . ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి....

( ఇంటరప్షన్స్ )

రాజుగారూ, I hope you will cooperate. ప్రతిపక్షం తమకు సమాచారం రాబట్టడానికి, సంతృప్తికరంగా సమాచారం తీసుకోడానికి అడగడం, ప్రతిపక్షంలో ఉన్న ప్రజాస్వామ్య కనీసహక్కు . అది కూడా వాడుకోవద్దు, మీరు ఏమీ మాట్లాడవద్దు అంటే, మీరు బాధ్యత కల ప్రభుత్వంలో ఉన్నారు . గవర్నమెంట్ నడుపుతున్నారు . నిజంగా ఎవరయినా మాట్లాడితే సవరించి సంతృప్తికరమైన సమాధానం చెప్పాలి . ఏమి మాట్లాడినా రాజకీయం అంటే ఇది ఎక్కడి అన్యాయం ? మీదగ్గర సమాచారం ఉంటుంది . మాకున్న డౌట్ క్లారిఫై చేసుకుంటాము కదా . We have a right and this cannot be questioned by the Leader of the House.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి(పులివెందుల) : అధ్యక్షా, ఇదే హౌస్‌లో జివికె కు స్పెక్ట్రం కూడా సంబంధించిన పవర్ పర్చేజ్ ఎగ్రిమెంట్ ఫిక్స్‌డ్ కాస్ట్ గురించి చాలా డిస్కషన్ జరిగింది . మేము ఈ హౌస్‌లో జివికె స్పెక్ట్రం కు సంబంధించిన రు 5 కోట్లు కాదు రు 10 కోట్లు కాదు రు 130 కోట్లు కిక్ బ్యాక్ ...

( ఇంటరప్షన్స్ )

ఫలానా బ్రిటిష్ ఐ ల్యాండ్స్ బ్యాంకు నుండి మెషినరి సప్లయి చేసిన రోల్స్‌రాయిస్ అనే కంపెనీ కిషన్‌రావు గారికి సంబంధించిన బినామీ కంపెనీ రు 130 కోట్లు సింగిల్ పేమెంట్ వచ్చింది . అది కిక్‌బ్యాక్ అని ఇదే హౌస్‌లో డాక్యుమెంటరీ ఇవిడెన్స్ ఇచ్చాము . ఈ విధమైన కాస్ట్ ఇన్‌ఫ్లేట్ చేసి అన్యాయంగా ఎగ్రిమెంట్‌లో ఎంటర్ అయ్యారు . దానిని రెవ్యూ చేయాల్సిన అవసరం ఉందని కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా కూడా ప్రతి సంవత్సరం రు 200 కోట్లు ఎక్సెస్ పే చేస్తున్నారు , ఈ ఎగ్రిమెంట్ రెవ్యూ చేయాలని వారు అన్నా, మేము ఇన్ని ఇవిడెన్స్‌లు ప్రొడ్యూస్ చేసినా ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే, ఆల్‌రడీ ఒకసారి ఎంటర్ అయిన ఎగ్రిమెంట్ రెవ్యూ చేస్తే, రీ నెగోషియేషన్ చేయడానికి ప్రయత్నం చేస్తే ఇన్వెస్టర్స్‌లో పూర్తిగా కాన్ఫిడెన్స్ తగ్గిపోతుంది కాబట్టి చేయడానికి సిద్ధపడడంలేదు అన్నారు . వారికి అటువంటి రూల్ అయితే, ఎల్‌విఎస్‌కు సంబంధించి పిపి ఐ లు వున్నాయి . వాటిని ఎందుకు ఆసర్ చేయడంలేదు ? ఎల్‌విఎస్‌కు సంబంధించిన ప్రమోటర్స్‌కు గానీ, దానికి సంబంధించి మేనేజింగ్ డైరెక్టరుకు గానీ లావాదేవీలు లేకపోవడం, జివికె

స్పెక్ట్రంకు సంబంధించిన మేనేజ్మెంటుకు సంబంధించిన వారితో లావాదేవీలు ఉండడం కారణం . దేశమంతా తెలుసు . ప్రజలు కోడై కూస్తున్నారు . దీనికి కారణం చెప్పండి .

( ఇంటరప్షన్స్ )

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : నేను అందుకనే చెప్పాను . ప్రతిపక్షంలో ఉండేవారు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి . ఈరోజు ఇక్కడ మాట్లాడుతున్నారు . ఇంతకు మునుపు జివికె స్పెక్ట్రం కాంగ్రెస్ గవర్నమెంట్లో పిపిఎల్ కావడం, ఎప్పటికప్పుడు మళ్లీ కొంత తగ్గించడం , ఇప్పుడు కూడా యూనిట్కు రు 2 . 80 పైసలు ఇస్తున్నాము . తరువాత వచ్చిన ఐబిపి గ్యాస్ బేస్డ్కు రు 1 . 90 పైసలు ఇస్తున్నాము . దానికంటె కూడా అక్కడ ఎక్కువ పే చేస్తున్నాము . ఎల్విఎస్ పవర్ ఆయనకు తెలిసో, తెలియకుండానో రెసిడ్యుయల్ సోల్కు వెళ్లారు . తక్కువ కాస్ట్ అప్పుడు ఉంది . రాను రాను విపరీతంగా కాస్ట్ పెరిగింది. ఈరోజు వేరియబుల్ కాస్ట్తో సహా ఒకటి రు 1 30 పైసలు, రెండవది రు 2 . 62 రెండు రు 4 అయింది . యూనిట్కు రు . 1 20 పైసలు తేడా ఉంది . ఐ బిపి ఇక్కడ తీసుకుంటున్నాము . దానికి రు 2 పైన తేడా ఉంది . వాళ్లు కూడా చెబుతున్నారు . ఐబిపి నుండి డబ్బులు తెచ్చుకున్నారు . పిపి ఐ కి ఇంకా వెళ్లలేదు . వెళ్లే సందర్భంలో ఎ పి ఆర్ పి ఇంటర్ఫియర్ అయి, అమ్ముకోవద్దు ట్రాన్స్కోకు అమ్మాలని అంటే మేము కొనలేము అన్నాము . దీనిపై కోర్టుకు వెళ్లారు . ఆ తరువాత ఇవన్నీ జరిగాయి . అతనికి ఏ విధంగా సహాయం చేయాలో అవన్నీ వేరుగానీ, ఇందులో రాజకీయ పార్టీలు, కులాలు, మతాలు, ప్రాంతాలు అన్నీ తెచ్చి పెడుతున్నారు అంటే ఇది సబబు కాదు . ఒకవేళ మేము కూడా ఇచ్చి ఉంటే ఇదే ప్రతిపక్షాలు ఎంత తిని ఇచ్చారో అని వుండేవారు . ఇలాంటి పరిస్థితి ఉంటే చాలా దారుణం మళ్లీ మీ నోటితోనే చెబుతారు . రెండు రూపాయలు ఎక్కువ ఇచ్చినా ఫరవాలేదు కొనితీరాలి అంటున్నారు . పిపిఏ ఉందో లేదో తెలియకుండా మాట్లాడుతూ ఉంటే రాజశేఖర రెడ్డిగారూ, దీనికి సమాధానం లేదు . మీరు ఏదన్నా అడుగగలుగుతారు . ఏదైనా బులౌట్ చేస్తారు . మీరు మాట్లాడుతూ వుంటే మేము వింటూ కూర్చోవాలి . ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన అవసరం ఉంది . ఇన్వెస్టర్ తప్పు చేసిన తరువాత దానిని ఏ విధంగా బయటకు తేవాలో చెప్పాలిగాని, మేము చెప్పింది జరగాలి, మేము డిక్టేట్ చేస్తాము అని చెప్పడం సబబు కాదు . అవసరం అయితే సెపరేట్గా కూర్చుని ఆలోచిద్దాము . ఆయన తప్పో రైటో చేశారు, దానిపై ఆలోచించాలి గానీ, మిగిలిన విషయాలు మాట్లాడడం సబబు కాదని విజ్ఞప్తి చేస్తున్నాను .

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రిప్లయి తరువాత క్లారిఫికేషన్ ఇస్తారండీ . 304 డిబేట్ కాదు . వినండి . ముందు మాట్లాడిన తరువాత విని క్లారిఫికేషన్ అడగండి . 304 డిబేట్ చేస్తాము అంటే ఎట్లా ? మీరు మాట్లాడి, వారు మాట్లాడి ఇది పద్ధతి కాదు . సఫిషియంట్ టైం ఇచ్చారు . అందరూ మాట్లాడారు . మాట్లాడిన తరువాత అడగండి .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఎల్విఎస్ కు సంబంధించి ఫ్యూయల్ ఎల్ ఎస్ హెచ్ ఎస్ అవునా ? దీనికి పర్మిట్ ఇచ్చింది ఎవరు ? మీరు అవునా కాదా ?

మ.12.20

అధ్యక్షా, ఆ విధంగా పర్మిషన్ ఇచ్చినపుడు వారికి ప్రైవేటుగా పవర్ అమ్ముకోడానికి వీలు వుంది, వెసులుబాటు వుంది. దట్ వజ్ ది పి.పి.ఎ. విత్ దెమ్. ప్రైవేటుగా మీ అంతట మీరు పవర్ అమ్ముకోండి అనేది వారితో వున్న పి.పి.ఎ. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లో ఫలానా ఇన్ని రూపాయలు, ఇన్ని పైసలు అని లేదు. మీరు ప్రైవేటుగా పవర్ అమ్ముకోవాలి అనేది వుంది. మీరు ప్రైవేటుగా వారిని పవర్ అమ్ముకోనివ్వరు, మీరు కొనరు. దానికి కారణం ఏమిటి? వారు ప్రైవేటుగా పవర్ అమ్ముకోడానికి వెసులుబాటు వుంది. దానిని మీరు క్యాన్సిల్ చేస్తారు. ఇది ఎందుకు జరిగింది అంటే, ఎ.పి.ఇ.ఆర్.సి. కి మాకు సంబంధం లేదని అంటారు.

అది ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ ఫిక్స్ చేసింది, దానికి మాకు సంబంధం లేదనే మాటను మీరు చెబుతున్నారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్‌కు, మీకు సంబంధం లేకపోతే, అది అసలు ఈ రాష్ట్రంలో వుందా ? దానికీ మీకూ సంబంధం లేదని అంటే ఇదెక్కడి అన్యాయం ? ఒక పర్టిక్యులర్ ఇండస్ట్రీకు మీరు పర్మిషన్ ఇచ్చిన తరువాత, ఎ.పి.ఇ.ఆర్.సి. మాట మీరైనా వినాలి, లేకపోతే మీ మాట వారైనా వినాలి. ఎ.పి.ఇ.ఆర్.సి. మాట మీరు వినాల్సి వస్తే, మీరు ఎందుకు వినలేదు ? వారికీ మీకూ అండర్‌స్టాండింగ్ కుదరలేదు. అది ఒక్కటే తప్ప మరొకటి కాదు. అక్కడేమో డీల్ కుదిరింది కాబట్టి ఆ ఇబ్బందులు ముందుకు రావడం లేదు.

వారికి ప్రతి సంవత్సరమూ రు.200 కోట్లు దోచిపెడుతున్నారనే మాట మేము చెప్పడం కాదు, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చాలా క్లియర్‌గా చెప్పారు, మీరే చూడండి. ఎకనామిక్ టైమ్స్‌లో నా గురించి చాలా గొప్పగా రిపోర్ట్స్ వచ్చాయని చెప్పారు. ఎకనామిక్ టైమ్సులో అంత గొప్పగా ఇన్‌వెస్టిగేటింగ్ రిపోర్ట్స్ వచ్చినా, 'కాగ్' రిపోర్ట్‌లో ఇంత పెద్ద అన్యాయంగా రిపోర్ట్ వచ్చింది. దోపిడీ జరిగింది, దోచుకుని తింటున్నారు అని చెప్పినా మీరు పట్టించుకోవడం లేదు. ఇదెక్కడి అన్యాయమండీ ? అల్టిమేట్‌గా అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ నిర్వాకాల వల్ల వందల కోట్ల రూపాయలు అన్యాయంగా కొంతమంది ఇండస్ట్రియలిస్ట్‌లకు పే చేయడంవల్ల ఈవాళ ఇంత మంది రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతాంగం ఇబ్బందులు పడుతూ వుంటే, వారిని పట్టించుకునే మార్గం గురించి ఆలోచన చేయని ప్రభుత్వాన్ని ఇది న్యాయమా అని అడుగుతున్నాను.

పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ ఎల్.వి.ఎస్.తో మాకు సంబంధం లేదని అంటున్నారు కాని, పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ అంటే, ఎల్.వి.ఎస్.కు ఈ రాష్ట్ర ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినపుడు వున్న అండర్‌స్టాండింగ్ ప్రకారం వారు పవర్ అమ్ముకోవచ్చునని అన్నారు. మళ్లీ ఆ విధమైన అవకాశం వారికి ఇవ్వకుండా పోవడానికి కారణం మీరు కాదా, మీ ఎ.పి.ఇ.ఆర్.సి. కాదా, చెప్పండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నేను అదే చెప్పింది. మినీ పవర్ ప్లాంట్స్ చాలా వచ్చాయి. ఆ రోజున డిఫరెంట్ ఏరియాలలో డిఫరెంట్ పీపుల్ వెళ్లారు. వీరు ఎల్.ఎస్.హెచ్.ఎస్. క్రింద వెళ్లారు. ఆ రోజు రేట్ చీప్‌గా వుంది, ఇప్పుడు కాస్ట్ బాగా పెరిగింది. ఎ.పి.ఇ.ఆర్.సి. గురించి మాట్లాడారు. ఎ.పి.ఇ.ఆర్.సి. ఒక అటానమస్ బాడీ. మనమే చట్టం చేసాము, అది ఇండిపెండెంట్‌గా యాక్ట్ చేస్తోంది. పవర్ జనరేషన్‌కు సంబంధించి గవర్నమెంట్ యాక్సెప్ట్ చేసిన ఐ.పి.పి.లకు వారు అడ్డం పడడం వల్ల లేట్ అవుతోంది. రు.1.95 పైసలకు సరఫరా చేసే గ్యాస్ బేస్డ్ యూనిట్స్ వస్తున్నాయి కాబట్టి అడిషనల్‌గా మీరు పోవడానికి వీలు లేదని ఎ.పి.ఇ.ఆర్.సి. అడ్డం పెట్టే పరిస్థితి వచ్చింది కాబట్టి అవన్నీ మూవ్ కావడం లేదు.

పరిస్థితి అట్లా వుంటే, అది ఇక్కడే వుంది, ఆంధ్ర రాష్ట్రంలో వుండే అటానమస్ బాడీస్ మీ మాట వింటాయి అని ప్రతిపక్ష నాయకులు చెప్పడం అన్యాయం. హైకోర్ట్, లోకాయుక్త, ఇవన్నీ ఆంధ్ర రాష్ట్రంలోనే వుంటాయి, గవర్నర్ కూడా ఇక్కడే వుంటారు. హుందాతనంతో మాట్లాడాలి కాని, అవన్నీ ఇక్కడే వున్నాయి కాబట్టి మీరే చెప్పాలి అనడం సమంజసం కాదు. మీరు చెప్పే ఆర్గ్యుమెంట్ ఈ రోజుది కాదు, ఎన్నికల కంటె ముందే ఊరూరా తిరిగారు, ఇదే మాదిరిగా ఆరోపణలు చేసారు, ఇంకా పౌరుషంగా చెప్పారు, ఇంకా కోపంగా చెప్పారు. మీ నోటి నుండి ఎన్ని తిట్లు తిట్టాలో అన్ని తిట్లూ తిట్టారు. ప్రజలు మీ మాటలు నమ్మలేదు. సమస్యను ఏ విధంగా సాల్వ్ చేయాలో మీరు చెబితే సంతోషం కాని, లేనిపోని విధంగా వక్రీకరించి మాట్లాడడం చాలా బాధాకరం.

తప్పో, రైటో జరిగింది. దానిని ఏ విధంగా సార్టవుట్ చేయాలో చెబితే నేను సంతోషంగా మిమ్మల్ని కూడా పిలిచి ఆలోచిస్తాను కాని దీనిని కూడా రాష్ట్రానికి నష్టం వచ్చే పద్ధతిలో చేయాలంటే అది కరెక్ట్ కాదు. మనం అందరమూ ఆలోచించవలసిన అవసరం వుంది. ఆ విధంగా ఆలోచిస్తారని, ఆ విధంగా ముందుకు పోతారని నేను ఆశిస్తున్నాను.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి): అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో ప్రకృతి విలయ తాండవం వల్ల కాని, ప్రకృతి సకాలంలో సహకరించనందువల్ల కాని, అత్యంత అవసరమైన విద్యుచ్ఛక్తి సరఫరాలో జరుగుతున్న లోపాలను గురించి ఇక్కడ మనం చర్చించుకుంటున్నాము. ఇప్పుడు సమయం 12.30 అయింది. దురదృష్టం ఏమిటంటే కొంతమంది ఆలోచనా విధానం ఎట్లా వుంటుందంటే ఇల్లు తగలబడితే బాగుండును, పేలాలు ఏరుకుందాము అన్న చందంగా వుంటుంది. బహుశ, కాంగ్రెస్ నాయకుల ఆలోచనా విధానం కూడా ఇట్లా వుందని అనుకుంటున్నాను.

విద్యుచ్ఛక్తి సమస్యకు సంబంధించి ఒక్క మన రాష్ట్రంలోనే కాదు, మొత్తం భారత దేశంలోని అనేక రాష్ట్రాలలో పరిస్థితి కూడా మనం ఒకసారి ఆలోచన చేసుకోవలసిన అవసరం వుంది. విద్యుచ్ఛక్తి రంగంలో వస్తున్న రిఫార్మ్స్, మన రాష్ట్రంలో అగ్రగామిగా మనం తీసుకుని ముందుకు వెళుతున్నాము. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి సంబంధించి మన రాష్ట్రం ఒక నూతన విధానంలో వెళుతోంది. వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం – తెలంగాణా కాని, రాయలసీమ కాని, ఆ ప్రాంతాలలో సహజమైన నీటి వనరులు లేని చోట్ల భూగర్భ జలాలను ఉపయోగించుకోవడం కోసం మనం విద్యుచ్ఛక్తిని ఉపయోగించి బోర్‌వెల్స్ ద్వారా వ్యవసాయం చేస్తున్నాము. అందువల్లనే వెనుకబడ్డ ప్రాంతాలను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలు కూడా ఎక్కువ సబ్సిడీని భరించి వారికి విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తున్న విధానం మనం ఒకసారి గమనంలోకి తీసుకోవలసిన అవసరం వుంది.

మీకు తెలుసు, గత సంవత్సరం ఇలాగే వర్షాభావ పరిస్థితుల వల్ల అనేక ప్రాంతాలలో పంటలు ఎండిపోవడం చూసాము. దానిని ఎదుర్కోవడర కోసం ఆ నాడు ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం విద్యుచ్ఛక్తి రంగం ద్వారా 460 మె.వా. ను అదనంగా తెచ్చి, ఏనాడూ లేని విధంగా స్థాపిత శక్తికి మించి 160 మిలియన్ యూనిట్లను సరఫరా చేసిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. ఆనాడు పంటలన్నీ సమూలంగా ఎండిపోయే పరిస్థితిని నివారించి, ఆనాడు వ్యవసాయ రంగానికి 9 గంటలు నిరంతర విద్యుత్‌ను ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన విధంగా విద్యుత్ సరఫరా చేసి, పంటలను కాపాడుకోగలిగాము.

వ్యవసాయ రంగంలో 163 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించాలనుకుంటే, కనీసం 80 లక్షల టన్నులు కూడా రావు అనుకున్న పరిస్థితిని మార్చి విద్యుచ్ఛక్తిని సక్రమంగా సరఫరా చేసినందువల్ల 138 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడిని సాధించుకోగలిగాము. ఈ రోజు జూలై 17వ తారీఖుకు వచ్చాము. మనకు వర్షాల పరిస్థితి తెలుసు. మన రిజర్వాయర్ల పరిస్థితి కూడా తెలుసు. ఎందుకంటే ఇక ్కడ చదువుకున్న వారు చాలా మంది వున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మాట్లాడిన సురేష్ రెడ్డి గారు కాని, ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు కాని విజ్ఞాన వంతులు, వారికి తెలియదని నేను అనుకోను. కాని రాజకీయ ప్రయోజనాలను ఆశించి వారు విషయాలకు వక్ర భాష్యాలను చెబుతున్నారు కాని, సమస్య అర్థం కావడం లేదని అనుకోను. ఎందుకంటే ఈ మధ్యనే రాజశేఖర రెడ్డి గారు అమెరికా వెళ్లారు, అక్కడ సభలలో పాల్గొన్న సమయంలోనే కాలిఫోర్నియాలో పవర్ కట్ అయిన సంగతి వారు వార్తల్లో చూసే వుంటారని అనుకుంటున్నాను.

అభివృద్ధి చెందిన దేశాలలో కూడా ఈ సమస్యలున్నాయి. ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాదు, అభివృద్ధి చెందిన అమెరికాలో కాని, చైనాలో కాని, ఇంకా అనేక చోట్ల సమస్యలు వున్నాయి. మన దగ్గర సమస్యలు లేవని అనడం లేదు. గత కొద్ది రోజులలో విద్యుత్ సరఫరాలో లోటు ఏర్పడిన మాట యదార్థమే, ఎవరూ కాదని అనడం లేదు. రైతులకు కూడా 9 గంటల పాటు కంటిన్యువస్‌గా ఇవ్వని పరిస్థితి వుంది. వర్షాలు లేవు. జూన్‌లో వర్షాలు పడలేదు, జూలైలో ఈ రోజు 17వ తారీఖు వరకూ వర్షాలు

లేవు. రిజర్వాయర్లు అడుగంటి పోయాయి. కనీసం నాగార్జునసాగర్ ఆయకట్టుకు, కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వలేని పరిస్థితులలో వున్నాము. అయినా అప్పర్ కృష్ణా ప్రాజెక్ట్స్ కట్టి, అక్కడ నుంచి నీరు సకాలంలో మనకు రానందువల్ల ఈ విధంగా ఇక్కడ పడుతున్న ఇబ్బందులు తెలిసీ కూడా ఆ విధంగా మాట్లాడం భావ్యం కాదని నేను మనవి చేస్తున్నాను.

ఈ రోజున సరాసరి 125 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేస్తే సరిపోతుంది. జూలై నెలకు వచ్చేసరికి హైడల్ థర్మల్ మిక్స్ లో చాలా తేడాలు వచ్చిన సంగతి మనకు తెలుసు. 1991లో మనకు 47 : 53 % వుండేది థర్మల్, హైడల్ మిక్స్. హైడల్ చాలా ఎక్కువ స్థాయిలో ఉపయోగంలోకి వచ్చేది. కాని డిమాండ్ పెరిగింది. స్థాపిత శక్తి పెరిగినా కూడా మనకు హైడల్ థర్మల్ మిక్స్‌లో తేడా రావడంవల్ల ఈ రోజున అది 16 : 84 వచ్చింది. ఎంత తేడా వచ్చిందో ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను.
మ.12.30

నాగార్జునసాగర్, శ్రీశైలం నుండి మనం 15 మిలియన్ యూనిట్లు తీసుకోవాల్సి ఉన్నా, కేవలం 5 మిలియన్ యూనిట్స్ మాత్రమే నీటి ద్వారా రావడం జరుగుతోంది. విద్యుత్ దిగుబడి తగ్గుతోంది అవసరాలు మాత్రం పెరుగుతున్నాయి. దీని వల్ల మనం ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము. ఒకవైపు ఆర్థిక పరిస్థితిని స్థిరీకరించుకోవాల్సిన అవసరం ఉంది. మహారాష్ట్ర, తమిళనాడు, ఇండస్ట్రియల్, అగ్రికల్చర్ సెక్టర్స్‌లో, ఇండస్ట్రియల్ కనెక్టెడ్ వారు ఎక్కువగా ఉన్నందున లాభాలు తెచ్చుకొని, అగ్రికల్చర్ కి సబ్సిడీలు ఇస్తున్నారు. 1984లో మన రాష్ట్రములో ఇండస్ట్రీస్ 55శాతం వాడుకొని, అగ్రికల్చర్‌కి తక్కువగా ఉండేది. నేడు ఇండస్ట్రియల్ కన్‌జంప్షన్ 22 శాతానికి పడిపోయింది.అంటే మనం ఆదాయవనరులను పోగొట్టుకొన్నాము. అయినప్పటికీ, అగ్రికల్చర్ సెక్టర్‌కి సబ్సిడీ ఇచ్చి కాపాడుకొన్నాము. ఈ సందర్భంగా అగ్రికల్చర్ కన్‌జంప్షన్ 20 నుండి 40 శాతానికి పెరిగింది. మన రాష్ట్రములో 22లక్షల9వేల అగ్రికల్చరల్ కనెక్షన్స్ ఉన్నాయి. అగ్రికల్చర్‌పై 40 శాతం కన్‌జంప్షన్ ఉంది. ఈ పరిస్థితుల్లో సబ్సిడీ కూడా ఇచ్చాము. ఏదైతే ఎ.ఆర్.ఆర్. ఇచ్చారో, దానికి మించి మనం ఉపయోగించుకోవడం జరుగుతోంది. 1983-84వ సంవత్సరంలో 5లక్షల79వేల286 కనెక్షన్స్ ఉంటే కేవలం 1540 మిలియన్ యూనిట్స్‌ని వాడేవారు. నేటి పరిస్థితి ఏమిటి. 22లక్షల9వేల12వందల కనక్షన్స్ ఉన్నాయి. అగ్రికల్చర్ రంగంలో 126 మిలియన్ యూనిట్స్‌ని ఉపయోగించుకొనే పరిస్థితికి నేడు వచ్చాము. సమస్య జటిలం కాకుండా చూసుకోవాలి. భారతదేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా రోజుకి 9 గంటలసేపు విద్యుత్ సరఫరాని తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే ఇవ్వగలిగింది. జూలై 3వ తేదీ తరువాత పవర్ సెక్టర్‌లో కలిగిన కొన్ని ఇబ్బందులను దృష్టిలోకి తీసుకోవాలి. గుడ్ ట్రాక్ ఫీల్డ్ మన జన్‌కోకి ఉంది. వి.టి.పి.ఎస్., కె.టి.పి.ఎస్., ఆర్.టి.పి.ఎస్. లు సకాలంలో ప్రాజక్టులను సింక్రనైజ్ చేసిన చరిత్ర **ఆంధ్రప్రదేశ్ జన్‌కోకి** ఉంది. దురదృష్ట వశాత్తు విశాఖపట్టణం లోని సింహాద్రి ప్రాజక్టు వారు చెప్పిన సమయానికి 500 మెగావాట్లని సింక్రనైజ్ చేయలేకపోయారు. టెక్నికల్ రీజన్స్, కోల్ హ్యాండిలింగ్ లాంటి కారణాలేమైనా కావచ్చు. రెండు మూడు నెలలు కష్టపడినా ఇప్పటికి 350 మేగావాట్లు కూడా అందించలేని పరిస్థితిని చూస్తున్నాము. పొరుగు రాష్ట్రాల్లో కూడా ఇదే సమస్య ఉంది. ఢిల్లీ కర్నాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల పరిస్థితి ఏమిటని వై.ఎస్. రాజశేఖరరెడ్డి గార్ని అడుగుతున్నాను. నిన్నటి వరకు మిగులు రాష్ట్రంగా ఉన్న మధ్యప్రదేశ్, మహారాష్ట్రాల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నాను. బెంగుళూరు సిటి లో నాలుగు గంట నుండి ఆరు గంటల సేపు పవర్ కట్ ఉంటోంది. నైవేలి లో లిగ్నయిట్ పవర్ ప్రాజక్టులు ఉన్న ప్రాంతాల్లో కూడా 8 గంటల పవర్‌కట్ ఉంది. రాష్ట్రములో ఎన్నో మార్పులు తెస్తున్నాము. తెచ్చిన నిధులని అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నాము. రిఫామ్స్ తెచ్చిన వెంటనే ఫలితాలు రావు. స్పెక్ట్రమ్, జి.వి.కె. ల విషయమై గత సమావేశాల్లో 15 రోజులకు పైగా చర్చ జరిగింది. మీ (కాంగ్రెస్)ప్రభుత్వ హయాంలోని ముఖ్యమంత్రులు ఇష్టం వచ్చిన రేట్లకి ఇస్తే, నేడు రెగ్యులేటరీ కమీషన్ వచ్చి తగ్గిస్తోంది. ఈ దేశంలో ఏ రాష్ట్రమైన సరే రూ.1.90 పైసల ఫిక్స్‌డ్ కాస్ట్, వేరియబుల్ కాస్ట్ తెచ్చిన రాష్ట్రాలు ఉన్నాయా అని అడుగుతున్నాను. కేవలం ఈ రాష్ట్రం లోనే అది సాధ్యమయింది. ప్రాజక్టు కాస్ట్‌ని తగ్గిస్తున్నారు. 1994 నుండి

2001 నాటికి ఆంధ్రప్రదేశ్ ఒకటే 2967 మేగావాట్లని యాడ్ చేయగలిగింది. అది కూడా చంద్రబాబునాయుడు గారి సారథ్యంలోనే జరిగింది. మహారాష్ట్రలోని ధభోల్ ప్రాజక్టుని ఆ ప్రభుత్వం ఏమి చేసింది.

(కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏ. లు'' అప్పులు తెచ్చారు'' అని నినాదాలు చేశారు)

ఏదేశానికి అప్పులేదని అడుగుతున్నాను. చైనా, షాంగై లాంటి దేశాలు చూసి వచ్చి వీరు చాలా అభివృద్ధి చేశారని చెప్పి, పాపం వీరు విమానం దిగగానే అవన్ని మర్చేపోయారు. కాదు మర్చే పోయినట్లు నటిస్తున్నారు. అమెరికా, చైనా, రష్యా లాంటి దేశాలే అప్పు తెచ్చుకొని అభివృద్ధి చేస్తున్నారు. ఏ దేశమైన, ఏ రాష్ట్రమైనా ఆర్ధిక పరిస్థితి మెరుగుపరచడానికి అప్పులు తెచ్చుకోక తప్పదు. జలీల్‌ఖాన్ గారు అప్పుల గురించి ప్రస్తావిస్తున్నారు. ఏలూరు నుండి మద్రాసుకి ఫోర్ వే రోడ్డుని వేయించుకొన్నారు. ఆ రోడ్లు అప్పు తెచ్చి వేసినవి కావా? గతంలో చేసిన తప్పులు మళ్లీ జరగకుండా, కోనసీమ పవర్ ప్రాజక్టు నిమిత్తం ఎవరైనా రూ.1.90 పైసలకి ఇచ్చే వారు ఉంటే వారు ముందుకు రావాలని ఆ రోజే ముఖ్యమంత్రి గారు ఈ సభలో చెప్పడం జరిగింది. ఆ రేటుకే ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందిని చెప్పారు. స్పెక్ట్రం విషయంలో మీ (కాంగ్రెస్) ముఖ్యమంత్రులు సంతకం పెట్టారు. అగ్రిమెంట్స్ అవి తిరగదోడాలంటే అంత చిన్న విషయం కాదు. మహారాష్ట్రలోని ధభోల్ ప్రాజక్టు ఏమైంది. నేడు మహారాష్ట్రకి క్రొత్త ప్రాజక్టులు ఇవ్వడానికి సిద్ధంగా లేరు. అటువంటి పరిస్థితులు మన రాష్ట్రంలో రాకుండా ఉండాలని ప్రయత్నం చేస్తున్నాము. మన రాష్ట్రానికి సంబంధించి విద్యుచ్ఛక్తిని పెంపొందిస్తున్నాము. ఇంకా మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది. అభివృద్ధిలో కూడా మనం ముందుంటున్నాము. 400 కె.వి. లైన్స్ వేసుకొన్నాము. 400 కె.వి సబ్ స్టేషన్స్‌ని కానీ, 32 కె.వి. సబ్ స్టేషన్స్‌ని పెట్టుకొని అభివృద్ధి చేసుకొంటున్నాము. తెచ్చిన అప్పులు, డబ్బుని అంతా విద్యుత్ రంగంలో భారీ ఎత్తున ఖర్చు చేశాము. కనుకనే స్వల్ప కాలంలో ఎన్నో సబ్ స్టేషన్స్‌ని ట్రాన్స్‌ఫారంలను వేసుకోగలిగాము. రైతాంగానికి ఇబ్బంది లేదని అనడం లేదు. అనేక గ్రామాల్లో పవర్ కట్ వస్తోంది. వాటికి కారణాలు చూశాము. రెగ్యులర్‌గా మెయింటేన్ చేయాల్సిని ఈ థర్మల్ స్టేషన్‌లను చేయలేకపోతున్నాము. ఓవర్‌లోడ్‌గాముందుకి వెళ్లాల్సి వస్తోంది. పి.ఎల్.ఎఫ్. లో ఆల్ ఇండియా లెవల్లో మనం నెంబర్ వన్‌గా ప్రయిజ్ తెచ్చుకొన్నాము. ఆర్.టి.పి.ఎస్., విటిపిఎస్ ల ఇంజనీర్లు సమర్ధవంతముగా పనిచేసినా డిమాండ్ పెరుగుతోంది. ఒకనాడు ఒక ఇంటిలో ఒక బల్బుతో కాలక్షేపం చేసేవారు, నేడు రెండు, మూడు లైట్స్, కూలరు, ఫ్రిజ్, ఎ.సి. లతో ఉంటున్నారు. డొమెస్టిక్ కన్జంప్షన్ పెరుగుతున్న విషయాన్ని గమనించాలి. ఈ విషయంలో పొరుగు రాష్ట్రాలతో కంపేర్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇతర రాష్ట్రాలతో పోల్చాల్సిన అవసరం లేదని వారు చెప్పడం అన్నది సబబుగా లేదు. సురేష్ రెడ్డి గార్కి అన్ని విషయాలు తెలుసు. ఆయన ఇంగ్లాండులో చాలా కాలం ఉండి వచ్చారు. రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను కూడా ఆయన గమనించారు. కర్నాటక, ఢిల్లీ లలో ఎన్ని గంటల సేపు ఇండస్ట్రీస్‌కి కోత విధిస్తున్నారో అన్ని వివరాలు ఆయనకు తెలుసు. కానీ ఈ రాష్ట్ర పరిస్థితిని సక్రమంగా ఆయన ఆలోచించకపోవడం దురదృష్టకరం. ప్రకృతి ఇబ్బంది పెట్టడం వల్ల ఇది జరుగుతోంది. కె.టి.పి.ఎస్.లో మార్పులు తీసుకొని మెయింటెనెన్స్ పూరిగా చేసుకొని అక్కడ 110 మేగావాట్లు తెచ్చుకోవడం జరుగుతోంది. అగ్రికల్చర్ రంగానికి వచ్చినప్పుడు, పొరుగున ఉన్న రాష్ట్రాలు ఫాలో అవుతున్న విధానాన్ని కూడా గమనించాలి. అన్ని ఆయాచితంగా ఇస్తామనే విధానం మర్చే పోవాలి. రాజశేఖరరెడ్డి గారు ఆ సీటు (అపోజిషన్) నుండి ఈ (లీడర్ ఆఫ్‌ది హౌజ్) సీటుకి రావాలన్న ఉద్ధేశ్యముతో నేను ఏదైనా చెపుతానని, ఇటు వచ్చిన తరువాత కాదని, పంజాబు రాష్ట్రంలో జరిగిన తరహాలో ప్రాక్టీస్ చేద్దామనుకొంటే ఆయన పప్పులో కాలేసినట్లే అవుతుంది.

మ. 12.40

ఎందుకంటే సోనియా గాంధీ గారు చెప్పారు. అమర్ సింగ్ గారు ఏమి చెప్పారో నాకు తెలియదు. పంజాబ్‌లో ఉచిత విద్యుత్ సరఫరా చేయడం సాధ్యమయ్యేది కాదని, ఒకటికి రెండు సార్లు ఆలోచించవలసిందిగా కాంగ్రెసు పార్టీ వారి ముఖ్యమంత్రుల సమావేశంలో ఆమె చెప్పారు. అది రాజశేఖర రెడ్డి గారు మరచిపోయారు.

( అంతరాయం )

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :– అధ్యక్షా, ముఖ్యమంత్రుల సభలో సోనియాగాంధీ గారు మాట్లాడిన విషయం గూర్చి వారు చెప్పారు. అది ఆమె మాట్లాడినట్లుగా ప్రెస్‌లో వచ్చిందా? ఆమె గారు చెప్పినట్లు ప్రెస్‌లో వచ్చిందా? No. It is not her statement నేను చెబుతున్నాను. ఆమె చెప్పలేదు.

( ట్రెజరీ బెంచ్‌ల నుండి అంతరాయం )

నేను చెబుతున్నాను వినండి. అది ఆమె చెప్పలేదు. ప్రెస్‌లో దానికి సంబంధించి మళ్లీ క్లారిఫికేషన్ కూడా వచ్చింది. ఏ రాష్ట్రానికి సంబంధించిన ప్రయారిటీస్ ఆ రాష్ట్రాలకు ఉంటాయి అన్నారు.

( శ్రీ ఇ. దయాకర్ రెడ్డి నుంచి అంతరాయం )

మా పార్టీకి సంబంధించి నువ్వేమన్నా స్పోక్స్‌మన్‌వా? కాదని చెప్పాను కదా, కూర్చో .

సభను ఆర్డరులోకి తేవాలండీ. I am going on record to say. ప్రెస్ వారు ఆ విధంగా రాశారు. This was not a statement of hers. మళ్లీ ఆమె ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు సంబంధించిన క్లారిఫికేషన్ కూడా వచ్చింది. క్లారిఫికేషన్ to the effect that ఏ ఏ రాష్ట్రాలకు సంబంధించిన ప్రయారిటీస్ ఆ రాష్ట్రంలో ఏర్పాటు చేసుకుంటారు. ఎవరైతే ఏదైతే వాగ్దానం చేస్తారో , దానిని వారే నిలబెట్టుకోవాలని చెప్పారు తప్ప మరో విధంగా కాదన్న క్లారిఫికేషన్ కూడా ప్రెస్‌లో క్యాటగారికల్‌గా వచ్చింది. (శ్రీ ఇ. దయాకర రెడ్డి ని ఉద్దేశించి) వారు స్పోక్స్‌మన్‌గా కావలసిన పని లేదని గుర్తు చేస్తున్నాను. మరి ఇదే ఉచిత కరెంటు అనే వాగ్దానం 1999 వ సంవత్సరం జరిగిన ఎన్నికలలో , ఆంధ్రప్రదేశ్ తోబాటు కర్ణాటకలో కూడా ఎన్నికలు జరిగితే ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించిన ఎన్నికల ప్రణాళికలో ఈ ఉచిత కరెంటు అనే విషయం వారు చొప్పించారు. కర్ణాటకలో ఎన్నికల ప్రణాళికలో ఉచిత కరెంటు అనే వాగ్దానం ఇవ్వలేదు.

కాంగ్రెసు పార్టీ హైకమాండ్ ఏ రాష్ట్రానికి ఉన్న సమస్య ఆ రాష్ట్రానికి అని చెప్పారు. ప్రత్యేకంగా చూసినా ఆంధ్ర రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక పరిస్థితులు ఆమె చూశారు. ఈ రాష్ట్రం 'more in agriculture' అని గమనించారు. అంతేగాకుండా అన్నింటి కంటే ముఖ్యంగా ఈ రాష్ట్రంలో మరింత ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్న విషయాన్ని గుర్తించి ప్రత్యేకమైన పద్ధతులు ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నాయి కాబట్టి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎన్నికల ప్రణాళికను ఖరారు చేయడం జరిగిందన్న విషయాన్ని చెబుతున్నాను. ఈ రోజు కూడా అదే విధంగా మేము కట్టుబడి ఉన్నాము. ఆ రోజు చెప్పాము, ఈ రోజు చెబుతున్నాము, ఇక ముందు చెబుతాము. వచ్చే ఎన్నికలలో కూడా మేము చెప్పిన దానికి కట్టుబడి ఉంటామని చెబుతున్నాను.

శ్రీ ఎస్. చంద్ర మోహన్ రెడ్డి :– అధ్యక్షా, గౌహతిలో జరిగిన కాంగ్రెస్ సదస్సులో ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షురాలు 14 మంది కాంగ్రెస్ ముఖ్యమంత్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, ' ఉచిత విద్యుత్ ఇస్తామన్న వాగ్దానాలను చేయవద్దు, అది అమలు చేసే అవకాశం లేదని క్యాటగారికల్‌గా ఆమె చెప్పినట్లు పేపర్లో వచ్చిన మాట వాస్తవం . ఐతే రాజశేఖర్ రెడ్డి చెప్పినట్లు ఆమె చెప్పలేదు అన్న విషయం ........ ఢిల్లీలో కూడా ....

(అంతరాయం )

Let me clarify. ఒక వేళ ఆమె చెప్పకండా ఉన్నట్లైతే రాజశేఖర్ రెడ్డి గారు దాని మీద కౌంటర్ ఇవ్వకూడదు. అఫిషియల్ స్పోక్స్‌మన్ ఆఫ్ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ చెప్పాలి. రాజశేఖర్ రెడ్డి గారు ఇవ్వడం కరెక్ట్ కాదు. నేను ఒక మాట చెబుతాను. ఈ రోజుకు కూడా గౌరవ ప్రతిపక్ష సభ్యులు ప్రజలను మోసగించడానికి , ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న రైతులను మోసం చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. రెండు ఎలక్షన్స్‌లోనూ, అంటే 1999 ఎన్నికలలోనూ, అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో వారు చెప్పిన మాట విని కొంత మంది రైతులు మోసపోయారు.

దయచేసి గౌరవ ప్రతిపక్ష సభ్యులను ఒక విషయం అడుగుతున్నాను. పదేపదే రోశయ్యగారు, రాజశేఖర రెడ్డి గారు కూడా అడిగారు. ఆరు నెలల సమయం అడిగారు. ఆరు నెలలలో ట్రాన్స్‌కో ఇస్తే ఉచితంగా కరెంటు ఇస్తామన్నారు. డెమొక్రసీలో ఎవరూ తమకు ఛాన్స్ ఇవ్వమని కోరరు. ఓడిపోయిన తర్వాత మాకు ఒక ఆరునెలల కాలం ఒక ఛాన్స్ ఇవ్వమని కోరింది భారత దేశ చరిత్రలో ఈ కాంగ్రెసు పార్టీయే నని నేను చెబుతున్నాను.

మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలో ఉంది . అక్కడ 5 హార్స్ పవర్ వరకు రూ. 900 నిలబెట్టి వసూలు చేస్తున్నారు. 5 హార్స్ పవర్ పైన ఐతే రూ. 1404 వసూలు చేస్తున్నారు. యూనిట్‌కి ఆప్షన్ రూపాయి 10 పైసలు వసూలు చేస్తున్నారు. గుజరాత్‌లో హెచ్‌పికి రూ. 1680 వసూలుచేస్తున్నారు. రాజస్థాన్‌లో 10 హార్స్ పవర్ వరకు రూ. 1020 లు వసూలు చేస్తున్నారు. యూనిట్‌కు 90 పైసలు తీసుకుంటున్నారు. ఒరిస్సాలో అసలు స్లాబ్ రేట్ లేదు. రూపాయికి 90 పైసలు రైతులు కట్టి తీరాలి. కర్ణాటకలో పది హార్స్ పవర్ రూ. 900 , ఆ పైన హార్స్ పవర్‌కు రూ. 1500 , యూనిట్‌కి 80 పైసలు వసూలు చేస్తున్నారు. మన ఆంధ్ర రాష్ట్రంలో 3 హార్స్ పవర్‌కు రూ.275 అలాగే 5 హార్స్ పవర్‌కు రూ. 425 , 10 హార్స్ పవర్‌కు రూ. 525 వరకు, యూనిట్‌కు 20 పైసలు వసూలు చేస్తున్నాము. 2500 యూనిట్స్ దాటితే యూనిట్‌కు 50 పైసలు వసూలు చేస్తున్నాము.

మీకు కెపాసిటీ ఉంటే కర్ణాటక వాళ్లతో ఆరు మాసాలలో 9 గంటలు కరెంటు ఇప్పించండి. ఆంధ్ర రాష్ట్రంలో రైతుల నుండి వసూలు చేస్తున్నారు . తక్కువ టారిఫ్ కర్నాటకలో ఇప్పించండి. మీరు తక్కువ టారిఫ్ ఇప్పిస్తే అప్పుడు మీకు కావాలంటే ట్రాన్స్‌కో పెత్తనం ఇస్తాము. మీకు గట్స్ ఉంటే చేయండి. ఆంధ్ర రాష్ట్రంకన్నా తక్కువ రేటు వసూలు చేసే రాష్ట్రం ఏదైనా ఉందేమో చెప్పమని రాజశేఖర్ రెడ్డి గారిని చెప్పమని కోరుతున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, 1999 వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలోగాని, మొన్నటి స్థానిక ఎన్నికలలో గానీ మేము మోసపూరితమైన వాగ్దానాలు చేశామని చంద్ర మోహన్ రెడ్డి గారు మాట్లాడారు. చంద్ర మోహన్ రెడ్డి గారూ , వాగ్దానాలు చేసి నిలబెట్టుకోలేని చరిత్ర మీదే గానీ మాది కాదు. మిగిలిన రాష్ట్రాలలో మన కన్నా ఎక్కువ చార్జ్ చేస్తున్నారు అన్నారని చంద్రమోహన్ రెడ్డి ఇంతకు ముందు అన్నారు. ఏ రాష్ట్రానికి సంబంధించిన ప్రాధాన్యతలు, ఇబ్బందులు ఆ రాష్ట్రానికి ఉన్నాయి. చంద్ర మోహన్ రెడ్డి గారూ నేను ఒక విషయం అడుగుతాను మీరు సమాధానం చెప్పగలుగుతారా? మొత్తం భారత దేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న నలుగురు రైతులలో ముగ్గురు రైతులు ఆంధ్ర రాష్ట్రానికి చెందిన వారే అన్న నిజాన్ని మీరు ఒప్పుకుంటారా? ఇంత మంది రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నా ఆంధ్ర ప్రదేశ్‌లో రైతాంగానికి ఏ విధమైన ఇబ్బందులూ లేవనే మీరనుకుంటున్నారా? ఆంధ్ర రాష్ట్రంలో రైతులంతా ఏర్‌కండిషన్డ్ కార్లలో తిరుగుతున్నారు అనుకుంటున్నారా? లేకపోతే ఏర్‌కండిషన్డ్ రూమ్స్‌లో ఉంటున్నారనుకుంటున్నారా? ఇక్కడి రైతుల పరిస్థితులను అర్థం చేసుకోండి. ఆత్మహత్యలు చేసుకునే విధంగా ఉంటున్న వారి బాధలను అర్థం చేసుకోండి.

మ.12.50

రాష్ట్రానికి సంబంధించిన ఇన్ని రకాలైన ఇబ్బందులు రైతాంగానికి ఉన్నాయి కాబట్టే 1999లో జరిగిన ఎన్నికల ప్రణాళిలో మేము అందరం రికమెండ్ చేస్తే ఆల్ ఇండియా కాంగ్రేస్ పార్టీ ప్రత్యేకంగా కూర్చొని ఆలోచన చేసి ఈ రాష్ట్రానికి మటుకు ప్రత్యేకంగా ఉచితంగా కరెంటు ఇప్పించే కార్యక్రమం సోనియాగాంధీగారు గమనించి ఒప్పుకున్నారు. దానిని కాదని మీరు కాని ఇంకొకరు అనడానికి వీలులేదు. అస్సాంకు సంబంధించి సోనియాగాంధీగారి ప్రెస్ స్టేట్మెంట్ కానేకాదు అది. వార్తా పత్రికల వాళ్లు వారంత వారుగా రాసుకున్న కథనం అది. దానికి సంబంధించిన క్లారిఫికేషన్ మేము ఇవ్వలేదండీ, ఆల్ ఇండియా కాంగ్రేస్ కమిటీనే క్లారిఫికేషన్ ఇచ్చింది. క్లారిఫికేషన్ గురించి ముఖ్యమంత్రిగారితో మళ్లీ మరుసటి రోజున ప్రెస్ వాళ్లు అడగడం కూడా జరిగింది. ఇందులో ఏ మాత్రం తేడా లేదు. మళ్లీ నేను చెప్పుతున్నాను 1999 సంవత్సరంలో జరిగిన ఎన్నికల ప్రణాళిలో చెప్పడమే కాదు వచ్చే ఎన్నికల ప్రణాళికలో కూడా మేము ఉచితంగా కరెంటు ఇప్పించే ఏర్పాట్లు ఖచ్చితంగా జతపరుస్తాము అందులో ఏ మాత్రం తేడా వుండదు. ఆ క్రెడిట్ మాకు అధికారం వచ్చినప్పుడు కాంగ్రేస్పార్టీ ఇచ్చిందని చెప్పి చేసుకోవాలని మాకు కూడా లేదు. ఆ కార్యక్రమం మీరే చేయండి, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది దానికి సంబంధించిన క్రెడిట్ మీరే తీసుకోండి మాకు అభ్యంతరం లేదు. కాని రైతాంగానికి మటుకు ఉచితంగా కరెంటు ఇప్పించే ఏర్పాట్లుచేయండి, ముఖ్యమంత్రిగారికి మొన్న చెప్పాము, ఇవాళ కూడా అడుగుతున్నాము, ఆ కార్యక్రమం మీరేచేయండి. మేము అల్లా రైతులు పడే బాధలు మేము గమనిస్తున్నాము, చూడగల్గుతున్నాము, మీరు చూడడం లేదు. వాళ్ల ఆత్మహత్యలు చేసుకున్నా వాళ్ల బాధలు మీకు అర్థం కావడం లేదు. వాళ్లు ఆత్మహత్యలు చేసుకున్నారు అంటే మీ మంత్రులు పిచ్చిపట్టి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అంటున్నారు. పిచ్చిపట్టలేదు అండీ వల్లలేక, తినడానికి తిండిలేక ఇబ్బంది పడి బ్రతకలేక దేశంలో ప్రతి నలుగురు ఆత్మహత్యలు చేసుకున్న రైతుల్లో ముగ్గురుఆంధ్రప్రదేశ్కు సంబంధించిన వాళ్లే అని.................
(కాంగ్రేస్ సభ్యులు షేమ్, షేమ్ అని నినాదాలు చేశారు)
ఇంతకంటే చెప్పవలసిన పనిలేదు అండీ.

శ్రీ కె.విద్యాధరరావు:అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు గౌరవ సభలో మాట్లాడేటప్పుడు ఇతర సభ్యులు మాట్లాడే ధోరణి ఒక రకంగా ఉండాలి, ప్రతిపక్షనాయకులు ఒక రకమైన బాధ్యతతో మాట్లాడవలసిన అవసరం వుంది. ఇవాళ ఇక్కడ ఒక ఆరోపణ చేశారు. ఈనాడు దేశంలో చనిపోయిన రైతాంగంలో ప్రతి నలుగురిలో ముగ్గురు ఆంధ్రప్రదేశ్ వారేనని చెబుతున్నారు వాస్తవం కాదా అన్నారు. అనేక కారణాలు ఉన్నాయి. రైతు పరిస్థితి బాగుంది, ఎయిర్ కండిషన్ బస్సులో, ఎయిర్ కండిషన్లో నివశిస్తున్నారని ఈ ప్రభుత్వం ఎప్పుడు కూడా భావించలేదు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కీర్తిశేషులు ఎన్.టి.రామారావుగారు టైమ్లో ఈ నాడు చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో కూడా రైతులకు ఆర్థిక సహాయం చేయాలని రైతుల పరిస్థితి మెరుగుపర్చాలని ఆలోచనతోనే ఉన్నారు. 1986లో గోదావరికి వరదలు వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం 2 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే 24 కోట్ల రూపాయలు తరలించారని తెలుగుదేశం ప్రభుత్వం మీద కాంగ్రేస్ నాయకులు ఆరోపణ చేశారు, మా మిత్రులు శ్రీనివాస్గారు గుర్తు చేసుకోవలసిన అవసరం వుంది. ఈ నాడు రైతు పెట్టుబడి నిమత్తం ఎక్కువ వడ్డీకి తెచ్చి తీర్చలేని పరిస్థితులలో ఇబ్బంది పడుతున్న దృష్ట్యా కోపరేటివ్ రంగంలోని వడ్డీ రాయితీ20 శాతం నుంచి 40 శాతానికి పెంచిన ఘనత చంద్రబాబునాయుడుగారికే దక్కింది. వడ్డీ రాయితీలు ఇవ్వడంలో ఎన్.టి.రామారావుగారు ఇచ్చిన దానిని కాంగ్రేస్ వారు నిలిపివేస్తే తిరిగి ఈనాడు వడ్డీ రాయితీ ఇవ్వడమేకాకుండా ఇంటరెస్టు కూడా తగ్గించింది ఈ ప్రభుత్వమే. కోపరేటివ్ సెక్టారులో వన్టైమ్ సెటిల్మెంటు ఈ ప్రభుత్వమే చేసింది. ఇది కాకుండా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అని చెప్పి ధాన్యానికే కాకుండా రైతులు పండించిన మొక్కజొన్న, పొగాకు, ప్రత్తి, మిర్చి, అన్నిటి కూడా ఇంటర్వెన్షన్ స్కీమ్ ఇంటర్డ్యూస్ చేసింది ఈ ప్రభుత్వమే. సామూహికంగా తెగుళ్లు వస్తే పంటలు కాపాడటం కోసం కోట్లాది రూపాయలు జిల్లాలో ఖర్చు పెట్టి ఈ రైతులను ఆదుకొంది ఈ ప్రభుత్వమే. మా మిత్రులు వేణుగోపాలరెడ్డిగారు పదే, పదే లేస్తున్నారు. ఈ నాడు

ఇన్‌సూరెన్సు స్కీమ్ అయితే ఇతర సబ్సిడిలతో ఒకే సంవత్సరం అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటకు 70 కోట్ల రూపాయలు ఇచ్చిన మాట వాస్తవం కాదా? కాంగ్రెస్ పార్టీ వాళ్లు ముఖ్యంగా ఒకటి గుర్తుంచుకోవాలి నేను రాజశేఖరరెడ్డిగారిని అనడం లేదు. కాంగ్రెస్ పార్టీకి రెండు నాలుకల దోరణి పనికి రాదు. గౌహతిలో మీ పార్టీ అధ్యక్షురాలు మీ పార్టీ అధికారంలో ఉన్న 14మంది ముఖ్యమంత్రులను పిలిపించి ఇచ్చిన స్టేట్‌మెంటు ఏమిటి? ఉచితంగా కరెంటు ఇప్పించే ప్రసక్తిలేదు, పంజాబ్ గవర్నమెంటును విత్‌డ్రా చేసుకోవాలని చెప్పిన మాట వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను.

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

వీళ్లు గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే భూజాలు తడుముకుంటున్నారు. తప్పుదోవ పట్టించి రైతులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సమంజసం కాదు. పంజాబ్ ముఖ్యమంత్రిగారిని పేరు పెట్టి హెచ్చరించి ఉచితంగా విద్యుత్ ఇవ్వడానికి వీలులేదని చెప్పిన మాట వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను. ప్రధానమంత్రి, పవర్ సెక్టార్ గురించి మాట్లాడడానికి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను పిల్చినప్పుడు, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి దిగ్విజయసింగ్‌గారు విద్యుత్ సంస్కరణల అవసరం, ఉచితంగా విద్యుత్ ఇచ్చే అవకాశం లేదని,ఈ విషయం ముఖ్యమంత్రులతోనే కాదు ప్రతిపక్షనాయకులను, పార్టీ నాయకులను కూడా పిలిచి మాట్లాడాలని చెప్పి ఆయన ఒక తీర్మానం ప్రతిపాదించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున నేను హాజరైనాను. మాది జాతీయ పార్టీ కాంగ్రెస్ వారు చెబుతారు. అక్కడ సోనియా గాందీగారు, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి అలా చెప్పినా ఇక్కడ మాత్రం వీరు రెండు నాలుకల ధోరణి అవలంబిస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఉచితంగా విద్యుచ్ఛక్తి ఇస్తామని అన్నారు. అసలు అధికారంలోకి వస్తే కదా ఉచితంగా విద్యుచ్ఛక్తి ఇచ్చేది. ప్రజలకు మీకు అధికారం కట్టబెట్టినప్పుడు, అప్పుడైనా సరే రెండు నాలుకల ధోరణి కట్టబెట్టాలి చెప్పి మీ ద్వారా గౌరవ శాసన సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.1.00

(శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ డి. శ్రీనివాస్(నిజామాబాద్): అధ్యక్షా, మనం చర్చిస్తున్న ఇష్యూ ఎలక్ట్రిసిటీకి సంబంధించినది. నేనొక విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఏమి చర్చిస్తున్నామో, ఎక్కడకు పోతున్నామో గమనించవలసిన అవసరం ఉన్నది. విద్యాధరరావుగారు మాట్లాడుతూ నా పేరును ప్రస్తావించారు. వారు సంబంధం లేని ఇష్యూస్ అన్నీ మాట్లాడారు. గౌహతిలో ఏమి జరిగింది, సోనియాగాంధీగారు ఏమి అన్నారనే విషయాలను నేను సభ దృష్టికి తీసుకురాదలచాను. Ours is certainly a National Party. దాంట్లో ఎటువంటి అనుమానం ఉండవలసిన అవసరం లేదు. మేము 14 రాష్ట్రాల్లో ఏలుతున్నాము. ఒక్కొక్క రాష్ట్రంయొక్క నేచురల్ రిసోర్సెస్‌బట్టి మేము నిర్ణయాలు తీసుకుంటున్నాము. మా లీడర్‌గారు చాలా క్లియర్‌గా చెప్పారు. రాబోయే ఎలక్షన్స్‌లో కూడా మేము రైతులకు ఉచితంగా కరెంట్ ఇస్తామనే నినాదంతోనే వెళతామని చాలా క్లియర్‌గా చెప్పారు. మా పార్టీ దానికి వ్యతిరేకం అయితే మా పార్టీ మా మీద చర్య తీసుకుంటుంది. ఆయా రాష్ట్రాల నేచురల్ రిసోర్సెస్ బట్టి మేము నిర్ణయం తీసుకుంటున్నాము. మీరందరూ కాంగ్రెస్ పార్టీలోకి ఏమైనా చేరబోతున్నారా? లేదంటే మీరెందు మా పార్టీ స్పోక్స్‌పర్సన్స్ అవుతున్నారు? మా పాటికి మమ్మల్ని ఉండనీయండి. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే హక్కు మాకు ఉన్నది. ఉచిత కరెంట్ నినాదంతోనే మేము రాబోయే ఎన్నికల్లోకి వెళ్లబోతున్నాము. మీకెందుకు అంత సానుభూతి? Let us confine to the subject. పవర్ ఇష్యూ పైనే మాట్లాడండి. విద్యాధరరావుగారు ఇంత పెద్ద ఉపన్యాసం ఇచ్చారు. రైతులకు ఈనాడు ఏమి జరుగుతున్నది? రైతుల చేతులకు బేడీలు వేస్తున్నారు, కరెంట్ మీటర్ డబ్బాలు ఎత్తుకుపోతున్నారు. కరెంట్ ఇవ్వటంలేదు. కరెంట్ 9 గంటలు ఇవ్వటం వదిలేసి ఒక గంట కూడా ఇవ్వటంలేదనే విషయం టి.డి.ఎల్.పి.లో డిస్కషన్‌కు వచ్చిందని పేపర్లలో వచ్చింది. ఈ విధంగా రైతులను హెరాస్ చేస్తున్నారు. మీరు చేస్తున్న హెరాస్‌మెంట్‌ను, మీరు చేస్తున్న పనులను ఒక్కసారి అర్థంచేసుకోండి. Open your heart. రైతులందరూ చూస్తున్నారు. టి.డి.పి. ఎమ్.ఎల్.ఎ.లు హృదయాలమీద చేతులు వేసుకుని ఆలోచించుకోవాలి. Are

you not feeling what exactly is happening in the state?  వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని దయచేసి రైతులను ఎట్లా ఆదుకోవాలో ఆలోచించండి.  మాకు అవకాశం వస్తే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి తీరతామని చెబుతున్నాను.

శ్రీ డి. నాగేందర్:  సబ్జక్ట్ డీవియేట్‌కాను సర్, దయచేసి అవకాశం ఇవ్వండి సర్.

CHAIRMAN:  Please resume your seat. Don't land into a controversy.

శ్రీ ఇ. దయాకరరావు:  అధ్యక్షా,.................. (అంతరాయం )

శ్రీ కాగిత వెంకట్రావు(మల్లేశ్వరం):  అధ్యక్షా,................... (అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:  మీరు స్పీకర్‌గారిని భయపెట్టిస్తున్నారు.  మీకు ఇంగిత జ్ఞానం ఉండాలి.  మీరు విప్‌లుగా ఉన్నారు.  Try to behave yourself. విప్‌లుగా ఉండి ఆ రకంగా బిహేవ్ చేస్తే ఎట్లా?  ఈ సభను సక్రమంగా నడపటంలో పాలుపంచుకోవలసిన బాధ్యత వారిపైన ఉన్నది.  వారి అరుపులకు సౌండ్ పొల్యూషన్ వస్తున్నది.  ముఖ్యమంత్రిగారు వారిని కంట్రోల్ చేయాలి.

CHAIRMAN:  Don't raise any controversial issues.

శ్రీ డి. నాగేందర్:  ఇతర రాష్ట్రాలతో కంపేర్ చేస్తూ చంద్రమోహనరెడ్డిగారు మాట్లాడారు.  ఇతర రాష్ట్రాలకంటే ఆంధ్ర రాష్ట్రంలో తక్కువ ఛార్జీలు, తక్కువ టారిఫ్ ఉన్నదని చెప్పారు.  మీరు ఎంతసేపు కరెంట్ ఇస్తున్నారు?  రైతులు ఏరకంగా వ్యవసాయం చేసుకుంటారు?  ఇద్దరు మంత్రులు మాట్లాడారు.  వారేమి చెప్పారో మీరందరూ విన్నారు.  బాధ్యతగల మంత్రులు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

CHAIRMAN:  You are deviating from the subject.  You need not discuss the same issue as it has already  been discussed. You are only repeating the same issue.  I cannot give you so much of time.  Your Leader has alread spoken at length.  Your Deputy Leader has also spoke at length.

శ్రీ డి. నాగేందర్:  బాధ్యత కలిగిన ఇద్దరు మంత్రులు సభను తప్పుదోవ పట్టించటానికి ప్రయత్నం చేస్తున్నారు.  పవర్ మినిష్టర్‌గారు చెబితే  we will never interfere. చంద్రమోహనరెడ్డిగారు మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలకంటే అంధ్రరాష్ట్రంలో తక్కువ టారిఫ్ ఉందని అన్నారు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:  అధ్యక్షా, ............... (అంతరాయం)

CHAIRMAN: Butchaih Chowdarygaru by naming certain people, you are giving them scope for reciprocation.

శ్రీ  కాగిత  వెంకట్రావు:  అధ్యక్షా,.............. (అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:  అధ్యక్షా, ............... (అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:  అధ్యక్షా, వారు స్పీకర్‌గారినే కమాండ్ చేస్తున్నారు.  What is this?

CHAIRMAN: I have given you ample time. చాలా టైమ్ ఇచ్చాను. I have given you five minutes time. I am not going to give any more time. If you want a meaningful discussion you please participate in the discussion.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: వాస్తవాలు వినలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ పార్టీవారు ఉన్నారు. ఇది సరైనది కాదు. వాస్తవాలు వినటానికి సిద్ధంగా లేకపోవటంవల్లనే బ్యానర్స్ తీసుకువచ్చారు. వారి ఆలోచనా విధానం ఏమిటో ప్రజలకు తెలుస్తోంది.

CHAIRMAN: Don't raise the individual names.

శ్రీ డి. నాగేందర్: వారి ఒత్తిడికి మీరు లొంగితే ఎట్లా?

CHAIRMAN: Please resume your seat.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: చాలా దురదృష్టకరం. ఎన్నో సాంప్రదాయాలు పెట్టారు.

ఛైర్మన్: మీరు అనవసరంగా పేర్లు చదివి కాంప్లికేషన్స్ క్రియేట్ చేస్తున్నారు, don't try to deviate from the subject.

SRI G. BUTCHAIAH CHOWDHARY: I want to clarify specifically the names.

CHAIRMAN: Don't name the people.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: మీరు క్షమించాలి. ఒక జాతీయపార్టీకి దేశ వ్యాప్తంగా పాలసీ ఒకే రకంగా ఉంటుంది.

శ్రీ డి. నాగేందర్: ప్లీజ్ మైక్ ఇవ్వండి.

CHAIRMAN: I will give you opportunity, please take your seat.

మ.1.10

శ్రీ జి.బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, ఒక సభ్యుడిగా ప్రజా సమస్యలపై స్పందించి అమలు జరుగుతున్న విధానాల మీద, ప్రజా సమస్యల మీద క్లుప్తంగా మాట్లాడవలసిన అవసరముంది. ప్రజలు తప్పుదారి పట్టకుండా చూడడం కోసం వారికి వాస్తవ పరిస్థితులను తెలియజెప్పవలసిన అవసరం , బాధ్యత కూడా నాకు వుంది. ఈ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ఆ పార్టీల నాయకులు అనుసరిస్తున్న విధానాల గురించి చెప్పవలసిన బాధ్యత, హక్కు నాకుంది. అంతేకాదు ఈ భారతదేశంలోని రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను గురించి చెప్పడమే నా ఉద్దేశం కాని వ్యక్తిగతంగా పేర్లను ప్రస్తావించడం నా ఉద్దేశం ఎంత మాత్రం కాదు. ఎవరు ఏవిధంగా మాట్లాడుతున్నారో రేపు ప్రజలే నిర్ణయిస్తారు. ప్రకృతి సహకరించకపోతే ఏ ప్రభుత్వాలైనా ఏమి చేయగలుగుతాయి? ప్రకృతి సహకరించకపోతే గాలిలో దీపం పెట్టి భగవంతుడా నీదే భారం అని ఏ ప్రభుత్వమూ అనజాలదు. మన ప్రయత్నం ఎంత చేసినా ప్రకృతి సహకరించకపోతే ఏం చేయగలం? ఏ ప్రభుత్వమైనా ఏం చేస్తుంది? ఈ

ప్రభుత్వం కూడా రైతాంగానికి చేయవలసిందంతా చేసి వారిని ఆదుకోడానికి అన్ని విధాలా కృషి చేస్తున్నది. కనుకనే గత సంవత్సరం 160 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేసిన ఏకైక ప్రభుత్వం ఈ దేశంలో తెలుగుదేశం ప్రభుత్వమేనని అందరికీ తెలిసిందే. కాబట్టే రైతులు పంటలు కాపాడుకోగలిగారు. అందుకోసమే పొరుగు రాష్ట్రాల నుండి పవర్ కొనుక్కున్నాము. ఈస్టర్న్ గ్రిడ్ నుండి పవర్ తీసుకున్నాము. ఇంకా అవసరమైతే ఉత్తరాంచల్ నుండి, చత్తీస్‌గడ్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి పవర్ కొనుగోలు చేసుకున్నాము. మరిఈ రోజు ఆ రాష్ట్రాల పరిస్థితి ఏమటని అడుగుతున్నాను. తమిల్‌నాడు పరిస్థితి ఏమిటి? కర్నాటక పరిస్థితి ఏమిటి?

( అంతరాయం)

మీకెందుకండీ ఉలుకు? కేరళలో ఆంటోని గారు ముఖ్యమంత్రి. కర్నాటకలో ఎస్.ఎమ్.కృష్ణ గారు ముఖ్యమంత్రి. మధ్యప్రదేశ్‌లో దిగ్విజయ్ సింగ్ గారు ముఖ్యమంత్రి. మహారాష్ట్రలో కూడా వారి పార్టీకి చెందిన వారే ముఖ్యమంత్రిగా వున్నారు. ఆయా రాష్ట్రాలలో వారు తీసుకుంటున్న నిర్ణయాలు ఏమిటని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో రకరకాలుగా మాట్లాడే మీరు మీ పార్టీ అధికారంలో వున్న రాష్ట్రాలలోని ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాల గురించి ఆలోచించమని అడుగుతున్నాను. ఆ రాష్ట్రాలలోని మీ పార్టీ ముఖ్యమంత్రులు చెబుతున్నా మీ బుర్రలకెక్కడం లేదు. మీ ధ్యేయం అధికారంలోకి రావడం.అంతే. వద్దురు గాని. అయితే వచ్చే అవకాశం ఎటు తిరిగీ లేదు. ఎందుకంటే అమర్ సింగ్ ఎగ్జాంపుల్ చెప్పవచ్చు. కాని నేను దాని గురించి మాట్లాడదలచుకోలేదు. కర్నాటక లో పెరుగుతున్న విద్యుత్ కొరతను తట్టుకోడానికి అక్కడ రైతులకు రోజుకు పన్నెండు గంటల పాటు కోత అమలుచేసే విషయాన్ని, పొరుగు రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోలు చేసే అంశాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశీలిస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో ఆరు గంటల పాటు, పట్టణాల్లో నాలుగు గంటల పాటు అధికారికంగాను, మరో రెండు గంటల పాటు అనధికారికంగాను కోతను అమలు చేస్తున్నారు. ఈ విషయాలు 26.4.2002 నాటి హిందూ పేపర్లో వేశారు. ఈ రాష్ట్రంలో పవర్ సప్లై పెరిగిందని నేను చెప్పడం లేదు. కాని పరిస్థితులను ఎనలైజ్ చేయమని కోరుతున్నాను. థర్మల్ స్టేషన్లు సక్రమంగా ఓవర్‌హాల్ చేయకపోవడం వల్ల కాని హైడల్ సరిగా రాకపోవడం వల్ల, ఎన్టీపీసీ, సింహాద్రిని సరిగా సింక్రనైజ్ చేయలేకపోయినందువల్లనూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము. అయినప్పటికీ రైతులను ఆదుకోడానికి చర్యలు తీసుకోవడం వల్ల రెండు మూడు రోజుల్లోనే మార్పు వచ్చింది. అంటే గత వారం రోజుల నుండీ ఏమీ చేయలేదని కాదు. అనుకోకుండా ఒకటొకటి గ్రిడ్ ఫెయిల్యూర్ అవుతున్నాయి. పైగా కర్నాటక వాళ్లు ఓవర్‌లోడింగ్ తీసుకుపోవడం వల్ల షట్ డౌన్ అయ్యే పరిస్థితి వచ్చింది. ఇన్ని ఇబ్బందుల గురించి ప్రభుత్వం ఏం పట్టించుకోలేదని మాట్లాడడం సరియైనది కాదు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది. వీటన్నిటి మీద సకాలంలో స్పందించి తగు చర్యలు తీసుకోవడం వల్ల రెండు మూడు రోజుల్లోనే మార్పు వచ్చింది.ఇక మాటి మాటికి అప్పుల గురించి మాట్లాడుతున్నారు. ఏమి అభివృద్ధి చేశారని అడుగుతున్నారు. దేశంలో ఎవరు అప్పులు తేవడం లేదు? 1998-99 నుండి ఈ 2002-03 సంవత్సరం వరకు 5530 కోట్ల రూపాయలను కేవలం ట్రాన్స్మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కోసం మరియు రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కోసం ఖర్చు చేయడం జరిగింది. ఇది అభివృద్ధి కాదా? కడుతున్న సబ్ స్టేషన్స్, వేస్తున్న లైన్స్ ఇది అభివృద్ధి కాదా అని అడుగుతున్నాను. ఇది అభివృద్ధి కాదేమో చెప్పమనండి? దయచేసి అధికారం కోసం రకరకాలుగా మాట్లాడవద్దని కోరుతున్నాను. మొన్న ప్రతిపక్ష నాయకులు అమెరికా వెళ్లివచ్చారు. మిత్రులు మాతో పాటు సియోల్, చైనా తదితర దేశాలు తిరిగివచ్చారు. కమ్యూనిస్ట్ సిద్ధాంతాలు పాటించే చైనా ఏవిధంగా సంస్కరణల పథంలో పయనించి నిర్ణయాలు తీసుకుంది, ఎంత అభివృద్ధి చెందిందీ అందరికీ తెలుసు. వీటన్నిటినీ మరచిపోయి శుష్క వాగ్దానాలు చేసి శూన్య హస్తాలు చూపించడం ఎంతవరకు మంచిది? సంవత్సరానికి, ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రిని మార్చే సాంప్రదాయం వారికుంది కాబట్టి ఆ ముఖ్యమంత్రి చేసిన వాగ్దానం ఆ ముఖ్యమంత్రితోనే పోయిందని చెప్పి తప్పించుకోవచ్చన్న ఉద్దేశంతో ఆచరణ సాధ్యం కాని ఉచిత విద్యుత్తు అనే నినాదంతో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారు.అయినా ప్రజలు మిమ్మల్ని నమ్మలేదు. అందువల్లనే మీకు ఆ స్థానం చూపించారు. మాకు ఈ స్థానం చూపించారు. రేపు, ఎల్లుండీ జరిగేది ఇదేనని మీకు తెలియజేస్తున్నాను. రైతాంగం కోసం ఈ రోజున ప్రభుత్వం యూనిట్

విద్యుత్‌కు రెండు యాపాయలా ఇరవై ఐదు పైసలు ఖర్చు పెట్టి 31 పైసల సబ్సిడీని భరించి వారికి కేవలం రు.1.97 పైసలకు అందిస్తున్నది. గత సంవత్సరం ఈ సబ్సిడీ క్రింద ప్రభుత్వం రు.1933 కోట్లు భరించింది.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్? తమరొక సారి 304 నోటీసును పరిశీలించండి. నోటీసు ఇచ్చింది పవర్ లోడింగ్ షట్ డౌన్ గురించి, ముఖ్యంగా అగ్రికల్చర్‌కు సంబంధించి. చర్చ దానికే పరిమితమైతే బాగుంటుంది. ఇతర రాష్ట్రాలతో కంపేర్ చేసి చెబుతున్నారు. ఏవిధంగా సప్లై చేస్తారో చెప్పమనండి. అవన్నీ చెప్పడానికి మంత్రి గారున్నారు కదా. పోనీ సభ్యునికి ఆ విషయాలు తెలిస్తే చెప్పమనండి. అంతే కానిఅనవసరమైన వేరే విషయాలు ఎందుకు?

శ్రీ జి.బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, నా యొక్క ఆలోచన కూడా అదే. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ముఖ్యంగా ప్రజా సమస్యల మీద అందరూ సమష్టిగా పనిచేయవలసిన అవసరముంది. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అందరం కృషి చేయవలసిన అవసరముంది. మిత్రులు మైసూరా రెడ్డి గారు చెప్పినట్లు పార్టీ పాలసీలు ఏవైనప్పటికీ ప్రజా సమస్యల మీద మనం నిర్మాణాత్మకంగా ఆలోచించవలసిన అవసరముంది. రాజశేఖరరెడ్డి గారిని, వాళ్ల పార్టీ వారిని విమర్శించడం నా ఉద్దేశం కాదు.పరిస్థితులను గుమనించాలని మనవి చేస్తున్నాను. ఈ రోజు మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలున్నాయి. ఈనాడు ఏన్నడూ లేనివిధంగా జూలై నెలలో విపరీతమైన ఎండలు కాస్తున్నాయి. మా రాజమండ్రిలో 41 డిగ్రీల సెల్సియస్ నమోదయింది. ఇంత విపరీతమైన ఎండల వల్ల జలాశయాల్లో నీరు లేకుండా ఎండిపోయాయి. మానవ ప్రయత్నాలు ఎన్ని చేసినా ప్రకృతి సహకరించకపోతే ఏమి చేయగలం. గత సంవత్సరం ఇతర రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోలు చేశాము. కాని ఈ సంవత్సరం కొనుగోలు చేయడానికి మిగతా రాష్ట్రాల పరిస్థితి కూడా అంతంతమాత్రంగానే వుంది.కర్నాటక వాళ్లు ఓవర్‌లోడింగ్ చేయడం వల్ల తరచుగా షట్ డౌన్ అవుతున్నది. ఈ విషయాలను ఢిల్లీ లెవెల్‌లో పరిష్కరించుకోవలసివచ్చింది. ఒక మిత్రుడు అన్నారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌లో రివర్సిబుల్ పంపులను ఉపయోగించుకోవడం ద్వారాపవర్‌ను క్రియేట్ చేసుకొని పరిస్థితిని కొంతవరకుఅధిగమించడానికి ప్రయత్నాలు చేయవచ్చు కదా అన్నారు. మిత్రులు సురేష్ రెడ్డి గారికి డెడ్ స్టోరేజిలో పవర్ క్రియేట్ చేయలేమన్న విషయం తెలియనిది కాదని నేను అనుకోవడం లేదు. మనిషి ఆశాజీవి. మళ్లీ త్వరలోనే వర్షాలు వస్తాయని తద్వారా మనం ఎదుర్కొంటున్న పరిస్థితులను అధిగమిస్తామని మనం ఆశించడంలో తప్పు లేదు. అంతే కాని ఇల్లు తగలబడి ఏడుస్తుంటే పేలాలు ఏరుకున్న చందంగా వ్యవహరించవద్దని మిత్రులకు మనవి చేస్తున్నాను.

మ 1.20

150 మిలియన్ యూనిట్లు మన డిమాండ్డైతే, దాంట్లో 60వేల మిలియన్ యూనిట్లు వ్యవసాయ రంగానికి సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. గుజరాతు కూడా గతంలో 60వేల మిలియన్ యూనిట్ల దాకా సరఫరా చేసి ఈ మధ్య కాలంలో పూర్తిగా తగ్గించుకున్నారు. అన్ని రాష్ట్రాలు రీఫార్మ్స్‌కు వెళ్లి ధరలు పెంచి మీటర్లు పెడుతున్నారు. కర్ణాటకలో 10హెచ్‌పి కి కూడా మీటర్లు పెట్టే పరిస్థితికి వచ్చారు. అంత మాత్రాన రైతాంగానికి సహాయం చేయకూడదని కాదు. రైతులను ఆదుకోవలసిందే. ప్రతి దానికీ నోటి దాకా తెస్తాం, నోరు తెరవండి అనడం సరైనది కాదు. ఇళ్లు కడుతున్నాం, నెలకు రూ. 50 కడితే అప్పు తీరుతుంది. నీవు కట్టకుండా వుండు, అన్నీ ఉచితంగా వస్తాయని చెబితే ఎలా వుంటుందో అన్ని విషయాలు కూడా అదే విధంగా వుంటాయి. కొంతవరకు రెగ్యులరైజ్ చేసుకోవలసిన అవసరం వుంది. ఇంతకుముందు మిత్రులు చెప్పారు. తీవ్రమైన కరువు వుంది, కరెంటు కోత వుంది, బావులు ఎండిపోతున్నపుడు వరి వేస్తే ఏమవుతుందో తెలియంది కాదు. అందుకుని పంటల మార్పిడి అవసరం . ఏపంట వేస్తే చేతికి వస్తుందో ఆలోచించకుండా, మీకేమీ ఫరవాలేదు, వరి వేయండి, పంట ఎండిపోతే ప్రభుత్వాన్ని తిట్టవచ్చనే విధానం సరైనది కాదు. మనమంతా బాధ్యతగా వ్యవహరించి రైతాంగానికి సరైన సూచనలు ఇవ్వాలి. అదను తప్పిపోతే రైతులను ఏవిధంగా ఆదుకోవాలో ఆలోచించి వారిని కాపాడడానికి మనం ప్రయత్నం చేయాలి. ప్రత్యామ్నాయ పంటలు ఏమి వేయాలో రైతాంగానికి మనం సూచించాల్సిన అవసరం వుందని మనవి చేస్తూ, ముఖ్యమంత్రిగారికి కూడా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. టైము షెడ్యూల్ మెయిన్‌టెయిన్ చేసే దగ్గర కొన్ని లోటుపాట్లున్నాయి.

పైస్థాయిలో అధికారులు ఇచ్చే సూచనలు పాటించడంలో క్రింది స్థాయిలో కొన్ని లోపాలు జరుగుతున్నాయి. దీనివల్ల కరెంటు ఎప్పుడు డిస్టార్బ్ తెలియని పరిస్థితి వుంది. టైము షెడ్యూలు స్పెసిఫిక్‌గా మెయిన్‌టెయిన్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. చాలా కాలం బాగా చేశారు, కాని ఈ మధ్య కాలంలో కొంత డిస్టర్బెన్స్ వచ్చింది. దాన్ని రెగ్యులరైజ్ చేసి స్థిరీకరణ చేయాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, ఈరాష్ట్రంలో వున్న తెలుగుదేశం పార్టీకి చెందిన చంద్రమోహన్‌రెడ్డి, విద్యాధర్‌రావుగారలు మాట్లాడే మాటలు చూస్తుంటే నిజంగా దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వుంది. సమాధానం చెప్పవలసిన పవర్ మినిష్టర్‌గారు సభలో వున్నప్పటికీ ఆయన వితవుట్ పవర్‌గా కనిపిస్తోంది. బుచ్చయ్య చౌదరి గారు ఏమన్నారంటే ఇతర రాష్ట్రాల నుంచి మనం పవర్ పర్చేజ్ చేస్తున్నామన్నారు. దీన్ని చాలా దురదృష్టకరంగా నేను భావిస్తున్నాను. మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు పవర్ సప్లై చేసిన సందర్భాలున్నాయి. ఆ రోజులు గుర్తు చేసుకోండి. మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాలకు ఎన్నోసార్లు పవర్ ఇచ్చాం . తమిళనాడు పరిస్థితి గురించి వారు చెప్పారు, అక్కడ ఏ పరిస్థితి వుందో చెప్పండి. విద్యాధర్‌రావుగారు మాట్లాడుతూ, గౌహతిలో సోనియాగాంధీ ఎజెండా.................

(అంతరాయం)

Our stand is very clear. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ స్టాండ్ చాలా కేటగారికల్‌గా ఒక్కసారి కాదు వంద సార్లు చెప్పాం . We belong to Andhra Pradesh. ఉచితంగా కరెంటు ఇస్తామని చెప్పడానికి కారణం ...........

( అంతరాయం)

ప్రజాస్వామ్యంలో ఎన్నుకోబడ్డ వారిని కాదని మాకు అధికారం ఇవ్వమని మేము ఏనాడూ అడగలేదు చంద్రమోహన్‌రెడ్డిగారూ. రోశయ్యగారు ఏమి చెప్పారంటే, ఎ.పి. ట్రాన్స్‌కో ను మాకు ఆరు మాసాల పాటు అప్పజెప్పండి, దాన్ని లాభాలలోకి తీసుకొస్తామన్నారు. కాని.....

(అంతరాయం)

సార్, నాకు మీరు మైకు ఇచ్చారు. మేము చెప్పేదాంట్లో ఏదైనా కంట్రాడిక్షన్ వుంటే అవకాశం ఇస్తే రెక్టిఫై చేసుకుంటాం . రెండు నాల్కల ధోరణి మాది కాదు, బుచ్చయ్య చౌదరి గారిది. పాపం ముఖ్యమంత్రిగారిని ఎన్నో మాటలు అన్నారు. ముఖ్యమంత్రిగారు రాష్ట్ర మంతటా తిరిగి మంచి పనులు చేస్తుంటే, అందరూ మంచిగా చేస్తున్నారంటుంటే, ఇదే బుచ్చయ్య చౌదరిగారు ఆయనను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారు. అయ్యా, నేను పేపర్ కటింగ్స్ కూడా ఇస్తాను. ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారన్నారు. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్‌లో ఎన్నో కోట్ల కుంభకోణం చేశారని ముఖ్యమంత్రిగారిని ఇదే బుచ్చయ్య చౌదరి అన్నారు. ఆవిధంగా తిట్టి మళ్లీ ఈరోజు ఈ విధంగా మాట్లాడితే నిజంగా దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. మాది రెండు నాల్కల ధోరణి అన్నారు కాబట్టి ఇవన్నీ చెబుతున్నాను. It is not a practicable proposition. వ్యక్తిగతంగా ఎవ్వరినీ విమర్శించడం కాదు. ఈరాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి రెండు మాటలు చెబుతాను.

(అంతరాయం)

సభను ఆర్డరులో పెట్టండి సార్. విప్‌లు, ఎంఎల్‌ఏలు లేచి మాట్లాడుతున్నారు. క్రమశిక్షణ నేర్చుకోండి. ఇదేనా డిసిప్లిన్ అంటే? టిడిఎల్‌పిలో ఇదేనా మీరు నేర్చుకుంటున్నది? సభలో వ్యవహరించే పద్ధతి ఇదేనా?

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, ఐ యామ్ ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్. నేను వ్యక్తిగత విమర్శలకు వెళ్లలేదు. నేను దోపిడీదారున్ని కాదు. నాగేందర్ గారు హైదరాబాదులో ఎలా వుంటారో నాకు తెలియదు గాని, నాకంటూ ఒక సిద్ధాంతం వుంది.

ఒక సిద్ధాంతం ప్రకారం పని చేసే వాణ్ణి. విభేదించినపుడు ముఖ్యమంత్రిగారితో చెప్పాను, ఆరోజు చెప్పాను, ఈరోజు కూడా చెబుతున్నాను. ఆయన విధానం నచ్చింది కాబట్టి చంద్రబాబు గారికి సపోర్టు చేశాం . మీరు తల క్రిందులు చేసినా ఆయన చేసిన కృషిలో మీరు ఒకటోవంతు కూడా చేయలేరు. ఆరు నెలలు అధికారం ఇస్తే ట్రాన్స్కో బాగు చేస్తామని రోశయ్యగారు అన్నారు. **★★ఆవిధంగా ఎలా మాట్లాడుతున్నారు? ఆయనగారు ★★ ఈ శాసనసభలోకి విద్యుచ్ఛక్తి మంత్రిగా. అటువంటి పెద్దమనిషి అధికారం ఇవ్వమని ఏవిధంగా అడుగుతారు? చెప్పండి. ★★మాట్లాడుతున్నారు కాంగ్రెస్ వాళ్లు. ఈ శాసనసభలోకి ఉరితాడును తెచ్చిన ఘనత వుంది మీకు.

శ్రీ డి. నాగేందర్ః ఇదేనా సార్ మాట్లాడవలసిన తీరు? ★★ తెచ్చుకోవలసింది మీరు, మేము కాదు.★★తల వంచుకోవలసింది మీరు. రాష్ట్రంలో రైతులు అన్నమో రామచంద్రా అనే పరిస్థితికి రావడానికి కారణం మీరు. సార్, బుచ్చయ్య చౌదరిగారు ఏమి మాట్లాడుతారో తెలియదు గాని దాన్ని వారికే వదలేస్తున్నాను. ఎందుకంటే వారిది రెండు నాల్కల ధోరణి అని ముందే చెప్పాను కదా సార్. వారు ఏమంటున్నారో మాకు సంబంధం లేదు. ఆంధ్రప్రదేశ్కు సంబంధించినంత వరకు మా కాంగ్రెస్ పార్టీ తరపున మా సిఎల్పి నాయకులు గాని, పిసిసి అధ్యక్షులు గాని సోనియాగాంధీ గారిని కలిసినపుడు చాలా స్పెసిఫిక్గా చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ మూలంగా రైతులకు అన్నమో రామచంద్రా అనే పరిస్థితి వచ్చిందని ఆమె దృష్టికి తీసుకెళ్లాం . ఆంధ్రప్రదేశ్ రైతులకు ఉచిత విద్యుత్ను ఇస్తామని చెప్పి చాలా కేటగారికల్గా రాబోయే మన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచవలసిన అవసరం వుందని చెప్పడం జరిగింది.

(అంతరాయం)

నన్ను చెప్పనీయండి సార్. మాస్టాండ్ మేము చెప్పాం, ఆంధ్రరాష్ట్రానికి సంబంధించి ఇప్పుడు కూడా అదే స్టాండుతో వున్నాం . రాష్ట్ర రైతుల గురించి ఆలోచించవలసిన బాధ్యత మీపైన పెట్టుకుని, మేము ఏదైనా మాట్లాడితే వెంటనే విప్లు లేవడం, ఎంఎల్ఏలు లేచి మాట్లాడడం దురదృష్టకరం . విప్లు ఆలోచించాలి. ఈ సభను సవ్యంగా నడిపించుకోవలసిన బాధ్యత మీపైన వుంది. మీరే ఇన్డిసిప్లిన్గా బిహేవ్ చేస్తున్నారు.

(అంతరాయం)

CHAIRMAN: Objectionable words used by Sri Butchaiah Choudhary are expunged.

శ్రీ ఎస్. చంద్రమోహన్రెడ్డిః అధ్యక్షా, నాకు ఆశ్చర్యంగా వుంది.

మ . 1.30

(Interruptions)

CHAIRMAN: What you are doing is not correct Please resume your seat.

శ్రీ ఎస్.చంద్ర మోహన్ రెడ్డిః అధ్యక్షా, నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇది జాతీయ పార్టీనా? లేక రాజశేఖర్ రెడ్డిగారి కాంగ్రెసా? నాగేందర్గారి కాంగ్రెసా? నాకు అర్థం కావడం లేదు. మేము పదే పదే చెబుతున్నాము. వారు ఫ్రీ పవర్ ఇస్తామన్నారు. రైతులను

** Expunged as ordered by the Chair.

మోసం చేశారు. రెండవ సారి మోసం చేశారు. ఆల్ ఇండియాపార్టీ కాంగ్రెసు అధ్యక్షురాలు సోనియా గాంధీగారు క్లియర్‌గా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయినా మరల ఎలక్షన్సుకు పోతామంటున్నారు. ఒకసారి సోనియాగాంధీగారు ఏమి చెప్పారంటే All 14 Congress ruled States undo what they have done to supply free power. He refused to admit the Congress for the responsibility for the drive of States resources. Sonia said that "We do not precisely tell the people that they would not get free power when Congress comes to power." Sonia described that such measures as populist. She said that people should be told about the negative effect of such steps on economy. Punjab Chief Minister should come out with plans to formulate a policy to supply free power to farmers. ఇంతకంటే ఇంకా ఏమి కావాలి? సోనియాగాంధీగారు ఇచ్చిన డైరెక్ట్ స్టేట్‌మెంట్. ఇప్పటికీ సోనియాగాంధీగారు దానిని కండెమ్ చేయలేదు. నేను ఇంకొకటి చెబుతున్నాను. ఒక ఎగ్జాంపుల్ దక్కన్ క్రానికల్‌లోనిది. ఇది వారిదే అందరికీ తెలుసు. శంకర్ గురుస్వామిగారి ఆర్టికల్ వస్తే దానిలోని రెండు పాయింట్సు చదివి వినిపిస్తాను. The truth being that the days of giving populist schemes are over. No State - not even economically sound can favour such schemes. Can Punjab afford to provide expensive electricity every year. It is a pity that the Congress leaders in Andhra Pradesh cannot read the writing on the wall and persist with a false promise of free power to the farmers. Either they are economically illiterate or politically short-sighted. The Congress national leadership has minced no words in reiterating that it is opposed to this manner of populism. But, its Andhra Pradesh unit seems still mild in populist politics. The Congress in Andhra Pradesh will serve itself and the people of the State better if they address to these issues rather than indulging in dis-credited populism. అదేవిధంగా లాస్ట్‌లో ఒక పార్ట్ చదివి వినిపిస్తాను. Sonia Gandhi has come out squarely against populist politics. But, here party men either do not understand or do not agree. Like in Andhra Pradesh in Haryana the PCC has been encouraging the Kisan union now agitating for free power. Then, the debate on how to come to power at any cost - good governance be banned. People will ban..ఇది క్లియర్‌గా గురుస్వామిగారు ఇచ్చింది. పంజాబ్‌లో ఎన్‌డిడివి కామ్‌లో వచ్చింది. ఒకసారి చదివి వినిపిస్తాను. Free power to farmers is an accepted part of the Congress Election Manifesto. The Congress President Sonia Gandhi statement in Gauhathi that unsustainable subsidies like free power must be stopped has resulted in Punjab Pradesh Congress reconsidering its promise of providing free power. Providing free power has taken its toll on the State Electricity Board which by the end of this year will have accumulated losses to Rs.2,000 crores..రాజస్థాన్‌లో పరిస్థితులు ఒకసారి ఆలోచించండి. The Rajasthan Government deserves to be complimented for its boldness in curbing the electricity supply.

SRI K.R. SURESH REDDY: This is purely an internal matter of the Congress Party. ఈ ఇష్యూలో ఇక్కడ పరిస్థితి చూస్తూ ఉంటే గతంలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. 33శాతం కాంగ్రెసు రక్తం ఉందన్నారు. వీళ్లందరిని చూస్తే తొంబై శాతం కాంగ్రెసు రక్తం ఉన్నట్టు కనిపిస్తుంది. It is purely internal matter of Congress. He has been referring to Sankar Guruswamy. Mr. Guruswamy nd Congress have no connection. Mr. Guruswamy was financial adviser to your Finance Minister in your United Front Government. In what way we are connected with him? He has referred to some articles. సోనియా గాంధీగారు ఆంధ్ర రాష్ట్రం వచ్చినప్పుడు Even in the 1999 election campaign Sonia Gandhi went on record in Karimnagar. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంలో కొన్ని ప్రత్యేకమైన ఇబ్బందులున్నాయి. ఈ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వస్తే వి విల్ గివ్ ఎ స్పెషల్ ప్యాకేజ్ అని అన్నారు. అండ్ టుడే పద్నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ పరిపాలన చేస్తుంది. ఆ రాష్ట్రాలలో ఎక్కడా ఆత్మహత్యలు జరగడం లేదు. It is only an incentive. It is only to mitigate the suffering of the people. అనే ఉద్దేశ్యంతో మా నాయకుడు Sri Y.S. Rajasekhara Reddy has said and the AICC has accepted it and definitely in 2004 we will implement it.

(అంతరాయం)

శ్రీ కె.సుబ్బారాయుడుః అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైన 304. గౌరవ సభ్యులందరూ వారి అభిప్రాయాలు చెప్పడం జరిగింది. ప్రభుత్వం తరపున మేము చేసే కార్యక్రమాలు ఈ సభ ద్వారా మీకందరికీ ఆంధ్రరాష్ట్రం అంతటికీ తెలియాలని ప్రయత్నం చేస్తున్నాము. ఈ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని, ఈనాడు

రైతాంగంలో పల్లె ప్రాంతాలలో ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గౌరవ సభ్యులందరూ ప్రభుత్వానికి సహకరించాలని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈనాడు రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, దేశం అభివృద్ధి చెందాలన్నా పవర్ సెక్టార్ బాగుంటేనే అభివృద్ధి చెందుతుంది. పవర్ సెక్టార్‌లో రిఫార్మ్స్ వచ్చి ఆ ఫలితాలు ప్రజానీకానికి అందితేనే ఈ రాష్ట్రం కాని, దేశం కాని ప్రగతి పథంలో ముందుకు వెళుతుందన్న విషయాన్ని మనందరం ఒకసారి గుర్తు చేసుకోవాలి. ఆ విధంగా ఈనాడు 304 మీద కాంగ్రెసు నుండి సురేష్ రెడ్డిగారు, బిజెపి నుండి ధర్మారావుగారు, సిపిఐఎమ్ నుండి నోముల నర్సింహయ్యగారు, టిఆర్ఎస్ నుండి చంద్రశేఖర్‌గారు టిడిపి నుండి బుచ్చయ్య చౌదరిగారు, వారి భావాలు వెల్లడించారు. ఈనాడు ప్రభుత్వపరంగా ఈ సెక్టారులో ఏ విధంగా ముందుకు వెళుతున్నాము, ఈనాడు మనకున్న కన్స్యూమర్స్అందరికీ పవర్ సప్లై చేసే విధానంలో మౌలిక మార్పులు తెచ్చి ఈనాడు ముందుకు వెళుతున్న విషయాన్ని మీ ద్వారా గౌరవసభ్యులందరికీ తెలియ చేస్తున్నాను. 1994-95 సంవత్సరం నాటికి చంద్రబాబు నాయుడుగారు అధికారంలోకి వచ్చే నాటికి, ఇప్పటికి ఉన్న డిమాండ్ వ్యత్యాసాలు చెబుతాను ఓపికగా వినండి. ఆనాడు 6,111 మెగావాట్స్ జనరేషన్ సామర్థ్యం ఉంటే ఈనాడు 9,216 మెగావాట్స్ జనరేషన్ సామర్థ్యాన్ని పెంచిన విషయాన్ని గౌరవ సభ్యులందరూ తెలుసుకోవాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ రోజు ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నాననే విషయం కాదు కాని దేశంలో ఏ రాష్ట్రంలో ఎవరు పవర్ జనరేషన్ చేయాలన్నా పరిస్థితులు ఈ రోజు ఇలా ఉన్నాయని తెలుసుకోవాలి. ఆనాడు ఉన్న దాని కంటే ఈ రోజు రమారమి యాభై శాతం పవర్ అదనంగా నాలుగైదు సంవత్సరాల కాలంలో జనరేషన్ చేశామని మీరందరూ ఆలోచన చేయాలని కోరుతున్నాను.

మ.1.40

అధ్యక్షా, ఈరోజున మీరు కనీసం పవర్ సెక్టారు గురించి అయినా రాజకీయంగా ఆలోచించకుండా, ఈనాడు మన ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానంలో కనీసం 10 శాతమైనా మీరు ముందుకు నడిచినా ఈనాడు ఈ హీన పరిస్థితి వుండేది కాదని మనందరం తెలుసుకోవాలి. ఒక ఉదాహరణ మీకు తెలియజేస్తున్నాను. ఈనాడు మనం చూస్తున్నాం . 1983 వరకు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీ తన 35 సంవత్సరాల పరిపాలనా కాలంలో 2515 మెగావాట్ల మేరకే పవర్ జనరేట్ చేస్తే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత స్వల్ప వ్యవధిలో రమారమి 6200 మెగావాట్లు జనరేట్ చేసిన విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను......

డా. ఎం .వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. మరొకమారు మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మేము ఇచ్చిన నోటీసు ఎరాటిక్ పవర్ సప్లయ్ ఇన్ ది స్టేట్ పర్టిక్యులరీ టు ది ఫార్మింగ్ సెక్టార్. కాని బాధ్యత గల మంత్రిగారు విద్యుచ్ఛక్తి పాలసీ గురించి చెప్పడం మొదలుపెడితే మేము క్లారిఫికేషన్ అడగాలంటే మళ్లీ రెండు గంటలు పడుతుంది. అందువల్ల ఆయనతో ఈ సంవత్సరానికి సంబంధించి ఎరాటిక్ పవర్ సప్లయి గురించి సమాధానం చెప్పిస్తే మేమేదో క్లారిఫికేషన్స్ అడుగుతాం, అది బాగుంటుంది అని మీ దృష్టికి తెస్తున్నాను.

చైర్మన్ : మినిస్టర్‌గారూ, ఇది erratic power supply in the State particularly to the farming sector గురించి. Please confine to the subject. Do not go to the history.

శ్రీ కె. సుబ్బారాయుడు :- ప్రొవోక్ చేసే విధానం లో కాకుండా ఉన్నటువంటి పరిస్థితిని మీ అందరికీ తెలియపరచాలన్న ఉద్దేశంతో చెపుతున్నాను. రైతాంగం గురించి మాట్లాడితే 1983 వ సంవత్సరం నాటికి ఈ రాష్ట్రంలో వున్న ఎగ్రికల్చరల్ కనక్షన్స్ కేవలం 5 లక్షలు మాత్రమే అన్న విషయాన్ని మీరు తెలుసుకోవాలి. 35 సంవత్సరాల కాలంలో 5 లక్షల ఎగ్రికల్చరల్ కనక్షన్స్ మాత్రమే వుంటే ఈనాడు 22 లక్షల ఎగ్రికల్చరల్ కనక్షన్స్‌ను రైతాంగానికి ఇచ్చిన ఘనత మాకు దక్కిన

విషయాన్ని మీరందరూ గమనించాలి. రైతుల గురించి ఆలోచించి మా ప్రభుత్వం ముందుకు వెళ్లడర మూలంగానే స్వల్ప కాల వ్యవధిలోనే ఈవిధంగా కనక్షన్స్ ఇవ్వగలిగామని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అదే విధంగా ఈరోజున రైతాంగానికి వున్న లో-ఓల్టేజ్ పరిస్థితి గురించి మాకు పూర్తిగా అవగాహన వుంది. ఈ విషయంలో మేము కూడా వెనక్కిపోవడం లేదు. అయితే మీరందరూ ఆలోచించాలి. ఈ 5 సంవత్సరాల కాలంలోనే లక్షకు పైగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేసిన విషయాన్ని కూడా మీరందరూ గమనించాలని కోరుతున్నాను. అదేవిధంగా సప్లయ్‌లో క్వాలిటీ పెంచడం గురించి, సప్లయిని మెరుగుపరచడం గురించి ఈరోజు ఉదయం ఒక ప్రశ్న వేసారు. సబ్-స్టేషన్స్ గురించి అడిగారు. మీరు ఇంత కాలంగా ఒక్క 400 కె.వి. సబ్-స్టేషన్‌ను కూడా నిర్మించని విషయాన్ని మీ అందరికీ తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి షేమ్, షేమ్)

ఈనాడు వున్నటువంటి సిస్టంను ఇంప్రూవ్ చేయడానికి , వున్నటువంటి టెక్నాలజీని డెవలప్ చేయడానికి రైతాంగానికి ఎఫెక్టివ్‌గా పవర్ సప్లయి చేయడానికి 400 కె.వి. ల సబ్-స్టేషన్స్‌నుగాని, 220 కె.వి. ల సబ్-స్టేషన్స్‌నుగాని, 132 కె.వి. ల సబ్-స్టేషన్స్‌నుగాని , 33/11 కె.వి. ల సబ్-స్టేషన్స్‌నుగాని ఏవిధంగా నిర్మాణం చేసామో ఒకసారి గ్రామాలలోకి వెళ్లి చూస్తే అర్థమౌతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. నేను చెప్పేది ఒక్కటే, మన ముఖ్యమంత్రిగారు రైతు కుటుంబంనుంచి వచ్చారు, ఆయన నాగలి పట్టి భూమిని దున్నిన వ్యక్తి అని ఈనాడు గర్వంగా చెప్పుకొంటున్నాం . ఆవిధమైన వ్యక్తి రాష్ట్రాన్ని పరిపాలించడం మూలంగానే రైతాంగానికి అన్ని రకాలుగా సహకరించగలుగుతున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.అదేవిధంగా పవర్ సెక్టారులో తలసరి ఉత్పత్తి 1994 నాటికి 364 మెగావాట్లు వుంటే
ఈనాడు అది 540 మెగావాట్లకు పెరిగింది. ఈ సందర్భంగా ఇవన్నీ మీరు గమనించాలి. అట్లాగే ఈనాడు మెయిన్‌గా వున్నటువంటి ప్రాజెక్టులద్వారా అదనంగా పవర్ జనరేట్ చేసుకొనేవిధంగా , ఈనాడు వున్న ఇబ్బందులను అధిగమించేవిధంగా , భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా జనతా ప్రాజెక్టులన్నింటితో కూడా పి.ఎల్.ఎఫ్. ను ఏవిధంగా పెంచామో అది కూడా మీరందరూ ఆలోచన చేయాలి. ఈనాడు పి.ఎల్.ఎఫ్. నేషనల్ ఏవరేజ్ 67 శాతం అవుతే మన జనతా ప్రాజెక్టులన్నీ కలిపి 86 శాతం వుంది. ఇండివిడ్యువల్ ప్రాజెక్ట్సు చూసినప్పుడు 90, 94 శాతం వరకు కూడా పవర్ జనరేట్ చేసుకొన్న విషయాన్ని కూడా గౌరవ సభ్యులందరూ గమనించాలని కోరుతున్నాను. ధాన్యం లాగానో, పంచదారాలాగానో, ఆయిల్ లాగానో కరెంటు కావాలనుకొన్నప్పుడు వేరే చోటినుంచి తెచ్చుకొనే అవకాశం లేదు కాబట్టి ఈనాడు మనకు వున్న సోర్సెస్ అన్నింటినీ మొబలైజ్ చేసుకొని అదనంగా పవర్ జనరేట్ చేసిన విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అంతేకాకుండా 1994 నాటికి మనం పర్ డే సప్లయిచేసే పవర్ కేవలం 80 మిలియన్ యూనిట్స్ వుంటే మొన్న సెకండ్ క్రాప్‌ను కాపాడడం కోసం, రైతాంగాన్ని ఆదుకోవడం కోసం 164 మిలియన్ యూనిట్ల విద్యుచ్ఛక్తిని సరఫరా చేసిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఈనాడు మీరందరూ ఆలోచించాలి, మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తిపై ఆధారపడి గొట్టపు బావుల ద్వారా రైతాంగం 75 లక్షల ఎకరాలలో సేద్యం చేయడం జరుగుతోంది. ఖరీఫ్‌లో 75 లక్షల ఎకరాలలో, రబీలో 31 లక్షల ఎకరాలలో విద్యుచ్ఛక్తి ద్వారానే పంటలను పండిస్తున్న విషయాన్ని కూడా మీరు గమనించాలి. 2001-2002 వ సంవత్సరంలో మనం 167 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను పండిస్తే అందులో 121 లక్షల టన్నులు కేవలం గొట్టపు బావుల మీద ఆధారపడ్డ రైతాంగం పండించిన విషయాన్ని కూడా మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అంటే గత సంవత్సరం ఉత్పత్తి చేసిన ఆహార ధాన్యాలలో 73 శాతం ఈ ప్రభుత్వం ఎఫెక్టివ్‌గా పవర్ సప్లయి చేయడం మూలంగానే సాధ్యమైందని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యులనుంచి నో, నో )

అదేవిధంగా ఈనాడు మనం ప్రధానంగా పెట్టుబడుల విషయం చూసినట్లయితే 1997 వరకు సంవత్సరానికి కేవలం 300 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిన విషయాన్ని మీరు గమనించాలి. అయితే ఈనాడు వచ్చిన రిఫామ్స్ మూలంగా , వచ్చిన మార్పుల మూలంగా సంవత్సరానికి రమారమి 1100 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న విషయాన్ని గౌరవ సభ్యులు తెలుసుకోవాలి మీద్వారా మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా రైతాంగం విషయంలో అన్ని రకాలుగా పూర్తిగా సహకరించాలిల రైతులకు న్యాయం చేయాలని ఈ ప్రభుత్వం ముందుకు వెడుతోందని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తూ వ్యవసాయ రంగంలో వున్నటువంటి విషయాలను మీకు తెలియపరచడం జరిగింది. ఈనాడు మనం అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితులలో సింహాద్రి ద్వారా 500 మెగావాట్లు, కె.టి.పి.ఎస్. లోని రెండు యూనిట్లు – ఒకటి 250 మెగావాట్లు, మరొకటి 110 మెగావాట్ల యూనిట్ పనిచేయని సమయంలోగాని, అదేవిధంగా 750 మెగావాట్ల సామర్థ్యం వున్న శ్రీశైలంలో ఒక్క యూనిట్ కూడా జనరేట్ కాకపోయినా 125 మెగావాట్ల పవర్‌ను మనం సప్లయిచేసిన విషయాన్ని కూడా గౌరవ సభ్యులు ఆలోచించవలసిందిగా తమ ద్వారా మనవిచేస్తున్నాను.
మ. 1.50

ఈ విషయాలన్నిటిని ఆలోచించాలి . ఏదో రైతులకు చేస్తునానమని గొప్పలు చెప్పడం లేదు . ప్రభుత్వ పరంగా ఎంతవరకు సహకరించగలుగుతాము, ఆంతవరకు న్యాయం చేయగలుగుతాము, అనే ఆలోచనతో చంద్రబాబునాయుడుగారు ముందుకు వచిచన విషయాన్ని తెలియచేస్తున్నాను . ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో 165 మిలియన్ యూనిట్లు సప్లయి చేస్తే, చత్తిస్‌గడ్ రాష్ట్రంలో కేవలం 29 మిలియన్ యూనిట్లు మాత్రమే సప్లయి చేస్తున్నారు . బీహార్‌లో 30 మిలియన్ యూనిట్లు, కేరళలో 35 మిలియన్ యూనిట్లు, ఒరిస్సాలో 35 మిలియన్ యూనిట్లు సప్లయి చేస్తున్నారు . వెస్టుబెంగాల్‌లో కేవలం 60 మిలియన్ యూనిట్లు సప్లయి చేస్తున్నారు . ప్రక్కన వున్న కర్ణాటకలో 75 మిల్లియన్ యూనిట్లు సప్లయి చేస్తున్నారు . పట్టణాలలో పవర్‌ను అందించలేకపోతున్నారు . బెంగుళూరు సిటి అందకారంలో వుండె పరిస్థితి తెలుసుకుంటె బాగా వుంటుంది . మేము అన్ని రకాలుగా ముందుకు వెళ్తున్న విషయాన్ని మనవి చేస్తున్నాను . లాస్టు ఇయర్ చూసినట్లయితే, ఈ సంవత్సరం జూలైలో ఇంచుమించు 116 మిల్లియన్ యూనిట్లు డిమాండు వుంటె, 130 నుంచి 145 మిలియన్ యూనిట్లు ఇచ్చిన విషయాన్ని గౌరవసభ్యులందరూ తెలుసుకొవాలని మనవి చేస్తున్నాను . మెగావాట్లకు సంబంధించి ఎగ్రికల్చరు విషయాన్ని చెప్పుతున్నాను . ఆంధ్రప్రదేశిలో 11 వేల మిలియన్ యూనిట్లు ఎగ్రికల్చరుకు సప్లయి చేస్తున్నాము . కర్ణాటక కేవలం 800 మిలియన్ యూనిట్లు సప్లయిచేసినా సరిపోని విషయం కూడా తెలుసుకోవాలి . కేరళలో కూడా 5 వేల మిలియన్ యూనిట్లు, పంజాబ్‌లో 7 వేల మిలియన్ యూనిట్లు ఇచ్చారు . రాజస్తాన్ కేవలం 5500 మిలియన్ యూనిట్లు సప్లయి చేస్తున్నది . వెస్టుబెంగాల్ కేవలం 1500 యూనిట్లు అది కూడా మీటర్లు పెట్టి సప్లయి చేస్తున్నారు . ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏ విధం గా పవర్ ఇవ్వాలి, ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే విధానంలో చర్యలు తీసుకుంటున్నాము . లాస్టు ఇయర్ రమారమి 800 కోట్ల రూపాయల పవర్‌ను బయట రాష్ట్రాల నుంచి కొని సప్లయి చేసిన విషయం కూడా మీరందరూ గమనించాలి . ఈ సంవత్సరం బయట రాష్ట్రాల నుంచి పవర్ కొనడానికి అందుబాటులో లేదు . ఎందుకంటె, కర్ణాటక, తమిళనాడు, కేరళ కూడా మనలను అడుగుతున్నారు . ఏ విధంగా రైతాంగానికి ఎఫెక్టివ్‌గా పవర్ ఇవ్వగలుగుతాము, ఏ విధంగా వున్న పరిస్థితిలో మెరుగుపర్చగలుగుతాము అనే విషయాన్ని గౌరవసభ్యులు శ్రీ సురేష్‌రెడ్డిగారుచెప్పారు . ఉన్న సిస్టమ్‌లో మార్పులు తెమ్మన్నారు . కొన్ని లోపాలు వున్నాయి, దాని మూలంగా సప్లయి ఎఫెక్టివ్‌గా సప్లయి చేయడానికి కొంత అంతరాయం ఏర్పడుతోంది అన్న విషయంతో ఏకీభవించాము . నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రిగారి అధ్యర్యంలో మీరు చెప్పినట్లుగ సమావేశం జరిగింది . ఇప్పటివరకు హైదరాబాదు నుంచిపవర్ సప్లయి జరిగిన విషయాన్ని మీరు తెలుసుకోవాలి . నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రిగారితో మీటింగు జరిగిన తరువాత హైదరాబాదు నుంచి రైతాంగానికి ఎఫెక్టివ్‌గా సప్లయి జరగాలంటె, జిల్లాలలో సర్కిల్స్‌లోనే ఆపరేషన్ చేయాలని , వీడియో కాన్ఫరెన్సులో ఆదేశాలు జారీ చేసి, ఎస్ఇ.

లెవెల్‌లోనే ఆ జిల్లాలోనే పవర్ సర్దుబాటు చేసుకునే విధంగా పూర్తిగా అధికారాలు ఇచ్చాము . మండలస్థాయిలో, జిల్లాసాయిలో, కమిటీలు ఏర్పాటు చేయాలి అన్నారు . దానిని ఆలోచించాలి . ప్రతి మంత్రిగారిని కూడా ఒక జిల్లాకు పవర్ సెక్టారు అధ్యక్షులుగా పెట్టాము . గౌరవసభ్యులందరినికూడా తెలుగు దేశం పార్టీ, కాంగ్రెసు, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలు కాక ఎవరు అయినప్పటికీ నియోజకశాసనసభ్యుడిని ఛైర్మన్‌గా పెట్టాము . ఈనాడు ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రిగారు మీకు బాధ్యతలు అప్పచెప్పిన విషయం గమనించాలి . మీరందరూ సద్వినియోగపర్చాలి . రైతాంగానికి ఎటువంటి ఇబ్బంధి లేకుండా పవ ర్ సప్లయి చెయడానికి అవకాశం వుంటుంది . ఈనాడు సిస్టమ్‌లో మార్పు తెచ్చాము . ఒక ఎంఎల్‌ఏ గాని, మండల ప్రెసిడెంటుగాని, సమితి ప్రెసిడెంటుగాని పవర్ గురించి అడగాలంటె హైదరాబాదులో ముఖ్యమంత్రిగారినిగాని, సిఎండిగారిని అడిగినాగాని పనులు జరిగేవి కావు . రిఫామ్స్ మూలంగా టోటల్‌గా పవర్ సెక్టారును డివైడ్ చేశాము . ఈనాడు జెన్‌కో, ట్రాన్సుకో, ఎపిఎస్ఇఆర్‌సి, డిస్ట్రిబ్యూషన్ కంపెనిలను ఏర్పాటు చేశాము . ఈ విధంగా చేయడం వల్ల ప్రతి వ్యక్తికి కూడా కమిటీలు గ్రామాలలో అందుబాటులో వుండెవిధంగా చేశాము . ఈజీగా ఎప్రొచ్ కావడాటనికి , అవసరాలు తీర్చడానికి చర్యలు తీసుకున్న విషయాన్ని గమనించాలి . ప్రాజెక్ట్సు గురించి గౌరవసభ్యులు చెప్పారు . ముఖమంత్రిగారు ఆంధ్ర రాష్ట్రాన్ని పవర్ సెక్టారులో మాడల్ సెక్టారుగా తీర్చిదిద్దాలని అనుకుంటున్నారు . ఇండస్ట్రీ విధానంలో భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రం ప్రథమస్థానంలొ వుండాలని చర్యలు చేపడుతున్నారు . బిపిఎల్ ప్రాజెక్టు గురించి మాట్లాడారు . ఈనాడు భారతదేశ చరిత్రలో ఎక్కడా, ఏ రాష్ట్రంలో, ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా, బిపిఎల్ గురించి శాసనసభ్యులు చెప్పిన విషయాన్ని గమనించి ముఖ్యమంత్రిగారుతమ చాంబరులో మిమ్మల్ని కాంగ్రెసువారిని, కమ్యూనిస్టు సభ్యులను పిలిచారు . ఆ విధంగా బిపిఎల్ ఫైల్‌ను ఆనాడు చూశారు . లోపాలను పట్టుకోలేకపోయారు . మీరందరు కూడా గమనించాలి . మనకు వున్న పిపిఎ లో సీక్రెట్ లేదు . టోటల్ ట్రాన్స్‌పరెంటు వుండాలని ఎపిఇఆర్‌సి రిలీజ్ చేయడం జరిగింది . అందరికి అందుబాటులొ వుంది . వేరే వారికి అన్యాక్రాంతంగా దఖలు పర్చడానికి అవకాశం లేదు . మీకు అందరికి కూడా తెలుసు . జివికి, స్పెక్ట్రమ్ లకు ఆ విధంగా ఎంఒయులు ఇచ్చాము . టోటల్‌గా ట్రాన్సుపరెంటుగా వుండాలి . కన్స్యూమర్‌కు ఒక పైసా తగ్గితే ఎంతో మేలు అనే విధానంలో ముఖ్యమంత్రిగారు చేయడం వల్ల గ్యాసు ప్రాజెక్టులు, హైడ్రో ప్రాజెక్ట్సు క్లియర్‌గా పబ్లిక్ ముందు వుంచి అనుమతి ఇచ్చిన విషయం గమనించాలి . ఎంతవరకు ప్రభుత్వం చేయగలుగుతుంది అని ఆలోచించాలి . ప్రభుత్వానికి రెండు విషయాలు వున్నాయి . డెవలపర్స్ బాగు చేయాలి . కన్స్యూమర్స్‌ను ఆదుకోవాలి అని ముందుకు వెళ్తున్నాము . డెవలపర్స్‌ను ఎంకరేజ్ చేయడానికి ప్రాజెక్టుకు, కన్స్యూమంకు నష్టం జరుగకుండా చూడాలి . దీని మూలంగా టారిఫ్‌లో మార్పులు రాకుండా అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నాము .గ్యాస్ ప్రాజెక్ట్సు ద్వారా కేవలం 98 పైసలకే ఇచ్చిన విషయాన్ని మీరందరు కూడా గమనించాలి .

మ. 2.00

మన దగ్గరే కాదు, భారత దేశంలోనే ఎక్కడా కూడా కేవలం 98 పైసలకు ఇచ్చే ఏ ఒక్క మెగావాట్ ప్రాజెక్ట్ అయినా ఉందా? అందరూ ఆలోచించాలి. టోటల్ పిఎల్ఎఫ్ రేటు కేవలం 190 పైసలకే వస్తున్న విషయం గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఆ విధంగా ప్రాజెక్ట్స్ విషయం కానీ, రిఫార్మ్స్ విషయం కానీ గడచిన కాలంలో మాదిరిగా కాకుండా, ఈ నాడు గల పరిస్థితులను, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, ప్రజల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకుని, పవర్ సెక్టార్‌ను గుర్తించి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు దీనిని ముందుకు తీసుకుపోయే విధంగా, తద్వారా రైతాంగానికి అన్ని రకాల కన్స్యూమర్స్‌కు ఎఫెక్టివ్‌గా పవర్ సప్లయ్ చేస్తున్న విషయం మనవి చేస్తున్నాను. మిత్రులు పదే పదే చెప్పారు. రోశయ్య గారి పేరు చెప్పారు. నేను వేరే విధంగా చెప్పడం లేదు కానీ ఒక విషయం చెబుతున్నాను. ఆయన సభలో కొన్ని చక్కటి సామెతలు చెప్పేవారు. అటు వైపు సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు ఆగస్ట్ 15 నుంచీ 24 గంటల పాటు పవర్ ఇస్తామని అన్నారని చెప్పారు. రైతాంగానికే దిక్కు లేదు, ఏ విధంగా ఇస్తారని అడిగారు. ఈ సందర్భంగా వారిని కోరుతున్నాను. ఏదయినా ఒక పెళ్లి కార్యక్రమం వస్తే, పెళ్లి

కొడుకు కలకాలం బాగుంటాడని, బాగుండాలని కోరుకుంటూ, పెళ్లి కుదురుస్తాము. అంతే కానీ అతను మనోవర్తి ఎంత ఇవ్వగలడు, పోతే ఏం వస్తుంది అని ఆలోచించము. నమ్మకం ఉంది. దైవం అనుగ్రహిస్తే, ప్రకృతి సహకరిస్తే, ఆగస్ట్ 15 నుండీ 24 గంటలూ కరెంటు ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు సిద్ధంగా ఉన్నారు. రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా, గడచిన సంవత్సరం సెకెండ్ క్రాప్‌ను ఏ రకంగా ఆదుకున్నామో, అదే విధంగా అన్ని విధాలుగా ఆలోచించి, ఈ సారి కూడా ఫస్ట్ క్రాప్ విషయంలో పంటలు కాపాడడానికి ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియచేస్తున్నాను. జైహింద్, జై జన్మభూమి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ప్రధానంగా ఈ అసెంబ్లీలో చర్చ జరిపేది ఇటీవల కాలంలో లో వోల్టేజి ఉంది, కరెంటు సప్లయ్ సరిగ్గా లేదని, ఈ విషయంలో రాష్ట్ర ప్రజలకు క్లారిటీ ఇవ్వడానికి చర్చ పెట్టుకున్నాము. కానీ మిగతా విషయాలు చాలా మాట్లాడారు. వాటి జోలికి పోను. ఈ సంవత్సరంలో ఈ నెల మూడవ తేదీ వరకూ ఈ సమస్య లేదు. 3వ తేదీ వరకూ 125 మిలియన్ యూనిట్స్ కావలసి వస్తే, 125 మిలియన్ యూనిట్స్‌ను సప్లయ్ చేశాము. ఎక్కడా కూడా కట్ చెయ్యడం, లిమిట్ పెట్టడం జరగలేదు. అయితే 4వ తేదీ నుంచీ సమస్య మొదలయింది. 4వ తేదీన చూస్తే, 4.2 మిలియన్ యూనిట్స్ షార్టేజ్ వచ్చింది. 5వ తేదీన 11 మిలియన్ యూనిట్స్ షార్టేజ్ వచ్చింది. 6వ తేదీన 14.6 మిలియన్ యూనిట్స్, 7వ తేదీన 13 మిలియన్ □యూనిట్స్, 8వ తేదీన 17 మిలియన్ యూనిట్స్, 9వ తేదీన 14 మిలియన్ యూనిట్స్, 10వ తేదీన 14 మిలియన్ యూనిట్స్, 11వ తేదీన 14 మిలియన్ యూనిట్స్, 12వ తేదీన 17 మిలియన్ యూనిట్స్, 13వ తేదీన 18 మిలియన్ యూనిట్స్, 14వ తేదీన 18 మిలియన్ యూనిట్స్, 15వ తేదీన 15 మిలియన్ యూనిట్స్, నిన్న 16న 10 మిలియన్ యూనిట్స్ షార్టేజ్ ఉంది. అంటే 126 మిలియన్ యూనిట్స్ సప్లయ్ చేశాము. ఎక్స్‌పెక్ట్ చేసింది 124 మిలియన్ యూనిట్స్ అయితే డిమాండ్ 136 మిలియన్ యూనిట్స్. ఆ విధంగా నిన్న 10 మిలియన్ యనిట్స్ షార్టేజ్ ఉంది. ఈ రోజున చూస్తే, ఈ సంవత్సరం మన రాష్ట్రంలోనే కాకుండా చాలా రాష్ట్రాలలో, మొత్తం దేశ వ్యాప్తంగా వర్షాలు పడలేదు. నిన్న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. 30వ తేదీ వరకూ వర్షాలు రాకపోతే డ్రౌట్ డిక్లేర్ చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఇంకా కొన్ని రాష్ట్రాలలో చాలా కరవు వచ్చింది. హిమాలయాల ప్రక్కన గల ప్రదేశాలు, అస్సాం, బీహార్ తప్ప మిగతా అంతే అదే పరిస్థితి. దాని వల్ల డిమాండ్ విపరీతంగా పెరిగింది. 4వ తేదీన చూస్తే, 129 మిలియన్ యూనిట్స్ అయింది. 5వ తేదీ నుండి 9వ తేదీ మధ్యన 132 మిలియన్ యూనిట్స్ అయింది. 10వతేదీకి 140 మిలియన్ యూనిట్స్‌కు పెరిగింది. 15 మిలియన్ యూనిట్స్ ఎక్కువ పెరిగే పరిస్థితి ఉంది. రైతులను కాపాడాలి, పంటలు కాపాడాలి అని పోయిన సంవత్సరం చూస్తే, 30 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార పదార్థాలు తక్కువ పడ్డాయి. ఆ మేరకు ప్రొడక్షన్ రాలేదు. రాష్ట్రమంతా కరవు వచ్చింది. 900 మండలాలను కరవు క్రింద డిక్లేర్ చేశాము. దాని వల్ల పవర్ విపరీతంగా వాడుకున్నాము. పోయిన సంవత్సరం చూస్తే, 8694 మిలియన్ యూనిట్స్ మొత్తం హైడ్రో జనరేషన్ ఉంటే, మనకు వచ్చింది 5647 మిలియన్ యూనిట్స్. 3,047 మిలియన్ యూనిట్స్ హైడల్ పవర్ తగ్గింది. 40,816 యూనిట్స్ కోటా పెట్టుకుంటే, 42,178 మిలియన్ యూనిట్స్ మనం వాడాము. వేరే రాష్ట్రాల నుండి కొన్నాము. హైకాస్ట్‌కు పవర్ తెప్పించాము. ఆ విధంగా కొంటే మనం పెట్టుకున్న ఎ.పి.ఇ.ఆర్.సి సబ్సిడీ రు. 1561 కోట్లు ఇస్తే, అది రు. 2457 కోట్లు అయింది. సబ్సిడీలో మొత్తం లాస్ వచ్చి రు. 2953 కోట్లు అయింది. ఆ విధంగా రు. 894 కోట్లతో రైతాంగాన్ని ఆదుకోడానికి అదనంగా పోయిన రబీలో, ఖరీఫ్‌లో కరెంటు తెచ్చాము. ఆ నాడు ఖరీఫ్‌లో లాంగ్ ఇంట్రవెల్స్ వచ్చాయి. మొత్తం డ్రై క్రాప్స్ ఎండిపోయాయి. ఖరీఫ్‌ను కాపాడాలని అనుకున్నాము. రబీకి వస్తే, ఆ మధ్యన వర్షాలు వచ్చాయి, భూగర్భ జలాలు పెరిగాయి. నీరు-మీరు కార్యక్రమం ద్వారా కొంత పెరిగింది. వాడకం కూడా బాగా పెరిగింది. మే వరకూ పవర్ ఇంటరప్షన్ లేకుండా ప్రతి సెంటు భూమిని కాపాడడానికి అదనంగా రు. 900 కోట్లతోకొని రైతాంగాన్ని కాపాడాము. ఆ రోజున ఆలోచించాము. మన వద్ద హైడల్ పవర్ పూర్తిగా వాడాము. నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎక్కడ పవర్ ఉన్నా కూడా అంతా వాడి, పంటలు కాపాడాలి అనే ఉద్దేశంతో వ్యవహరించాము. ఆ రకంగా బయట పడ్డాము. అయితే మనం ఎక్స్‌పెక్ట్ చేసింది పోయిన

సంవత్సరం కరవు ఉంది, ఈ సంవత్సరం ఉండదని నార్మల్ రైన్‌ఫాల్ ఉంటుందని ప్లాన్ తయారు చేశాము. 125 మిలియన్ యూనిట్స్ పెట్టుకున్నాము. మామూలుగా వర్షాలు పడితే ఇంకా డిమాండ్ తగ్గేది. కానీ దురదృష్టం వర్షాలు లేక 140 మిలియన్ యూనిట్స్‌కు పోయింది. పంటలు ఇప్పుడే పెట్టుకోరు. రైతాంగం ఇంకా దుక్కి చేసుకుంటారు. ఇంకా సమయం ఉంది. 9 రోజులు తప్ప, అంతకు ముందు సమస్య లేదు. కొని సమస్యలు వచ్చాయి. రాబోయే రోజులలో సార్ట్‌అవుట్ చేస్తాము. ఎందుకు 9 రోజులలో సమస్య వచ్చిందంటే, సదరన్ గ్రిడ్‌లో మనం కానీ, కర్నాటక కానీ, తమిళనాడు కానీ విపరీతంగా ఆ టైంలో డ్రాయల్స్ చేసుకోవడం జరిగింది. ఆ టైంలో 90 శాతం గ్రిడ్ కొలాప్స్ అయ్యే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా అలారమింగ్‌గా వస్తే, 133 కె.వి.ఎని కట్ చెయ్యడం తప్ప వేరే మార్గం లేదు. మొత్తం పోతే, రెండు, మూడు రోజులు మొత్తం కరెంటు పోతుంది. కర్నాటకలో రెండు, మూడు సార్లు గ్రిడ్ కొలాప్స్ అయి, డార్క్ అయ్యే పరిస్థితి వచ్చింది. ఈ 9 రోజులు సమస్యలు వచ్చాయి. అందులో కె..టి.పి.ఎస్‌లో కొన్ని సమస్యలు వచ్చాయి. సింహాద్రి ప్రాజెక్ట్ తెచ్చుకున్నాము. అది ఈ సంవత్సరం స్టెబిలైజ్ కాలేదు. ఎన్నో సమస్యలు వచ్చాయి. సింహాద్రి చూస్తే 146 మిలియన్ యూనిట్స్ వారు ఇవ్వవలసి ఉంటే, 413 మిలియన్ యూనిట్స్ మాత్రమే ఇచ్చారు. యాష్‌పాండ్ ట్రబుల్ వచ్చింది. ఓవరాల్‌గా ట్రబుల్స్ వచ్చాయి. ప్రతి రోజు నేను ఎన్.టి.పి..సి ఛైర్మన్‌తో, మంత్రిగారితో మాట్లాడుతున్నాము. 3వ తేదీ నుంచీ 12వరకూ కరెంట్ వచ్చే పరిస్థితి లేకుండా, అక్కడ కూడా దెబ్బతిన్నాము. అక్కడ నుంచి 500 మెగావాట్స్ రావాలి. నిన్న, ఈ రోజు పరిస్థితి కొంత స్టెబిలైజ్ అయి, 400 మెగావాట్స్ వచ్చింది. కె.టి.పి.ఎస్ ద్వారా రెండు యూనిట్స్ – ఈ స్టరన్ రీజియన్‌లో తాల్చేరు కానీ మరొక రెండిటిలో పూర్తిగా కరెంటు పోయి, రావలసిన కరెంటు తగ్గే పరిస్థితి వచ్చింది.

మ 2.10

సింహాద్రి దెబ్బ తిన్నాము. కె.టి.పి.ఎస్ దెబ్బ తిన్నాము. హైడల్ అయితే పోయిన సంవత్సరం ఎంత వాటర్ ఉన్నదో అంత వాటర్ కన్సర్వ్ చేసి రబీ పంటను కాపాడుకున్నాము. సకాలానికి వర్షాలు వస్తాయని అనుకున్నాము. ఇవన్నీ రానందువల్ల కొన్ని ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవం అని మీకు తెలియజేసుకుంటున్నాను. అందువల్ల ఈస్టరన్ రీజియన్స్‌లోను 18 మిలియన్ యూనిట్స్ రావాలంటే 4.8 మాత్రమే మనకు రావడం జరిగింది. ఆ విధంగా మనకు కొన్ని ఇబ్బందులు వచ్చాయి. ఇవన్ని చూసిన తరువాత నిన్నా, మొన్నా రెవ్యూ మీటింగ్ జరిగినప్పుడు చాలా స్పష్టంగా చెప్పాను. భద్రం గారు ఉన్నారు. ఆయన ఈ యొక్క ఐఎమ్‌డి చూస్తున్నారు. ప్రతి రోజు నేను ఆయనతో ఫోన్ చేసి అడుగుతున్నాను. ఎక్కడైనా వర్షం పడుతుందా, ఎట్లా ఉంది అని అడుగుతున్నాను. రాత్రి కూడా మాట్లాడాను. కొంత డిప్రెషన్ బే లో ఉండి నిన్నా, మొన్నా బే ఆఫ్ బెంగాల్‌లో ఇలా అయింది. అది కూడా ఒరిస్సా కోస్ట్ పక్కన కొంచెం స్టార్ట్ అయింది. దాని వల్ల ఈ రోజు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం అక్కడ నుంచి కొద్దిగా రెయిన్స్ వస్తే ఈ యొక్క నార్త్ తెలంగాణాలో వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో వచ్చే అవకాశం ఉంది. దీని వల్ల ఇంటెన్సిఫై అవుతుందని ఆశ ఉంది. ఇది కనుక కరక్ట్ అయితే రాబోయే రోజులలో మళ్లీ వర్షాలు పడే అవకాశం ఉంటుంది అని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. దానిని ఒక పక్క చేసుకుంటూ, రెండవ పక్క సింహాద్రి తెల్లారేవరకు 400 మిలియన్ యూనిట్స్ రీచ్ అయ్యాయి. ఇంకా 100 మిలియన్ యూనిట్లు రీచ్ కావలసిన అవసరం ఉంది. వారిని తొందరపడ వద్దని అంటున్నాము. ఒకవేళ 500 కు రీచ్ అయ్యి మళ్లీ జీరోకి వస్తే లేనిపోని సమస్యలు వస్తాయి. వీలయినంతవరకు అక్కడ స్టెబిలైజ్ చేయమని కూడా వారిని కోరుతున్నాము. వారు స్టెబిలైజ్ అయిన తరువాత కావాలంటే 500 కి పొమ్మంటున్నాము. అది వచ్చి కెటిపిఎస్ కాని ట్రబుల్ లేకుండా ఉంటే – మీకు తెలుసు – ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో ఉండే పవర్ స్టేషన్స్ ఆల్ ఇండియా లెవల్లో బెస్ట్ పవర్ స్టేషన్స్‌గా పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌కు 8 గోల్డ్ మెడల్స్, మెరిటోరియస్ అవార్డులు వచ్చాయి. ఈరోజు కూడా 90 శాతం పిఎల్‌ఎఫ్ వస్తున్నది. ఆర్‌టిపిపి కూడా ఈ ఇయర్ బ్రహ్మాండంగా అయ్యి 3 సంవత్సరాలుగా గోల్డ్ మెడల్స్ వస్తున్నాయి. ఈ విధంగా ఉండి స్టేషన్స్ అట్‌మోస్ట్ ఎఫిషియంట్‌గా చేశాము. నిన్న మళ్లీ రిస్క్ తీసుకోకూడదని నాగార్జునసాగర్ లో మీరు చూస్తే 8 వేల క్యూసెక్స్ వాటర్ కృష్ణా డెల్టాలో వదిలిపెడుతున్నాము. రెండు రోజులలో రెండు మీటర్ల ఎత్తున అయ్యి మొత్తం లెవల్స్ ఉన్నాయి. ఆ లెవల్ తగ్గితే అక్కడ నుంచి స్లూయిస్‌ల ద్వారా డైరెక్టుగా పంపించే ప్రమాదం ఉంది. అది కాని తగ్గితే ఎక్కడైనా గ్రిడ్‌లో ప్రాబ్లమ్ వస్తే అక్కడ హైడల్ లేకపోతే మొత్తం రీస్టార్ట్ చేయాలన్నా, గ్రిడ్ స్టార్ట్ చేయాలన్నా

ప్రమాదం వస్తుంది. అందుచేత రిస్కీ డెసిషన్ తీసుకున్నాము. శ్రీశైలంలో స్లూయిస్ ద్వారా 20 టిఎమ్‌సి ఆఫ్ వాటర్ వదిలి పెట్టమని నిన్న వదిలిపెట్టాము. ఈ 20 టిఎమ్‌సి ల వాటర్ ద్వారా 100 మిలియన్ యూనిట్స్ ద్వారా మామూలుగా కంటే కూడా పవర్ వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ పవర్ జనరేట్ అవుతుంది. నాగార్జునసాగర్‌లో పవర్ జనరేట్ అవుతుంది. కాని ఈ రోజు అత్యవసర పరిస్థితిలో ఎట్టి పరిస్థితిలో రైతాంగాన్ని కాపాడాలని ఆ వాటర్‌ని శ్రీశైలంలో వదిలిపెట్టి నాగార్జునసాగర్‌లో మాత్రం పవర్ జనరేట్ చేయాలనుకుంటున్నాము. అదే మాదిరిగా శ్రీశైలంలో కొన్ని రిపేర్స్ జరిగాయి. అవన్నీ కూడా కాదనుకుని అవసరం అయితే మళ్లీ చేసుకుందామని ముందు నీళ్లు వదిలిపెట్టాలని, లేకపోతే ఇబ్బందులు వస్తాయని అక్కడ కొంచెం నష్టం వచ్చినా నీళ్లు వదిలి పెడుతున్నాము. ఎన్ని నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోవాలో అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నాము.

అదే మాదిరిగా ఇవన్నీ సకాలంలో వస్తే కొంతవరకు స్టెబిలైజ్ అవుతుంది. ఈ 9 రోజులు రాష్ట్రం మొత్తం మీద ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవం. ఎవరూ కాదనడం లేదు. ఆగస్టు 15 నుంచి కనీసం గ్రామాలలో 24 గంటలూ కరెంటు ఇవ్వాలని అనేక కార్యక్రమాలు చేసుకున్నాము. చాలావరకు స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాము. చాలావరకు సపరేట్ చేశాము. ఆ కార్యక్రమం కూడా నూటికి నూరు శాతం చేస్తున్నాము. ఆవిధంగా అధికారులందరూ ముందుకు పోతున్నారు. అయితే ఏ విధంగా ఇస్తారు అనుకున్నప్పుడు మనకు 500 మిలియన్ యూనిట్స్ మాత్రం ఎన్‌టిపిసిలో వచ్చింది. ఆగస్టు 15 న ఇంకో 500 మిలియన్ యూనిట్స్ అదనంగా వచ్చే అవకాశం ఉంది. ఆ 500 మిలియన్ యూనిట్స్ వచ్చి ఇది కనుక స్టేబుల్ అయ్యి వర్షాలు పడితే ఆగస్టు 15 నుంచి 24 గంటలు గ్రామాలకు కరెంటు ఇవ్వడం పెద్ద సమస్య కాదు. ఈ రోజు హౌస్‌లో మనం అందరము అర్థం చేసుకుని ఈ విషయాలు మంచి ఉద్దేశంతో ఆలోచించి ముందుకు పోవాలి. నేచర్ వక్రీకరించినప్పుడు మనం అనుకున్న విధంగా జరగనప్పుడు ఏ విధంగా ఇబ్బందులు వస్తాయో ఆ విధంగా ఇబ్బందులు వస్తాయి. ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నది. ఇంతకు ముందు కొంతమంది సోదరులు పవర్ కొనమన్నారు. చత్తీస్‌ఘడ్‌లో పవర్ లేకుంటే మనలను అడిగే పరిస్థితి వచ్చింది. తమిళనాడు, కర్నాటక కాని అన్ని రాష్ట్రాలలో పవర్ లేదు. వారికి సివియర్ షార్టేజ్ ఉంది. ఆ విధంగా అక్కడ ప్రమాద పరిస్థితి ఉంది. ఈ రోజు దేశం మొత్తం చూస్తే అనుకోని విధంగా స్థంభన మాదిరిగా ఈ 9 రోజులు వచ్చింది. 41 డిగ్రీల టెంపరేచర్ ఎవరూ కూడా ఎక్స్‌పెక్ట్ చేయలేదు. టెంపరేచర్ పెరిగిపోవడం ఒక పక్క, మరో పక్క హైడల్ పవర్ లేకుండా పోవడం – కేరళ, కర్నాటక కాని తమిళనాడు కాని మనం కూడా హైడల్ లేకుండా అవస్త పడ్డాము. ఇంకో పక్క థర్మల్ పవర్ స్టేషన్స్‌కు రిపేర్స్ రావడం ఆ విధంగా యూనిట్స్ షట్‌డౌన్ కావడం ఓవరాల్‌గా ప్రత్యేకంగా చాలా షార్ట్‌ఫాల్ ఉందని తెలియజేసుకుంటున్నాను.

ఏది ఏమైనా కూడా నిన్నా, ఈ రోజు మీరు కావాలంటే మీ నియోజక వర్గాలలో ఎంక్వయిరీ చేయండి. ఇంప్రూవ్ చేశాము. స్థానికి ట్రాన్స్‌కో అధికారులను, మినిస్టర్ గారిని ప్రతి రోజు సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌లు పెట్టమన్నాము. జిల్లాల్లో కాని ఎక్కడ కాని 133 కెవి కట్ చేయకుండా షార్టేజ్ వస్తే 1, 2 గంటలు రిలీవ్ చేసుకోవాలంటే 33 కెవి కాని 11 కెవి ఫీడర్స్ తీసుకుని అది కూడా పర్టిక్యులర్ టైమ్ తీసుకోమని అన్నాము. కాని ఇచ్చే టైమ్ కరక్టు వోల్టేజ్ 9 గంటలు ఇవ్వలేకపోయినా 8 గంటలు ఇచ్చినా వోల్టేజ్ కరెంటు ఇచ్చి ఫ్రీక్వెన్సీ క ట్స్ లేకుండా చూడమని చాలా స్పష్టంగా చెప్పాము. ఆ విధరగా వర్కవుట్ చేస్తున్నాము. నేను ప్రతి రోజు సమాచారం తెప్పిస్తున్నాను. ఈ హౌస్‌లో మీరందరూ ఉన్నారు. అవసరం అయితే దయచేసి మీరు కూడా ఫోన్ చేసి ఇన్‌ఫర్మేషన్ తెప్పించండి. ఎంతవరకు సాల్వ్ చేయగలుగుతామో అంతవరకు సాల్వ్ చేస్తాము. దయచేసి దానిని కూడా రాజకీయం కాకుండా రాజకీయాలకు అతీతంగా ఆలోచించినట్లయితే రాష్ట్రంలో ఉండే రైతాంగాన్ని, వినియోగదారులను మనం ఆదుకుంటామని తెలియజేసుకుంటున్నాను. ప్రభుత్వం చేయవలసిన అన్ని మెజర్స్ తీసుకున్నాము. మనం అన్ని విధాల ముందుకు పోతున్నాము. ఈ సంవత్సరం ప్రకృతి దెబ్బ తీయడం ఇంకో పక్క స్టేషన్స్ దెబ్బ తినడం, కరవు రావడం, మనకు వేరే రాష్ట్రాల నుంచి పవర్ రాకుండా పోవడం అన్ని ఒక్కసారిగా వచ్చి ఈ 9 రోజులు ఇబ్బందుల పాలయ్యాము. దానికి నేను చాలా బాధపడుతున్నాను. ప్రజలకు నా విచారం తెలియజేస్తున్నాను. దానికి మీరు అందరూ పూర్తిగా సహకరించాలని మరొకమారు కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారి, ముఖ్యమంత్రి గారి సమాధానం చూసిన తరువాత నాకు అనిపించింది – జరిగితే నా మాయ, జరగకపోతే ఇది ప్రకృతి తప్పు అని. ఉదయం 11 గంటల నుంచి చర్చ జరుగుతున్నది. ఓపికగా అందరి ఉపన్యాసాలు వింటున్నాము. కానీ నా సందేహాలను కూడా మంత్రిగారిని, ముఖ్యమంత్రి గారిని తీర్చమని అడుగుతున్నాను. దీని వల్ల పదిమంది ప్రజానీకానికి తెలుస్తుంది. నిజంగా ప్రకృతి వైపరీత్యం అయితే ఒప్పుకోవాలి. ఏ ప్రభుత్వమూ, ఎవరమూ ఏమీ చేయలేము. కానీ ప్రకృతి వైపరీత్యం ఉందా? ప్రభుత్వం తీసుకున్న చర్యలు కూడా అడగవలసిన అవసరం ఉంది. అందుకని అడుగుతున్నాను.

(అంతరాయం)

కర్నాటక, మధ్యప్రదేశ్ కూడా చెబుతాను కదా. ఒక్కసారి ముఖ్యమంత్రి గారిని గుర్తు తెచ్చుకోమంటున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 13 గంటలు పవర్ ఇచ్చి మిగతా పవర్ కట్ అంటే 18 గంటలు పవర్ ఇస్తారా, లేదా అని ఈ సభలో ఈ పక్కన కూర్చుని అడిగారు. నేను వాటి జోలికి పోదలచుకోలేదు. వారు చాలా మాట్లాడారు కాబట్టి నేను ఒక లైను మాట్లాడాలని చెప్పాను. పోతే రు.7000 కోట్లు అంటున్నారు. మధ్యప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళ, బెంగాల్ అంటున్నారు కాబట్టి దాని కంపారిజన్‌గా దాని నుంచి ఒక లైను అడుగుతున్నాను. రు.7000 కోట్లు తెస్తున్నారు. ప్రపంచబ్యాంకు నుంచి, డిఎఫ్ఐడి నుంచి జపాన్ నుంచి ఎంతో కష్టపడి, శ్రమించి డబ్బు తెచ్చి రిఫారమ్స్ తెచ్చి ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు ఇచ్చి క్వాలిటీ, క్వాంటిటీ కరెంటు ఇస్తామని అన్నారు. ఏమయ్యాయి ఆ రిఫారమ్స్? ఆ ఫలితాలు ఏమయ్యాయి? ఆ రిఫారమ్స్ ఫలితాలు ఉంటే హైడల్ గురించి, థర్మల్ గురించి ఒక్కసారి ఆలోచించమంటున్నాను. ముఖ్యమంత్రి గారు ప్రతి దినం 24 గంటలు అహర్నిశలు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్‌ను ఆయన రెవ్యూ చేస్తున్నారు కాబట్టి ఆ విషయం అడుగుతున్నాను. హైడల్ మిక్స్, థర్మల్ మిక్స్ ఉంది. ఈ రోజు వర్షం, ప్రకృతి వైపరీత్యం అంటే ఈ రోజు హైడల్ మిక్స్ ఫెయిల్ అయిందా? మనం ఇతర రాష్ట్రాలకు, మన రాష్ట్రానికి కంపేర్ చేసుకుంటే ఇంత డబ్బు అప్పు ఏ రాష్ట్రంలోనూ తేలేదు. ఇంత పెద్ద ఎత్తున రిఫారమ్స్ చేపట్టలేదు. 80 శాతం థర్మల్ మిక్స్, 20 శాతం హైడల్ మిక్స్ తీసుకుంటాము అంటే ఈ సంవత్సరం వర్షం రాకపోతే హైడల్ మిక్స్ ఫెయిల్ అయిందా? ఇవన్నీ మీరు ఒక్కమారు ఆలోచన చేయండి. ఎంత న్యాయమో ఒక్కమారు ఆలోచించండి. మంత్రి గారి సమాధానంలో ఉంది. ఈ సంవత్సరానికి సంబంధించి ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతూ 3వ తేదీ వరకు ప్రాబ్లమ్ లేదు అని ఆయన చెప్పారు. 3వ తేదీ నుంచి పత్రికలలో కూడా వచ్చాయి. ప్రజలు కూడా విని ఉంటారు. 129 Million Units on 4th, 132 Million Units on 5th to 9th 137 to 140 Million Units on 10th onwords అన్నారు.

మ.2.20

ఇంకా కూడా ఏదో 140 మిలియన్ యూనిట్స్‌కో ఎంతకో వచ్చిందన్నారు. డిమాండ్‌కు సప్లయ్‌కి గ్యాప్ 4 మిలియన్ల యూనిట్స్ నుంచి 18 మిలియన్ యూనిట్స్ అని చెప్పారు. కానీ నేను అన్ని సంవత్సరాల పవర్ ప్రాజెక్టులలోకి వెళ్లడం లేదు. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికే పరిమితమవుతున్నాను. గత సంవత్సరం పరిస్థితులకు ఈ సంవత్సరం పరిస్థితులకు డిమాండ్ ఏమీ పెద్దగా పెరగలేదు. పరిస్థితులలో మార్పు లేదు.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

వారికి తెలియకపోతే నేను ఏమి చేస్తాను. నేను నా మాట మీద నిలబడి వుంటాను. ముఖ్యమంత్రిగారు మరియు సంబంధిత మంత్రిగారు దీనికి సమాధానం చెబుతారు. కానీ ఏదో స్ట్రేటజీ క్లాసెస్‌లో పాల్గొని 40 మంది వచ్చి ఇక్కడ అల్లరి చేస్తే కుదిరేది

కాదు. 160 మిలియన్ యూనిట్ల వరకు ఈ ప్రభుత్వం సప్లయ్ చేసింది. ఇదే డిమాండ్ వున్నప్పుడు 160 మిలియన్ యూనిట్స్ గత సంవత్సరం సప్లయ్ చేసినప్పుడు చెప్పను కూడా చెప్పారు వారి సమాధానంలో. 130 మిలియన్ యూనిట్స్ ఉత్పత్తి చేయగలిగిన దానికి మేమే కారణభూతులమని అన్నారు. అందుకే నేను అంటున్నది సర్. జరిగితే మా మాయ, జరగకపోతే మీ తప్పు అని అంటున్నారు. గత సంవత్సరం 160 మిలియన్ యూనిట్ల వరకు సప్లయ్ చేసి ఆదుకున్నామని అన్నారు. మరి ఈ సంవత్సరానికి ఏమైందని అడుగుతున్నాను.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

ఎందుకంటే 1983వ సంవత్సరములో ఇచ్చిన దానికి ఇప్పుడు ఇంత సప్లయ్ పెరిగిందని అంటూ వుంటే మరి పెరిగిన సప్లయ్ ఎక్కడకు పోయింది? దానికి ఏమి సమాధానం చెబుతారు? గత సంవత్సరం 160 మిలియన్ యూనిట్లు ఇచ్చారు. ఈ రోజు 129 మిలియన్ యూనిట్లు, నాలుగవ తారీఖున 132 మిలియన్ యూనిట్లు, 5వ తారీఖు నుంచి 9తారీఖు వరకు 137 మిలియన్ యూనిట్లు అయితే ఆ తర్వాత10 వ తారీఖు వరకు పెరిగిందన్నారు. ఇంకా 20మిలియన్ యూనిట్లు తక్కువ ఇస్తున్నారు కదా, ఎందుకు అలా తక్కువ ఇస్తున్నారో దానికి సమాధానం చెప్పమనండి. గత సంవత్సరం సింహాద్రి పవర్ ప్రాజెక్టు లేదు. గత సంవత్సరం ఏ పరిస్థితులున్నాయో ఈ సంవత్సరం కూడా అదే పరిస్థితులున్నాయి. డిమాండు కూడా వారు చెప్పే దాని ప్రకారం తక్కువగా వున్నది. మరి గత సంవత్సరం 120 మిలియన్ యూనిట్లు ఇచ్చి ఈ సంవత్సరం ఎందుకు ఇవ్వలేకపోతున్నారని అడుగుతున్నాను. ప్రకృతి వైపరీత్యాల గురించి నేను ప్రభుత్వాన్ని తప్పు పట్టడం లేదు. ప్రభుత్వం ప్రాపర్ ప్లానింగ్ గాని, స్ట్రాటజీ లేకపోవడం వల్లే ఈ దుర్దశ టెంపొరరీగా వచ్చిందని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని ఒక విషయం చెప్పమని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వానికి ఎపిఇఆర్‌సి మాగ్నాకార్టా ఏర్పాటు చేసిందా? ఎపిఇఆర్‌సి ఈ శాసనసభ ద్వారానే ఏర్పాటు చేశాం . APERC cannot dictate the terms to the people of Andhra Pradesh. We can dictate the terms, but not the APERC. ఎపిఇఆర్‌సి అటానమస్ బాడీ కావచ్చు గాని మనం ఏర్పాటు చేసిన సంస్థ అనేది ఒకమారు శాసనసభ్యులు గుర్తు పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. ఎపిఇఅర్‌సిలో 2000-2003 సంవత్సరాలకు........... గత సంవత్సరం పవర్ డిస్‌కమ్స్‌కు ఎంత పవర్ రిక్వైర్‌మెంటుకు పర్మిషన్ ఇచ్చారు? ఈ సంవత్సరం పవర్ రిక్వైర్‌మెంటు పర్మిషన్ ఇచ్చారా? దీనికి సంబంధించిన సమాచారాన్ని ముఖ్యమంత్రిగారిని మీ టేబుల్ మీద పెట్టమనండి. ఎపిఇఆర్‌సి జడ్జిమెంటులోనే వున్నది. ఫస్ట్ క్వార్టర్‌కు, సెకండ్ క్వార్టర్‌కు, థర్డ్ క్వార్టర్‌కు ఎంత అనేది ఫిక్స్ చేసి టోటల్ ఇయర్‌కు ఇంత రిక్వైర్‌మెంట్ అని చెప్పి లాస్ట్ ఇయర్‌కంటె ఈ ఇయర్ తక్కువ రిక్వైర్‌మెంటు ఇచ్చిన మాట వాస్తవమా? కాదా?

అలాగే అగ్రికల్చర్‌కు సంబంధించి ఫస్ట్, సెకండ్, థర్, ఫోర్త్ క్వార్టర్స్‌కు తక్కువ ఇచ్చారు. ఎపిఇఆర్‌సి డిస్‌కామ్స్‌కు రిక్వైర్‌మెంటు కంటే తక్కువ పవర్ ఇచ్చారు. సేవ్ చేసుకోవాలనే దృక్పథంతో వాటికి తక్కువ పవర్ ఇస్తున్నందువల్ల ఫెయిల్యూర్ అయింది. ఫెయిల్యూర్ అయిన తర్వాత ఈ ప్రభుత్వం మేల్కొన్న మాట వాస్తవమా? కాదా? అన్నది ఒకసారి ఆత్మ విమర్శ చేసుకుని ఈ సభకు చెప్పమనండి. మా మిత్రులు ఎలోకేట్ పవర్ గురించి అడిగారు. అటువంటిదేమీ లేదన్నారు. అన్ఎలోకేటెడ్ పవర్ గురించి ఎపిఇఆర్‌సి జడ్జిమెంటులోనే వున్నది. 112 పేజీలో 323 పేరాగ్రాఫ్‌లో చూడండి. "Unallocated energy is allocated to the needy states as per their requirement in 2002-2003 as availability of Andhra Pradesh improves. The allocation from unallocated power may reduce and the availability estimates in turn power is not concerned." ఇది వాస్తవమా? కాదా? అటువంటిదేమీ లేదంటున్నారు. అటువంటిదేమీలేనపుడు నేను ఈ సభలో ఒక్కటే అడుగుతున్నాను. నేను ఎలక్ట్రిసిటీని తరచి చూశాను, కాని నాకు సమాచారం రాలేదు. ఈ ప్రభుత్వానికి పారదర్శకత వుంటే, ప్రజలకు జవాబుదారీతనం వుంటే రోజూ ఎక్కడెక్కడి నుంచి ఏ గ్రిడ్ నుంచి ఎంత పర్చేజ్ చేశారనే దాని మీద డిస్పాచ్ రిజిస్టర్ వుంటుంది. ఆ డిస్పాచ్ రిజిస్టర్‌లో గత సంవత్సరం, ఈ సంవత్సరం రోజులతో సహా కంపేర్ చేసి ఇక్కడ పెడితే

అలోకేటెడ్ పవర్ ఎన్‌టిపిసి నుంచి ఎంత వచ్చింది లేనిది తేలుతుంది కదా. మాకైతే నమ్మకం కుదరడం లేదు. మంత్రిగారు తాను చెబుతున్నది వాస్తవమని నిరూపించుకోవాలంటే డిస్పాచ్ రిజిస్టర్‌ను ఈ సభలో పెట్టండి, చూసుకుని సంతృపి చెందుతాము. ఎన్‌టిపిసి ఈస్టర్న్ రీజియన్ నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి పవర్ తీసుకోవాలంటే ఇబ్బందిగా వుందని, అన్ని రాష్ట్రాలలో కూడా ఇదే పరిస్థితి వుందని అంటున్నారు. మనకు ఎలోకేట్ చేసిన పవర్ సరెండర్ చేసిన మాట వాస్తవం కాదని అంటున్నారు. A.P. Transco share is 171 MW. A.P. Transco has agreed to surrender temporarily on request from NTPC. Accordingly availability from Eastern Region is concerned. ఇది వాస్తవమా కాదా? టేబుల్ మీద పెడితే తెలుస్తుంది కదా. అలాగే గ్రిడ్‌కో నుంచి కూడా A.P. Transco has been purchasing energy from Gridco as per their requirement. Power can be purchased from these sources strictly on merir order basis as and when required. ఇది కూడా చీప్ పవరే. ఇది కూడా తీసుకుంటున్నారా? లేదా అనేది తెలియాలంటే టేబుల్ మీద ఆ డిస్పాచ్ రిజిస్టర్ పెడితే బాగుంటుంది. ఎందుకంటే వారు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. సభను ప్రక్కదోవ పట్టిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలని చెప్పి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు అనేది నిజంగా ప్రజలు, మేము నమ్మాలంటే డిస్పాచ్ రిజిస్టర్ టేబుల్ మీద పెడతారా?

(అధికార పక్షం నుంచి అంతరాయం)

నాకు రూల్స్ గురించి మీరు చెప్పవలసిన అవసరం లేదు. పవర్‌కట్ మీద మేము నోటీసు ఇస్తే జనరేషన్ వరకు పోయారు. అవన్నీ నేను అడిగితే ఒక గంటసేపు మీరు క్లారిఫికేషన్ ఇవ్వాల్సి వుంటుంది. మీరు ఉపన్యాసాలు చెప్పారు. ఈ దినం పవర్ కట్ ఎందుకు వచ్చిందనే దానికి మంత్రిగారు సరైన సమాధానం చెప్పలేదు. ఆయనకు ఆ డిపార్టుమెంటు మీద ఎంత అవగాహన వున్నది, ప్లానింగ్ ఎంత వున్నది, స్ట్రాటజీ ఎలా వున్నదనేది దీన్ని బట్టి మనకు తెలుస్తోంది. రైతులను ఆదుకోవడానికి ఇంత సబ్సిడీ పే చేస్తున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని ఈ సంవత్సరం ఏమి చేశారని అడిగితే, నష్టాన్ని పూడ్చడానికి సబ్సిడీని తగ్గించాలనే దురుద్దేశ్యంతోనే ఏదో ఒక విధంగానే సబ్సిడీని వదిలించుకోవాలని చెప్పి ఎపిఇఆర్‌సి ట్రాన్స్‌కో కుమ్మక్కై రిక్వైర్‌మెంటు తగ్గించినందువల్లే, ఈ నష్టం పూడ్చుకునేందుకు ఈ ప్లాను వేయడం వల్లనే, ఈ స్ట్రాటజీ వల్లనే ఈదినం టెంపొరరీగా ఈ దురవస్థ వచ్చిందని నా ఆరోపణ. లాస్ట్ రిక్వైర్‌మెంట్ ఎంత ఇచ్చారు, మీరు ఎంత సప్లై చేశారు? ఈ సంవత్సరం ఎంత రిక్వైర్ మెంట్ ఇచ్చారు, ఎంత సప్లై చేశారు? క్వార్టర్లీ ఫిక్స్ చేశారు కాబట్టి ఆ వివరాలన్నీ చెబితే సంతోషిస్తాం . ఊరకే మాట్లాడితే ఉపయోగం లేదు. ఇది కేవలం నష్టాలను తగ్గించడం కోసం, సబ్సిడీని ప్రభుత్వం పే చేయకుండా ఈ విధంగా చేశారు. 1983 నుంచి ఎంతో జనరేషన్ పెంచామని మంత్రిగారు అంటున్నారు కదా, మరి అగ్రికల్చర్‌కు ఈదినం 9గంటలు కూడా ఎందుకు కరెంటు ఇవ్వలేకపోతున్నారు? 24 గంటలు ఇవ్వమని అడగడం లేదు. 24 గంటలలో ఇంత తక్కువగా కరెంటు ఇస్తూండి, ఒకటి రెండు గంటలు ఎక్కువ ఇవ్వమని మేము అడిగితే, ఇది న్యాయమా అని మమ్ములను ప్రశ్నిస్తున్నారు. ఈ దినం వర్షాలు రాలేదంటే అర్థం వున్నది.

మ.2.30

తొమ్మిది గంటల చొప్పున రెండు దఫాలుగా ఎగ్రికల్చర్‌కు కరెంట్ యిస్తున్నారు. రెండు దఫాలుగా యిచ్చేదానిలో కూడా స్టాగర్ చేస్తున్నట్లుగా సమాధానంలోనే చెప్పారు. ఇంత డబ్బు ఖర్చు పెట్టి, యింత అప్పు తెచ్చి , రిఫార్మ్స్ తెచ్చికూడా కనీసం రైతులకు అన్‌ఇంటరప్టెడ్‌గా పవర్ ఎందుకు యివ్వలేకపోతున్నారు? ఆ డబ్బు ఏమయింది? రిఫార్మ్స్ ఏమయ్యాయో జవాబు చెప్పమనండి.

••శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి(వాయల్పాడు): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రోజూ రెవ్యూ చేస్తున్నారు పవర్ సమాచారం . స్ట్రాటజీ పేపర్ ఆన్ పవర్ చూసినట్లయితే 1989 నుండి 1994 రు. 226 కోట్ల 26 లక్షలు ప్రాఫిట్ వచ్చింది ఎలక్ట్రిసిటీ బోర్డ్‌కు. 1994 నుండి 2000 సంవత్సరం వరకు రెవ్యూ చేస్తే 9,315 కోట్ల 4 లక్షల నష్టం వచ్చింది. ఎందుకు వచ్చింది? అప్పులకు సంబంధించి మార్చ్ 2000 సంవత్సరం వరకు నా దగ్గర లెక్క వుంది. ఎలక్ట్రిసిటీ బోర్డ్ వారు రు. 16,848 కోట్ల మూడు లక్షలు బారో చేశారు. ఈ రెండు సంవత్సరాల్లో ఎలక్ట్రిసిటీ బోర్డ్ కొరకు ఎంత బారో చేశారు? అధ్యక్షా ఫ్రీ పవర్ విషయం చెబుతూ వుంటే అదేదో బూతు మాట అయినట్లుగా చూపుతున్నారు. ఫ్రీ పవర్ కొరకు రైతులు ఎంత కడుతున్నారు? ఆ విషయం మేము తెలుసుకోవాలి. 20 లక్షలమంది రైతులు కోటి ఎకరాల భూమిలో పంట పండించడం కోసం ఎంత కడుతున్నారో తెలుసుకోవాలి. కేవలం రు.305 కోట్లు రైతులు ఎలక్ట్రిసిటీ బోర్డుకు కడుతున్నారు. రు. 305 కోట్లు యిచ్చే పరిస్థితిలో మీ ప్రభుత్వం లేదా అని అడుగుతున్నాను. నిన్ననే శాసనసభలో ''నీరు మీరు'' పైన చర్చ జరిగింది. దానికొరకు గత సంవత్సరం, ఈ సంవత్సరం కలిపి రు. 1710 కోట్లు ఖర్చు చేస్తున్నట్లుగా చెప్పారు. వాటర్ షెడ్ ప్రోగ్రామ్ కొరకు రు. 900 కోట్లు ఖర్చు చేస్తున్నట్లుగా చెబుతున్నారు.

శ్రీ కె. సుబ్బారాయుడు: ఈ రోజున అసెంబ్లీలో మైకు వుంది కదా అని రైతులను తప్పు దోవ పట్టించే విధంగా మాట్లాడడం సరియైన విధానం కాదు. రైతులకు ఈనాడు యావరేజ్‌న రు. 2250 కోట్ల కాస్ట్ ఆఫ్ పవర్ సప్లయ్ చేస్తున్నాము. రైతుల నుండి డిమాండ్ చేసేది కేవలం రు.300 కోట్లు మాత్రమే అని గౌరవసభ్యులు తెలుసుకుంటే మంచిది. రు.1900 కోట్లు సబ్సిడీ యిచ్చిన తరువాత రు. 300 కోట్లు కూడా భరించాలంటే ఎంత భారమో తెలుస్తుంది. ఏమాత్రం అవగాహన లేకుండా కేవలం ప్రభుత్వం మీద దుమ్మెత్తిపోయాలనే వుద్దేశంతో ఈ విధంగా మాట్లాడడం సబబు కాదు. వారి నియోజకవర్గంలో ప్రజలు వారికి అవకాశం యిచ్చారు. అక్కడి బకాయిల గురించి చెప్పమనండి. ఏదయినా వుంటే అక్కడ మాట్లాడి సలహాలు యివ్వమనండి. ఫీజిబిలిటీ వుంటే 294 నియోజకవర్గాల్లో యింప్లిమెంట్ చేయడానికి సిద్ధంగా వున్నాము. ఇక్కడ మైక్‌లో మాట్లాడితే రాష్ట్రం అంతా పోతుంది కనుక, రైతుల పట్ల యిష్టం వున్నా లేకపోయినా ఈ రకంగా మాట్లాడే విధానం సరియగు విధానం కాదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ యన్. కిరణ్ కుమార్ రెడ్డి: ఈ స్టేట్‌మెంట్ ను విద్యుత్ శాఖ మంత్రిగారే సప్లయ్ చేశారు. నేను కాకి లెక్కలు చెప్పడంలేదు. కోటి ఎకరాల భూమిని యిరిగేట్ చేయడం కోసం ఈయొక్క 20 లక్షలమంది రైతులు కట్టేది రు. 305 కోట్లు మాత్రమే. ఇది విద్యుత్ శాఖ మంత్రిగారు చెప్పిన విషయమే. మంత్రులను సరిగా సమాధానం చెప్పడం తెలుసుకోమనండి. ఎంతంటే అంత మాట్లాడడం సరి కాదు. ఐ స్టాండ్ బై మై వర్డ్. నిన్ననే '' నీరు – మీరు'' పై చర్చ జరిగింది. రు. 1710 కోట్లు ఈ రెండు సంవత్సరాల్లో ఖర్చుపెడతామని చెప్పారు. రు. 1300 కోట్లు యిప్పటివరకు ఖర్చు చేసినట్లుగా చెప్పారు. వాటర్ షెడ్ ప్రోగ్రామ్ కొరకు రు. 900 కోట్లు ఖర్చు చేశారు. ఈ రెండు ప్రోగ్రామ్స్‌కు కలిపి రు. 2200 కోట్లు ఖర్చు పెట్టినట్లుగా చెప్పారు. ఇందువల్ల ఎంత అదనపు భూమి సాగులోకి వచ్చింది? వాటర్ షెడ్ గురించి నిన్న మంత్రిగారు యిచ్చిన స్టేట్‌మెంట్‌లోని ఫిగర్సే చెబుతున్నాను. మొన్న జరిగిన 17వ విడత జన్మభూమికి రు. 625 కోట్లు ఖర్చు చేశారు. కోటి ఎకరాలకు 20 లక్షలమంది రైతులు కట్టేది రు. 305 కోట్లు. ఆ డబ్బు యిచ్చే స్థితిలో మీరు లేరా అని అడుగుతున్నాను. అధ్యక్షా లాస్ట్ టైమ్ కూడా అడిగాము. మా పార్టీ తరఫున సియల్‌పి లీడర్ అడిగారు. థెఫ్ట్, టెక్నికల్ లాసెస్ క్రింద 34 శాతం కరెంట్ వృధా అవుతోంది. కేవలం ఆ లాసెస్‌లో 4 శాతం తగ్గిస్తే రు. 305 కోట్లు వస్తుంది. మీరు జన్మభూమి కోసం ఖర్చు చేసే డబ్బులో సగం యిచ్చినా ఉచితంగా సంవత్సరం అంతా రైతులకు కరెంట్ యివ్వవచ్చు. ఇదే హౌస్‌లో నియోజకవర్గాలలోని కరెంట్ బకాయిలను గురించి చెప్పారు. ఎవరి కాన్‌స్టిట్యుయెన్సీలో ఎంత అప్పు వుందనేది లిస్టు పెట్టారు. పులివెందులలో రు. 2కోట్ల 88లక్షల బకాయిలు వున్నాయి. కుప్పం నియోజకవర్గం గురించి ఖాళీగా వుంది. ఎందుకు కుప్పం ఖాళీగా వుందనేది చెప్పవలసిన అవసరం వుంది.

•• As asterisk before the name indicates confirmation by the Member

కుప్పం నియోజకవర్గంలో కట్టవలసింది రు. 10 కోట్ల 40 లక్షల 62 వేల 696 .అది రెస్కూ పరిధిలోనే వుంది. రాయచోటి కూడా రెస్కూ పరిధిలోనే వుంది. రాయచోటిలో రు. 8 కోట్ల 3 లక్షల అప్పు చూపించారు. కానీ కుప్పం ఖాళీ చూపించారు. ఎందుకు ఖాళీ పెట్టారని అడుగుతున్నాను. నేను పేపర్స్‌లో చదివాను. ఒక మాసం ముందు వేరే రాష్ట్రానికి మనం కరెంట్ అమ్మినట్లుగా వచ్చింది. అది వాస్తవమా, కాదా? నేను చాలా సార్లు ఈ హౌస్‌లో అడిగాను. మోటర్స్ లో వోల్టేజ్ వల్ల కాలిపోతున్నాయి. ఒక్క సంవత్సరం లోనే ఐదారుసార్లు కాలిపోతున్నందువల్ల , రైతులకు యిన్సూరెన్స్ స్కీమ్‌ను మీరు పెట్టండి. మోటర్స్ కాలిపోతే రైతులకు ఎందుకు యిన్సూరెన్సు యివ్వరు అని అడుగుతున్నాను. అధ్యక్షా, ట్రాన్స్‌ఫారమ్స్ విపరీతంగా కాలిపోతున్నాయి.

చైర్మన్: ప్లీజ్, ఉపన్యాసంలోకి పోకుండా, త్వరగా ముగించండి.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, మార్చ్ 2000 నుండి యిప్పటివరకు అదనంగా ఎంత అప్పు తెచ్చారు? ఇప్పటివరకు రు. 16 వేల కోట్లు తెచ్చారు. అదనంగా ఎంత అప్పు తెచ్చారో చెప్పమనండి.

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, రెండే క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. మంత్రిగారు చేసిన ప్రసంగం ద్వారా కాంగ్రెస్ పార్టీ భుజం మీద తుపాకీ పెట్టి కరెంట్ సమస్యను కాల్చే ప్రయత్నం చేశారు. బేసిక్‌గా రైతు దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న బలవంతపు విద్యుత్ ఛార్జీల వసూళ్లను గురించి చెబుతారని అనుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు కాని, గౌరవ మంత్రిగారు కాని ఆ ప్రస్తావన తీసుకురాలేదు. బయట ప్రజలు ఆదుర్దాతో ఎదురు చూస్తూ మన ప్రసంగాలు వింటున్నారు. రైతులకు విపరీతంగా యిబ్బంది కలుగుతోంది. పంటలు లేవు, పవర్ లేదు. బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. పంటలు పండేంతవరకు రైతులను బలవంతపు వసూళ్లతో బాధలు పెట్టకండి. గ్రామాలకు గ్రామాలకే కరెంట్ బంద్ చేసే పద్ధతి వద్దు . 8 గంటలు రైతులకు కరెంట్ సరఫరా చేస్తున్నట్లుగా చెబుతున్నారు. మేము మా నియోజకవర్గాల రైతులకు ఫోను చేసి మాట్లాడుతున్నాము. మహా అయితే నాలుగైదు గంటలకు మించి కరెంట్ రావడం లేదు. గ్రౌండ్ రియాలిటీ ఈ విధంగా వుంది.
మ.2.40

సరే రేపటి వరకు ఇంప్రూవ్ అవుతుందంటున్నారు. అయితే ప్రజల అదృష్టం లేకపోతే వాళ్ల ప్రాప్తం . ఇంతకు ముందు రెండుసార్లు ప్రస్తావించాను. గతంలో ఇదే కరెంట్ విషయానికి సంబంధించి ఒక ప్రశ్న అడిగితే, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా ఒక రకంగా, బడ్జెట్ స్పీచ్‌లో ఒక రకంగా మాట మార్చేశారు. ఆ రోజున I have requested the Hon'ble Speaker to produce the records and that is still due. ఈ రోజున కూడ ముఖ్యమంత్రిగారు ఈసభను తప్పు దోవ పట్టించే విధంగా ఎల్.ఎస్.వి. కంపెనీ ఇచ్చే కరెంట్ రేటు పర్ యూనిట్ రూ. 4.50 అంటున్నారు..........

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు నాలుగు రూపాయలు అని చెప్పారు )

సరే, నాలుగు రూపాయలే అవుతుంది. ఈరోజున దాని ఫిక్సెడ్ కాస్ట్ వచ్చి, ఆల్ ఇండియాలోనే the best i.e., only Rs.1.15. మొట్ట మొదట ఆ కంపెనీ ఇస్తానన్నది పర్ యూనిట్ రూ. 1.15. I am telling the latest information. అంటే ఆల్ ఇండియాలోని ప్రయివేట్ ప్రొడ్యూసర్స్ కన్నా తక్కువ . ఇప్పుడు ప్రభుత్వం కొండపల్లి నుండి యూనిట్‌కు రూ. 1.20 చొప్పున కొంటున్నది. దిస్ ఈజ్ ది ఫ్యాక్ట్ . ఇప్పుడు వేరియబుల్ కాస్ట్‌లో డిఫరెన్స్ వచ్చిందని, ట్రాన్స్‌కో వాళ్లు ఆ కంపెనీ మీద ఒత్తిడి పెడితే, ఆ కంపెనీ ఎం .డి. రూ. 1.15 ల నుండి రూ. 1.09 లకు తగ్గిస్తాను, నా ఎఫిషియన్సీ కాస్ట్ తగ్గించుకొని ఇస్తాను అని ట్రాన్స్‌కోకు లెటర్ వ్రాశాడు ఈ రోజున. వేరియబుల్ కాస్ట్ తగ్గింది కాబట్టి, ఎల్ఎస్‌హెచ్ఎస్ ఫ్యూయల్ ద్వారా కరెంట్ ఉత్పత్తి చేయడానికి పవర్ ప్లాంట్ పెడతాం మహరాజా అంటే, ఆనాడు పర్మిషన్ ఇచ్చింది తమరి ప్రభుత్వమే. మన ప్రభుత్వంలాగే

పెట్టుబడుల్ని ప్రోత్సహించడానికి ప్రక్క రాష్ట్రం వాళ్లు జి.ఎం.ఆర్. వాసవి అనే సంస్థకు పర్మిషన్ ఇచ్చారు. దానికి అధిపతి మల్లిఖార్జునరావు. ఆ కంపెనీ కూడ ఎల్ఎస్‌హెచ్ఎస్ ద్వారా 200 మెగావాట్ల కరెంట్ ఉత్పత్తి చేస్తున్నది. మన మాదిరి కాకుండా, తమిళనాడు రాష్ట్రం తన మాట నిలబెట్టుకుంది. ఆ కంపెనీ దగ్గర నుండే కరెంటు కొంటున్నారు. ఇప్పటికీ దానిని కంటిన్యూ చేస్తున్నారు. మనం మాత్రం ఇక్కడ మాట నిలబెట్టుకోలేకపోయాం . ఇండస్ట్రీయల్ ప్రమోషన్ బోర్డులు పెట్టి లక్షల, కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయాని చాల ఆర్భాటం చేశాం . అందులో భాగంగానే 133 కోట్ల రూపాయల పెట్టుబడి ఎల్.ఎస్.వి కంపెనీ నడిపిస్తుంటే, దానిని ఈ రోజున ఐడిల్‌గా ఉంచారు. అంటే దానిని ఉపయోగించుకొనే సామర్థ్యం మన ప్రభుత్వానికి లేదని ఋజువు అవుతున్నది. బయో మాస్ క్రింద ఈనాడు చిన్నవి, పెద్దవి అన్నీ కలుపుకొని, 60,70 మెగావాట్ల కరెంట్ ఉత్పత్తి అవుతున్నదంటున్నారు. దీని క్రింద పర్ యూనిట్ రూ. 3.25 ల నుండి రూ. 3.30 లకు పర్చేజ్ చేస్తున్న మాట వాస్తవమా, కాదా? నేను ఇప్పుడు చెపుతున్న ఎల్.ఎస్.వి. ఫిక్సడ్ కాస్ట్ మరియు వేరియబుల్ కాస్ట్ రెండూ కలుపుకొని యాజ్ ఆన్ టుడే, రూ. 3.45 నుండి రూ. 3.55 మధ్యన ఫ్లక్చుయ్యేట్ అవుతుంది. The Central Electricity Authority రూల్స్ మేరకు, వారు ఇచ్చిన పరిమితుల మేరకు, గవర్నమెంట్ ఇచ్చిన లైసెన్స్ ప్రకారం ఒక పెట్టుపడిదారు పెట్టుబడి పెడితే ముఖ్యమంత్రిగారు చాల నిర్దాక్షిణ్యంగా కామెంట్ చేశారు ఇన్‌వెస్టర్ మిస్టేక్ చేశారని. It is not the mistake of the investor. It is on the invitation of the Government the investor has come and invested the money. It is the mistake of the Government and it is not the mistake of the investor. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఈ విధమైన నిర్దాక్షణమైన కామెంట్ చేయకూడదు. దీనిని క్లారిఫై చేయాలని కోరుతున్నాను. రెండవది, రైతుల నుండి విద్యుత్ బకాయిల చెల్లింపులో నిర్భంధపు వసూళ్లను నిలుపుదల చేస్తారా, లేదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా ...మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ......

(ఇంతలో శ్రీ నోముల నర్సింహయ్య నుంచి అంతరాయం )

అధ్యక్షా, ఇంతకు మునుపు మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలడిగారు. పవర్ ఎంత పెంచారు, ఎక్కడ నుండి తెచ్చారు, లాస్ట్ ఇయర్‌కు ఈ ఇయర్‌కు కంపేరిజన్ అడిగారు. మొట్టమొదట, జరిగిన వాస్తవాల్ని అప్రిషియేట్ చేయగల్గితే, మనం సమస్యను అవగాహన చేసుకోగల్గితే, ప్రజలకు సరైన మెసేజ్‌ను కన్వేయ్ చేయగల్గుతాం . గడిచిన అయిదారు సంవత్సరాలుగా 6259 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంటే, దానిని ఈనాడు 9262 మె.వా.లకు పెంచుకోగలిగాం . అంటే 2967 మెగావాట్లు అదనం . అదే మాదిరిగా వచ్చే నెలలో మరో 500 మె.వా.లు యాడ్ చేసుకోబోతున్నాం . అదే విధంగా 25879 మిలియన్ యూనిట్ల నుండి 42,000 వేల మిలియన్ యూనిట్ల కరెంట్‌ను సరఫరా చేస్తున్నాం . అంటే ఇన్‌టర్మ్స్ ఆఫ్ మిలియన్ యూనిట్స్ అండ్ మెగావాట్స్ 48 శాతం అదనంగా మనకు కరెంట్ వస్తున్నది. ఈ విద్యుత్‌ను అంతా సప్లయ్ చేయాలంటే, సబ్ స్టేషన్లు కట్టుకోవలసిన అవసరం ఉంది. అదే విధంగా మన తరువాత తమ ఉత్పత్తిని యాడ్ చేసుకొంటూ వచ్చిన రాష్ట్రాలను ఒకసారి చూసినట్లయితే, కర్ణాటక 1012, కేరళ 825, తమిళనాడు 1016, రాజస్థాన్ 539 మిలియన్ యూనిట్లను మాత్రమే యాడ్ చేసుకోగలిగాయి. అంటే మన తరువాత యాడ్ చేసుకొన్న రాష్ట్రాల కంటే మనం మూడింతలు యాడ్ చేసుకొన్న మాట వాస్తవం . అదే మాదిరిగా పి.ఎల్.ఎఫ్. పరంగా ఆల్ ఇండియా యావరేజ్ 69 ఉంటే మనం 86.3 శాతానికి పెంచుకున్నాం . సామర్థ్యం కూడ బాగా పెంచుకున్నాం . ఈ రెండూ పెంచుకొంటూ, ఈ రాష్ట్రంలో మ్యాగ్జిమమ్ పవర్‌ను ప్రజలకు ఇవ్వగల్గుతున్నాం . 1994 సంవత్సరంలో పర్ క్యాపిట్ కంజంప్షన్ ఆఫ్ పవర్ 364 మిలియన్ యూనిట్లు ఉంటే, ఈ రోజున 540 కిలోవాట్లుకు ఈ ప్రభుత్వం పెంచింది. అంటే అది కూడ 48 శాతం పెరిగింది . ఈ పవర్ అంతా ఎక్కడికి పోయింది అని అడిగితే, పర్ క్యాపిటా కంజంప్షన్ పెరిగింది. కంజ్యూమర్స్ పెరిగారు. వాడకం పెరిగింది. వ్యవసాయానికి విద్యుత్ వాడకం పెరిగింది, ఆ విధంగా మనం ముందుకు పోతున్నాం . ఇంకొక ప్రక్క చూస్తే, ఈ రోజున మనం ఆంధ్రప్రదేశ్‌లో

125 మిలియన్ యూనిట్ల కరెంట్ ఇస్తూ ఉంటే, తమిళనాడులో 120, కర్ణాటకలో 75, వెస్ట్ బెంగాల్‌లో 60 అన్ని రంగాలకు కలుపుకొని ఇస్తున్నారు. ఉత్తర ప్రదేశ్‌లో 107 మిలియన్ యూనిట్లు ఇస్తున్నారు. ఈ రోజున భారతదేశంలో మహరాష్ట్ర తరువాత ది హయ్యస్ట్ జనరేషన్ ఆఫ్ పవర్ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే.......

(అధికార పక్షం నుండి హర్షధ్వనాలు )

అయితే ఈ పవర్ అంతా ఎక్కడ ఇచ్చారని అడుగుతున్నారు. మనం అగ్రికల్చర్‌కు, డొమెస్టిక్‌కు, ప్రజలకు ఇస్తున్నాం తప్ప ఇంకొకటి కాదు. మైసూరారెడ్డి గారు మాట్లాడుతూ, లాస్ట్ ఇయర్‌కు ఈ ఇయర్‌కు ఎట్లా మారిపోయింది, ఎన్‌టిపిసి వచ్చింది కదా, క్వాలిటీ ఏమైంది అని అడుగుతున్నారు. నేనూ అదే చెపుతున్నాను. లాస్ట్ ఇయర్ ఈ రోజుకి 124 మిలియన్ యూనిట్ల కరెంట్ వాడకం ఉంటే, ఈ సంవత్సరం 136 మిలియన్ యూనిట్ల డిమాండ్ ఉంది. 126 మి.యూనిట్ల వరకు సప్లయ్ చేయగల్గుతున్నాం . వర్షానికి కరెంట్‌కు సంబంధం ఏమిటని అంటున్నారు. మీరు బాగా చదువుకున్న వాళ్లు . వర్షం బాగా పడితే వాడకం ఆటోమేటిక్‌గా తగ్గిపోతుంది. వ్యవసాయ రంగంలో కంజంప్షన్ తగ్గిపోతుంది, ఏ.సి.ల వాడకం తగ్గు తుంది. ఏ మాత్రం కోరిలేటెడ్ చేయకుండా మాట్లాడటం భావ్యం కాదు. అదే విధంగా వర్షాలు పడి ఉంటే హైడల్ పవర్ ఉత్పత్తి జరిగేది. ప్రతి రోజు వాడకం 160 మిలియన్ యూనిట్లు అని ఒక ప్రక్క అంటున్నారు, మరో ప్రక్క 125 మిలియన్ యూనిట్లు అంటున్నారు, ఈ గ్యాప్ ఎట్లా వచ్చిందని వారు అడిగారు. 160 మి.యూనిట్ల విద్యుత్‌ను ఎప్పుడూ వాడం . పీక్ పీరియడ్‌లోనే అంత వాడుతాం . యావరేజ్‌గా ప్రతి రోజు 105 యూనిట్ల కంజంప్షన్ వస్తుంది. ...........

డా. . ఎం .వి. మైసూరారెడ్డి : నేను అడిగింది ఒకటి ఆయన చెపుతున్నది ఒకటి......

CHAIRMAN: Let him complete his reply.

డా. ఎం .వి. మైసూరారెడ్డి : ఆయన అన్ని సత్యదూరమైన విషయాలు చెపుతుంటే కూర్చోవాలా?

చైర్మన్ : ఇది కరెక్టు కాదు.

మ.2.50

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– చెప్పేది వినమనండి.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :–స్పీకర్ సార్. వారు చెప్పిన ప్రకారం లాస్ట్ ఇయర్ 160 మిలియన్ యూనిట్సు వాడేరన్నారు. మరి లాస్ట్ ఇయర్‌కి ఈ ఏడాదికి తేడా లేదు, 125 మిలియన్ యూనిట్సుకు ఎందుకు వచ్చింది అని అడుగుతున్నాను.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం.)

( డా.ఎం.వి. మైసూరారెడ్డి చేతిలో ఉన్న కాగితాలను నేలపైకి విసిరి, సభ నుంచి వెళ్లే ప్రయత్నం చేశారు. వారి ప్రయత్నాన్ని కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు విరమింపజేసి, స్పీకర్ పోడియం వైపు వెళ్లి ఛైర్మన్ కు తమ తీవ్ర అభ్యంతరాలను తెలియజేశారు.)

ఛైర్మన్ ః– మీరు వెళ్లి కూర్చోండి. ముఖ్యమంత్రి గారు కూర్చున్నారు. ఆయనను మాట్లాడనిస్తాను. ప్లీజ్ కూర్చోండి.

( పోడియం వద్దకు వెళ్లిన సభ్యులు తిరిగి తమ తమ స్థానాలకు వచ్చి కూర్చున్నారు.)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ః– అధ్యక్షా, సబ్జెక్టు లేనపుడు ఇదే మాదిరిగా గొడవ చేస్తారు. నాకు అబ్జెక్షను లేదు. మీరు అవకాశం ఇవ్వండి. ఇది మంచి పద్ధతి కాదు. దయచేసి వినండి. అధ్యక్షా, మామూలుగా సంప్రదాయం ప్రకారం, ఆయన మాట్లాడుతున్నపుడు నేను రాసుకున్నాను. సభ సంప్రదాయం ఏమిటంటే లీడర్ ఆఫ్ ద హౌస్ మాట్లాడినపుడు మిగిలిన మెంబర్సు రాసుకుని, మళ్లీ క్లారిఫికేషన్సు అడగవచ్చు. ఆయనకు ఎప్పుడు మూడ్ వస్తే అప్పుడు లేచి, నేను పట్టిందే పట్టు అంటే, సరే, మీరు అవకాశం ఇస్తే, నేను కూడా ఒప్పుకుంటాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి ః– స్పీకర్ సార్. ఫ్లోర్ లీడర్ అంటే నాకు అత్యంత గౌరవం ఉంది. సభా సాంప్రదాయాలు పాటించడం, అన్ని గౌరవాలు నాకు తెలుసు. నేనేమీ పరుష పదాలు మాట్లాడలేదు. లాస్ట్ ఇయర్ 160 మిలియన్ యూనిట్సు వాడేరు. సప్లయి చేయగలిగారు. అది 125 మిలియన్ యూనిట్సుకు ఈరోజు చతికిలబడిపోయిందేమిటని అడిగాను. ముఖ్యమంత్రి గారు నిన్నటికి ఈరోజుకి 160 నుంచి 125 మిలియన్ యూనిట్సుకి తప్పుగా అర్థం చేసుకున్నారని, క్లారిఫికేషను అడిగేను. అందుకు మిమ్మల్ని పర్మిషను అడిగేను. మీరు పర్మిషను ఇచ్చారు. పర్మిషను ఇచ్చినపుడు సభ్యులు లేచి ఆ విధంగా మాట్లాడటం సమంజసం కాదు. మాకు సమాధానం రానపుడు ఈ సభలో మేము ఉండటం ఎందుకని ఎవరికైనా కోపం వస్తుంది. నేను ఉదయం 11 గంటల నుంచి కూర్చున్నాను. ఇంతవరకూ 4 నిముషాలు మాత్రమే క్లారిఫికేషను అడిగాను. అంత ఓపిక కూడా లేకపోతే ఎట్లా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః– అధ్యక్షా, లాస్ట్ ఇయర్ గురించి నేను ఎక్స్‌ప్లెయిన్ చేశాను. నేను చెప్పింది, హైడల్ జనరేషను అనుకున్నదానికంటే లాస్ట్ ఇయర్ తగ్గింది. లాస్ట్ ఇయర్ మీరు ముందుకు వచ్చారు, 140 నుంచి 150 చేశారు, ఈ సంవత్సరం ఎట్లా తగ్గుతుందని అడిగేరు. లాస్ట్ ఇయర్ హైడల్ వాడేం. ఏప్రిల్, మే లలో పంటను కాపాడుకోవడం కోసం ఉన్న వాటర్‌ని అంతా వదిలిపెట్టాం. ఒక్క మాటలో చెప్పాలంటే, కొంతమంది నాకు వచ్చి చెప్పినప్పటికీ నాగార్జునసాగర్ నుంచి పంటలు లేకపోయినా సముద్రంలో కలిసిపోయే సందర్భాలున్నాయి. పంటలు కాపాడుకోడానికి వాటర్‌ని వదిలాం. హైడల్ జనరేషనును మాగ్జిమం చేసి, కాపాడుకున్నాం. అదే ఎక్స్‌ప్లెయిన్ చేశాను. హైడల్ కూడా ఎప్పుడంటే అప్పుడు వాడుకోం. పీక్ అవర్‌లో, పీక్ పీరియడ్‌లో మొత్తం బేలన్సు చేసుకుంటాం. థర్మల్ కూడా అదే విధంగా బేలన్సు చేస్తాం.

ఈ సంవత్సరం 1000 మెగావాట్సు అదనంగా పెట్టినప్పటికీ 400 మెగావాట్సు మాత్రమే సింక్రొనైజ్ అయింది. నేనింతకు ముందు చెప్పినట్లు 1400 మిలియన్ యూనిట్సు రావాల్సి వుంటే ఎన్‌టిపిసిలో 400 మిలియన్ యూనిట్సు మాత్రమే తీసుకున్నాం. లాస్ట్ ఇయర్ వేరే రాష్ట్రాల నుంచి అనగా ఛత్తీస్‌ఘడ్, ఈస్టరన్ రీజియన్సు నుంచి పవర్ తీసుకున్నాం. ఒక పక్క ఒరిస్సా, 3–4 రాష్ట్రాల నుంచి కొంటూ, ఒక పక్కహైడల్ వాడుతూ 160 మిలియన్ యూనిట్సుతో పంటలు కాపాడుకున్నాం.

ఈ సంవత్సరం చూస్తే, వర్షాలు పడలేదు. అందువల్ల కొన్ని ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవం. అదే నేను చూపించాను. ఒక్క పది రోజులు, అనగా 4వ తేదీ నుంచి ఈ సమస్య ప్రారంభమైంది. మన అన్ని స్టేషన్సు యాడ్ అయితే 125 నుంచి 126 మిలియన్ యూనిట్సు అవసరం అయితే 130 మిలియన్ యూనిట్సు వరకూ పోయే అవకాశం ఉంది. అదే మాదిరిగా వర్షాలు పడితే షార్టేజి ఉండదు. ఆ విధంగా మేనేజ్ చేసుకుంటున్నాము.

ఇంకొకటి మీరడిగేరు. పోయిన సంవత్సరం ఇఆర్‌సి ఎంత ఇచ్చారు, ఈ సంవత్సరం ఎంత ఇచ్చారని. పోయిన సంవత్సరం ఇఆర్‌సి ఇచ్చింది 40,816 మిలియన్ యూనిట్సు. మనం దానికి కన్‌ఫైన్ కాలేదు. పోయిన సంవత్సరం మనం వాడింది 42,176 మిలియన్ యూనిట్సు. ఈ సంవత్సరం మనం అడిగింది 41,333 మిలియన్ యూనిట్సు. వారిచ్చింది 39,529 మిలియన్ యూనిట్సు. అయితే వారిచ్చిన దానికి రెస్ట్రిక్ట్ కాలేదు. అవసరాన్ని బట్టి ఫస్టు క్వార్టరులో 9,579 మిలియన్ యూనిట్సు వారిస్తే, మనం 10,134 మిలియన్ యూనిట్సు ఈ మూడు నెలల్లో వాడేం. ఇచ్చిన దాని కంటే 555 మిలియన్ యూనిట్సు అదనంగా వాడేం. వారు చెప్పిన దానికి కన్‌ఫైన్ కాలేకపోయాం. కరువు వచ్చినా, పవర్ లేకపోయినా, ఎక్కువ ప్రైస్లెస్ వచ్చినా ఎపిఇఆర్‌ఇసి చెప్పిందానిని మనం ఎప్పుడూ నిలపలేదు.

పోయిన సంవత్సరం చాలాసార్లు చెప్పాను. ఎఫిషియెన్సీ పెంచుకోడం గురించి చాలాసార్లు మాట్లాడుకున్నాం. అవి వాస్తవాలుగా ఉంటే, సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చేది ఎన్‌టిపిసి గాని, కామన్ పూల్ నుంచి గాని, మనకు రావలసినదాని కంటే ఎక్కువ డ్రా చేసుకుంటున్నామే తప్ప సరెండర్ చేసే పరిస్థితి లేదు.

మ 3 . 00

ఈరోజు రిఫామ్స్ ప్రాసెస్‌లో మనం ముందుకు పోయాము . అదనంగా కరంటు జనరేట్ చేశాము . ఉత్పత్తి చేయడం కంటే రిఫాంస్ పెట్టి చాలావరకు స్ట్రీంలైన్ చేసినప్పుడు మనకు ఇచ్చే కరంటుకోటా ఎట్టి పరిస్థితిలోనూ రద్దు చేయవద్దని కోరడం జరిగింది . పోయిన సంవత్సరం అదనంగా మనకు ఇచ్చారు తప్ప మన కోటా తగ్గించలేదు . ఇటీవల మీటింగ్‌పెట్టినప్పుడు దీనిపై చాలా స్పష్టంగా అపోజ్ చేయమని చెప్పడం జరిగింది. We have opposed. దానికి కాంప్రమైజ్ అయ్యే సమస్య లేదు . ఎవరయితే రిఫాంస్ పెట్టుకోకుండా కరంటు వాడుకోవడం జరిగిందో సెంట్రల్ గవర్నమెంట్ , వారి షేర్ వారికి ఇచ్చి మనకు అన్యాయం చేస్తే వూరుకునే పరిస్థితిలో లేమని స్పష్టంగా తెలియజేస్తున్నాను . చాలావరకు ఇవన్నీ కూడా 9 గంటలు ఇవ్వడంలేదని మాట్లాడారు . మూడవ తేదీ వరకు 9 గంటలు ఇచ్చాము . చాలావరకు 6 ప్లస్ 3 ఇచ్చాము . ఒక స్పెల్ నుండి 3 గంటలు, ఇంకొక స్పెల్ నుండి 6 గంటలు ఇస్తున్నాము . అంతా ఒకే స్పెల్ నుండి ఇస్తే బాగుంటుందని చాలామంది డిమాండ్ చేస్తున్నారు . పవర్ 24 గంటలు జనరేట్ చేస్తాము . అది ట్రాన్స్‌మిట్ చేయాలి, లెన్స్ పర్‌ఫెక్ట్‌గా ఉండాలి . ఇవన్నీ సాధ్యపడితే ఏ ఏరియాలకు ఇవ్వగలుగుతామో వర్కవుట్ చేయమని అడిగాము. అది కూడా వర్కవుట్ చేస్తాము తప్ప సాధ్యం కానప్పుడు ఇబ్బంది అవుతుంది అని తప్పకుండా తెలియజేస్తాము . మేము ఉన్నప్పుడు చాలా లాభాలు వచ్చాయని కిరణ్‌కుమార్ రెడ్డిగారు చెప్పారు . అప్పుడు వాడకం ఉంటే కదా ఈ సమస్య వచ్చేది కాబట్టి వారికి ఆ సమస్య లేదు . ఈ రోజు 50 శాతం పెంచాము . రు 94 కోట్లతో 354 కెవి పర్ క్యాపిటా కన్జంప్షన్ ఉంటే 540 కెవి కి పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కింది . ఆల్ ఇండియా లెవెల్లో 1000 యాడ్ చేయగా , మనం 2972 యాడ్ చేశాము . ఆగష్టుకు 500 వస్తుంది . అది అర్థం చేసుకోకుండా, ఏదో మీ ఇష్టప్రకారం మీరు చెప్పిందే వేదం అంటే కరక్టు కాదు . చాలా సందర్భాలలో చెప్పాను . కర్ణాటకలో ఎంత ఉంది, రాజస్తాన్‌లో ఎంత ఉంది, మధ్యప్రదేశ్‌లో మనకంటే రేటు పెంచుతున్నారు . రిఫాంస్‌కు పోయినప్పుడు ఫ్రీ కరంటు ఇస్తే అప్పు ఇవ్వమని చాలా స్పష్టంగా చెప్పారు . రు 10 వేల కోట్ల అప్పు తెచ్చి ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టాము . సబ్ స్టేషన్లు కట్టాము . క్వాలిటి పెంచి క్వాంటిటీ కూడా పెంచాము . ఈరోజు రైతులకు గానీ వినియోగదారులకు గాని మెరుగైన సేవలు అందించాలని రాష్ట్రప్రభుత్వం ముందుకు పోతుంది తప్ప ఎవాయిడ్ చేయడంలేదు . ఎం ఎల్ ఏలను విదేశాలకు పంపడం జరిగింది . మీరు వెళ్లి అందరినీ అడిగారు . ఉచితంగా కరంటు ఇస్తున్నారా, వ్యవసాయంలో ఫ్రీ కరంటు ఇస్తున్నారా, ఏమేమి ఇస్తున్నారు అని గుచ్చి గుచ్చి అడిగినా చాలా స్పష్టంగా చెప్పారు . ఎక్కడా ఉచితంగా కరంటు ఇవ్వడంలేదని చెప్పినా, మీరు విదేశాలకు వెళితే కొంత మార్పు వస్తుందని అనుకుంటే, బయట మాత్రం మార్పు వచ్చింది గాని ఈ రూములోకి వస్తూనే

మళ్లీ, రాజకీయంగా ఆలోచిస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు . సూర్య ప్రతాప రెడ్డి గారు బయట చాలా బాగా చెప్పారు . ఇక్కడ ఏమీ మాట్లాడడంలేదు . కర్ణాటక రాష్ట్రం మీ పక్కనే ఉంది . మీ కృష్ణగారు ముఖ్యమంత్రిగా వున్నారు . అనంతపూర్ నుండి అర్థగంటలో పోయి రావచ్చు . మీ ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారో ఒకసారి వింటే మీకు అర్థం అవుతుంది . నేను లేనిపోని మాటలు చెప్పను, ఉన్నది ధైర్యంగా చెబుతాను . ఇప్పుడే విద్యాధర రావుగారు చెప్పారు . ఆంధ్రరాష్ట్రంలో రైతాంగానికి ఇచ్చే రాయితీలు భారతదేశంలో ఎక్కడా లేదని తెలియజేస్తున్నాను . కరంటు సబ్సిడీ గానీ, ప్రొక్యూర్‌మెంటు, రైతులకు ఇచ్చే ఇంటరెస్ట్ రేటు గాని ఏదయినా సరే మేము ఏ కార్యక్రమాలు పెట్టినా, మీరు పరిపాలిస్తున్న 15 రాష్ట్రాలలో ఎక్కడయినా ఇస్తే నేను ఇంకా ఎక్కువ ఇస్తానని తెలియజేస్తున్నాను .

నీరు మీరు గురించి మాట్లాడారు . నీరు మీరు గురించి ఫండమెంటల్ డిఫరెన్స్ తెలియకపోతే ఏమి మాట్లాడుతారు . రు 1500 కోట్లు ఖర్చు చేశాము . వాస్తవంగా భూగర్భ జలాలు పెంచాలని అనుకున్నాము . వ్యవసాయం గానీ, మంచినీరు గాని, మనుషులు గానీ చెట్లు గాని బ్రతకాలంటే భూగర్భ జలాలు పెంచాలి . 500 అడుగులకు పోతుంది పోను పోను నీరు దొరకడంలేదు . త్రాగడానికి నీరు లేకుండా ఫ్లోరైడ్ కంటెంట్ పెరిగిపోయి ప్రజలు అవస్థపడే పరిస్థితి వస్తుంటే, దానిని మీరు ఎగతాళి చేసి పరిస్థితి వచ్చిందంటే మీ పార్టీ సిద్ధాంతం అర్థం కావడంలేదు . నీరు మీరు కార్యక్రమం వృధా అనే పరిస్థితికి వస్తున్నారు . జన్మభూమికి డబ్బులు పెట్టండి, నీరు మీరుకు డబ్బులు పెట్టండి అనే విధంగా మాట్లాడుతున్నారు అంటే బేసిక్ ఫిలాసఫీ ప్రజల సంక్షేమం పట్టడంలేదని అర్థం అవుతోందని తెలియజేస్తున్నాను . చంద్రశేఖర రావుగారు మాట్లాడుతూ, ఈ రోజు పవర్ ఎవరు ఏవిధంగా వాడుతున్నారు అని అడిగారు . ఎలాంటి పవర్ వున్నా 9 రోజులు తప్ప మిగిలిన రోజులు 9 గంటలు ఇస్తున్నాము . ఆ 9 రోజులు ఇబ్బంది వచ్చింది . ఎప్పుడయినా ఇబ్బంది వచ్చినా క్వాలిటి పవర్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము . 8 గంటల నుండి 9 గంటలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము . 2, 3 రోజుల్లో అది కూడా ప్రారంభించుతాము . ఈ రోజు 121 మినియన్ యూనిట్లు యావరేజ్ పర్ డే ఇచ్చాము . ఇంకా పెంచే అవకాశం ఉంది తప్ప తగ్గించే అవకాశం లేదు . కలక్షన్ తగ్గినప్పుడు ఆర్థిక ఇబ్బంది వస్తుంది . ఈ సంవత్సరం ఇప్పటికి రు 250 కోట్లు అనుకున్న దానికంటే డెఫిసిట్ వచ్చింది . ఆ విధమైన ఇబ్బంది కూడా ఉంది . ఇంకొక విషయం కూడా చెప్పారు . నాన్ కన్వెన్షనల్ యూనిట్స్ ఎట్లా ఇస్తున్నారు , ఎల్‌విఎస్ ఐట్లా ఇస్తున్నారు అన్నారు . ఎల్‌విఎస్ లెవెలైజ్డు ట్యారిఫ్ వచ్చి ఒక రూపాయి . 15 సంవత్సరాల నుండి మొదటిసారిగా ఒక రూపాయి ముప్పై పే చేయాలి . ఈ విధంగా ఫ్యూయల్ రేటు పెరిగినందున ఇబ్బంది వచ్చింది . ఈ రోజు మనం అనుకున్నది రు 3 45 పైసలు అయినా రు 3 . 95 సుమారు రు 4 అవుతుంది . నా న్ కన్వెన్షనల్ యూనిట్స్ భారతప్రభుత్వం గైడ్‌లైన్స్ ప్రకారం ఎ పి ఆర్ సి కి రు 3 . 30 పైసలకు యూనిట్ ఇవ్వమని, ఇన్సెంటివ్స్ క్రింద నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ సోర్స్‌కు బయోమాస్ లాంటివి ప్రమోట్ చేయమని చెప్పడం జరిగింది . ఇది ఆల్ ఇండియా లెవెల్లో ఇస్తున్నారు తప్ప మనం కాదు . ఏది ఏమైనా 9 గంటలు ఇచ్చి తప్పకుండా అన్నివిధాల ఆదుకుంటాము . కాంగ్రెస్‌పార్టీని కోరుతున్నాను . మీరు ఆల్ ఇండియా పార్టీ, రాష్ట్రానికి, రాష్ట్రానికి సిద్ధాంతం వేరుగా ఉండవచ్చు . ఆల్ ఇండియాపార్టీ ఇంకా చాలా అధ్వాన్నంగా ఉంది . దీనికి ఆల్ ఇండియాపార్టీ పేరు తీసి రీజనల్ పార్టీ పెట్టుకుంటే చాలా సంతోషపడతాను . అప్పుడు ప్రజలు నమ్ముతారు . ఆల్ ఇండియాపార్టీ పేరు పెట్టుకుని పంజాబ్ ఎలక్షన్లు జరుగుతున్నపు ఫ్రీ కరంటు ఇస్తామని చెప్పి ఎలక్షన్ అయిన మరునాడు వీరి నాయకురాలు సోనియాగాంధీ ఫ్రీకరంటు ఇచ్చే సమస్య లేదు . నాకు ఆర్థిక పరిస్థితి తెలియకుండా కమిట్ అయ్యాను, ఆర్థిక పరిస్థితి, వాస్తవాలు తెలుసుకుని మార్చుకుంటున్నాను అని రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడారంటే రాజశేఖర రెడ్డిగారు కూడా రేపు ఇదే మాట్లాడుతారు తప్ప అధికారం కోసం, అధికార వ్యామోహం కోసం సాధ్యాసాధ్యాలను కూడా చూడకుండా మాట్లాడడం ముఖ్యం అనేదే కాంగ్రెస్‌పార్టీ సిద్ధాంతమా అని అడుగుతున్నాను . మీ నాయకురాలు సోనియాగాంధీ గారిని అడగండి . ఫ్రీ కరంటు ఇద్దామని మీ నాయకురాలిని ఒప్పించి మీరు పరిపాలిస్తున్న 14 రాష్ట్రాలలో ఫ్రీ కరంటు ఇవ్వండి . మరు నిముషంలో నేను కూడా ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను . ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను నమ్మించి, రాజకీయ లబ్ధికోసం ప్రయత్నం

చేస్తే రాజకీయ లబ్ధి కాదు గానీ నెగెటివ్‌గా మాట్లాడితే సాధించేది పూజ్యం , ఏమీ సాధించలేరని తెలియజేస్తూ, ఎప్పటికైనా సరే రైతులకు మంచి కరంటు ఇద్దాము, క్వాలిటీ కరంటు ఇద్దాము,కన్‌జ్యూమర్స్‌ను ఆదుకుని, రాష్ట్ర అభివృద్ధి కోసం పూర్తిగా సహకరించవలసిందిగా మరొకసారి కాంగ్రెస్‌పార్టీని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ కె చంద్రశేఖర రావు : అధ్యక్షా రిపీటెడ్‌గా అనేక పర్యాయాలు రిక్వెస్ట్ చేశాను . కరువు ప్రకటించి కూడా నిర్బంధంగా వసూలు చేయడం కూడదని అంటే, ముఖ్యమంత్రిగారు కానీ, ప్రభుత్వం గానీ స్పందించలేదు . అదేవిధంగా కరువు ప్రాంతాలలో రైతుల మీద నిర్బంధ వసూలు కొనసాగించడం పట్ల మా నిరసన తెలియజేస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము .

( శ్రీ కె. చంద్రశేఖర్ రావు సభనుండి వాకౌట్ చేశారు ) .

మ.3.10

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఓవర్‌లోడ్ అయిన ట్రాన్స్‌ఫార్మర్లు, 132 కె.వి. సబ్ స్టేషన్స్ విషయంలో ముఖ్యమంత్రి గారికి క్యాటగారికల్‌గా చెప్పాము. అందువల్ల రైతులకు ఇబ్బంది జరుగుతోంది, మీరు ఇచ్చే పవర్ సరిపోక రైతులు ఇబ్బంది పడుతున్నారంటే ఒక్క మాట కూడా ముఖ్యమంత్రి గారు కాని, మంత్రిగారు కాని అటువైపు రైతుల గురించి చెప్పలేదు. ఇంకొక విష యం, విద్యుత్ కనెక్షన్ల కోసం జన్మభూమిలో ప్రజల నుంచి డి.డి.లను తీసుకుని వారికి కనెక్షన్లు ఇవ్వలేదు. విద్యుత్ ఛార్జీలు మాత్రం పదే పదే పెంచుతున్నారు. మెరుగైన విద్యుత్‌ను ఇస్తామని వాస్తవిక పరిస్థితులకు దూరమైన విషయాలను చెబుతున్నారు. తాటి చెట్టు ఎందుకు ఎక్కావంటే, దూడకు గడ్డి కోసమనే పద్ధతిలో చెబుతున్నారు. అందుకు నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తోంది.

**(సి.పి.ఐ. – ఎం పార్టీకి చెందిన సభ్యులు సభ నుండి వాకౌట్ చేసారు)**

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు పంజాబ్ గురించి మాట్లాడారు, మిగిలిన 14 రాష్ట్రాల గురించి మాట్లాడారు. మాది నేషనల్ పార్టీ కాకుండా రీజినల్ పార్టీ అయితే బాగుంటుందని అనుకున్నారు, అన్నారు. 14 రాష్ట్రాలలో ఉచితంగా కరెంట్ ఇప్పిస్తే ఇక్కడ కూడా ఇస్తారా?

**(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)**

ముఖ్యమంత్రిగారిని దయచేసి ఒక్కటి గమనించమని కోరుతున్నాను. నేను ఇంతకు ముందు కూడా చెప్పడం జరిగింది. ఏ రాష్ట్రానికి సంబంధించిన ప్రాధాన్యతలు ఆ రాష్ట్రానికి వుంటాయి. మన రాష్ట్రానికి వున్న ప్రాధాన్యతలను, మన రాష్ట్రానికి వున్న ఇబ్బందులను మా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి చెప్పాము, ఒప్పించుకున్నాము.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నేను ఏమన్నానంటే ఒక ఆల్ ఇండియా పార్టీకి, ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క విధంగా సిద్ధాంతాలు వుండవు, ఒక్కటే సిద్ధాంతం వుండాలి. మీ నాయకురాలికి చెప్పమని చెప్పాను.

**( శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు )**

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే, మన ముఖ్యమంత్రి గారికి సిద్ధాంతాలకూ, అవసరాలకూ తేడా తెలియదు. ఎందుకంటే, ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానమంతా నూటికి నూరు పాళ్లూ అవకాశ వాదమే తప్ప మరొకటి కాదు. అవసరాలు వేరండీ ముఖ్యమంత్రి గారూ. అలాగే, సిద్ధాంతాలూ వేరు. కాంగ్రెస్ పార్టీ ఈజ్ ఎ నేషనల్ పార్టీ. సిద్ధాంతాల వరకూ ఒకటే కాని, ఏ రాష్ట్రానికి సంబంధించిన అవసరాలూ, ప్రాధాన్యతలూ వేరు, అక్కడ వున్న పరిస్థితులు వేరు. నేను

ఉదాహరణకు చెబుతున్నాను, హిమాచల ప్రదేశ్‌లో యాపిల్ పండు 25 పైసలకు అమ్ముతారు. అదే యాపిల్ పండు ఇక్కడకు వస్తే రు.4/- లకు అమ్ముతారు.

CHAIRMAN: Are you protesting or not?

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : ఇది ప్రొటెస్టే. విషయం చెప్పి ప్రొటెస్ట్ చేయాలి కదా. అక్కడ వున్న పరిస్థితి వేరు, ఇక్కడ వున్న పరిస్థితి వేరు, దయచేసి గమనించమని కోరుతున్నాను. అసలు ఈవాళ మీరు ఇచ్చిన నోట్‌లో 136 మిలియన్ యూనిట్ల డిమాండ్ వుంది అని చెప్పడమే తప్పు. అధ్యక్షా, విషయం ఏమిటంటే, ఈ 136 యూనిట్లు కూడా మీ లెక్కల ప్రకారం, ఒకవేళ ఆథరైజ్డ్ కనెక్షన్స్ చూసి లెక్క తీసుకున్నారేమో నాకు తెలియదు కాని, జరుగుతున్నది ఏమిటంటే, ఒక్కొక్క సబ్ స్టేషన్‌లో కోటాను నిర్ణయించి, ఆ కోటాను మించినట్లయితే ఆపివేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఏమిటండీ ఈ అన్యాయం ? మీరు 9 గంటల పాటు కరెంటు ఇస్తామని చెప్పి, 9 గంటలు ఇవ్వకుండా, కనీసం 4 గంటలు కూడా ఇవ్వకుండా, కోటా అయిపోయిందని చెప్పి ఎక్కడికక్కడ ఆపివేయడమంత దారుణమైన విషయం మరొకటి లేదు, ఇది చాలా తప్పు.

చైర్మన్ : మీరు ప్రొటెస్ట్ చేస్తే ప్రొటెస్ట్ చేయండి, otherwise, I will close the issue and adjourn the House.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : కారణాలు చెప్పకుండా ప్రొటెస్ట్ చేస్తారా? కిరణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు రు.200 కోట్లు లాభం వచ్చింది, గడచిన 6 సంవత్సరాలలో రు.12,000 కోట్ల నష్టం వచ్చిందని అంటే, దానికి ముఖ్యమంత్రి గారు చెప్పింది ఏమిటంటే, ఆ రోజు అసలు కరెంటే లేదు, ఎవరూ కరెంట్ వాడడం లేదు, మేమే విద్యుదుత్పత్తిని విపరీతంగా పెంచామని అన్నారు. మీరు పెంచిన పవర్‌ను ఛార్జెస్ వసూలు చేయకుండా ఫ్రీగా ఇస్తున్నారా? 4 సార్లు ఛార్జెస్ పెంచారు.

CHAIRMAN: Please don't go into the subject again.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : గడచిన 6 సంవత్సరాలలో రాష్ట్రంలో విద్యుదుత్పాదనను టోటల్‌గా నీరు కార్చేసారు. ఇది చాలా అన్యాయమైన పరిస్థితి. ప్రైవేటు వారికి అప్పగించారు. ఇవన్నీ కాక, చాలా ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఒక ప్రక్క రైతులు కరువుతో విలవిల్లాడుతుంటే, ట్రాన్స్‌కోతో దాడులు చేయిస్తున్నారు. వారి సామాన్లను ఇండ్లలోంచి బయటకు విసిరేయిస్తున్నారు. ఒక ట్రాన్స్‌ఫార్మర్ క్రింద నలుగురు రైతులు బిల్లులు కట్టకపోతే, మొత్తం ట్రాన్స్‌ఫార్మర్‌నే బంద్ చేసి, బిల్లులు కట్టిన రైతులకు కూడా పవర్ ఇవ్వకుండా చేస్తున్నారు. ఇంత దారుణమైన విషయాలకు, మేము నిరసన తెలియజేస్తున్నాము.

CHAIRMAN: Are you protesting?

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : ఇటువంటి అన్యాయమైన పరిస్థితులకు నిరసనగా మా కాంగ్రెస్ పార్టీ వాకౌట్ చేస్తోంది.

**( కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేసారు )**

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 3.16 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 18th July, 2002.)